# Annamaachaaryula pada kavitalu : Madhura Bhakti

THESIS SUBMITTED FOR THE AWARD OF Ph.D. DEGREE

BY

THE UNIVERSITY OF HYDERABAD, HYDERABAD

BY

REDDY SYAMALA, Y.

SUPERVISOR

Prof. C. ANANDA RAMAM

DEPARTMENT OF TELUGU
SCHOOL OF HUMANITIES
UNIVERSITY OF HYDERABAD
HYDERABAD- 500 046

1995

**Reddy Syamala , Y**
Ph.D. Student
Department of Telugu
University of Hyderabad
Hyderabad.

Dated : 27th December, 1995.

This is to certify that I, Reddy Syamala, Y., have carried out the research embodied in the present thesis for the full period prescribed under the Ph.D. Ordinances of the University. My topic of the Ph.D. Programme is " **Annamachaarlyla Pada kavitalu : Madhura Bhakti.** "

I declare that to the best of my knowledge that no part of this Thesis was earlier submitted for the award of research degree of any University.

Y. R. Syamala
( Reddy Syamala. Y.)
Reg. No. JS 2072

R. Srihari 28/12
HEAD OF THE DEPARTMENT.
Dr R. SRIHARI
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134.

C. Ananda Ramam
SIGNATURE OF THE SUPERVISOR.

K.K. Ranganadhacharyulu 1/1/96
DEAN OF THE SCHOOL.
DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad.
Hyderabad-500 134

# అన్నమాచార్యుల పదకవితలు
# మధురభక్తి

పి.హెచ్.డి. పట్టంకోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి
సమర్పించిన సిద్ధాంత వ్యాసం
1995


పరిశోధన:
వై.రెడ్డిశ్యామల

పర్యవేక్షణ:
ఆచార్య సి. ఆనందారామం

# ఉపోద్ఘాతం

# <u>ఉపోద్ఘాతం</u>

చిన్నప్పటినుండి కర్తృత్వం తెలియక పోయినా 'ఉగ్గు పెట్టరే ఓయమ్మ', 'ముద్దుగారే యశోద' వంటి సంకీర్తనలను విని ఆనందించడం తిరుపతిలో బాల్యం సాగిన నన్ను అన్నమయ్య అభిమానిని చేసింది. తరువాతి కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంవారు విడుదల చేసిన క్యాసెట్ల ద్వారా ఎందరో అభిమానులను సంపాదించుకున్న అన్నమయ్యకు నేనూ ఒక అభిమానినయ్యాను.

క్యాసెట్లలోని సంకీర్తన సంగీతాన్ని చుట్టుకున్న సాహిత్యం ఎంతో ఆకర్షించింది. అన్నమయ్య సాహిత్యంపై అభిమానం కలగడంతో ఆ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలనే సంకల్పం కలిగింది.

భగవంతుని గొప్ప శక్తిమంతునిగా, జీవుని అల్పునిగా భావించడం నిజానికి భక్తునికి సులభమైన మార్గం. కానీ భగవంతుని ''లంజకాడా'' అని సంబోధించ గలిగేంత స్థాయికి చేరుకోవడం చాలా కష్టం. అన్నమయ్య సంకీర్తనలను పరిశీలించినప్పుడు ఇంత చనువు భగవంతునిపై కలుగడానికి ఆ భగవంతునికి భక్తునికి గల అనుబంధం గురించి ఆలోచించినప్పుడు చాలా ఆశ్చర్యం వేసింది. ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. భగవంతునితో శృంగారం అనుభవించే స్థాయికి భక్తుడు ఎలా వెళ్ళాడు? అన్న ప్రశ్న ప్రధానమై దానిని గురించి పరిశోధించ దలచాను. ''అన్నమయ్య పదకవితలో మధురభక్తి'' అన్న అంశం పరిశోధనాంశంగా మారింది.

12 - 16 శతాబ్దాలలో ఇటువంటి వాగ్గేయకారులు అనేక భారతీయ భాషలలో, ప్రాంతాలలో వెలువడ్డారనీ, వారికందరికీ కొన్ని మౌలిక భావాలలో, వాటిని భావన చేయడంలో నేపథ్యం ఉందనీ అటువంటి వారిలో తెలుగులో అన్నమాచార్యులు ప్రథములనీ పరిశోధన వ్యాసాలవలన తెలిసింది.

అన్నమాచార్యులు పోషించిన ఈ ''మధురభక్తి'' ఏ దర్శన సిద్ధాంతాల నేపథ్యంలో వెలువడింది? సంకీర్తననే ముక్తకంగా సాగే రచనా రూపాన్ని ఎందుకు అతడు ఎన్నుకున్నాడు? ఈ రెండు ప్రధాన అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ పరిశోధన సాగింది.

భక్తి ఉద్యమ కాలంలో దేశంలో తలెత్తిన రాజకీయ మతకల్లోలాలను తట్టుకోవడానికి పట్టుకల్పించే అనేకమంది వాగ్గేయకారులు భారతదేశంలో ఉద్భవించారు. వీరు మతాన్ని సంరక్షించే ఉద్యమంలో భాగంగా కొత్త సిద్ధాంతాలను వెలయించారు వీటిని ప్రజలలోనికి తీసుకొని వెళ్ళడానికి పదం / గేయం / సంకీర్తన అనే కొత్త ప్రక్రియను చేపట్టారు.

భగవంతుని చేరుకునే మార్గాలలో భక్తికి ప్రాధాన్యం ఇచ్చారు. శ్రీకృష్ణుని లీలారూపాన్ని ఆధారంగా చేసి మధురభక్తి తత్త్వాన్ని తీసుకొని వచ్చారు. ఈ ఉద్యమానికి అన్నమయ్య ఇచ్చిన స్ఫూర్తి చాలా గొప్పది. దాంపత్య మాధుర్యాన్ని కూడా భక్తకవులకు అంగీకారయోగ్యంగా మలచాడు. మధురభక్తిని వెలయించి ప్రచారం చేయడంలో అన్నమయ్య చూపిన చొరవ అనేకమంది

వాగ్గేయ కారులకు, మధురభక్తిరూప సంబంధ లాక్షణికులకు మార్గదర్శి కమైనది. అటువంటి ఈ మధురభక్తి తత్త్వాన్ని అన్నమయ్య సంకీర్తనల ఆధారంగా వివరించడం ఈ పరిశోధన ముఖ్య ఉద్దేశం.

ఈ పరిశోధనాంశాన్ని అయిదు అధ్యాయాలుగా విషయానుగుణంగా వర్గీకరించి వివరించడమైనది. ఒకటవ అధ్యాయం "భక్తి ఉద్యమ సాహిత్యం - సంకీర్తన" లో భారతదేశంలో 12 - 16 శతాబ్దాలలో వివిధ భాషలలో వచ్చిన భక్తి ఉద్యమం దానిలో సంకీర్తనకున్న స్థానాన్ని వివరించడమైనది. రెండవ అధ్యాయం "సంకీర్తన ప్రక్రియ - రసస్థానం" లో సంకీర్తనలో రసనిష్పత్తి జరగడానికి తోడుడే వివిధ అంశాల పరిశీలన చేయబడింది. మూడవ అధ్యాయం "మధురభక్తి - మధుర రసం". ఇందులో దార్శనిక సిద్ధాంతాల నేపథ్యం, తత్త్వాలు, మధురభక్తి మార్గాన్ని ఎలా ఆవిష్కరించాయో వివరిస్తూ మధుర రస వివేచన జరిగింది. నాల్గవ అధ్యాయం "అన్నమయ్య ఆధ్యాత్మిక తత్త్వం - మధురభక్తి" లో అన్నమయ్య అనుసరించిన ఆధ్యాత్మిక తత్త్వాన్ని అతని సంకీర్తనలను సోదాహరణంగా చూపడం ద్వారా వివరించబడినది. అయిదవ అధ్యాయం "అన్నమయ్య సంకీర్తనలలో మధురభక్తి". మధురభక్తికి భూమిక అయిన లీలాతత్త్వాన్ని వర్ణించడంలో అన్నమయ్య చూపిన వైశిష్ట్యం సోదాహరణంగా చూపడమైనది.

ఈ విధంగా అన్నమయ్య పదకవితలోని మధురభక్తితత్త్వాన్ని నిరూపించడానికి నేను చేసిన ప్రయత్నాన్ని సహృదయంతో విజ్ఞులు వివేచిస్తారని ఆశిస్తున్నాను.

టైపుకు అనువుగా సిద్ధాంతవ్యాసంలో విసంధి పాటించడమైంది.

...

## కృతజ్ఞతలు

పరిశోధనకు పర్యవేక్షకులుగా ఉండి నూతనమైన ఆలోచనలను నిర్దేశం చేయడమే కాక నా పరిశోధన కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ఆత్మీయతతో నన్ను ముందుకు నడిపిన సహృదయులు, రచయిత్రులు అయిన నా పర్యవేక్షకులు ఆచార్య సి. ఆనందారామంగారికి నా ప్రథమ నమస్సులు.

వాత్సల్యంతో నన్ను ఉత్సాహపరచడమే కాక పరిశోధనకు అవసరమైన హిందీ ఆలంకారిక గ్రంథాలను వివరించి వాటిలోని భక్తితత్త్వాలను గురించి నాకు విశదీకరించి నాకు పరిశోధనలో అన్ని రకాలుగా సహకరించిన మానాన్నగారు ఆచార్య వై. వెంకటరమణారావు గారికి నా వందనాలు.

అన్నమాచార్యుల సంకీర్తనల సంపుటాలు మా ఊళ్ళో ఒకటో రెండో తప్ప మరేవీ దొరకడంలేదు. అటువంటి సమయంలో మా చిరకాల మిత్రుడు సహపాఠి వాడ్రేవు సుబ్బారావు గారు, వారి కుటుంబ సభ్యులు, వారి పెదనాన్నగారైన క్రీ.శే. మంచాళ జగన్నాథరావు గారి వ్యక్తిగత పుస్తక సేకరణ నుండి 18 సంపుటాలను ఇవ్వడం నాకెంతో ఉపకరించింది. క్రీ.శే. మంచాళ జగన్నాథరావు గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

పరిశోధనకు సంబంధించిన వివరాలకై తిరుపతికి తరచూ వెళ్ళినప్పుడు కీ.శే. గొరిపెద్ది రామసుబ్బశర్మ గారిని కలవడం జరిగింది. వారు మా గ్రామవాసులే. వారి ప్రోత్సాహం, ఆశీస్సులు, కొన్ని సంపుటాలు నాకు లభించాయి. కానీ పూర్తి స్థాయిలో వారి సలహాలను, సూచనలను పొందక మునుపే వారు కీర్తిశేషులు కావడం నా దురదృష్టము. వారికి నమస్సుమాంజలి ఘటిస్తున్నాను.

అలభ్యంగా మారిన ''తాళ్ళపాకవారి లఘుకృతులు'' సంపుటం - I లోని ''సంకీర్తన లక్షణం'' ను జెరాక్సు చేసుకోవడానికి అనుమతించి తమ స్వంతకాపీని ఇచ్చి తగిన సూచనలిచ్చిన ఆచార్య వేటూరి ఆనందమూర్తి గారికి నా కృతజ్ఞతలు.

పరిశోధనకు అవసరమైన పుస్తకాలకై వారి స్వంతగ్రంథ సేకరణనుండి నాకు కావలసిన పుస్తకాలను ఇచ్చి కొత్త పుస్తకాల వివరాలను కూడా సూచించిన ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారికి నా కృతజ్ఞతలు. ఎప్పుడూ ప్రోత్సహించే గురువులు డా. పరిమి రామనరసింహంగారికి, ఇతర అధ్యాపక బృందానికి నా నమస్సులు. శాఖాధిపతి ఆచార్య రవ్వా శ్రీహరి గారికి నా వందనాలు.

తమ శాఖలోని గ్రంథాలను, ఎం.ఫిల్. వ్యాసాలను చూడడానికి అనుమతించిన శ్రీ వేంకటేశ్వర తెలుగు అధ్యయన కేంద్రం అధిపతులు ఆచార్య కె. సర్వోత్తమన్ గారికి నా కృతజ్ఞతలు. కొన్ని సంపుటాల వివరాలను ఛాయాచిత్రాలను ఇచ్చిన డా. కామిశెట్టి శ్రీనివాసులు గారికి నా కృతజ్ఞతలు.

సంగీత శాస్త్రంలోనూ, నృత్య శాస్త్రంలోనూ వచ్చిన సంశయాల్ని తీర్చిన నా సహోద్యోగులు సంగీత, నృత్య శాఖ అధ్యాపకులు, తెలుగు విశ్వవిద్యాలయం వారికి నా కృతజ్ఞతలు.

పరిశోధనకోసం నేను సమయం వెచ్చించడానికి అనువుగా నా కుటుంబ బాధ్యతను కొంత తీసుకొని నాకు అన్ని విధాలుగా సహకరించిన మా అమ్మమ్మ శ్రీమతి అయితంరాజు శారదమ్మకు నా నమస్సులు. నాకు చేదోడుగా వుండి నన్ను ప్రోత్సహిస్తున్న మావారు శ్రీ శేషగిరిరావు గారికి, ఇతర కుటుంబ సభ్యులకు నా కృతజ్ఞతలు.

సకాలంలోనూ, తప్పులు లేకుండానూ పరిశోధన వ్యాసాన్ని టైపు చేసి ఇచ్చిన శ్రీ పరమేశ్వర్ గారికి నా కృతజ్ఞతలు. ఇంకా మిత్రులందరికీ నా కృతజ్ఞతలు.

...

# విప్లవ సమీక్ష

## విషయ సూచి


ఒకటవ అధ్యాయం : 1 - 17

భక్తి ఉద్యమ సాహిత్యం : సంకీర్తన

పూర్వరంగం

1. భక్తి సాహిత్య వికాసం

2. భక్తిసాహిత్యం : ఆలంకారిక గ్రంథాలు

3. సంకీర్తన : లక్షణము

3.1 సంకీర్తన లక్షణము : చినతిరుమలాచార్యులు

4. భక్తి సంకీర్తన : అధ్యయన పద్ధతి

రెండవ అధ్యాయం : 18 - 62

సంకీర్తన : రసస్థానం

పూర్వరంగం

1. భక్తివాఙ్మయము : రసస్థానం

2. భక్తివాఙ్మయము : రస సంఖ్య

3. భక్తివాఙ్మయము : రస నిష్ఠత

4. భక్తివాఙ్మయము : రస నిష్పత్తి

5. భక్తివాఙ్మయము : కావ్య రూపాలు

6. సంకీర్తన : రసము

మూడవ అధ్యాయం : 63-102

మధుర భక్తి : మధుర రసము

పూర్వ రంగం

1. అద్వైతము

2. ద్వైతము

3. భేదాభేదము : ద్వైతాద్వైతము

4. అచింత్య భేదాభేదము

5. విశిష్టాద్వైతము

6. శుద్ధాద్వైతము

7. మధురభక్తి : నారతత్వము

8. భక్తి - నిర్వచనము

9. నవధా భక్తి

10. భక్తి - మధురభక్తి

11. మధురభక్తి : రస నిరూపణ

నాల్గవ అధ్యాయం : 103-127

అన్నమయ్య ఆధ్యాత్మిక తత్వము - మధురభక్తి

పూర్వ రంగము

1. అన్నమయ్య - దార్శనిక నేపథ్యం

2.పరబ్రహ్మ స్వరూపం

3.జీవుడు

4.ప్రకృతి

5. మోక్షమార్గము : మధురభక్తితత్త్వం


**అయిదవ అధ్యాయం :**


అన్నమాచార్యుల సంకీర్తనలో మధురభక్తి 128-219

పూర్వరంగం

1.అన్నమయ్య : లీలా వర్ణన

2.బాల లీలలు

3.కౌమార లీలలు : వాత్సల్యం

4.పౌగండ లీలలు : మాధుర్యం

5.కిశోర లీలలు : మాధుర్యం

6.యౌవన లీలలు : మాధుర్యం

7.సంయోగ లీల : మాధుర్యం

8.లీల - ద్రష్టత్వం : మాధుర్యం

9.లీల - అనుభావనా మాధుర్యం

10.మధురభక్తి - క్షేత్ర ప్రాధాన్యత

ఉప సంహారం : 220 - 226

అనుబంధం :

'అ' అన్నమాచార్యుల జీవిత చరిత్ర 227 - 239

అన్నమాచార్యుల జీవిత చరితము

మహాపురుషుల జీవిత కథలు : తులనాత్మక పరిశీలన

'ఆ' అన్నమయ్య : రచనలు - వివరాలు 240 - 277

ఉపయుక్త గ్రంథ సూచి: 278 - 294

...

# శ్రీ క్షేత్ర మహాత్మ్యం
# సంకీర్తన

# భక్తి ఉద్యమ సాహిత్యం - సంకీర్తన

## పూర్వరంగం :

జానపద కళారూపాలే శిష్టకళారూపాలకు మాతృకలు అనడంలో సందేహం లేదు. తొలినాటి జానపద దృశ్యకళారూపాలను ఊహించడం కొంచం కష్టమైనా అసంభవం కాదు. బహుశా అవి బృందగానాలు, బృందనాట్యాలు మొదలైన రీతులలో ఉండవచ్చును. గ్రీకు రూపకాలకు మూలమైన డిథరాంబులు కూడ ఇటువంటివే అంటారు. కాలక్రమాన ఈ బృందగానాలకు, నాట్యాలకు ఇతివృత్తం కూడ చేరి ఉండవచ్చును.

రామాయణ భారతాలు కూడ ఒకప్పుడు జానపద గాథలేననే అభిప్రాయం ప్రచారంలో ఉంది. వివిధ భాషలలో వీటితో పోల్చదగిన ఇతి వృత్తాలుగల కావ్యాలు కనిపించడమే ఈ అభిప్రాయానికి ఆధారం. ఏది ఏమైనా వాల్మీకి వ్యాసాదులు రామాయణ భారతాది కావ్యాలకు శిష్ట సాహిత్య గౌరవం కలిగించిన తరువాతనే భరతుడు రూపక ప్రక్రియకు శాస్త్రీయతను కలిగించి ఉంటాడనేది నిర్ధారితమైన అంశం. భరతునితో ప్రారంభమైన భారతీయ రూపకాలలో రామాయణభారత గాథలే ప్రాధాన్యత వహించటం గమనార్హం. ముద్రారాక్షసం, మృచ్ఛకటికం వంటి చారిత్రక రూపకాలు బాణ, భాసాదుల తరువాతి కాలంలో వచ్చాయి. భరతుడు రూపక ప్రక్రియకు ప్రత్యేకమైన సాహిత్య గౌరవాన్ని సిద్ధింప జేసాడు. దశ-విధ రూపకాలను లక్ష్య లక్షణ సమన్వితంగా వివరించాడు. రసాన్ని పింగడించి

వివరించాడు. నటుడు, సూత్రధారుడు, సహృదయుడు మొదలైన పారిభాషిక పదాలకు సమగ్రమైన వివరణ ఇచ్చాడు.

భరతుని తరువాత రూపక ప్రక్రియ సంస్కృత వాఙ్మయంలో బాగా వృద్ధి పొందింది. రస చర్చ శాఖోపశాఖలుగా విస్తరిల్లి, శ్రవ్యకావ్యాల వరకు వ్యాపించింది.

మధ్యయుగాలలో భక్తి సాహిత్యం భారతదేశ మంతటా అభివృద్ధి పొందింది. ఈ సందర్భంలోనే భక్తిని కూడ రసంగా అంగీకరించారు కొందరు ఆలంకారికులు. (1)

రూపకాలు మూడు విధాలుగా ప్రచారమయ్యాయి.

1. వినోదానికి 2. విజ్ఞానానికి 3. ఉద్యమ వ్యాప్తికి. గ్రీకు దండ యాత్రలకు పూర్వం బహుశా వినోద విజ్ఞానాలే ప్రధానంగా రూపకాలు రాజుల ఆస్థానాలలో ప్రదర్శితమైనాయేమో ! మధ్యయుగాలలో తురుష్కుల దండయాత్రలకు వ్యతిరేకంగా, వర్ణవర్గ భేదరహితంగా తలయెత్తిన భక్తి ఉద్యమంలో ఒక భాగంగా రూపకాలు ప్రదర్శితమై ఉండవచ్చును. భక్తి ప్రధానమైన రూపకాలలో సంకీర్తనలు ఒక భాగం. రానురాను ఇవి విడివడి భక్తి ఉద్యమంలో ప్రధాన భాగంగా ఏర్పడ్డాయి.

---

1. తరువాత వివరింపబడుతుంది.

## 1. భక్తి సాహిత్య వికాసం:

12 నుండి 15వ శతాబ్దం వరకు గల భారతదేశ పరిస్థితిని గమనించి నట్లయితే బౌద్ధము, జైనము, పరదేశం నుండి వచ్చిన మహమ్మదీయము - ఈ మతాల తాకిడికి వైదిక మతంలో అస్తవ్యస్త పరిస్థితి నెలకొంది. దేశంలో పలుకుబడి కలిగిన బౌద్ధ జైన మతాలను మహమ్మదీయ మతాన్ని ఎదిరించి నిలుచుటకు ప్రజలను సమీకరించుటకు ఒక ఉద్యమంలా భక్తి ప్రభవించింది. దానికై ప్రత్యేకమైన కళా ప్రక్రియ అవసరమైంది. అది అక్షర నిరక్షరాస్యులకందరికీ ఆమోద యోగ్యము, సులభ గ్రాహ్యము అయినటువంటిదై ఉండాలి. అటువంటి నూతన ప్రక్రియయే గేయం. గొప్ప కళాసౌందర్యంతో కూడినవి ఈ గేయాలు. వీటిలో సంగీతం, నృత్యం, సంభాషణలు, కొన్ని కావ్యలక్షణాలు అన్నీ కలిసి ఉండటం వలన ప్రజలకు చేరువ కావడమే కాక, త్వరగా వ్యాప్తిని కూడ పొందాయి. అదేవాటి లక్ష్యం కూడ.

14,15 శతాబ్దాలలో దేశంలో చాలా చోట్ల వాగ్గేయ కారులు ఉద్భవించారు. రాజస్థానంలో మీరాబాయి, గుజరాత్‌లో నరసింహమెహతా (1500 - 80) జన్మించారు. మీరాబాయి అనేక గీతాలు రచించారు. నరసింహమెహతా రాస సహస్రపది, వసంతానోపదో, హిందోలానాపదో, కృష్ణజన్మ, బాల లీల, నాగ దమన, దానలీల, మానలీల, సుదామాచరిత్ర, గోవింద గమన మొదలైన రచనలు చేశారు. ఇవి అన్నీ శ్రీ కృష్ణుని లీలలకు సంబంధించినవి.

హిందీభాషలో (1535 - 1642) అష్టఛాప్ అను పేరుతో వ్యవహరింపబడుతున్న కవులు సూరదాసు, కుంభనదాసు, పరమానందదాసు, కృష్ణదాసు, నందదాసు, చతుర్భుజదాసు, గోవిందస్వామి, ఛీతస్వామి మొదలగు వారు అనేక గేయాలను రచించారు.

ఒరిస్సాలో 12వ శతాబ్దంలో సంస్కృతంలో జయదేవుడు 'గీతగోవిందం' రచించగా 15వ శతాబ్దివారైన బలరామదాసు, జగన్నాథదాసు, అనంతదాసు, యశోవంత దాసు, అచ్యుతానంత దాసు మొదలైన వారు ఒరియా భాషలో వ్రాశారు. బలరామదాసు రామాయణాన్ని పదాలలో వ్రాశాడు. 17వ శతాబ్దంలో దీన కృష్ణదాసు, ద్వారకాదాసు, బృందావతీదాసి, హలధర ధాసు, హరికృష్ణ కవి, కృష్ణదాసు మొదలైన వారు వెలశారు.

అస్సాములో శంకరదేవుడు (1449 - 1569 మధ్యకాలం) అస్సామీ భాషలో కీర్తన ఘోషను రచించాడు. మాధవదేవుడు (1492) 'భక్తి రత్నావళి' ని అస్సామీలోకి తీసుకొని రావడమే కాక అనేక 'బర్' గీతాలను రచించాడు.

కేరళలో ఎళుత్తచ్చన్ (క్రీ.శ 15) తన 'కిళిపాట్టు'లు (చిలుకపాటలు)లో రామాయణ మహాభారత కథలను, రాముని కృష్ణుని దివ్యతులను ప్రతిపాదించే విధంగా రచించారు.

కాశ్మీర్ భాషలో కూడ (1555 - 1752) 'లీలగీత' మనే

పేరుతో అటు భక్తి, ఇటూ భావగీతాలు కూడ వెలువడినాయి. పంజాబులో 'గురుబాని' (గురునానక్ 1469 - 1559) వెలువడింది.

వంగదేశంలో వైష్ణవం చైతన్యుడు అవతరించడంతో వెల్లువల్లె పారింది. అయితే బాంగ్లా వైష్ణవంలో మొదటివాడు బడుచండీదాసు. ఇతడు రాధాకృష్ణుల ప్రేమను పదాలలో వర్ణించాడు. ఈయనే కాక జ్ఞానదాసు, గోవిందదాసు, బలరామదాసు, నరోత్తమదాసు ఠాకూరు మొదలైనవారు వైష్ణవ భక్తి సాహిత్యాన్ని తమ గీతాలతో పరిపుష్టం చేశారు.

చైతన్యుడు (1486 - 1533) శిక్షాష్టకము, జగన్నాథస్తోత్రము మాత్రమే రచించినా, ఇతర గీతాలు వ్రాయకపోయినా వైష్ణవ మతానికి ఒక కొత్త వెలుగును ప్రసాదించాడు.

కన్నడదేశంలో దాసవాఙ్మయమే వెలువడినది. 13వ శతాబ్దిలో శ్రీమధ్వాచార్యులు అవతరించి, భాగవత ధర్మాన్ని పునరుద్ధరించిన విష్ణుభక్తి శిరోమణి. మధ్వాచార్యుల శిష్యుడు నరహరి తీర్థులు దాసకూట నిర్మాతగా వెలశాడు. శ్రీపాద రాయలు దీనిని ఉద్ధరించినవాడు. కన్నడంలో 'రంగవిఠల' మకుటంతో కొన్ని కీర్తనలు కూడ వ్రాశాడు. వ్యాసరాయలు, పురందరదాసు, కనకదాసు మొదలైన వారు అనేక సంకీర్తనలను రచించారు.

తమిళముల్లో 7,8 శతాబ్దుల నుండే శైవ వైష్ణవ మత ప్రాబల్యము వెలుగొందింది. శైవ సమయాచార్యులను నాయన్మారులని, వైష్ణవమతాచార్యులను

ఆళ్వారులని వారి సంకీర్తనల సంకలనాలను తిరుమళ్ళైఅని, నాలాయిర దివ్యప్రబంధాలని వ్యవహరించే వారు. నాయన్మారులు 63 మంది (7వ శతాబ్ది), ఆళ్వారులు పన్నిద్దరు - వీరు పోయిగై ఆళ్వారు, భూతత్తాళ్వారు, పేయాళ్వారు, తిరుమళిశై ఆళ్వారు, తిరుప్పాణాళ్వారు, తొండరడిప్పొడి ఆళ్వారు, తిరుమంగై ఆళ్వారు, కులశేఖరాళ్వారు, పెరియాళ్వారు, ఆండాళ్, నమ్మాళ్వారు, మధురకవి. వీరందరూ కూడ సంకీర్తనల రూపంలో తమ రచనలను వెలయించారు.

తెలుగులో 13వ శతాబ్ది ఉత్తరార్థంలో జీవించిన శ్రీకృష్ణమాచార్యుల సింహగిరి వచనములు మొదటి వైష్ణవ సాహిత్యంగా భావించవచ్చు. తరువాత తాళ్ళపాక వారు పదకవితలలో వైష్ణవాన్ని ఆవిష్కరించారు.

దక్షిణ దేశంనుండి బయలు దేరిన భక్తి ఉద్యమం దేశం అంతటా వ్యాపించింది. దీనికి హిందీ ప్రాంతంలో ఒక జనశ్రుతి ఉంది.

'' భక్తి ద్రావిడ ఊపజీ లాయె రామానంద్
పరగట్ కియా కబీరాసప్తద్వీప్ నవ్‌ఖండ్ ''

అనగా భక్తి ద్రావిడ దేశంలో ఉద్భవించినది. దాని రామానందుడు ఉత్తరమునకు తెచ్చెను. కబీరు దానిని సప్తద్వీపాలలో, నవ ఖండాలలో వ్యాపింపజేశారు.

## 2. భక్తి సాహిత్యం : ఆలంకారిక గ్రంథాలు.

10 వ శతాబ్దానికి సాహిత్య ఆలంకార శాస్త్రగ్రంథాలు పటిష్టంగా

రూపొందాయి. దేశకాల అవసరాలకు స్పందించి బయలుదేరిన గేయ సాహిత్యం ఈ నిబంధనలకు ఒడబడలేక పోయింది. అనేక విమర్శలకు గురైంది.

''ముదిపిటుల విధవ లంజెలు
పదకవితలు మారుబాస బాపనవారల్
చదువని పండితవర్యులు
కదనాస్థిర వీరవరులు కడిదిపురమునన్''.

కానీ ఈ వాఙ్మయ లక్ష్యం వేరు. కనుక దాని కనుగుణంగా లక్షణ గ్రంథాలు ఏర్పడి తమను విమర్శించేవారికి జవాబును, ఈ వాఙ్మయ రచయితలకు దన్నును ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది. దీనిక్కి రూపగోస్వామి 'భక్తి రసామృత సింధువు', ''ఉజ్జ్వల నీల మణి'' అను లక్షణ శాస్త్ర గ్రంథాల్ని రచించాడు. మధుసూదన సరస్వతి 'భక్తి రసాయ' నాన్ని రచించాడు.

వీరి లక్షణ గ్రంథాలలో వైష్ణవాన్ని ప్రతిపాదించని గ్రంథాలను నిరర్థకాలుగా పేర్కొన్నారు.

''శాస్త్రమని, కావ్యమని, కథయని వివిధ ప్రక్రియలలో వాఙ్మయ మనునేది విస్తరించి యున్నదో, అది శ్రీహరి గుణకీర్తనా పరమ్మైనప్పుడే సజ్జన సదస్సుల యందు సర్వ శ్లాఘ్యమగును. అనగా ఆ భగవద్గుణ గాన పరముగాని శాస్త్రమ్మైనను, కావ్యమ్మైనను కథయ్యైనను దురర్థకము, నిరర్థకము నని తాత్పర్యము.

---

2. శాస్త్రం, కావ్యం కథేత్యాది విస్తృతం వాఙ్మయేష్యయత్ వచః శౌరిపరం శ్లాఘ్యం సత్సుధాసుతదేవ హి ॥ 2-6॥ ''

అన్నమయ్య తన సంకీర్తనలలో కూడ ఇటువంటి భావననే తెలిపాడు.

''తనకేడ చదువులు తనకేడ శాస్త్రాలు
మనసు చంచలబుద్ధి మనేనా
...........
దేవదూషకుడై తిరిగేటి వానికి
దేవతాంతరము తెలిసేనా
శ్రీ వేంకటేశ్వరు సేవాపరుడు గాక
పావన మతియై పరగేనా'' [3]

''వినయనేతని వెలుగుటకేపో
వెనుకవారు చదివిన చదువు
మనసున నేతని మఱమటకేపో
పనివడి యిష్టటి పెద్దల చదువు'' [4]

విష్ణుభక్తికే ప్రాధాన్యమని శాస్త్రీయతను గురించిన చింతనకు ప్రాముఖ్యం లేదని తెలిపారు.//

---

3. పుట 132 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980.

4. పుట 63 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980.

'హరిభక్తి, సుధో.దయము' లో విష్ణుభక్తి, పరాయణమ్మైన కావ్యంలో గుణదోష చర్చనే లేదంటాడు.

'' శ్రీ హరి నామాంతమ్మై ప్రకాశించు కావ్యమున కలంకారముల
యపేక్ష యెంతమాత్రము లేదు. నక్షత్ర విహీన మయిన
నభము సూర్య బింబముచే నలంకరింపబడుచున్నది కదా ‖2 - 11‖

ముత్యములో కూడిన ముత్యపు చిప్పను గ్రహించి
నట్లు, శ్రీహరి నామాంకితమ్మైన కావ్యమును
దోషములతో కూడినద్మైనను విజ్ఞులు గ్రహింతురు. ‖2 - 12‖

ఏ వాక్కు అనన్తుని యనంత నామముచే
దివ్యహారముగా కలిగి ఒకచోట కావ్య సౌందర్య విహీనమ్మై, దోషములతో
కూడిన దయ్యును, శ్రీ హరి కీర్తనా పరమగు నావాణియే జనుల
తాపమును హరించి, సుఖసంతతిని కలిగించి, సంసార సాగరమును
దాటింప గలదు. ‖2 - 13‖

ఎంతటి మంచి పంటయ్మైనను ఎన్నుమ్మగింజలు లేనప్పుడు
నిష్ఫలమ్మైనట్లే, ఎంతటి సుకుమారము, వ్యాకరణ శుద్ధము
చందనమువలె ఆనందకారకము అయిన కవివచనమ్మైనను
శ్రీ హరి గుణ విదూరమ్మైనప్పుడు సత్ప్రయోజన మిచ్చుటకు
సమర్థముకానేరదు. ‖2 - 14‖

మృదులములు, అర్థగంభీరములు అయిన పదములు గల వాక్కు
పరమ పావనమైన గోవింద పదముచే అలంకృతమైనపుడు
కెంపుల మెరుపుచే నందగించిన ముక్తావళివలె విద్వాంసుల
కలంకారము కాగలదు ॥2 - 15॥ '' 5.

అంటూ హరిభక్తి, వాఙ్మయానికంతటికీ పనికి వచ్చే కావ్యగుణదోషవరు, పవిత్ర గోవింద పదాంకితమైన 'పదము' 'అర్థము' యొక్క సార్థకత వివరించబడింది.

---

5. '' శౌరి నామోజ్జ్వలం కావ్యంనాలంకారానపేక్షతే
పీతారక మపినోఖ్యమ శోభతే భానుభూషితమ్ ! (2-11)
సదోషాపి కవేర్వాణీ హరినామాంకితాయది
సాదరం గృహ్యతే తజ్ఞై : శుక్తిరుక్తాంచితాయథా ॥2 - 12॥
స్యా వేహ వాణీజన తాప హారిణీ
సుధావలీ సంసృతి సంధు తారిణీ
యానన్త నామావలి దివ్యహారిణీ
స్ఖలత్పదాయద్యపి సాపికారిణీ ॥2 - 13॥
సు కోమలం, సాధు సుగంధి గంధవత్
రసావహం, వా హరి మస్తుశద్వచ :
దదాతి నాలం సుఫలం ధ్రువం కవేః
యథా సుశస్యం కణిశేఫలోజ్ఝితమ్ ॥2 - 14॥
ప్రసన్న గంభీరపదా, సరస్వతీ
పవిత్ర గోవింద పదాంకితా యది ।
ముక్తావలీ వారుణ రత్నరంజితా
మనోహరా సావిదూషామ లంకృతిః ॥2 - 15॥

పుట 23, 24 వేంకట రంగరామానుజాచార్యులు, సముద్రాల 1991.

వైష్ణవ వాఙ్మయంలో అనేక ప్రక్రియలు వచ్చాయి. కావ్యాలు, సంకీర్తనలు, వచనాలు వెలువడినాయి. తెలుగులో రంగనాథరామాయణము, పోతన భాగవతము వెలిశాయి. సింహగిరి వచనాలు, శఠకోప విన్నపాలు గంగాధరయ్య వచనాలు, భవానీ మనోహర వచనాలు వెలువడ్డాయి.

3. సంకీర్తన - లక్షణము:

"భక్తి ఉద్యమ సాహిత్య ప్రక్రియలలో సంకీర్తనదే ప్రథమ స్థానం. దీనికే పదం - కీర్తనం - గీతం అనే పర్యాయ పదాలున్నవి. సంకీర్తనం అనునది నవ భక్తి మార్గాలలో ఒకటిగా చెప్పబడుచున్నా అదే ప్రక్రియారూపానికి కూడ అర్థం వ్యాపించింది."

''తను హృద్భావల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవము నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తి మార్గముల సర్వాత్మున్ హరిన్నమ్మి స
జ్జను డై యుండుట భద్రమంచుఁ దలఁతున్ సత్యంబుదైత్యోత్తమా''

(ఆం.మ.భా. సప్తమ స్కంధం 167 ప)

''అభ్యుత్థానమను ప్రజ్యా గతిస్థానే పరిక్రమ:
అర్చనం పరిచర్యాచగీతం సంకీర్తనం జప:'' 6.

(పూర్వ విభాగ: - 85)

---

6. పుట 40 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985.

అని సంకీర్తనాన్ని భక్తి మార్గాలలో ఒకటిగా 'భక్తి రసామృత సింధుః' లో రూప గోస్వామి పేర్కొన్నాడు. అయితే ప్రక్రియగా వ్యాప్తి చెందిన అర్థ నిర్వచనం కూడ రూపగోస్వామి చేశాడు.

''నామ లీలా గుణాదీనాముచ్చైర్భాషాతుకీర్తనమ్'' 7.

భగవానుని నామము, లీల, గుణము మున్నగు వానిని బిగ్గరగా పలుకుటను కీర్తనం అంటారు. ఇవే అంశాలను అన్నమయ్య పదాలకు అన్వయిస్తూ చినతిరుమలాచార్యుడు 'సంకీర్తన లక్షణం' లో తెలిపాడు.

''రంజనములు దుర్గుణ గణ
భంజనములు విమల కమలభవజనక గుణా
సంజనములు మజ్ఞాన ధ
నాంజనములు తాళ్ళపాకయన్నమ పదముల్ ॥4॥
..... గాయక నిక
రావనములు తాళ్ళపాక యన్నమపదముల్ ॥3॥'' 8.

చిన తిరుమలాచార్యుడు 'సంకీర్తన లక్షణము' అనే గ్రంథమే వ్రాయడంతో 'సంకీర్తన'ను ప్రక్రియగా స్పష్టీకరించాడు.

---

7. పుట 60 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

8. పుట 137 విజయరాఘవాచార్య, వి, 1935.

స్వయంగా పదకర్త, పద సంప్రదాయం తెలుగులో నెలకొల్పిన వంశజుల్నైన తాళ్ళపాక అన్నమయ్య పెదతిరుమలయ్యల వారసత్వం, చినతిరుమలాచార్యుని పదలక్షణ కర్తగా తీర్చింది. అన్నమయ్య వ్రాసిన సంస్కృత లక్షణ గ్రంథానికి, పెదతిరుమలాచార్యుని వ్యాఖ్యకి ఆంధ్రానువాదంగా తన లక్షణ గ్రంథాన్ని పేర్కొన్నాడు. [9]

3.1 సంకీర్తన లక్షణము - చినతిరుమలాచార్యుడు

చినతిరుమలాచార్యుడు పదము, సంకీర్తనం అను పదాలను పర్యాయంగా నే వాడారు. సంకీర్తనంలోని భక్తి, సంగీత, సాహిత్య, భాషా నియమం మొదల్నైన అంశాల గురించి ఈ గ్రంథంలో వివరించారు. కావ్య శరీరం వలె పద శరీరాన్ని గుర్తించి నిరూపించాడు.

> ''వాతము పిత్తముం గఫము వణ త సర్వ శరీర ధారణా
> హేతువులయ్యె గావున మహింజెలువొందెను ధాతు సంజ్ఞ నే
> రీతినే మాత్రముల్ పద శరీర సముద్భవ కారణంబుల్నై
> ధాతు సమాఖ్య లందె భరత ప్రముఖాఖిల మౌనిసమ్మతిన్'' [10]
>
> (పద్యం 26)

---

9. చూడుడు పుట 139 పద్యసంఖ్య 15, 16 విజయరాఘవాచార్య ,వి, 1935.

10. పుట 141 విజయరాఘవాచార్య, వి. 1935.

మాత్రాశ్రితములైన ధాతువులు పద శరీర నిర్మాణానికి కారణాలుగా చెప్పాడు. (ధాతు మాత్రాలను ప్రస్తుత కాలంలో సంగీతజ్ఞులు స్వరలయలుగా వ్యవహరిస్తున్నారు) అంటే లయాశ్రితములైన ధాతువులే పద శరీర సముద్భవానికి కారణాలు.

''సంకీర్తన నాయక పద సంప్రదాయం'' గురించి తాళ్ళపాక చినతిరుమలాచార్యుడు ఇలా వివరించాడు.

''రమణీయ సంగీత రత్నాకర ప్రబంధాధ్యాయమున నుక్తమయ్యె
బదము
సముచిత సంగీత చంద్రికాదేశ్శేశ యందు
మిక్కిలి దేటమయ్యె పదము
అతుల తత్సంవాదమ్మైనట్టి సంగీత చూడామణికి బల్మిచోటు పదము.

ధన్య సంగీత సుధాకరగ్రంథంబునందు
మిక్కిలి జెలువొందు బదము
తానెయిన్నిటికిని మూలమ్మైన భరత
మందు బంచరశాధ్యాయ మందు విమల
వృత్తి చూర్ణ నిబంధక వివిధ నామ
భవ్య లక్షణములకు నా స్పదము పదము'' ॥
(పద్యం - 19)

---

10. పుట 141 విజయ రాఘవాచార్య, వి. 1935.

11. పుట 140 విజయరాఘవాచార్య, వి. 1935.

అని సంగీత, నాట్యశాస్త్రాలను పద లక్షణ ప్రమాణానికి ప్రామాణాలుగా చూపాడు.

సంకీర్తనను ''పదమవయవ అవయవి'' అని పింగడించాడు. శరీరానికున్న అనేకావయవాల వలె పదానికున్న అనేకావయవాలను గురించి చెన్నను పేర్కొన్నాడు [12]. అవయవ పదము అంటే

''విదిత చతుష్పాదంబగు
నది మాత్రంబదియ భాతువ వయవ సంజ్ఞం
బదియ యని యన్నమార్యుడు
పదిలముగా భరతశాస్త్ర పద్ధతి బలికెన్'' [13]
(పద్యం. 25)

పద సంప్రదాయం, వివిధ పదాలు, పదనిర్మాణం, భాషా నియమాలు మొదలైనవి పేర్కొంటూ పదాలు దైవిక మనుష్య పరమైనవి.

''భావ రసాలంకృతి శ
య్యా విధముల దప్పులేక యందములగుచున్
దైవిక మానుష రచనా
పావన బంధంబులై పదములు వెలయున్'' [14].

---

12. పుటలు 434 - 458 ఆనందమూర్తి, వేటూరి 1979.
(వీరు తమ ''తాళ్ళపాక వారి సాహిత్యం - పరిశీలనం'' అను గ్రంథంలో విపులమైన చర్చ చేశారు.)

13. పుట 141 విజయరాఘవాచార్య, వి. 1935.

14. పుట 150 విజయరాఘవాచార్య, వి 1935.

అని పేర్కొనినారు.

'' దేహాత్మైక వివేకో
త్సాహంబును లోక వేద ధర్మాధర్మా
ద్వ్యూహాపోహంబుల గల
యాహరి సంకీర్త నంబులధ్యాత్మంబుల్ ॥61॥ ''15.

అధ్యాత్మికములు అయినవి సంకీర్తనములుగా స్వీకరించాడు. కుపదకారనింద, అన్యగీత చౌర్యంల గురించి తెలుపుతూ,

'' బూఱుగు కాయంగొఱికిన
నీరస తూలంబు దిశలసిండిన గతి ని
స్సార పదబంధ కవితా
పారీణుల పదము వోస్వ పదమ్మెయుండున్ ॥70॥

కూటసాక్షి సాక్ష్యగోరినం బలుకుట
యన్య విత్తములకు నాశపడుట
సభల నితర గీత చౌర్యంబు సేయుడు
భరతముని యొక్క పాదియనియె'' ॥71॥ 16.

సంకీర్తన ప్రక్రియకు 71 పద్యాలలో 'సంకీర్తనలక్షణాన్ని' వ్రాసి స్థాపించాడు.


---

15. పుట 148 విజయరాఘవా చార్య, వి. 1935.
16. పుట 150 విజయరాఘవా చార్య, వి. 1935.

4. భక్తి, సంకీర్తన - అధ్యయన పద్ధతి :

భక్తి వాఙ్మయాన్ని అధ్యయనం చేయవలసిన పద్ధతి ఇతర వాఙ్మయ అధ్యయనం కన్నా భిన్నంగా ఉంటుంది. భక్తి వాఙ్మయంలో ముఖ్యంగా సంకీర్తన ప్రక్రియలో భక్తి, సంగీతం, నృత్యం, సాహిత్యం అనే నాలుగు అంగాలు కలిసి ఉంటాయి.

సంకీర్తన కున్న మరో అర్థమే 'భగవంతుని గురించి బిగ్గరగా పాడటం, కనుక దీనికి భక్తితో నూ - సంగీత శాస్త్రజ్ఞులు కూడ పదాన్ని ప్రాచీన రూపంగా అభివర్ణిస్తారు. కనుక సంగీతం తోనూ — అభినయ ప్రస్తారం అధికంగా కలిగిన నృత్యాలలో (ఉదా: కూచిపూడి) పదానికున్న స్థానం ద్వారా నృత్యంతోనూ — ఉన్న అనుబంధాన్ని గుర్తించి సంకీర్తనను ప్రత్యేకంగా అధ్యయనం చేయాలి. షె ప్రక్రియా లక్షణాల సమాహార ప్రక్రియ ''సంకీర్తన''. కనుకనే తమ నాట్య ప్రక్రియకు లక్ష్యానికి, కొత్త దర్శనానికి - సిద్ధాంతాలు శాస్త్రాలు, లక్షణాలు వెలయించారు. వాటి ఆధారంగా నే వీటిని సమీక్షించాలి.



సంకీర్తన : రసస్థానం

పూర్వరంగం :

భారతీయ అలంకారశాస్త్ర గ్రంథాలలో రసాన్ని గురించి గంభీరమైన చర్చ జరిగింది. నాట్యశాస్త్రంలో రసనిష్పత్తి, సంఖ్య, స్వరూపాల గురించిన చర్చ ఉంది. తరువాతివారు రసాశ్రయాన్ని గురించి కూడ ప్రత్యేకించి చర్చించారు. ఏదైనా ఒక ప్రక్రియలో రసాన్ని గురించి పరిశీలన చేయాలంటే ముందుగా ఆ ప్రక్రియలో రసానికున్న స్థానాన్ని గుర్తించాల్సి ఉంటుంది. సంకీర్తనలో రసాన్ని నిరూపించాలంటే రూపక, కావ్య, నృత్య, భక్తి, సంగీతాలలో రసాన్ని గురించి- సంకీర్తనతో వాటికున్న సంబంధం వలన పరిశీలించవలసి ఉంటుంది.

1. భక్తి వాఙ్మయం : రస స్థానం

ప్రధానంగా భక్తి వాఙ్మయం ఉద్యమంగా వచ్చిన యుగంలో భక్తి ఉద్యమ కారులు తమ ధ్యేయానికి అవసరమైన సిద్ధాంతాలను, దర్శనాలను, సాహిత్యాన్ని, లక్షణ గ్రంథాలను వెలువరించారు. ముఖ్యంగా భక్తి వాఙ్మయానికంతటికీ అనువర్తించే రస సమీక్షను పరిశీలించి చివరగా సంకీర్తన - రసం అన్న విషయం చర్చించడమైనది.

ఇందులో అనుశీలించిన రూపక, కావ్య, సంగీత, నృత్య శాస్త్రాల చర్చ కూడ భక్తి వాఙ్మయాన్ని మిక్కిలి సంకీర్తనను దృష్టిలో ఉంచుకొని చేసినది.

భక్తి వాఙ్మయంలో రసానికి ఉన్న స్థానం, సంఖ్య, నిష్పత్తి, సంకీర్తనతో సంబంధం ఉన్న మిగిలిన ప్రక్రియలతో తులనాత్మకంగా పరిశీలించి వివరించడమైనది.

రూపకం :

భరతుడు నాట్యశాస్త్రంలో రసానికున్న స్థానం అంటూ ప్రత్యేకంగా రస స్థానాన్ని గురించి చెప్పకున్నా, రస నిష్పత్తిని గురించి చెబుతూ రస ప్రాధాన్యాన్ని వివరించాడు.

1. ''రసహీనమ్మై ఏ అర్థమును ప్రవర్తింపదు. అట్టి రసము విభావ - అనుభావ - వ్యభిచారి భావముల సంయోగము వలన నిష్పన్నమగును''. (1) {6 - 32}

2. ''రూపకమున గాని, కావ్యమందు కాని రసమే ముఖ్యమనియు, రసముగా పరిణమించని లేదా రసమునకు పోషకమును కాని ఏ అర్థమును {భావమును} దాని యందుండరాదని సారాంశము''. [2]

---

1. నహిరసాదృతే కశ్చిద పర్థః ప్రవర్తతే
తత్ర విభావాను భావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తి :

పుట : 196 శ్రీ రామ అప్పారావు, పోణంగి 1959.

2. పుట 196 శ్రీ రామ అప్పారావు, పోణంగి 1959.

అన్న విచారణ వలన నాటకంలో రసానికున్న ప్రాధాన్యాన్ని భరతుడు వివరించాడు. వీటిని నాట్య రసాలని పేర్కొన్నాడు.

> ''భావాభినయములలో సంబద్ధములైన స్థాయి భావములను చర్వణ చేయుచు బుధులు మనో వ్యాపారముచే (మనసుచే) ఆస్వాదించుచున్నారు. అందుచేతనే ఇవి 'నాట్య రసము' లనబడుచున్నవి''. 3.

<u>కావ్యం :</u>

సాహిత్యాలంకార శాస్త్ర గ్రంథాలలో రస స్థానం అనేక మార్లు చర్చింపబడింది. మొట్టమొదటి కావ్యశాస్త్రం భామహుని 'కావ్యాలంకారము'లో రసానిది అలంకార స్థానం అని గుర్తించాలి.

> ''స్పష్టముగా చూపబడిన శృంగారాది రసములు కలది రసవ దలంకారము. ఎట్లనగా :- దేవియైన పార్వతి బ్రహ్మచారి వేషములో నున్న ఆ శివుని (విషయమున) అవిరోహితమై (అనగా ముసుగు లేనిదై) వచ్చెను.'' 4.

---

3. ''భావాభినయ సంబద్ధాన్ స్థాయి భావాంస్తథా బుధాః
ఆస్వాదయంతి మనసా తస్మాన్నాట్య రసాః స్మృతాః

పుట 198 శ్రీరామ అప్పారావు, పోణంగి, 1959.

4. రసవద్దర్శిత స్పష్ట శృఙ్గారాది రసం యథా
దేవీ సమాగమద్ధర్మ మస్కరిణ్యతి రోహితా (3 - 6)

పుట 72 పుల్లెల శ్రీరామచంద్రు, 1987

అయితే భామహుడు శాస్త్రమును గురించి చెపుతూ 'కావ్యరసము'[5] అన్న ప్రయోగం చేశాడు. తరువాత వచ్చిన దండి కూడ రసాన్ని అలంకారంగానే గ్రహించాడు.

''అత్యంతము ప్రియమైన విషయమును చెప్పుట ప్రేయోలంకారము. రసముచే సుందరమైనది రసవదలంకారము. అత్యధికమగు గర్వమును బోధించునది ఊర్జస్వి అలంకారము. అతిశయము కూడ వాచ్య శోభాకరత్వ రూప మగు ఉత్కర్షతో కూడినది''.[6]

వామనుడు రసాన్ని కాంతి గుణంగా అభివర్ణించాడు.

''దీప్త రసత్వము కాంతి'', దీప్తమైన శృంగారాది రసములు కలది దీప్త రసము. దీప్త రసమైన దాని ధర్మము దీప్త రసత్వము అనగా శృంగారాది రసములు స్పష్టముగ ఉద్దీప్తములైనచో అది కాంతి గుణము''.[7]

---

5. స్వాదు కావ్యరసోన్మిశ్రం శాస్త్రమప్యుప యుఞ్జతే
ప్రథమా లీఢమధవః పిబన్తి, కడు భేషజమ్. (5 - 3)
పుట 122 శ్రీరామ చంద్రుః పుల్లెల 1979 (బి)

6. ప్రేయః ప్రియ తరాఖ్యానం రసవద్రస పేశలమ్
ఊర్జ స్విరూఢాహఙ్కారం యుక్తోత్కర్షంచ తత్త్రయమ్.
పుట 177 శ్రీరామ చంద్రు, పుల్లెల 1981 (ఎ)

7. దీప్త రసత్వం కాన్తిః (3 - 15)
దీప్తాః రసాః శృఙ్గారాదయో యస్య సదీప్త
రసః తస్య భావో దీప్త స్తత్వం కాన్తిః
పుట 89 శ్రీరామ చంద్రు, పుల్లెల 1981 (బి)

అని ఆత్మగా రీతిని పేర్కొన్నాడు.[8] అయితే రసానికి ఆత్మ స్థానం కావాలంటు కూడ అన్వయిస్తుందని రసధ్వని ఆత్మగా ఆనందవర్ధనుడు పేర్కొన్నాడు.

> " రసము వాచ్యముగా, గాక వ్యంగ్య రూపముగా నుండవలయును. మరియు రస భంజకములయిన దోషములను విడనాడవలయును. రస వ్యంగ్యము వలెనే వస్త్వలంకార వ్యంగ్యములు గూడ గ్రాహ్యములే. పూర్వాలంకారికులు దావరించినట్లు, రసమలంకారములో {రసవదలంకారం} జేరదు. రసము కావ్య జీవితము. ఆత్మగా నుండ దగిన వాని నలంకారముగా పరిగణించుట యసమంజసము. " [9]

అను ఆనందవర్ధనుని వివరణయే కావ్యశాస్త్రంలో రసాన్ని ఆత్మ స్థానానికి తిరిగి చేర్చి స్థిరపరచింది. తరువాత వచ్చిన లక్షణ కారులు 'వాక్యం రసాత్మకం కావ్యం' విశ్వనాథుడు, 'రమణీయార్థ ప్రతిపాదకశబ్దః కావ్యం' అని అన్న జగన్నాథుడు రసానికి మరింత ప్రాధాన్యమిచ్చారు.

---

8. రీతి రాత్మ కావ్యస్య {1 - 6}

పుట 8 శ్రీరామ చంద్రు, 1981 [illegible]

9. పుట 98 సూర్యనారాయణశాస్త్రి, సంస్థానము 1976.

<u>నృత్యం :</u>

నాటకం నుండి వేరు పడిన నృత్యం [10] నృత్య రసాన్ని ఆవిష్కరింప జేసుకుంది. నృత్యంలో కూడ రసానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారు. నాట్యం లోని నాలుగు అంగాలలో రసం కూడ ఒకటి.

> ''ఋగ్వేదం నుంచి పాఠ్యం, యజుర్వేదం నుంచి అభినయాలు, సామవేదం నుంచి గానం, అథర్వణ వేదం నుంచి రసాలు గ్రహించి, ధర్మ - కామ - అర్థ - మోక్షాలను ప్రసాదించే శక్తి గల ఈ నాట్య శాస్త్రాన్ని బ్రహ్మ రచించినాడు''. [11]

అంటూ నృత్యంలో రసానికి ఉన్న ఉన్నత స్థానాన్ని నందికేశ్వరుడు 'అభినయ దర్పణం'లో తేటపరచాడు.

---

10. నాట్యశాస్త్రంలో నాట్యం ప్రధానంగానూ, నృత్యం అనుషంగికంగానూ భరతముని వివరించినాడు. నాట్యశాస్త్ర రచన తరువాతనే నృత్యం ప్రత్యేక కళగా రూపొందిందని విమర్శకుల అభిప్రాయం. అట్లా ప్రత్యేకంగా రూపొందిన నృత్య కళ కోసం వెలసిందే ఈ 'అభినయ దర్పణం'.

    పుట 18, శ్రీరామ అప్పారావు, పొణంగి, 1987.

11. ''ఋగ్యజుస్సామ వేదేభ్యో వేదాచ్చ అథర్వణః క్రమాత్ ॥

    పాఠ్యంచాభినయం గీతం రసాన్ సంగృహ్య పద్మజః ॥2 - 15॥

    వ్యరచచ్ఛాస్త్ర మిదం ధర్మం కామార్థమోక్షదమ్ ॥2 - 16॥

    పుట 15 - 16 శ్రీరామ అప్పారావు, పొణంగి 1987.

<u>సంగీతము</u> :

సంగీతశాస్త్రకారులు సాహిత్య ప్రధాన గీతాలను 'కీర్తన'లని సంగీత ప్రధాన గీతాలను 'కృతు'లని అంటారు. భక్తి ప్రధానమైనవి కీర్తనలు. నవరసాలు లేక 'గానరస' ఆవిర్భావ ప్రధానమయినవి 'కృతులు' అంటూ రెండుగా కృతులను వర్గీకరించారు ఆచార్య పి. సాంబమూర్తిగారు తమ "South Indian Music" అను గ్రంథంలో.

రసానుగుణంగా జాతులను, స్వరములను ప్రయోగించాలని నాట్యశాస్త్రంలో (అధ్యాయం. 29) భరతుడు నిరూపించాడు. సంగీతములో కూడ రసానికి ఉన్నత స్థానం యివ్వబడినది.

<u>భక్తి వాఙ్మయము</u> :

భక్తి ప్రధానంగా చేసుకొని దానికి రసస్థానాన్ని కల్పించిన, భక్తి వాఙ్మయంలో, రసాన్ని అధిదేవతగా పూజించారని చెప్పవచ్చు.

> ''వాస్తవ మయిన రసం భక్తి రసమే ఎందుకంటే అది సంపూర్ణానందమయం. శృంగారాది కావ్యరసాలు దానికంటే ఎంతో క్షుద్రమయినవి. సూర్యుడికి మిణుగురు పురుగులకు ఉన్న భేదమే పూర్ణ రసమైన భగవద్భక్తికి, శృంగారాది రసాలకు ఉన్నది.''. 13.

---

12. పుట 1 - 79, 180 Prof. P. Sambamurthy, 1990 [5th ed]

13. పరిపూర్ణ రసా క్షుద్ర రసేభ్యో భగవద్రతిః
ఖద్యోతేభ్య ఇవాదిత్య ప్రభేవ బలవత్తరా ''.
పుట 137 సుబ్రహ్మణ్యం జి.వి. , 1991.

అను మధుసూధన సరస్వతి నిర్ణయం వలన ''భక్తి - రసము'' అను అవిభాజ్య సూత్రం గోచరమౌతుంది.

2. భక్తి వాఙ్మయము : రస సంఖ్య

నాట్య నృత్య, సంగీత అలంకార శాస్త్రాలలో అభినవగుప్తుని కాలం వరకు ఎనిమిది రసాలు మాత్రమే ప్రతిపాదించబడినయి. అభినవ గుప్తుని తరువాత శాంతం కూడ చేర్చబడింది. అయితే ప్రతిప్రక్రియలో ప్రక్రియా పరమైన రసాలు ప్రతిపాదించబడినాయి. నాట్యరసము నృత్యరసము, గాన రసము, కావ్యరసము అనువి సూచించారు. ప్రక్రియా పరంగా వీటిని విశదీకరించవచ్చు. కావ్యాలంకారికులు రస సంఖ్యను గూర్చిన చర్చ అనేక మార్లు చేశారు. అది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. నాటక, నృత్య, సంగీతాలలో ఎనిమిది రసాలు నిరూపించి, నాట్య నృత్య గాన రసాలూ ప్రతిపాదించబడినాయి. లేక ఆయా ప్రక్రియలలో ప్రక్రియా రసాలు చేర్చబడినాయి. నాట్య రసము, గాన రసము, ప్రతిపాధించబడినవి.

రూపకం :

మొదట నాటక పరంగానే రసచర్చ సాగింది. తరువాత అది అన్ని శాఖలకు ఆయా శాఖల తత్వాలననుసరించి సాగింది, భరతుడు ఎనిమిది రసాలను ప్రతిపాదించాడు.

"శృంగార, హాస్య కరుణ రౌద్ర వీర భయానక బీభత్స అద్భుతములు"[14]

వీటన్నింటినీ కలిపి 'నాట్య రసము'[15]లు అన్నారు.

"భావ - అభినయములతో సంబద్ధములైన స్థాయి - భావములను చర్వణ చేయుచు బుధులు మనోవ్యాపారముచే (మనసుచే) ఆస్వాదించుచున్నారు. అందుచేతనే ఇవి 'నాట్య రసములు" అనబడినవి.

భరతుని ప్రతిపాదనలో శాంత రసము లేదు. తరువాతి కాలంలోనే శాంతం శమం స్థాయీ భావంగా రస స్థానానికెక్కింది.[16]

<u>కావ్యం :</u>

కావ్యంలోనే రస సంఖ్య అనేక మారులు మారుతూ వచ్చింది. భరతుని రసవాదాన్ని ఆత్మగా కాదనినా అలంకార స్థానం ఇచ్చినా భామహ దండ్యాచార్యులు రసాలను ఎనిమిదింటినే పేర్కొన్నారు. భామహుడు 'కావ్యరస' శబ్దాన్ని వాడారు.

---

14. "శృంగార - హాస్య - కరుణా - రౌద్ర - వీర - భయానకాః
బీభత్సాద్భుత - సంజ్ఞౌ చేత్యష్టౌ - నాట్యేరసాః స్మృతాః (6-15)
పుట 192 శ్రీరామ అప్పారావు, పోణంగి, 1959.

15. "భావాభినయ సంబద్ధాన్ స్థాయి భావాంస్తథా బుధాః ।
ఆస్వాదయంతి మనసా తస్మాన్నాట్య రసాః స్మృతాః ।। (6-33)
పుట 198 శ్రీరామ అప్పారావు, పోణంగి, 1959.

16. చూడుడు: పుట 291 - 304 సూర్యనారాయణ శాస్త్రి, సన్నిధానము, 1976.

''మధురమ్మైన కావ్యరసముతో మిశ్రమ్మైన శాస్త్రమును కూడ ఉపయోగింతురు. ముందుగానే తేనె నాకి తరువాత చేదైన మందును కూడ తాగుదురు కదా ?.''

అంటూ 'కావ్యరసము' అన్న కొత్త రసాన్ని ప్రక్రియా పరమ్మైన రసంగా వివరించాడు. సాహిత్య అలంకార శాస్త్రగ్రంథాలలో ప్రధానంగా 9 రసాలు పేర్కొనబడినాయి. రుద్రటుని 'ప్రేయసు' సాహిత్య దర్పణంలో 'వాత్సల్య' మొదల్నైనవి పేర్కొనబడినా తరువాత సమర్థించబడలేదు.

ఇదిలా ఉండగా రస సంస్కరణ వాదులు ప్రతిపాదించిన శాంతము, శృంగారము (భోజుని శృంగార ప్రకాశిక) కరుణ (భవభూతి) అద్భుతము (నారాయణుడు) కూడ అందరి అంగీకారాన్ని పొందలేక పోయాయి.

నృత్యం :

క్రీ.శ.3,4 శతాబ్దాలలో కోహలునిచే ప్రథమంగా నృత్య ప్రక్రియ అభివృద్ధి పరచబడినది. 18. నాట్యశాస్త్రంలో వలె ఎనిమిది రసాలే నృత్యంలో కూడ వర్తించినవి. ధనంజయుడు నృత్యానికి శాంతం అంగీకృతం కాదనినా, అభినవ గుప్తుడు నృత్యానికి కూడ శాంతాన్ని అనుశీలించాడు. దీనితో నృత్యంలో కూడ నవరస సంఖ్య ప్రాచుర్యాన్ని పొందింది.

---

17. స్వాదు కావ్య రసోన్మిశ్రం శాస్త్ర మప్యుపయుఞ్జతే
ప్రథమా లీఢ మధవః పిబన్తి కటు భేషజమ్ (5 - 3)
పుట 122 శ్రీ రామచంద్రః పుల్లెల , 1979, (బి)

18. చూడుడు. పుటలు 130 - 131 శ్రీరామ అప్పారావు, పొణంగి 1959

<u>సంగీతము:</u>

భక్తికి అనుషంగికంగా సాగిన సంగీతము స్వతంత్ర ప్రక్రియగా సంగీత శాస్త్రాన్ని వెలయించుకొని 12వ శతాబ్ది తరువాత తనదైన ప్రక్రియా వైవిధ్యాన్ని సంతరించు కుంటూ 16-17 శతాబ్దికి స్థిరపడింది. భరతుడు నాట్యశాస్త్రంలో 29వ అధ్యాయంలో రసానుగుణంగా జాతులు, షడ్జగ్రామజాతులు, మధ్య గ్రామజాతులు, స్వరాలు ఏవిధంగా వినియోగించుకోవాలో నిర్ణయించారు.[19] శారంజ్ఞ దేవుడు స్వరానికి రసానికి ఉన్న సంబంధాన్ని నిరూపించాడు.

| | |
|---|---|
| షడ్జమము, రిషభము | - వీర, అద్భుత, రౌద్ర |
| ధైవతము | - భీభత్సము, భయానకము |
| గాంధారము, నిషాదము | - కరుణ |
| మధ్యమం, పంచమం | - హాస్య, శృంగారాదులను |

వెలయించడానికి ఉపయోగింప వచ్చునని పేర్కొన్నాడు.[20]

---

19. చూడుడు. పుట 778 - 9 శ్రీరామ అప్పారావు, పోణంగి 1959.

20. ''పంక్తి, రుష్టికు జగతీత్యామార్భుందాంసి సాదిషు
సరేవీరే 2 ద్భుతే రౌద్రౌ ధో భీభత్సే భయానకే
కార్యౌగ నేతు కరణౌ హాస్య శృంగారయోర్మ పౌ ॥
పుట 38 గంధం శ్రీరామమూర్తి, 1966.

సాహిత్యాలంకారికుల నుండి వచ్చిన నవరసాలే కాక సంగీతానికున్న ప్రక్రియాపరమైన రసానందాన్ని గాన రసంగా పి. సాంబమూర్తి గారు పేర్కొన్నారు.[21] గానరసాన్ని పూర్వీకులు చర్చించకపోవడానికి కారణం భక్తితో అనుసంధానించబడిన సంగీతమే ఉండటం కారణంగా వారు పేర్కొన్నారు. మనోహర సంగీతంతోను, వాద్య సంగీతంతోను వచ్చే ఆనందం గానరసమని వారు సూచించారు. [illegible]

శారంఙ్గదేవుని రస నిష్పత్తిలో 8 రసాలనే పేర్కొన్నాడు. సంగీత సుధాకరంలో శాంత రసాన్ని శాంత బ్రహ్మ రసాలుగా విభజించి నిరూపించారని శ్రీ సన్నిధానము సూర్య నారాయణ శాస్త్రి గారు తమ 'కావ్యాలంకార సంగ్రహము' లోని వ్యాఖ్యలో పేర్కొన్నారు.[22] సంగీతంలో చేర్చిన శాంత రసం అర్వాచీనమైనదే.

[illegible]

---

21. పుట 179, సౌత్ ఇండియన్ మ్యూజిక్, 1990.

23. ముఖ్యస్య పంచధా శాస్త్రః ప్రీతః ప్రేయాంశ్చ వత్సలః
మధురశ్చేత్యమీ జ్ఞేయా యథా పూర్వమనుత్తమాః
(5-115)
పుట 408. వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల 1985

24. హాసో ద్భుతస్తథావీరః కరుణోరౌద్ర ఇత్యపి
భయానకః సబీభత్స ఇతి గౌణశ్చసప్తధా ॥
పుట 408 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల 1985

22. "బ్రహ్మోనామ రసస్సర్వా ప్రపంచో త్రైక్యరూపకః
నిత్యః స్థిరోఽనంత ఏవాయం శాంతస్తస్య ప్రకీర్తితః ॥
పు. 297 సూర్యనారాయణ శాస్త్రి, సన్నిధానము 1976

భక్తివాఙ్మయము:-

రూపగోస్వామి 'భక్తిరసామృత సింధు' లో భక్తిరసాన్ని మాత్రమే ప్రతిపాదించాడు. అయితే దాని ముఖ్య, గౌణ భేదాలను సూచించారు.

ముఖ్య భక్తిరసము:-

'ముఖ్యరసము శాంతము, ప్రీతి, ప్రేయసు, వత్సలము, మధురము అను భేదములతో ఐదు విధములు. వీనిలో వెనుకటివి క్రమముగా తరువాతి వానికంటే నికృష్టములు' [23]

గౌణ భక్తిరసము:-

'హాస్యము, అద్భుతము, వీరము, కరుణ, రౌద్రము, భయానకము, బీభత్సము ఈ యేడును గౌణ రసములు' [24]

మధుసూదన సరస్వతి 'భగవద్భక్తి రసాయనం' లో

''భక్తి : ఏవ పరిపూర్ణ రసః''

అని ప్రతిపాదించాడు.

హిందీలో భారతేందు హరిశ్చంద్రగారు ప్రాచీన సంప్రదాయంపట్ల నిష్ఠను వ్యక్తీకరిస్తూ కూడా రస సంఖ్య నియమితిని గట్టిగా నిరసించారు.

''భలే ! రసాలను అంగీకరించడం కూడా వేద ధర్మాన్ని అంగీకరించినట్లే. ఏది వారికి ఉన్నదో దాన్ని అంగీకరించడం లేకపోతే పతితుడు కావడం ! రసం అనుభవ సిద్ధమయిన విషయం. దీనిని అంగీకరించడానికి ప్రాచీనుల అవసరం లేదు. అది (రసం) అనుభవంలోని వస్తే ఒప్పుకోండి, లేకపోతే లేదు''. [25]

రస ఉపభేదాలను గురించి కూడ ఆలోచించాలనీ మూలరసాల గురించి మాత్రమే దృష్టి కేంద్రీకరించకూడదని వివరించారు.

హిందీలో హరిఔధ్, మరాఠీలో డా. వాటేలాంటి వారు వాత్సల్య రస ప్రతిష్ఠ చేశారు. అలాగే హిందీలో సేఠ్.కన్హైయాలాల్, పోద్దార్, మరాఠీలో చాఫేకర్, వాటే మొదలైన వారు భక్తి రస కల్పన చేసిన ఆధునిక శాస్త్రాలంకారికులు.

## 3. భక్తి వాఙ్మయం : రసనిష్పత్తి

రూపకము, నృత్యము, కావ్యము, సంగీతము, భక్తి వాఙ్మయాలను ప్రక్రియాపరంగా గమనించినట్లయితే రసము ఎవరియందు నిర్దేశితమవుతుంది అనేది స్పష్టీకరింపబడుతుంది. కాలానుగుణంగాను, ప్రక్రియాపరంగాను రసం ఎక్కడ ఉద్భవిస్తుందో అలంకారశాస్త్ర గ్రంథాలలో చర్చించారు.

---

25. పుట 265 , డా॥ నగేంద్ర, (అ) భీమ్‌సేన్ నిర్మల్, 1985.

రూపకం :

భరతుని రసనిష్పత్తి సూత్రానికి భట్టలోల్లటుని చేతనే ప్రప్రథమంగా రస నిష్పత్తి ఎవరి యందు జరుగును ? అన్న వ్యాఖ్య చేయబడింది. భరతుని మతంలో అది సామాజికుని కొరకే ఉత్పత్తి చేయబడింది.

> ''భావ అభినయములలో సంబద్ధములైన స్థాయి భావములను చర్వణ చేయుచు బుధులు మనో వ్యాపారముచే (మనసుచే) ఆస్వాదించుచున్నారు. అందుచేతనే ఇవి 'నాట్య రసము లనబడినవి.''[26]

ప్రత్యేకంగా సూత్రీకరించి చెప్పుకున్నా సమాజం, సమాజికుని కొరకు ఈ ప్రక్రియ అన్నది స్పష్టమైన విషయము.

కావ్యం :

మొట్టమొదట రసము ఎక్కడ ఉద్భవిస్తుంది అను ప్రశ్న ఉదయించింది. భట్టలోల్లటుని (క్రీ.శ.800-840) వాదనలోనే. భరతుడు రసము సామాజిక నిష్ఠము అని ప్రత్యేకంగా చూపకున్నా సూచించాడు. భట్టలోల్లటుడు రసము నాయక నిష్ఠము అది ఉత్పాద్యము లేక జన్యము లేక కార్యము. నటుని యందు ఉన్నట్లుగా భాసించును. సామాజకుని యందు రామాది నాయకనిష్ఠమగు రసము స్ఫురించును. దాని వలన చమత్కారము కలిగి ఆనందించును. దీనిని ఉత్పత్తి వాదము అన్నారు.

---

26. ''భావాభిన య సంబద్ధాన్ స్థాయి భావాంస్తథాబుధాః
ఆస్వాదయంతి మనసా తస్మాన్నాట్య రసాః స్మృతాః (6-33)

పుట 198 శ్రీరామ అప్పారావు, పోణంగి, 1959.

శ్రీ శంకుకుడు (క్రీ.శ. 840) అనుమితి వాదమును ప్రవేశపెట్టాడు. ''నటుడు అభినయించు విభావానుభావ వ్యభిచారులయొక్క సంయోగము వలన, అనగా గమ్యగమక భావము వలన, అనగా విభావాదులెచ్చట నుండునో అచ్చట తప్పక రత్యాదులుండును'' అను తార్కిక వ్యాప్తి వలన సామాజికుడు నటుని యందు రత్యాదుల ననుమానించుచున్నాడు. ఆ నట గత రత్యాది స్థాయి భావమే సామాజికుడు అనుభవించుచున్నాడు. శ్రీ శంకుకుని మతాను సారం రసము నటనిష్ఠమే.

భట్ట నాయకుడు (క్రీ.శ. 900-1000) రసము సామాజిక నిష్ఠమని చెప్పాడు. అభినవ గుప్తుడు (క్రీ.శ 980 - 1020) సామాజికుడు 'వాసన' చేత నాయకాభేదమును పొంది సాక్షాన్నాయక రసానుభవమును పొందునని స్వీకరించారు.

<u>నృత్యం:</u>

నందికేశ్వరుడు (3వ శతాబ్ది) తన అభినయదర్పణంలో సామాజికుని యందే రసనిష్పత్తి జరుగునని స్పష్టంగా పేర్కొన్నాడు.

> ''నాటకాశ్రయములైన విభావ-అనుభావాదులను వ్యక్తం చేస్తూ, సహృదయులందు రసాన్ని ఉత్పత్తి చేస్తూ, నటుని యందు ఉండే అర్థం (వ్యాపారం) 'అభినయం' అనబడుతుంది.'' 28.

---

27. చూడుడు. పుట 282-283 సన్నిధానము సూర్య నారాయణశాస్త్రి, 1976

28. అభివ్యంజ. న్విభావానుభావాదీన్ నాటకాశ్రయాన్
ఉత్పాదయన్ సహృదమే రసజ్ఞానం నిరంతరమ్
అనుకర్తృస్థితో యోఽర్థోఽభినయస్స ఽభిధీయతే (60)
పుట 46 పోణంగి శ్రీరామ అప్పారావు 1987.

అయితే సాహిత్య అలంకారశాస్త్ర ప్రభావం వలననో ఏమో శారదాతనయుడు {1175-1250} తన 'భావ ప్రకాశనము' లో నటులకు రసాశ్రయ యోగ్యత ఉండదు అని ప్రత్యేకంగా చెప్పి,

> ''.... సామజికుల కాస్వాద్యమావములగునవి యన్నియు రస పద వాచ్యములగును. అవస్థాదుల విభేదాను సారమున ప్రకృతులు భిన్న భిన్నములయినందు వలన నాయా ప్రకృత్యనుసారమున నాయా రసముల నాస్వాదింతురు.'' 29.

సామాజికునికే రసయోగ్యత అని స్పష్టీకరించారు.

భక్తి వాఙ్మయము :

సహృదయ, సామాజిక, బుధ మొదలైన పారిభాషిక పదములచే రసము సామాజిక నిష్ఠయని నాట్య, నృత్య శాస్త్రాలు నిరూపించాయి. భక్తి వాఙ్మయశాస్త్ర కారులు భక్తి రసము ''భక్తు'' ని యందే జరుగునని స్పష్టంగా పేర్కొన్నాయి.

---

29. తస్మాత్సామాజికైః స్వాద్యా రసవాచ్యాభవంతితే
ప్రకృతినాం చ భిన్నత్వా దవస్థాది విభేదతః
{ 2 - 135 }
పుట 89 మాధవ రామశర్మ, జమ్మలమడక, 1973.

''రతి ముఖ్యము గౌణమునని రెండు విధములు. రతికి కారణ కార్య సహాయ రూపముతో చెప్పబడిన కృష్ణుడు మునుగు వారి శ్రవణముచే తద్వాచకమగు శబ్దము ద్వారా 'వీరు కృష్ణాదులు' అను జ్ఞానము కలిగినది. అభినయాదుల యందు దర్శనాదుల ద్వారా తెలియబడిన లేదా మనస్సులో భావన ద్వారా కూడ జ్ఞానము కలిగినచో ఈ రతి విభావాను భావ సంచారణ భావములను పొందుచున్న కృష్ణ భక్తుల కడ రసమగును.''[30]

అని 'భక్తి రసామృత సింధు:' లో రూపగోస్వామి పేర్కొన్నారు. దానిని మరింత స్పష్టంగా మరో శ్లోకంలో

''ఆ విధముగ విభువాను భావ రూపముల్నైన శ్రీకృష్ణానుభవముచే పుట్టిన ఒకానొక అద్భుత పరమానంద చమత్కారమయమ్మైన రసమును భక్తులు సాక్షాత్తుగా అనుభవించు చుందురు.''[31]

---

30. రతిర్విధాపి కృష్ణాద్యైః శ్రుతైరవగతైః స్మృతైః
తైర్విభావాదితాం యద్భి ర్భక్తేషు రసోభవేత్ ॥ 5 - 79 ॥
పుట 398 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

31. తదత్ర సర్వథా సాక్షాత్కృష్ణ ద్యనుభవాద్భుతః
ప్రౌఢానన్ద చమత్కారో భక్తైః కోఽ ప్యనురస్యతే
పుట 398 వాసుదేవశాస్త్రి జన్నాభట్ల, 1985.

అని వివరించారు.

మధుసూధన సరస్వతి 'భక్తి రసాయనం'లో 'బోద్ధ' నిష్ఠమని పేర్కొన్నాడు. భోజ్యమైన విషయమును గ్రహించువాడు బోద్ధ అని అర్థం. అనగా సామాజికుడు లేక భక్తుడని భావించవచ్చు.

4. భక్తి వాఙ్మయం : రసనిష్పత్తి :

నాట్యం నుండి విడివడిన ప్రతి ప్రక్రియా తమ ప్రక్రియకు అనుగుణంగా రస నిష్పత్తిని వివేచించాయి. నాట్యశాస్త్రం తరువాత వచ్చిన నృత్య, సంగీత, సాహిత్య, భక్తి, వాఙ్మయ అలంకారశాస్త్ర గ్రంథాలు రస నిష్పత్తి గురించి చర్చించాయి.

రూపకం :

భరతుడు నాట్యశాస్త్రంలో రసనిష్పత్తి సూత్రాన్ని నిర్దేశించాడు.

''రసహీనమ్మై ఏ అర్థమును ప్రవర్తింపదు. అట్టి రసము విభావ- అనుభావ - వ్యభిచారి భావముల సంయోగము వలన నిష్పన్నమగును.'' 32.

ఈ నిష్పత్తి సూత్రం అనేక మంది అలంకారికులు అనేక విధాలుగా చర్చించారు. ఈ సూత్రం తరువాత

---

32. నహిరసాదృతే కశ్చిద ర్థః ప్రవర్తతే

తత్ర విభావానుభావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తిః (6 - 31)

పుట 196 శ్రీరామ అప్పారావు, పోణంగి, 1959.

''వాచిక - ఆంగిక - సాత్త్వికాభినయములచే ప్రదర్శితములగు చున్న వివిధములగు భావములచే వ్యంజితములైన స్థాయి భావములను సమనస్కులైన ప్రేక్షకులు ఆస్వాదించుచు హర్షాదులను పొందుచున్నారు.[33]

అని భరతుడు గద్యపర్శలో వివరించారు.

<u>నృత్యం :</u>

నందికేశుడు 'అభినయ దర్పణం' లో రసము ఎలా ఉద్భవిస్తుందో నృత్య పరంగా పేర్కొన్నాడు.

''(ఆ నర్తకియొక్క) హస్తం ఏ స్థానంలో ఉన్నదో, దృష్టి తదనుగుణంగా ఉండవలెను. దృష్టి ఎక్కడ ఉన్నదో ఆమె మనస్సు అక్కడ లగ్నం కావలెను. మనస్సు ఎక్కడ లగ్నమైనదో తదనుగుణంగా భావం వ్యక్తం కావలెను. భావం ఎక్కడ సువ్యక్త మవుతుందో అక్కడ రసం తప్పక నిష్పన్న మవుతుంది.''[34]

---

33. పుట 197 శ్రీరామ అప్పారావు, పోణంగి, 1959.

34. యతోహస్త స్తతో దృష్టిః యతో దృష్టిస్తతో మనః
యతో మనః స్తతో భావో యతో భావస్తతో రసః (2-57)
పుట 42 శ్రీరామ అప్పారావు, పోణంగి, 1987.

ఈ రసాన్ని ఆవిష్కరింపజేసే సాధనాలుగా ' నర్తకి గీతాన్ని కంఠంతో ఆలపిస్తూ, అర్థాన్ని హస్తాలతో ప్రదర్శిస్తూ, భావాలను కన్నులతో ప్రదర్శిస్తూ, తాళాన్ని పాదాలతో పాటించవలెను.'' 35.

అని వివరించాడు. ఇవేకాక ఆహార్య, ఆంగికాలు, వాచక అభినయాలు ఎలా రసనిష్పత్తికి దోహదం చేస్తున్నాయో శారదాతనయుడు భావ ప్రకాశములో విశదీకరించాడు.

యథా స్థాన ప్రవిష్టములయిన విభావాదులచే,
ఆహార్యాంగిక వాచికాభినయములచే
సముల్లసితము లయిన స్థాయి భావములు
రసాత్మతను పొందుచున్నవి'' 36.

నృత్యంలో కూడ ఆహార్య, ఆంగిక, వాచక అభినయాలు రసనిష్పత్తికి హేతు భూతము లౌతున్నవి.

---

35. కంఠేనా 22 లంబయే ద్గీతం హస్తేనార్థం ప్రదర్శయేత
చక్షుర్భ్యాం దర్శ యేద్భావం పాదాభ్యాం తాలమంచరేత్ {2 - 56}
పుట 42 శ్రీరామ అప్పారావు, హేళంగి {1987}.

36. విభావాద్యైర్యథాస్థాన ప్రవిష్టైః స్థాయినిర్య స్థ్రులాః
చతుర్విధాభ్యభినయై ః ప్రపద్యంతే రసాత్మతామ్ { 2 - 90}
పుట 80, మాధవ రాయశర్మ, అమ్ముల మడక, 1973.

<u>సంగీతం :</u>

స్వరముల ద్వారా రసనిష్పత్తి జరుగుతుందని శారంజ్ఞ దేవుడు 'సంగీత రత్నాకరం'లో వివరించారు. అంతేగాక యే రసానికి ఏ స్వరాలు సహకరిస్తాయో కూడ ఈ వివరణ వలన తెలుస్తుంది.

> "Ṣaḍja and ṛṣabha are employed in the expression of heroism (vira), wonder (adbhuta) and wrath (Raudra), Similarly dhaivata is used for abhorrence (Bibhatsa) and terror (Bhayānaka), gāndhāra and nishāda for pathos (Karuṇa) and madhyama and pañchama for mirth (Hāsya) and Conjugal love (Śṛngāra)" 37.

సంగీతం నాద ప్రధానమైనది. ఇచట అభినయాదులు లేవు. శబ్దార్థాలు లేవు. కేవలం నాద ప్రధానమైనది. అనగా సప్త స్వరముల ద్వారానే రసనిష్పత్తి జరుగుతుంది.

---

37. "పర్క్ రుషీకజగ తేత్రాహుష్మందాంసి సాదిషు
సరీ వీరేఽద్భుతే రౌద్రే ధో బీభత్సే భయానకే
కార్యౌ గనీతు కరుణే హాస్య శృంగార యోర్మపౌ" ॥
పుట 153, Sthringy R.K. 1991.

కావ్యం :

భామహ దండ్యాదులు రస నిష్పత్తిని ఎటువంటి చర్చ చేయలేదు. భట్టలొల్లటుడు, శ్రీ శంకుకుడు, భట్టనాయకుడు రసనిష్పత్తి ఎవరిలో జరుగుతుందనే విషయమై నిష్పత్తిని గురించి కొంత చర్చించారు.

ఆనందవర్ధనుని ధ్వని సిద్ధాంతం తరువాత అలంకారశాస్త్రాల గమనమే మారిపోయింది. అభినవగుప్తుని 'అభినవ లోచనం' దానికి ఉన్న పరిధుల్ని మరింత పెంచింది. 'ధ్వని' ఎప్పుడైతే కావ్య శరీరంలో భాగంగా మారిందో దాని ప్రభావం 'రస నిష్పత్తిపై' కూడ పడింది. అంటే నాట్య, నృత్య, సంగీతాదులలో రసనిష్పత్తికి ఏయే అంశాలు తోడ్పడతాయో అదే విధంగా కావ్య విషయంలో శబ్దం, అర్థం, వాటి ధ్వని రసనిష్పత్తికి సహకరిస్తాయి. నాట్యంలో వలె నటులు లేరు. నృత్యంలో వలె నర్తకులు లేరు. సంగీతంలో వలె నాద భరితమైన స్వరాలు లేవు. ఇక్కడ ఉన్నవి శబ్దాలు అర్థాలు వాటి ద్వారా వ్యంజమాన మౌతున్న ధ్వని. కాబట్టి రసనిష్పత్తి కూడ వీటి వలననే జరుగుతుంది.

> ''కేవలం కావ్య శబ్దాల భావకత్వం మాత్రమే జరగదు. ఎందుకంటే అర్థం తెలియకుండా అది సాధ్యపడనే పడదు. కేవలం అర్థాలకు కూడ కాదు. ఎందుకంటే ఇతర శబ్దాలచే అర్థాన్ని బోధించినపుడు భావకత్వం జరగదు. రెండూ కలిసి భావకాలు అవుతాయనే విషయాన్ని

' ఎక్కడైతే అర్థమూ - శబ్దమూ ఆ అర్థాన్ని వ్యక్తం చేస్తాయో '
అన్నచోట చెప్పాలి. అందువల్ల వ్యాక్రియ వ్యాపారం చేతనూ,
గుణాలంకారౌచిత్యం అనేటటువంటి ఇతి కర్తవ్యత చేతనూ
భావ కమయిన కావ్యం రసాలను భావితం చేస్తుంది. ఈ
విధంగా మూడు అంశాలున్న భావనలో కరణాంశంలో ధ్వననమే
వస్తుంది''. 38.

కాబట్టి నాటకాదులలో ఉన్న నటులు, నర్తకులు, స్వరాలు - కావ్యంలో లుప్తమైనవి. దీనిని ధ్వని పూరిస్తుంది. శబ్దార్థాల తద్వారా వచ్చే ధ్వని రసనిష్పత్తికి హేతువులవుతాయి.

---

38. "న చ కావ్య శబ్దానా కేవలానాం భావకత్వమ్,
అర్థాపరిజ్ఞానే తదభావాత్ । నచ కేవలానామర్థా
నామ్, శబ్దాంతరేణార్ప్యమాణత్వే తద యోగాత్
ద్వయోస్తు భావకత్వ మస్మాభిరేవోక్తమ్ ।
' యత్రార్థః శబ్దోవా తమర్థ వ్యక్తః ' ఇత్యత్ర ।
తస్మా ధ్వనంజ కత్వా ఖ్యేన వ్యాపారేణ
గుణాలంకారౌచిత్యాదికయేతి కర్తవ్యతయా
కావ్యం బావకం రసాన్ భావయతి, ఇతి
త్ర్యంశాయామపి భావనాయాం కరణాంశే
ధ్వననమేవ నిపతతి."
పుట 184 భీమ్‌సేన్ నిర్మల్ , 1985.

**భక్తి వాఙ్మయము :**

అనుకార్య, అనుకర్త, ద్రష్ట, ప్రోద్బలను దృష్టిలో ఉంచుకొని శ్రీరూపగోస్వామి 'భక్తిరసామృత సింధు'లో రసనిష్పత్తిని స్థూలంగానూ, సూక్ష్మంగాను వివేచించారు.

> ''అనుకార్యమ్ము (సీతారామాదులయందు) ఉన్న రతి లౌకికత్వాది కారణముల వలన రస రూపత్వమును పొందదు. అని నాటక లక్షణముల నెఱిగిన వారు చెప్పుచున్నారు. అది యుక్తమే''. [39]

భక్తి రసము నాట్య కావ్యరసాలకు భిన్నమైనదని, హరిభక్తులకు దీని ఆస్వాదన భిన్నంగా ఉంటుందని తెలిపారు.

> ''ఈ కృష్ణరతి (కృష్ణ విషయమున భక్తుని రతి) పరమార్థిక్య మగుటచే సర్వాద్భుతములకు కూడ అద్భుతమైనది. అందువలన ఈ కృష్ణరతి పరాక్రమమును సాక్షాత్తుగా అనుభవించువారు కృష్ణలీలా పరికరులు, రతికి ఆశ్రయ భూతులైన హరిభక్తుల

---

39. ''రతిః స్థితాను కార్యేషు లౌకికత్వాది హేతుభిః
రసస్యాన్నేతి నాట్యజ్ఞాయదాహుర్యుక్త మేవతత్ ॥ (5-107)
పుట 405 వాసుదేవ శాస్త్రి జన్నాభట్ల, 1985.

యందు ఈ రతి సంయోగ కాలమున రస విశేషత్వమును
హొందును.'' 40. ''ఈ రతి వాస్తవంగా పరమానందంతో
తాదాత్మ్యమైనది. కనుక ఈ రసమునకు స్వప్రకాశ్యము ,
అఖండత్వము సిద్ధించినది.'' 41.

ఇది అఖండత్వం కలిగినది అని చెప్పడం వలన సంయోగం చెందవలసిన అవసరం లేనిదని అర్థం. పరమానందంతో సారూప్యమైనది. విభావాలు, అనుభావాలు మొదలైన వాటి సంయోగం కోరనిది ఈ భక్తి రసము. కనుక దీని నిష్పత్తి స్వప్రకాశత్వం కలిగినది. కనుకనే భక్తి రసాయన కర్త రసనిష్పత్తి సూత్రాన్ని ''విభావానుభావ వ్యభిచారి భావముల సంయోగము వలన నేర్పడు స్థాయీ భావము సుఖ రూపముగా వ్యంజ్యమానమైనచో రసము నిష్పన్న మగును''. 42.

---

40. ''అలౌకికి కేయ్యియం కృష్ణ రతిః సర్వాద్భుతాద్భుతా
యోగే రస విశేషత్వం గచ్ఛన్త్యేవ హరిప్రియే ॥'' (5-108)
పుట 406 వాసుదేవశాస్త్రి, జన్మాభట్ల, 1985.

41. ''పరమానన్దతాదాత్మ్యాద్రత్యాదే రస్య వస్తుతః
రసస్య స్వకాశత్వమఖణ్డత్వం చ సిద్ధ్యతి ॥'' (5-112)
పుట 407 వాసుదేవశాస్త్రి, జన్మాభట్ల, 1985.

42. విభావై రనుభావైశ్చ వ్యభిచారిభి రప్యత
స్థాయి భావస్తి సుఖత్వేన వ్యంజ్యమానో రసః స్మృతః''
(3 - 2)
పుట 85 పుష్పలత, సురవరం, 1993.

అని నిరూపించారు. సుఖ రూపకంగా వ్యంజ్యమైన స్థాయీభావంకూడ రసంగా నిష్పన్నమౌతుందని స్పష్టీకరించాడు.

భక్తి, వాఙ్మయ అలంకార శాస్త్రాలలో అనుకర్తలు, సామాజికులు - పూర్వ భక్తులు, నవ్య భక్తులుగా మాత్రమే పరిగణింపబడతారు.

''ఈ రతియే ప్రాచీన భక్తుల భావములతో పాటు అర్వాచీన భక్తులకు భావ సాధారణ్యమును కలుగజేయుచున్నది. దాని వలన రసస్ఫూర్తి కూడ (రస నిష్పత్తి) ఒకే విధముగ కలుగును. అలౌకికమైన స్వభావముల వలన ఈ రస నిష్పత్తి వ్యాపారము సుదుర్గమము అగును. దీని వలన విభావాదులు రత్యాదులు ప్రాచీన అర్వాచీన భక్తుల లో సాధారణ భావమున ఉత్తమముగా స్ఫురించును''. [43]

అంతేకాక ఈ నవీనభక్తులు (సామాజికులు), తమ భక్త్యావేశముచే ప్రాచీన భక్తులు [44] (అను కర్తలు) స్థాయిని పొందుదురు.

---

43. ''అలౌకిక్యా ప్రకృత్యేయం సుదురూహా రసస్థితిః
యత్ర సాధారణ తయా భావాః సాధుస్ఫురన్త్యమీ'' (5-101)
పుట 403 , వాసుదేవశాస్త్రి, జన్నాభట్ట,

42. అనుకర్తలు, సామాజికులను వాసుదేవశాస్త్రిగారు ప్రాచీన అర్వాచీన భక్తులుగా పరిభాషించారు.

''భావ సాధారణ్య మనగా ఈ భావముల స్వపర సంబంధ నియమముల యొక్క అనిర్ణయమే. దాని వలన నవీన భక్తులు ఆవేశముడే ప్రాచీన భక్తుల అసాధారణ వ్యాపారమును కూడ సంపాదింపగలుగుచున్నారు.''[45]

రసము కింనిష్ఠము అన్న ప్రశ్న వేసుకొని భక్తి రసాయన కర్త మధుసూదన సరస్వతి బోద్ధృ నిష్ఠమని ప్రతిపాదించాడు.[46] సుఖదుఃఖాలను కలిగించు భావములన్ని రసాస్వాదన సమయమందు సామాజికులకు కేవల సుఖమునే కలుగజేయునని మధుసూదన సరస్వతి పేర్కొన్నాడు. భోజ్యమ్మైన విషయమును గ్రహించువాడు బోద్ధ. కావున బోద్ధృ నిష్ఠమనగా సామాజిక నిష్ఠమనియే భావము. తెలివిని పొందుట కూడ బోధమని ఒక అర్థము.

''రతి ముఖ్యము గౌణమునని రెండు విధములు రతికి కారణ కార్య సహాయ రూపములతో చెప్పబడిన కృష్ణుడు మున్నగువారి

-----

45. ''ఏషాం స్వపర సంబంన్ధ నియమానిర్ణయోహియః
సాధారణ్యం తదేవోక్తం భావానాం పూర్వ సూరిభి:
(5 - 102)
పుట 404 వాసుదేవ శాస్త్రి, జన్మాభట్ల, 1985.

46. బోద్ధృ నిష్ఠేయథాస్థంతే సుఖ దుఃఖాది హేతవః
బోద్ధృ నిష్ఠాస్తు సర్వేపి సుఖమత్రైక హేతవః (3 - 5)
పుట 85 పుష్పలత, సురవరం, 1993.

శ్రవణముచే తద్వాచకమగు శబ్దము ద్వారా 'వీరు కృష్ణాదులు అను జ్ఞానము కలిగినది. అభినయాదుల యందు దర్శనాదుల ద్వారా తెలియబడిన లేదా మనస్సులో భావన ద్వారా కూడా జ్ఞానము గలిగినచో ఈ రతి విభావాను భావన సంచారణ భావములను పొందుచున్న కృష్ణ భక్తులకడ రసమగును''.[47]

'' ఈ విధముగ విభావానుభావ రూపములైన శ్రీ కృష్ణాద్యను భావముచే పుట్టిన ఒకానొక అద్భుత పరమానంద చమత్కార మయమైన రసమును భక్తులు సాక్షాత్తుగా అనుభవించుచుందురు''.[48]

5. భక్తి వాఙ్మయం : కావ్యరూపాలు :

భక్తి వాఙ్మయం వెలువడిన సందర్భాన్ని గమనించినట్లయితే ప్రజలలో వ్యాప్తిని పొందటమే వాటి ప్రధాన ఉద్దేశం. మహమ్మదీయ మతాన్ని బౌద్ధ జైన మతాల తాకిడిని ఎదుర్కొనడానికి హిందూ మతంలో భక్తి వాఙ్మయం ఉద్యమంలా వచ్చింది. దానికై క్రొత్త

---

47. రతిర్విభాపి కృష్ణాద్యైః శ్రుతైరవగతైః స్మృతైః
తైర్విభావాదితాం యద్భిస్తద్భక్తే షరసోభవేత్ । (5 - 79)
పుట 398 వాసుదేవ శాస్త్రి, ఉజ్జ్వలభక్తి 1985

48. తదత్ర సర్వథా సాక్షాత్కృష్ణాద్యను భవాద్భుతః
ప్రౌఢానన్ద చమత్కారో భక్తైః కోఽప్యనురస్యతే. (5 - 81)

పుట 398. వాసుదేవ శాస్త్రి, ఉజ్జ్వలభక్తి 1985

దర్శనాలు, సాహిత్యం, అలంకార గ్రంథాలు వెలువడ్డాయి. ప్రజలకు తొందరగానూ, సులభంగాను చేరువకావడానికి అనేక క్రొత్త పద్ధతులను అన్వేషించారు. దానిలో భాగంగానే అనేక క్రొత్త కావ్య రూపాలు సృష్టించారు. అవి అచ్చంగా కావ్య రూపాలు మాత్రమే కావు. సమిశ్ర రూపాలుగా కూడ వెలువడ్డాయి.

హిందీలో భక్తిసాహిత్యం అనేక కావ్య రూపాలలో వెలువడింది

14వ శతాబ్దికి పూర్వం 1. చరిత కావ్యం 2. కవిత్త - సవైయా
3. బరవై 4. దోహా (మహా) 5. మంగళ కావ్యం 6. సబద్
7. రమ్మెనీ 8. కహరా 9. బసంత్ 10. చాంచర్ 11. రాసస్ 12. ఫాగ్
13. లీలాపద్ 14. సోహర్ 15. హిందోలా.

15వ శతాబ్దం నుండి 17వ శతాబ్దం వరకూ.

1. బానీ 2. చరిత కావ్యం 3. దాస్ 4. వార్తా 5. పద్, సబద్
6. స్తోత్ర, స్తుతి, వినయ 7. ఉపదేశ కావ్యం 8. ప్రశస్తి కావ్యం
9. పురాణం 10. ఇతిహాస్ 11. మంగళ కావ్యం 12. లీలాకావ్యం

---

వెనుక పేజి లోని భక్తి వాఙ్మయం : కావ్యరూపాలు కి ఫుట్‌నోట్.

* ప్రక్రియను - Genre అన్న అర్థంలో వాడటం వలన సాహిత్యంలోని భిన్న రూపాలను (కావ్యం, గీతాలు, ప్రబంధాలు వంటి వాటిని) కావ్య రూపాలు అన్న పేరుతో వ్యవహరించడమైనది.

13. సాఖీ 14. గీతాలు 15. మాలాకావ్యం 16. సంవాద కావ్యం
17. అక్షరమాల లేక బావనీ 18. బారహ్ మాసా 19. సంఖ్యా మూలాలక కావ్యాలు
20. భ్రమర గీతాలు. 21. కథా కావ్యాలు 22. అష్టయామ కావ్యం
23. నఖశిఖ కావ్యం. 24. నాటకాలు. (49)

క్రీ.శ. 1650 తర్వాత కొత్త రూప భేదాలు రాలేదు. తెలుగులో పురాణాలు, గేయాలు, వచనాలు, చరిత్రలు, ద్విపదలు, శతకాలు, ఉదాహరణ కావ్యాలు, స్థలమాహాత్మ్యాలు, యక్షగానాలు, దండకాలు, ముక్తకాలు, అష్టకాలు, సంకీర్తనలు, కీర్తనలు, జావళీలు, భక్తి వాఙ్మయంలో చేరాయి. శైవ, వైష్ణవ భక్తి వాఙ్మయం ఒక దానితో మరొకటి పోటీగా వెలువడిందా అన్నంతగా అనేక కావ్య రూపాలలో సాహిత్యాన్ని వెలువరించాయి.

పాల్కురికి సోమనాథుని (1190 - 1260) బసవపురాణం - పోతన 'భాగవత పురాణం, పాల్కురికి బసవోదాహరణము, రావిపాటి త్రిపురాంతక కవి (1320) త్రిపురాంతకోదాహరణము - తాళ్ళపాక పెదతిరుమలాచార్యుని (1500)

---

49. ఆచార్య వై.వి. రమణారావు గారి అముద్రిత వ్యాసం. ''భారతీయ భక్తి సాహిత్యంలో ప్రక్రియా భేదాలు - సంబంధాలు'' నుండి గ్రహించబడింది. ఈ వ్యాసం "National Conference on Comparative Indian Literature", Hyderabad- Telugu University" 28 డిశంబర్ 1988లో చదువబడినది.

శ్రీ వేంకటేశ్వరోదాహరణము, క్షేత్ర మాహాత్మ్యలలో - ఎర్రన నృసింహపురాణం, శ్రీనాథుని భీమేశ్వర పురాణం , ధూర్జటి కాళహస్తీశ్వర మహాత్మ్యం - తెనాలి రామలింగని పాండురంగ మహాత్మ్యం - ద్విపద కావ్యాలలో పాల్కురికి బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర, గోనబుద్దా రెడ్డి రంగనాథ రామాయణం - శతకాలలో పాల్కురికి వృషాధిప శతకం, బసవలింగ శతకం, ధూర్జటి కాళహస్తీశ్వర శతకం, యథావాక్కుల అన్నమయ్య సర్వేశ్వర శతకం, అన్నమయ్య వేంకటేశ్వర శతకం - రగడలలో పాల్కురికి బసవరగడ, చక్రపాణి రంగన నయనరగడ, నమశ్శివాయరగడ, తాళ్ళపాక పెదతిరుమలాచార్యుని సుదర్శన రగడ - వచనాలలో కృష్ణమాచార్యుల 'సింహగిరి వచనాలు', తాళ్ళపాక పెదతిరుమలాచార్య వేంకటేశ్వర వచనాలు - 16వ శతాబ్దంలో వచ్చిన భవాని మనోహర వచనాలు, గంగాధరయ్య వచనాలు శైవ భక్తి ప్రతిపాదితమైనవి. చరిత్రలలో పండితారాధ్య చరిత్ర, ఆముక్త మాల్యద మొదలైన అనేక కావ్య రూపాలలో భక్తి వాఙ్మయం వెలువడింది.

"అయితే వైష్ణవ భక్తి ఉద్యమం మాత్రం సంకీర్తనకే పట్టం కట్టింది. అనేక సాహిత్య రూపాలలో ఒకటిగా కాక సంకీర్తనను ప్రత్యేక ప్రక్రియగా వైభవ ప్రాముఖ్యాలు కలదిగా చెప్పవచ్చును."

## 6. సంకీర్తన : రసం :

"మొదటి అధ్యాయంలో వివరించిన విధంగా సంకీర్తనను ప్రత్యేకమైన ప్రక్రియగా గుర్తించాలి. అలా జరిగినప్పుడే 'సంకీర్తన' లోని అనేకాంశాలు అధ్యయనం చేయడానికి వీలుకలుగుతుంది. నాటకము, నృత్యము, సాహిత్యము

సంగీతము, భక్తి వాఙ్మయాలను రసదృష్టితో పరిశీలించిన విధంగా సంకీర్తనను కూడ అధ్యయనం చేయవలసి ఉంటుంది. వీటన్నింటి సమ్మిశ్ర కళ సంకీర్తనం కనుక వీటి ఆధారంగా ఎక్కడెక్కడ ఏయే ప్రక్రియలను కలుపు కుందో విశ్లేషించవచ్చు.

## సంకీర్తన - రస స్థానం :

''పదముల యేర్పడ మెఱపల్లవి
వదలక యన్నిటికి నేక వాక్యతఁ జేయున్
గుదిగుచ్చుచును తగుల్చె
పదమతుదిన్ మఱియు మఱియు బల్లవి పేర్కొనఁగన్''. 50.

(సంకీర్తన లక్షణము - 36వ పద్యము)

రమణీయార్థ ప్రతిపాదక శబ్దము 'కావ్య' మన్, వాక్యం రసాత్మకం, 'కావ్యం' అని నిరూపించిన విధంగా ఉద్భుతమైన సౌందర్యాన్ని వెదజల్లే పదాలు రసాత్మకాలని వివరించవచ్చు. అయితే ఆ పదము ఏక వాక్యతను కలిగి ఉండాలి. పల్లవి చరణాలు అన్నింటికీ 'ఏకవాక్యత' ఉండాలని చినతిరుమలాచార్యులు పేర్కొన్నారు. అందువలన రసావిష్కరణకు ఆస్కారం ఏర్పడుతుంది. నాటక, నృత్య, సాహిత్యాలలో వలె సంకీర్తనానికి కూడ రసము ఆత్మ వంటిదే. ఇది విషయికంగా భక్తి వాఙ్మయానికి చెందినది కనుక అక్కడ రసానికున్న స్థానమే ఇక్కడ కూడ లభిస్తుంది.

---

50. పుట 144 విజయరాఘవా చారి, 1935.

> ''వాస్తవమయమైన రసం భక్తి రసమే. ఎందుకంటే అది సంపూర్ణ ఆనంద మయం. శృంగారాది కావ్య రసాలు దానికంటే ఎంతో క్షుద్రమైనవి. సూర్యుడికి మిణుగురు పురుగు లకు ఉన్న భేదమే పూర్ణ రసమైన భగవద్రతికి శృంగారాది రసాలకు ఉన్నది.'' [51]

అన్న మధుసూదన సరస్వతి రసస్థాన నిర్ణయ సూత్రమే సంకీర్తనకు అన్వయిస్తుంది.

<u>సంకీర్తన - రససంఖ్య :</u>

ప్రక్రియా పరంగా పరిశీలించినట్లయితే సాహిత్యానికన్నా నాటకానికి, సంగీతానికి ఎక్కువ చేరువగా సంకీర్తన కనిపిస్తుంది. సంకీర్తన లక్షణాన్ని వ్రాసిన చినతిరుమలాచార్యుడు కూడ సంగీత నాట్య శాస్త్రాలనే తన ప్రక్రియకు ప్రమాణాలుగా చూపాడు.

> ''రమణీయ సంగీతరత్నాకర ప్రబంధా ధ్యాయమున సుక్తమయ్యె బదము
> సముచిత సంగీతచంద్రికాదేశ్శైళియందు మిక్కిలి దేటమయ్యె బదము
> అతుల తత్పుంవాదమైనట్టి సంగీత చూడామణికి బల్చుచోటు బదము
> ధన్య సంగీత సుధాకర గ్రంథంబునందు మిక్కిలి వెలుఁగొందు బదము.

---

51. ''పరిపూర్ణ రసాక్షుద్ర రసే భ్యో భగవద్రతిః
ఖద్యోతేభ్య ఇవాదిత్య ప్రభేవ బలవత్తరా''.
పుట 137 సుబ్రహ్మణ్యం జి.వి. 1991.

'' తానెయిన్నిటికిని మూలమ్మైన భరత
మందు బంచరశాధ్యాయ మందువిమల
మత్రిబూణ  నిబంధక వివిధ నామ
భవ్య లక్షణములకు నా స్పదము పదము''. [52]

అయితే భరతుని నాట్యశాస్త్రం పేర్కొనడం వలన నాట్యం నుండి తరువాత విడివడిన నృత్య సంగీత సాహిత్య ప్రక్రియలు 14వ శతాబ్దానికి స్థిరపడి ఉండటం వలన నాటి ఛాయలు కూడ సంకీర్తన మీద కనపడాతయి. అన్నమాచార్యులవే కాక అనేక మంది వాగ్గేయ కారుల (గీతం, కీర్తన, కృతులు, తరంగాలు) రచనలన్నైన సాహిత్య కారులు అధ్యయనం చేయడానికి కారణం అవి సాహిత్య శాస్త్రంతో గట్టి సంబంధా లుండటం వలనే. వీటి వివరాలు మరింతగా రసనిష్పత్తి దగ్గర చూడవచ్చు.

సంకీర్తనలలో నాట్యశాస్త్రంలో వలె 8 రసాలను లేక సాహిత్యంలో వలె 9 రసాలను అంగీకరించి చొప్పించినా, ఇవి ప్రధానంగా ఆయుగ లక్షణమ్మైన లక్షమ్మైన భక్తిని ఉధ్యమంగా కలిగినవి. కనుక ఇవి భక్తి రసానికే పెద్ద పీట వేశాయి. భక్తి వాఙ్మయకారుల శాస్త్రాల ద్వారా సంకీర్తనలలో రససంఖ్య నిర్ణయించ వలసి ఉంటుంది.

---

52. పుట 140 వి. విజయరాఘవా చారి, 1936.

సాహిత్య ఆలంకారికులు భక్తిని రసంగా అంగీకరించ లేదు. భక్తి అప్పుడే రసంగా భక్తి వాఙ్మయ కర్తలు వ్యవహరిస్తున్న కాలంలో అభినవగుప్తుడు (11వ శతాబ్ది పూర్వ భాగం), హేమచంద్రుడు (11వ శతాబ్దం ఉత్తరభాగం) తమ శాస్త్రాలలో భక్తికి రసస్థానాన్ని తిరస్కరించారు.

> "భక్తితో పాటు శ్రద్ధను కూడ నాక రసముగా కొందరంగీకరించిరి. దానిని కూడ అభినవ గుప్తుడు అంగీకరింప లేదు. ఈ రెండును శాంతమునకంగములుగా నుండవచ్చునని యాతని అభిప్రాయము."[53]

హేమచంద్రుడు కూడ భక్తి వాత్సల్యాలను రసాలుగా అంగీకరించలేదు.[54] జగన్నాథ పండి పండితులు భక్తిని రసముగ అంగీకరించి, చివరకు కాదని సిద్ధాంతీకరించెను. నవ సంఖ్యకు కట్టుబడి భరతుని ఆదేశమాత్రమైన సంఖ్యను మార్చరాదని పేర్కొన్నాడు. భక్తిని అన్ని విధాలుగా సమర్థించాడు.

---

53. "అత ఏవ ఈశ్వరం ప్రణిధాన విషయే, భక్తి శ్రద్ధే స్మృతిమతి ధృత్యుత్సాహాను ప్రవిష్టే అన్యథైవ అంగమ్ (శాంతస్య) ఇతినతయోః పృథగ్రసత్వేన గణనమ్".
పుట 194 వేంకట రామనరసింహం, కాకర్ల, 1985.

54. "స్నేహాభక్తి వాత్సల్య మితి హరతేరేవ విశేషాః తుల్యయోః యా పరస్పరం రతిః స్నేహః అనుత్తమస్య ఉత్తమేరతిః ప్రశక్తిః, సైవ భక్తి, సదహాన్యా ఉత్తమస్య అనుత్తమేరతిః వాత్సల్యమ్ ఏవమాదౌచ విషయే భావస్యైవ ఆస్వాద్యత్వమ్".
పుట 194 వేంకట రామ నరసింహం, కాకర్ల, 1985.

''ఇవియే రసములని యేల చెప్పవలయును ? భగవంతుడాలంబన విభావముగా గలిగి, రోమాంచాశ్రు పాతాదులు అను భావములుగా, హర్షాదుల చేత పరిపోషింప బడుచు భాగవతాది పురాణ శ్రవణ సమయమందు {భక్తులచే} ననుభూయ మాన మగుచున్న భక్తి, రసమును కప్పిపుచ్చుట సాధ్యము కాదుకదా? భగవదాను రాగ రూపమగు భక్తియే యిట స్థాయి భావము ఇది శాంత రసమున నంతర్భవింపదు. ఎందుచేత ననగా అనురాగ వైరాగ్యములు పర పరస్పర విరుద్ధములు. భక్తి, దేవాది విషయకమగు రతియు, వ్యభిచారులును భావములని చెప్పబడుచున్నవి. రస భావములనుచితముగా అనుచితముగా ప్రవర్తించునపుడు, ''రసభాస భావాభాస'' అనబడుచున్నవి, ఇది ప్రాచీన సిద్ధాంతము. అట్టియెడ, కామినీ విషయకమగు రతియు, భగవద్విషయకమగు రతియు, రతియే కావున, భగవ ద్విషయక మగు రతి భావమగుచో, కామినీ విషయక మగు రతియు భావమేల కాకూడదు ? అని యనరాదు. రసభావాది వ్యవస్థ భరతముని వచనానుసారముగా నున్నది. ఈ విషయమున స్వాతంత్ర్యము తగదు. అట్లు కానియెడల, పుత్రాది విషయకమగు రతి కూడ స్థాయిభావమేలకారాదు. జుగుప్సా శోకాదులు భావము లేల కాకూడదు? ఇట్లు చర్చించినచో అఖిల దర్శన వ్యాకులత సంభవించును. రసములు తొమ్మిది యని భరతుడు చెప్పియున్నాడు. ముని వచన

నియంత్రిత మగునా సిద్ధాంతము భగ్నము కారాదు. యథా శాస్త్రముగ నడచుటయే యుక్తము. '' 55.

55. * ''అథకథ మేత ఏవరాసాః భగవదాలంబనస్య
రోమాంచాశ్రుపాతాదిభి రనుభావితస్య,
హర్షాదిభిః పరిపోషితస్య భాగవతాది
పురాణ శ్రవణ సమయే భగవద్భక్తై
"రనుభూయ మానస్య భక్తి రసస్య దురపహ్నవత్వాత్. భగవదనురాగ రూపాభక్తి శాంత స్థాయి భావః న చాసౌ శాంత రసేఽంతర్భావ మర్హతి అనురాగస్య వైరాగ్య విరుద్ధత్వాత, ఉచ్యతే - భక్తేర్దేవాది విషయ రతిత్వేన భావాంతర్గత తయా రసత్వానుప పత్తేః"

''రతిర్దేవాది విషయా వ్యభిచారీ తథాంచితః భావః ప్రోక్త స్తదాభాసాహ్యనౌచిత్య ప్రవర్తితాః ఇతిహి ప్రాంచాం సిద్ధాంతాత్ నచతర్హి కామినీ విషయాయా అపి రతేర్భావత్వ మస్తు రతిత్వా విశేషాత్. అస్తు దా భగవద్భక్తేరేవ స్థాయిత్వమ్, కామిన్యాది రతీనాంచ భావత్వమ్, వినిగమకాభావాత్, ఇతివాచ్యమ్ భరతాదిముని వచనానామే వాత్ర రస భావత్వాది వ్యవస్థాపక త్వేన స్వాతంత్ర్యయోగాత్, అన్యథా పుత్రాది విషయాయా అపిరతేః స్థాయీభావత్వం కుతోనస్యాత్. నస్యాదాకుతః శుద్ధ భావత్వం జుగుప్సా, శోకాదీనామ్, ఇత్యఖిల దర్శన వ్యాకులస్యాత్, రసానాం నవత్వగణనాచముని వచన నియంత్రితాభజ్యేత ఇతి యథాశాస్త్ర మేవ జ్యాయః ''.*

పుట 195 - 196 వేంకట రామనరసింహం, కాకర్ల, 1985.

అయితే భక్తి వాఙ్మయాలంకారికుల దర్శనమే వేరు కనుక వారు భక్తిని మాత్రమే రసంగా భావించారు , స్థాపించారు. మిగిలిన రసాలను భక్తి రసం ముందు క్షుద్ర మయినవిగా నిరూపించారు. మధుసూదన సరస్వతి భగవద్భక్తి రసాయనంలో ఈ విధంగా పేర్కొన్నాడు.

''కాంతాది విషయకములగు రసములందు భగవద్రతి యందు వలె పరమానందము కలుగదు. పరిపూర్ణమగు సుఖమును కలిగింపలేవు. కావున వానికి పూర్ణముగా రసత్వము సిద్ధింపదు. అవి క్షుద్ర రసములు, భగవద్రతియే పూర్ణ రసము. మిణుగురుల కాంతి కంటే, సూర్య ప్రభ యెట్లు బలవత్తరమో, అట్లే తక్కిన రసముల కంటే ఇది శ్రేష్ఠ తరము.'' 56.

కావ్యాలంకారికులు వేటిని ప్రమాణ రసాలుగా స్పష్టీకరించారో వాటిని క్షుద్రమయినవిగా అసంపూర్ణాలుగా భక్తి వాఙ్మయాలంకారికులు తేల్చారు. కావ్యాలంకారికులు భక్తిని అలంకారంగా, భావంగా, భావించగా భక్తి వాఙ్మయాలంకారికులు దానిని సంపూర్ణ రసంగానూ, భక్తి 'ఒక్కటే' రసంగానూ ప్రతిపాదించారు. ఆధునిక కాలంలో రస చర్చ చేసిన విమర్శకులలో ఆచార్య నగేంద్ర ఒకరు.

---

56. ''కాంతాది విషయావా, యేరసాద్యాస్తత్రనే దృశం
రసత్వం పుష్టలే పూర్ణ సుఖాస్ఫూర్తి త్వకారణాత్
పరిపూర్ణ రసాక్షుద్ర రసేభ్యో భగవద్రతిః
ఖద్యోతౌఘ ఇవాదిత్య ప్రభేవ బలవత్తరా''
పుట 194 వేంకట రామనరసింహం, కాకర్ల 1985.

వారు భక్తి రసాన్ని ఆమోదించే వాతావరణాన్ని వాటి తత్వాల ఆధారంగా వివేచించారు.

> ''వైష్ణవా చార్యులు ఆధ్యాత్మికమూ, సంప్రదాయ బద్ధమూ అయిన స్థాయిలో భక్తి రసస్థాపన చేశారు. అందువల్ల వారి తర్కాలను కావ్యశాస్త్రీయ పరంగాదు. మనోవైజ్ఞానికంగాను పరీక్షించడానికి వీలు లేదు. శ్రీకృష్ణుని మధుర రూపాన్ని ఉపాసించే వైష్ణవ భక్తులకు మధుర రసమే నిశ్చయంగా రసరాజం, ఆదిమూల రసం కూడా. జీవితంలో వివిధ భావవృత్తులమీద ఆధారపడిన హాస్య, వీరాది రసాలు భక్తి రసానికి అంగాలు లేదా సంచారీ భావాలు ఎందుకంటే జీవితంలోని ఈ వివిధ ప్రవృత్తులు వస్తుతః మధుర రసాన్ని పరిపుష్టం చేసేవే. అదే వాటి సార్థక్యం కూడా. కాని భక్తి క్షేత్రంలో, ఆధ్యాత్మిక స్థాయిలోనే, ఈ సిద్ధాంతాన్ని నిరూపించవచ్చు. కాని కావ్యశాస్త్ర క్షేత్రంలో ఆధ్యాత్మిక తర్కాలను ఆశ్రయించినందువల్ల లాభం లేదు''.[57]

సంకీర్తనలు కూడ భక్తి వాఙ్మయ పరిధిలోనివే. కనుక వీటికి కూడ ఆ ప్రమాణాలే ప్రధానంగా వర్తిస్తాయి. భక్తి ఒక్కటే ప్రధాన రసము.

---

57. పుట 287 డా॥ భీమ్‌సేన్ 'నిర్మల్', 1985.

భక్తి వాఙ్మయంలో పురాణాలు ప్రధానమైన రూప భేదం. ప్రక్రియా పరంగా గమనించినట్లైతే కావ్య ప్రక్రియకు సన్నిహితమైంది. కనుక ఆ ప్రభావం కొంత ఉంటుంది. భాగవత పురాణంలో అనేకాంశాలుంటాయని, వాటిని గురించి చెబుతూ ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యంగారు.

> ''సర్గాది కథనం రస ప్రధాన వృత్తం కాజాలదు. పంచలక్షణాల నాశ్రయించుకొని చెప్పే సృష్టి క్రమ వికాస విధానం గానీ, ధర్మా ధర్మ స్వరూప వివేచనం గానీ, చతుర్వర్గ వ్యుత్పత్తిని కలిగించే శాస్త్రా ర్థాలుగానే జ్ఞానానికి వస్తువులవుతాయి. కాని, రసభావాలకు కావు. వంశ మన్వంతర వంశానుచరితాలలో చెప్పబడే ఉపాఖ్యానాలు గానీ, ఇతిహాసాలు గానీ; వేదార్థాలకు అర్థ వాదాలుగా ఉండవచ్చు. అందువల్ల రసం పురాణంలో గౌణమే గాని ప్రధానం కాదు నిజానికి.''[58]

అనే భాగవత పురాణం సాధించిన 'ఏకవాక్యత' రసస్థితికి తీసుకొని వెళుతుందని వివరించారు. అయితే సంకీర్తనలలో రససూత్రంమరింత సులభకరమైనది అని చెప్పవచ్చు.

---

58. పుట 243 సుబ్రహ్మణ్యం, జి.వి. 1980.

<u>సంకీర్తనం : రస నిష్పత్తి :</u>

రసనిష్పత్తి గురించి చర్చించే ముందు రస నిష్పత్తి చర్చనీయమవుతుంది. ఎవరినాశ్రయించి ఉంటుందో తెలిసిన పిదప ఎలా జరుగుతుందో చెప్పటం హేతుపూర్వకంగా ఉంటుంది.

నాట్యశాస్త్రాలలోనూ, సాహిత్యాలంకారశాస్త్రాలలోను, సంగీత శాస్త్రాలలోను, నృత్యశాస్త్రాలలోను, సహృదయుడినే రసనిష్పత్తికు యోగ్యులుగా ధృవీకరించారు. భక్తి వాఙ్మయంలో కొంత తేడా కనిపిస్తుంది.

శంకరుని అద్వైతం తరువాత భక్తి 'మార్గము'నకు ప్రాధాన్యత వచ్చింది. నింబార్కుడు, వల్లభాచార్యుడు, చైతన్యుడు, పరతత్త్వమును కృష్ణునిగాను ఆయన శక్తిని రాధగను ఆరాధించిరి. ఈ భక్తి కల్పన విలక్షణమైనది. భగవంతుని మానవాతీతునిగా కాక, తమసాటి మానవునిగా భావిస్తారు. ఐశ్వర్య రూపాన్ని కాక మాధుర్య రూపాన్ని కొలుస్తారు. ఈ దార్శనిక సిద్ధాంతాని కనుగుణంగా వెలువడినదీ వైష్ణవ భక్తి వాఙ్మయం. కనుక ఇక్కడ రసనిష్పత్తి కూడ విలక్షణంగా నిరూపించ బడుతుంది. సహృదయుడు భక్తుడే. అనుకర్త, కవి లేక వాగ్గేయ కారుఁడూ భక్తుడే. అనుకార్యులైన కృష్ణాదులతో ఈ భక్తులకున్న సంబంధం - అభేదం. కనుక కృష్ణాదులలోని అన్ని రసాలు - అనుకార్యుడు, తద్వారా సహృదయుడు - సంపూర్ణంగాను ప్రత్యక్షంగానూ అనుభవిస్తారు.

సంకీర్తన కారుడు లేక వాగ్గేయ కారుడు, సహృదయుడు లేక భక్తుడు తత్ సంకీర్తనం చేసినప్పుడు వారి స్థాయి నాధారంగా చేసుకొని భగవంతునితో తాదాత్మ్యం కలిగి ప్రత్యక్షమైన ఆనందాన్ని - కాల స్థల రూప విస్మృతమైనది పొందగలుగుతారు.

''దాని వలన రస స్థితి కూడ (రస నిష్పత్తి) ఒకే విధముగ కలుగును. అలౌకికమైన స్వభావము వలన ఈ రసనిష్పత్తి వ్యాపారము దుర్గమము అగును. దీని వలన విభావాదులు రత్యాదులు ప్రాచీన అర్వాచీన భక్తులలో సాధారణ భావమున ఉత్తమముగ స్ఫురించును.'' 59.

''భావ సాధారణ్య మనగా ఈ భావముల స్వపర సంబంధ నియమముల యొక్క అనిర్ణయమే. దాని వలన నవీన భక్తులు ఆవేశముచే ప్రాచీన భక్తుల అసాధారణ వ్యాపారములను గూడ సంపాదింప గలుగు చున్నారు.'' 60.

చైతన్యుడు స్వయంగా గీతాలను రచించకున్నా జయదేవుని బిల్వదేవుని గీతాలను ఆలపించే వాడట. తత్ సమానమైన భక్త్యావేశము కలిగినపుడు వాగ్గేయకారునితో (పూర్వ భక్తుడు) సాధారణీకరణం వలన క్రొత్త భక్తుడు (సహృదయుడు) కూడ భక్తి రసానం దాన్ని పొందవచ్చు. సంకీర్తనం వలన, శ్రవణం వలన కూడ ఈ ఆనందాన్ని పొందవచ్చు.

---

59. అలౌకిక్యా ప్రకృత్యేయం దుదురూహో రసస్థితిః
యత్ర సాధారణ తయా భావాః సాధు స్ఫురన్త్యమీ (5 - 101)
పుట. 403 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

60. ఏషాం స్వపర సంబన్ధ నియమానిర్ణయోహియః
సాధారణ్యం తదేవోక్తం భావానాం పూర్వసూరిభిః (5 - 102)
పుట 404 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985.

## సంకీర్తన : రస నిష్పత్తి :

సంకీర్తన - సంగీతము, నాట్యము, నృత్యము, సాహిత్యము భక్తులచే సమ్మిళితమైన వినూత్న ప్రక్రియ. కనుకనే దీనికి అన్నమాచార్యుడు ప్రత్యేకించి లక్షణ గ్రంధాన్ని వ్రాయవలసిన అవసరం ఏర్పడింది. అన్నమయ్య సంస్కృత లక్షణ గ్రంథాలకి తెలుగు సేత చేసానని చెప్పిన చిన తిరుమలాచార్యుడు

''శ్రుతులై, శాస్త్రములై పురాణ కథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమ వీధులై వివిధ మంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైల వల్లభరతి క్రీడా రహస్యంబులై
నుతులై తాళ్ళపాక యన్నమవచో నూత్నక్రియన్ చెన్నగున్'' 61.
(12)

అవి ఇవి 'నూత్న' మయినవని పేర్కొన్నాడు. ఈ నూతన శబ్దాన్ని ప్రక్రియాపరంగా అన్వయించ వచ్చు. ఈ నూతన ప్రక్రియలో రసనిష్పత్తి జరిగే విధానాన్ని పరిశీలించవచ్చు. తద్వారా ఈ ప్రక్రియ విభిన్నతాన్ని స్థిరీకరించవచ్చు.

సంకీర్తన భౌతిక రూపంలో అనేకాంగాలున్నాయి. శబ్దాలున్నాయి. అవి ఇచ్చే అర్థాలున్నాయి. తద్వారా వ్యంజ మానమౌతున్న ధ్వని ఉంది. సంకీర్తన

---

61. పుట 139 విజయ రాఘవాచారి, వి. 1936

పాడబడుతుంది. కనుక స్వరాలున్నాయి. వాగ్గేయకారునిలో భక్తి ఉంది. తత్ ఆవేశం ఉంది. తదాధార వ్యక్తమయ్యే ఆంగిక వాచక అభినయాదులున్నాయి. వాగ్గేయ కారునికి ప్రత్యేకించిన ఆహార్యం ఉంది.

ఈ అంగాలన్నీ ఒకే ప్రక్రియకు సంబంధించినవి కావు. సాహిత్యం, సంగీతం, భక్తి, నృత్య, రూపకా లకు సంబంధించినవి.

శబ్ద ఆర్థ ధ్వనుల ద్వారా కావ్య రసం, స్వరముల ద్వారా సంగీత రసము లేక గాన రసము, భక్తి వలన భక్తి రసము, అభినయాదుల వలన నాట్య రసము, నృత్య రసము, కలిసి '', సంకీర్తన రసం ''గా ఏర్పడుతుందని భావించవచ్చు. వీటన్నిటి నిష్పత్తి సూత్రాలు కలవడం వలన సంకీర్తన ద్వారా భక్తి రస ఆవిష్కరణ తొందరగా జరుగుతుంది.

సంగీత శాస్త్రానుసరించి సప్త స్వరాలలో ఒక్కొ స్వరానికి ఒకొక్క రస నిరూపణ శక్తి ఉంది. అలాగే ఒక్కో రాగానికి రాగ లక్షణం ఉంది. ఆనంద వర్ధనుని మతానుసారం కావ్యాలలోని శబ్దార్థాలు వాటి ధ్వని రసాన్ని ఆవిష్కరింప చేస్తాయి. ఇప్పటికి ఇదే సాహిత్యాలంకారికులలో అత్యంత అంగీకారాన్ని పొందిన వాదము. వాచక. ఆంగిక, సాత్వికాభినయాలు నాట్యంలో రసనిష్పత్తి కి హేతువులవుతున్నాయి.

వైష్ణవ భక్తి ఉద్యమం వేళ్ళనంత తొందరగా విస్తృతంగా ప్రజల వద్దకు వెళ్ళాలి. అది ఆనాటి ధ్యేయం. కనుక దానికి అనుకూలమైన కళా ప్రక్రియ అవసరమైనది. సంగీత ప్రక్రియలోని సాహిత్యం విలువైనదైనపుడు దానికి మరింత రాణింపు ఉంటుంది. అలాగే సాహిత్య ప్రక్రియలో సంగీతం లేక నాటకం లేక నృత్య, చిత్ర లేఖన ప్రక్రియలు ప్రభావం ఉన్నపుడు ఆ ప్రక్రియకు మరింత ఆదరణ దొరుకుతుంది. అంటే ఆ సమ్మిశ్రణను ప్రజలు ఎక్కువగా అభిమానిస్తారు. ఏమైనా రెండు ప్రక్రియలు కలిసినపుడే ఎక్కువ ప్రాభవాన్ని ప్రాచుర్యాన్ని పొందుతున్నవి అంటే సంగీత, నాటక, సాహిత్య నృత్య, భక్తి అంగాలను కలిగిన సంకీర్తన ప్రభావాన్ని గుర్తించవచ్చు. కనుకనే ఆకాలంలో భక్తి ఉద్యమకారులు తమ భావాల వ్యాప్తి కొరకు సంకీర్తనను శక్తి మంతమైన ఆయుధంగా వాడుకున్నారు. ఇది కొత్త ప్రక్రియ కనుక అటు శిష్టుల కవసరమైన వాటిని, ఇటు సామాన్యులను ఆకర్షించడానికి తనదైన పద్ధతిలో సంకీర్తన ప్రయత్నించింది. అందరి ఆదరాభిమానాలను పొందింది. జానపద ఛాయలనూ స్వీకరించింది. సంస్కృత భాషను, గ్రామ్యభాషను సమానంగా వాడుకుంది. మార్గ సంగీతాన్ని జానపద సంగీతాన్ని అవసరానుగుణంగా స్వరపరచుకుంది.

అతి తక్కువ నిడివిగల ప్రక్రియ (పల్లవి, 3 లేక 4 చరణాలు) అయినా సంపూర్ణ రసానందాన్ని కలుగజేయగల ప్రక్రియగా వెలిగింది.

...

# మధుర భక్తి
# మధుర రసం

## 3. మధుర భక్తి - మధుర రసము

**పూర్వ రంగం :-**

మధుర భక్తిని గురించిన వివేచనకు పూర్వ పక్షంగా ఆ భక్తి మార్గం ఎప్పుడు ఎలా మొదలైనదీ చర్చించడం సముచితం. మధురభక్తి మార్గం ఏర్పడటం వెనుక అనేక వేదాంత దర్శనాల నేపథ్యం గురించి పరిశీలించవలసిన అవసరం కూడా ఉంది.

వేద ప్రామాణ్యాన్ని అంగీకరిస్తూ దాని ఆధారంగా వెలువడిన దర్శనాలు వేదాంత దర్శనాలు.

> '' శాస్త్రము - ఉపనిషత్తులు - బ్రహ్మమునకు ప్రమాణములు. బ్రహ్మము జగత్కారణము. బ్రహ్మజ్ఞానము మోక్షమునకు మార్గము ''.[11]

అనునవి వేదాంత దర్శనాల ప్రమాణములు. దీని నాధారంగా బ్రహ్మము నిమిత్తోపాదాన కారణమా ?, సగుణమా ? నిర్గుణమా ? బ్రహ్మ - జగత్తు, బ్రహ్మ - జీవుల సంబంధం మోక్ష సాధన మార్గములు - భక్తా, జ్ఞానమా అను విషయాలపై అనేక దర్శనాలు వెలువడినాయి.

బాదరాయణుని బ్రహ్మ సూత్రాల ఆధార గా దార్శనికులు అనేక విషయాలపై చర్చలు చేశారు.

---

11. పుట 105 సచ్చిదానంద మూర్తి, కొత్త. 1992.

బ్రహ్మ, జీవ, జగత్తుల సంబంధం ఆధారంగా అద్వైతాన్ని శంకరులు, ద్వైతాన్ని మధ్వాచార్యులు, భేదాభేదము లేక ద్వైతాద్వైతాన్ని నింబార్కుడు, అచింత్య భేదా భేదాన్ని చైతన్యుడు, విశిష్టాద్వైతమని రామానుజుడు, శుద్ధాద్వైతాన్ని, వల్లభుడు ప్రచారంలోకి తీసుకొచ్చారు. వీటిలో అద్వైతం తప్ప మిగిలిన వన్నీ వైష్ణవ పరంగా వచ్చిన దర్శనాలు.

ప్రతి దర్శనంలోనూ బ్రహ్మ - జగత్తు, జీవ - బ్రహ్మ సంబంధం ఉనికి మోక్షం లేక కైవల్యం దానిని సాధించుటకు మార్గం ఉపదేశించబడ్డాయి. ఈ దర్శనాలను పరిశీలించడం వలన మధుర భక్తి మార్గం ఏర్పడడానికి గల కారణాలు తెలుస్తాయి.

1. <u>అద్వైతము</u>

శంకరాచార్యులకు ముందు బాదరాయణుడు జీవునికంటే బ్రహ్మము అధికమని నిరూపించిన వాడు. శరీరమును వదలిన జీవుడు సూక్ష్మ భూతములతో పోయి, చేసిన కర్మల ఫలితాలను పరలోకంలో అనుభవించి, మిగిలిన కర్మతో తిరిగి భూలోకంలో జన్మిస్తాడు. బ్రహ్మ జ్ఞానము ముక్తి సాధనము. కనుక ఆ జ్ఞానముతో కర్మలఫలము తగ్గి ముక్తి కలుగును. ముక్తి అంటే బ్రహ్మను చేరుకొనుటని బాదరాయణుడు నిరూపించెను.

శంకరుని మతానుసారము ద్వైతముకానిది అద్వైతము కనుక అభేదము నిరసింపబడినది. భేద నిరసనమే అద్వైత హృదయము.

'''తత్వమసి' (అదియే నీవు) అను ఛందోగ్య వాక్యము బ్రహ్మ పదార్థమునకును, స్వానుభవ విశ్లేషణ వేద్యమగు ప్రత్యగాత్మకును తాదాత్మ్యమును సాధించుచున్నది. దీనితో సమానార్థకములగు 'సర్వం ఖల్విదం బ్రహ్మ (ఇది అంతయు బ్రహ్మయే) 'ఇదం సర్వం యదయం ఆత్మా' (ఈ సర్వమేది కలదో అది ఆత్మయే), 'నేహ నానాస్తి కించన' (ఇంకేదియునిచట లేదు)''.

అను శ్రుతి వాక్యముల ఆధారంతో జగత్తు కార్యము, బ్రహ్మము కారణము, కారణమగు బ్రహ్మము నుండి కార్యమగు జగత్తు వేరుకాదు. అందువలన దృశ్య ప్రపంచ మంతా అనృతము, మిథ్యాదృశ్యము, జీవ పరబ్రహ్మల తాదాత్మ్యము, జగన్మిథ్యత్వముల ద్వారా శంకరులు తమ దర్శనంలో అద్వైతాన్ని ప్రతిపాదించారు.

ఈ అద్వైత వాదాన్ని శ్రీహర్షుడు తన ఖండన ఖండ ఖాద్యమునందు వివరించాడు. నిత్య, నిరుపాధిక, నిష్కళ, నిర్గుణ, పరబ్రహ్మయే జీవాత్మ, కాని అనాద్య విద్యచే స్వరూపము మరుగుపడి, తాను వేరుకాదని తెలియక సంచరించు బ్రహ్మయే జీవాత్మ.

సమ్యగ్ జ్ఞానముచే స్వస్వరూపమును తెలుసుకొనుట జీవము పరబ్రహ్మగా రూపొందుట. ఈ సమ్యగ్ జ్ఞానము సాధించు మార్గము - వేదములంచే తెలుపబడిన కర్మలను ఆచరించి చిత్తశుద్ధిని పొంద వలెను. గురువుల వలన జ్ఞానోపదేశము పొంది, కర్మ సన్యాసమును స్వీకరించి ఉపదేశము యొక్క సంతత శ్రవణ, మనన, నిధి,

---

2. పుట 245 సచ్చిదానందమూర్తి, కొత్త, 1992.

ధ్యానములచే స్థిరజ్ఞానమును పొందవలెను. ఇట్టి జ్ఞానము వలన మాత్రమే మోక్షము ప్రాప్తియగును.

'తత్త్వమసి' (అదియే నీవు)ని అంగీకరించని దర్శనము మధ్వా చార్యులచే (1199 - 1276) ప్రపంచింపబడిన 'ద్వైతం'.

2. <u>ద్వైతము</u>

వేదాంత దర్శనము యొక్క అర్థ నిర్ణయము పట్ల మతాచార్యులు భిన్న భిన్న మార్గాలను అనుసరించారు. వాటిలో ముఖ్యమైనది మధ్వాచార్యుల ద్వైత వేదాంతం. వైష్ణవ మతానుసారంగా సాగిన ఈ సిద్ధాంతంలోని ముఖ్యాంశాలు.

''1. శ్రీహరియే సర్వోత్తముడు. వాయువే జీవోత్తముడు.

2. చరాచరాత్మక మగు నీ జగత్తు సత్యము : మిథ్యకాదు.

3. భేదముల్లైదు : ఇవి ముక్తాముక్త వస్తువులలో కూడ నను మతములగును.

4. జీవులు దాసులై శ్రీహరి ననుసరించి యుందురు.

5. జీవులు తారతమ్య పారమార్థికము.

6. ముక్తియైన జీవుడు తనకు నియతమగు స్వస్వరూపములో స్వయోగ్యతాను గుణమగు ఆనందము ననుభవించుట.

7. విష్ణు సర్వోత్తమత్వ జ్ఞాన పురస్కృత భక్తియే సాధనము.

8. ప్రత్యక్షానుమానాగమములు మూడే ప్రమాణములు.

9. శ్రీహరియే సర్వ వేద ప్రతిపాద్యుడు." [3]

అద్వైతంలోని జగత్ మిథ్యను తోసిపుచ్చి, సత్యమని నిరూపించి, జీవునికి పరబ్రహ్మానికి భేదాన్ని చూపినది ద్వైతం. ఈ ద్వైత అద్వైతాలను కలిపి వెలసిన మరోదర్శనం నింబార్కుని భేదాభేదము. అయితే ముక్తికి జ్ఞాన పురస్సరమైన భక్తి మార్గంగా పేర్కొని [redacted] ముక్తికి భక్తి ఛాయను జోడించిన వారు మధ్వాచార్యులు. శ్రీ కృష్ణుని పరదైవంగా పేర్కొని మరో దర్శనాన్ని చూపిన వారు నింబార్కుడు.

## 3. భేదాభేదము - ద్వైతాద్వైతము

వేదాంత దర్శనము యొక్క ప్రథమ ప్రస్థానమగు బాదరాయణ సూత్రములు లేక బ్రహ్మసూత్రములకు వ్యాఖ్యానములను వ్రాసిన వారిలో నింబార్కాచార్యుడొకరు. ఇతడు తెలుగు బ్రాహ్మణుడని ఒక ప్రతీతి కలదు. ఈతని బ్రహ్మసూత్రము వ్యాఖ్యానమునకు 'వేదాంత పారిజాత సౌరభము' ని పేరు. ఇతనిది కూడ విష్ణు ప్రామాణ్య దర్శనమే. నింబార్కునికి శ్రీ కృష్ణుడే పరతత్త్వము. అతనికి సములు కాని అధికులుగాని లేరు. నింబార్కుని దర్శనమునకు భేదాభేద వాదమని పేరు. దాని దర్శనము :

---

3. పుట 553 సచ్చిదానంద మూర్తి., కొత్త., 1992.

''సర్వేశ్వరుడు సర్వనియంత ప్రపంచమునకు నిమిత్తోపాదాన కారణములు రెండును ఈతడే ! ఇది కారణముగా పరబ్రహ్మమునకు పర [ Transcendent] , అంతర్యామి [Immenent] రూపములను రెండు రూపములు కలవు. ప్రపంచము పరబ్రహ్మ పరిణామము. నింబార్కుని దృష్టిలో పరరూపములో పరబ్రహ్మ అంతర్యామి రూపములో అభిన్నముగను ఉండును. పరబ్రహ్మ పరుడును, అంతర్యామి యునగుటచే సగుణ నిర్గుణ వ్యత్యాసము నింబార్కుని దర్శనములో లేదు. .... ప్రపంచము పరమేశ్వరమాయా విజృంభణము కాదు. అతని శక్తి నుండి నిష్పన్నము, పరత్వ, అంతర్యామిత్వ రూపముల సమతులిత స్థితియే అతని ప్రపంచ కారణత, ఈ రెండును సమప్రధానములే... పరబ్రహ్మము యొక్క అంశము జీవాత్మ. అందువలన పరబ్రహ్మము కన్న భిన్నుడు అభిన్నుడు కూడను. జీవాత్మ లనేకములు. కానీ అన్నియు పరబ్రహ్మాంశములే. జీవాత్మ పరమాత్మవలె అష్ట గుణుడైనను, ఈ గుణములు అవిద్యాచ్ఛాదితము లగుటచే సంసారియగును.'' 4.

---

4. పుట 573 - 4 సచ్చిదానందమూర్తి, కొత్త, 1992.

మోక్షసాధనకు నింబార్క మతములో పరబ్రహ్మ ప్రసాదమే శరణము. పరబ్రహ్మములో జీవాత్మ స్వభావాన్ని పొందటమే మోక్షము. మోక్ష సాధనాలుగా కర్మ, జ్ఞాన, ఉపాసన, భక్తి, ప్రపత్తి, సరూప సత్తి విధానాలు పేర్కొనబడినవి. నింబార్క మతంలో భక్తి అనగా ఈశ్వరునియందు సాధకునికి గల పరమ ప్రేమయే. భక్తి మోక్షమునకు పరమ సాధనము, అది పరమేశ్వరుని ప్రసాదము వలననే పొందబడును. అయితే ప్రపత్తి మార్గము వైష్ణవం నుండి వచ్చినదై ఉండవలెను.

శ్రీ కృష్ణుని పరదైవంగా భావించి, ముక్తికి భక్తిమార్గాన్ని మాత్రమే సాధనంగా చేసిన దర్శనము చైతన్యుని 'అచింత్య భేదాభేదము'.

4. <u>అచింత్యభేదా భేదము :</u>

వంగదేశంలో వైష్ణవానికి ప్రాభవ ప్రాచుర్యాలను కల్పించినవాడు చైతన్యుడు. ప్రత్యేకించి గ్రంథ రూపాన్ని యివ్వక పోయినా అచింత్య భేదాభేదవాదాన్ని వైష్ణవాని కనుగుణంగా ప్రపంచింప చేసినవాడు. ఇతని దర్శనానికి గ్రంథరూపాని చ్చిన వారు బలదేవ, జీవ గోస్వాములు. చైతన్యుడు {1485 - 1533} ప్రవచించిన దర్శన సారాంశానికి అనుగుణంగా బ్రహ్మసూత్ర భాష్యమును బలదేవుడు {1764} వివరించాడు. దీనికి 'గోవిందభాష్య'మని పేరు.

ఈ చైతన్య సంప్రదాయానికి గౌడీయ వైష్ణవ సంప్రదాయమని కూడ పేరు కలదు. చైతన్యుని శిష్యులలో ప్రధానులు రూపగోస్వామి, సనాతన గోస్వామి, జీవ గోస్వామి. ఈ సంప్రదాయానికనుగుణమ్మైన భక్తి సిద్ధాంతాన్ని, భాగవతటీకలను వ్రాశారు. రూప

గోస్వామి భక్తి రసామృత సింధు, ఉజ్జ్వల నీల మణి అను భక్తి రస సిద్ధాంత గ్రంథాలను రచించారు. చైతన్యుని దర్శనము :

"భగవంతుడు అచింత్యశక్తియుతుడు గాన, ఆయన స్వేచ్ఛతో జగద్రూపమున పరిణమించును. ఆయన తన అచింత్యశక్తిచే అవికారిగానే ఉండును. ప్రాకృతమగు చింతామణి అనేక రత్నరాసులను ప్రసవించినను అవికృత రూపమున నున్నట్లే, భగవంతుడును జగత్పరిణామము నొందియు అవికారిగా నుండును. భగవంతుని స్వరూప భూతమగు ఐశ్వర్యమందు మాయ యొక్క వాసన కూడ లేదు. ఆయనకు చిచ్ఛక్తి లేదని నిర్విశేషునిగా ఎంచుట ఆయనకు అర్ధరూపముగ ఎంచుటయే. అది ఆయన పూర్ణతకు హాని.. వేదాంత ప్రతిపాదిత బ్రహ్మ శబ్దపు ముఖ్యార్థము భగవంతుడే, ఐశ్వర్య, వీర్య, యశః, శ్రీ, జ్ఞాన, వైరాగ్యములు (అను ఆరు భగములు, సంపత్తులు) పూర్ణ రూపముగ ఎవరిలో నున్నదో, ఆయనే భగవంతుడు. ఆయనతో సమానము గాని, ఆయన కంటే హెచ్చుగా గాని ఇవియెవరి యందు ఉండవు. భగవంతుని విభూతి, దేహములు చిదాకారములు. ఆయన స్థానము, పరివారము మొదలైనవి కూడ చిదానందమయములు.... భగవంతునిలో జడ, జీవులకు భేదాభేద సంబంధమున్నది. అవి నిత్యము, సత్యము. ఇది ఎట్లు సమంజసమో మానవ చింతనకతీతము కాననే ఇది అచింత్య భేదా భేదము" [5].

---

5. పుట 236 - 7 సచ్చిదానంద మూర్తి,, కొత్త, 1992.

ఈ దర్శనము ప్రకారము పురుషార్థ ప్రాప్తికి సాధనము భక్తి. భగవత్కృప వలన మాత్రమే ముక్తి కలుగును.

వేద ప్రామాణ్యంతో పాటు ద్రావిడ ఆళ్వారులు అనుభవసారమైన పాశురాల ప్రాముఖ్యాన్ని సమన్వయించుకొని దేశకాలానుగుణంగా వెలసినది విశిష్టాద్వైతం.

5. <u>విశిష్టాద్వైతము</u> :

శంకరుని అద్వైతంలోని మాయావాదాన్ని ఖండించి భగవంతుని సగుణమూర్తిగా అనంత కళ్యాణ గుణ పరిపూర్ణుడుగా, సర్వజగత్తుకు సృష్టికర్తగా విశిష్టాద్వైతులు స్థాపించారు.

నాథముని, యమునాచార్యులు తరువాత విశిష్టాద్వైతాచార్యులుగా నియమింపబడిన శ్రీరామానుజాచార్యులు విశిష్టాద్వైత ప్రవర్తకులు. శ్రీ రామానుజులు శ్రీభాష్యము, గీతా భాష్యములలోని పరతత్త్వములను గురించి చర్చించారు. శ్రీరామానుజ సిద్ధాంతములను బలపరిచిన వాళ్ళలో శ్రీ వేదాంత దేశికుడు అతి ముఖ్యుడు.

విశిష్టాద్వైతములోని ముఖ్యమైన అంశం ద్రావిడము. సంస్కృతమున వ్రాయబడిన వేదాంతాన్ని తమిళములో నున్న పాశురాలలోని వేదాంతానికి సమన్వయం కుదిరించుకోవడం వలన విశిష్టాద్వైతాన్ని ఉభయ వేదాంతం అని గూడ అంటారు. ఋషుల అనుభవాలు, ఆళ్వారుల అనుభవాలు ఒకే పరతత్త్వాన్ని స్థాపించడం వలన దీనికి ప్రాముఖ్య ం ఏర్పడింది.

"ఈశ్వరుడు సర్వ వస్తువులకును ఆత్మ.
ఈశ్వరుడు జీవులకును, ప్రకృతికిని ఆత్మ. అవి అతనికి
శరీర భూతమ్మై యుండును. ఈ శరీర శరీరి సంబంధము
వలన బ్రహ్మము యొక్క ఏకత్వమును - నానాత్వమును సిద్ధించుచునుది.
ఇది విశిష్టాద్వైతమునకు ప్రధాన ప్రతి తంత్రము. మరొక దర్శనమున
లేని విశేషము." 6.

సృష్టి అనగా - చిత్తు, అచిత్తు స్థూలరూపమును, లయయనగా - సూక్ష్మరూపమును పొందుట. దీనికి భగవంతుని ఇచ్ఛ నిమిత్త కారణము.

జీవులు చిత్తురూపులు. వారు మూడు తెగలుగా - నిత్యులు, ముక్తులు, బద్ధులు అని పిలువబడుదురు. నిత్యుల జ్ఞానము ఎల్లప్పుడు వికసించి ఉండును.

జీవుల జ్ఞానము సంకోచించినదనిన వారిని బద్ధులని, ఆ దశనుండి విముక్తులైన ముక్తులని అందురు. జ్ఞానమునకు తిరోధానము చేయగల శక్తి, కర్మ, అవిద్యలకు గలదు. తన స్వరూప జ్ఞానమును, తాను ఈశ్వరుని శరీరభూతమను జ్ఞానమును మరచుట అవిద్య. తాను స్వతంత్రుడను అను భావము వలన అతనిని కర్మ బంధించును. అవిద్య కర్మల నుండి ముక్తుడైన జీవునికి ఈశ్వర సాయుజ్యము లభించును.

---

6. పుట 834 సచ్చిదానంద మూర్తి, కో., 1992.

జీవుడు ముక్తదశలో పరిపూర్ణ బ్రహ్మానుభవం కలిగి, పరమ సామ్యాన్ని పొందును. నిత్యముక్త జీవులకు, ఈశ్వరునికి భోగభూమిగా ఉండు దీనిని శుద్ధ సత్త్వమని వైకుంఠమని అంటారు.

విశిష్టాద్వైతంలోని పంచమ పురుషార్థము భగవత్ప్రాప్తి. స్వస్వరూప ప్రాప్తియే కైవల్యము, మోక్షము. దానిపైన ఉండునది భగవత్ప్రాప్తి.

దీని సాధనకు విశిష్టాద్వైతము భగవానుని లీలలను అనుభవించి, అతని దయను చాటు ప్రపత్తి యను శరణాగతి యోగమును సర్వజీవకోటికి ఉపయుక్త యోగమని విస్తరించి చెప్పుచున్నవి. [7]

విశిష్టాద్వైతం లోని భక్తి మార్గం-శరణాగతి, భగవంతుని లీలలను అనుభవించడం ద్వారా భగవత్ప్రాప్తిని పొందటం. అయితే భక్తిలో పుష్టి మార్గాన్ని అనుసంధానించి శుద్ధాద్వైత దర్శనాన్ని వెలయించిన వాడు వల్లభాచార్యుడు. ఇక్కడనే మధురభక్తి సంపూర్ణావిర్భావానికి దార్శనిక నేపథ్యం తోడైనది. ఇతడు ఆంధ్రుడు. తాళ్ళపాక అన్నమాచార్యునికి సమకాలీనుడు.

6. <u>శుద్ధాద్వైతము</u> :

వల్లభాచార్యులచే ప్రపంచింపబడిన ఈ దర్శనానికి శుద్ధాద్వైతమని పేరు. శంకరుని అద్వైతంలో పరబ్రహ్మానికి అభిన్నముల్లైనవి లేవని చెప్పడానికి ప్రతిపాదింపబడిన అవిద్యాదులను తడవని తన దర్శనానికి శుద్ధాద్వైతమని వల్లభాచార్యులు పేరిడినాడు.

---

7. చూడుడు పుట 835 - 7 సచ్చిదానందమూర్తి, కొ., 1992.

ఈ మతంలో అద్వైతానికి విరుద్ధంగా బ్రహ్మము నిర్గుణుడు కాకుండుటయే కాక, అన్ని ధర్మములకు చివరకు విరుద్ధధర్మములకు కూడ ఆశ్రయమైనటువంటిది. దీనికి ఆధారంగా, 'సర్వధర్మోప పత్తేశ్చ' (వేదోక్తములైన ధర్మాలన్నీ బ్రహ్మయందు ఉపపన్నములు) అన్న బ్రహ్మ సూత్రము (2 - 1 - 97) చూపబడినది.

> ''అంశోనానావ్యపదేశాత్ (అన్నియు పరమాత్మ నుండియే బహిర్గతమైనవి) కనుక జీవము కూడ బ్రహ్మ యొక్క అంశము. (బ్ర.సూ 2-3-43) అను ప్రమాణము చేతను, 'మమైవాంశో జీవలోకః' (జీవ సమూహ మంతయు నా అంశమే - గీత 15 - 7) అనుస్మృతి ప్రమాణము చేతను జీవుడు బ్రహ్మ యొక్క అంశము. బ్రహ్మ అంశి, అంశాంశులకు అభేదము న్యాయ సిద్ధము.'' [8]

'సదేవ సోమ్యేదం అగ్ర ఆసీత్' ( ఈ ఎదుట కనిపించు జగత్తు సృష్టికి పూర్వము సత్పదార్థముగానే యుండెను) 'యదిదం కించ తత్సత్యమాచక్షతే' (ఈ కనపడునది యెల్ల సత్యమని చెప్పబడుతున్నది ) అను శ్రుతుల చేతను, ఉపలభ్యమానమగు జగత్తు యొక్క సత్యత్వము సిద్ధించుచున్నది.

ఈ మతమందు మోక్షసాధనంగా జ్ఞానము కన్నా భక్తికే ఎక్కువ ప్రాధాన్యము. భక్తి, మరలా మర్యాదా, పుష్టి భేదములుగా వర్ణకరింపబడింది. వేదసిద్ధమైన మర్యాదాభక్తి, భగవచ్చరణారవింద భక్తి. వల్లభాచార్యునిచే ప్రపంచింపబడినది భగవన్ముఖారవింద భక్తి. ఫలాపేక్షలేనిది. పుష్టి భక్తికి ఫలము అభేద భావబోధనము.

---

8. పుట 811 - 2 సచ్చిదానంద మూర్తి, కొత్త 1992.

'పుష్టి' అనగా అనుగ్రహ' మని అర్థం. భగవంతుడైన శ్రీకృష్ణుని అనుగ్రహమే పుష్టి. భగవంతుడు ఏ విధమైనటువంటి ప్రయత్నం వలనా లభ్యం కాదు. భగవంతుడు లభ్యం కావడం కానీ, భగవత్సాయుజ్య ప్రాప్తి కానీ స్వయం భగవంతుని 'అనుగ్రహం' పైననే ఆధారపడి ఉంటుంది.[9] వల్లభుని బ్రహ్మ సూత్రభాష్యమైన 'అణుభాష్యం' లో పుష్టి యొక్క ప్రాముఖ్యాన్ని ప్రకటించాడు.

మర్యాదా మార్గంలో జ్ఞాన, భక్తుల ద్వారా ముక్తి సాధ్యమవుతుంది. పుష్టి మార్గంలో 'సమర్పణ' ద్వారానే అది సాధ్యమవుతుంది. ఈ రకంగా ఇది మర్యాదామార్గానికి భిన్నంగా ప్రవర్తిల్లినది. పుష్టి మార్గంలో సాధన ఫలము కర్మ ననుసరించి కాక, భగవత్ కృప వలన మాత్రమే సాధ్యమవుతుంది.[10] పుష్టి భక్తికి దృష్టాంతము శృంగార రస మధ్యపాలి అగు వ్రజ సుందరీమణుల శ్రీ కృష్ణలీలా రసానుభవం. ఇది మధుర భక్తికి ఆలవాలమైనది.

---

9. నాయమాత్మా బలహీనేన లభ్యోనమేధయా
నబహూ నా శ్రుతేన । యమేవైష వృణుతే
తేన లభ్యస్తస్యైయు ఆత్మా వివృణుతే
తమ్ము స్వామ్ । (ముండూ కోపనిషత్ 3-2-3)
పుట 46 సత్యేంద్ర 1956.

10. "ఫలదానే కర్మాపేక్ష కర్మ కరణే ప్రయత్నాపేక్షః ।
ప్రయత్నే కామాపేక్షః । కామే ప్రవాహాపేక్ష ఇతి
మర్యాదా రక్షార్థం వేదమ్ చకార ।
తనోన బ్రహ్మణి దోష గంధో పి ।
నదానేశ్వరత్వవ్ । మర్యాదా మార్గస్య
తథైన నిర్మాణాత్ । యాతాన్యథా
సపుష్టి మర్గ ఇతి ।" (అణు భాష్యం 2 - 3 - 43)
పుట 46 సత్యేంద్ర 1956.

7. మధుర భక్తి - నారీ తత్త్వం :

వైష్ణవంలో జీవులను భగవత్కరుణకు పాత్రులను చేయడంలో విష్ణుధర్మపత్ని లక్ష్మీదేవి సహాయం చేస్తుంది. జీవుల యెడ ఆమెకు గల దయ అపారమైనది. ఆమె తన బిడ్డలైన జీవుల తరపున భర్తను వేడుకుంటుంది. మోక్ష మార్గ సాధనలో భగవంతుని కృపను కలిగింపజేయడంలో సహాయకంగా లక్ష్మీదేవి రూపకల్పన కనిపిస్తుంది.

''ఒడ్డుకాన రాని సంసార సాగరమున మునిగి
మిక్కిలి దుఃఖించుచు భగవంతుని ఎడబాసి
యుండిన బద్ధులను లీలావిభూతిలో
జూచి మిక్కిలి దుఃఖించినదై భర్తయగు
శ్రీమన్నారాయణునితో .....'' 12

అనిన లక్ష్మీదేవి జీవుల పక్షాన నిలబడినది. విశిష్టాద్వైతంలో ఈశ్వరతత్త్వాన్ని రెండు విధాలుగా వివరిస్తారు. పరబ్రహ్మము ఎల్లప్పుడు శ్రీ సమేతుడై ఉంటాడు. అతడు శ్రీనివాసుడు. 'శ్రీ' యను తత్త్వం శ్రీనివాసునితో అవినాభావంగా ఉండి దివ్యదాంపత్యాన్ని వహిస్తుంది. భగవంతుడు కఠినంగా ఉండినా, 'శ్రీ' దయాస్వరూపిణి కనుక జీవుని యందు కనికరము చూపవలెనని భగవంతునికి ఉపదేశిస్తుంది.

---

12. ''అపార భవవారాశినిమగ్నాన్ భృశ దుఃఖితాన్
బద్ధాన్భగవద్విశ్లిష్టాన్ లీలాయామస్మితానిమాన్ ||5 - 8||
విలోక్య దుఃఖితాత్యన్త భర్తారమిదమబ్రవీత్'' ||5 - 9||
పుట 54 చూడామణి టి.వి. 1984.

శుద్ధాద్వైతంలో ముక్తి మార్గం భక్తి. భక్తి రెండు రకాలు - మర్యాదా, పుష్టి. మోక్ష సాధన భగవత్కృప వలన మాత్రమే జరుగుతుంది. ఆత్మ సమర్పణమే జీవుని ప్రయత్నం. ఆత్మ సమర్పణం చేసుకున్న ప్రతిఫలాపేక్ష లేని వ్రజభామినుల శ్రీ కృష్ణలీలా రసానుభవాన్ని ఉత్కృష్టమైన భక్తిభావనగా పరిగణించడం ద్వారా మధురభక్తి భావనలో గోపికాతత్త్వం ప్రామాణికత్వాన్ని పొందింది.

రామానుజులు, మధ్వాచార్యులు పరమేశ్వరుని నారాయణునిగాను, అతని శక్తిని లక్ష్మిగాను భావించారు. నారాయణుడు, లక్ష్మితోకూడి, వైకుంఠానికి అధినాథుడు. ఈ భావన వలన స్వామి ఐశ్వర్య సంపన్నుడు. జ్ఞాన, వీర్య బలైశ్వర్య తేజశ్శక్తి యుతుడు. ఈ కల్పన వలన జీవునకు భయము, అణకువ, గౌరవము, భక్తి కలుగును. పరతత్త్వంతో మరింత సాన్నిహిత్యాని పొందడానికి నింబార్కుడు, వల్లభాచార్యులు, చైతన్యుడు పరతత్త్వాన్ని శ్రీకృష్ణునిగాను, ఆయన శక్తిని రాధగాను ఆరాధించారు. ఈ సంప్రదాయంలో భగవంతుని మానవాతీత పరతత్త్వంగా కాక, సాటిమానవునిగా భావిస్తారు. స్వామి యొక్క ఐశ్వర్య రూపాన్ని కాక మాధుర్య రూపాన్ని కొలుస్తారు. కనుక ఈ భావనలో భక్తి, ప్రేమ, వాత్సల్య, సఖ్యాది రూపాను గుణంగా ఉండి, మానవ స్వభావానుగుణంగా ఉంటుంది.

8. <u>భక్తి - నిర్వచనము.</u>

'భజ్' ధాతు నిష్పన్న పదము 'భక్తి'. దీనికి పాణిని సంప్రదాయంలో 'సేవ' అని అర్థము. 'భంజ్' ధాతునిష్పన్నమని విడిపోవుట, విడగొట్టుట, భాగము

అను అర్థంలో ప్రయోగంలో కలవని భక్తికి మరో నిష్పన్న నిర్వచనం ఉంది. [13]

భాషాశాస్త్ర దృష్టితో అర్థపరిణామానికి గల కారణాలను విశ్లేషించిన విధంగా, 'భక్తి' పదానికి కూడా అన్వయించి చూడాలని శ్రీ ప్రేమ్‌శంకర్ గారు తమ 'భక్తి చింతన్ కి భూమికా' అన్న హిందీ గ్రంథంలో సూచించారు.

వేదాలలో భక్తి అన్న శబ్దానికి 'సేవ' అన్న అర్థమే ప్రధానంగా కనబడుతుంది. ఋగ్వేదంలోని (1-156-3) వ శ్రుతి ననుసరించి --

'మహస్ తె విష్ణోసుమతిమ్ భజామహే' యజుర్వేదంలోని (25 - 13) శ్రుతి ననుసరించి --

'యస్య విశ్వ ఉపాసతే'

లలోని 'భజామహే', 'ఉపాసతే' అన్న శబ్దాలకు 'సేవ' అన్న అర్థాన్ని డా. భరద్వాజగారు ప్రామాణీకరించారని శ్రీ ప్రేమ్‌శంకర్‌గారు తమ గ్రంథంలో పేర్కొన్నారు. [14]

ఉపనిషత్తులు జ్ఞానప్రధానములయినా భక్తిపరంగా -- బుద్ధి, హృదయాల పరిణామాల ఉదయానికి బీజరూపాలు ఉపనిషత్తులేనని ఆచార్య రామచంద్రశుక్లగారు పేర్కొన్నారు. భక్తి భావనకు మనసే ప్రధానం. మహాభారతానికి సారం

---

13. పుట 2 పుష్పలత, సురవరం, 1993.

14. చూడుడు. పుట 61 ప్రేమశంకర్, 1977.

15. చూడుడు. పుట 64 ప్రేమశంకర్, 1977.

వంటిది శ్రీమద్భగవద్గీత' అని నానుడి. భగవద్గీతలో కర్మ, జ్ఞాన, భక్తుల సమన్వయాన్ని భక్తికే అనుశీలించారని శ్రీ ప్రేమశంకర్‌గారు తమ గ్రంథంలో పేర్కొన్నారు. [16]

శ్రీమద్భాగవతములో భక్తికి పరమోత్కృష్ట స్థానం లభించింది.

''గంగా జలము సముద్రము వంకకు ప్రవహించునట్లు భక్తుడు తన భావమును అవిచ్ఛిన్నంగా భగవంతుని వంకకు ప్రవహింప చేయుట భక్తి'' [17]

అని ప్రవాహసాదృశ్యాన్ని భక్తికి అనుశీలించారు భాగవతంలో. 'గోపాలపూర్వ తాపన్యుపనిషత్తు' ననుసరించి —

'భక్తి రసస్య భజనం
ఏత దిహాముత్రోపాధినైరాస్యేనాముష్మిన్ మనఃకల్పమ్'' [18]

భక్తి అనగా భగవత్సేవ. అది ఇహపరలోక సుఖాదులను ఆపేక్షింపక భగవంతుని యందు మనస్సు లీనంకావటం.

---

16. పుట 74 ప్రేమశంకర్ 1977.

17. మద్గుణశ్రుతి మాత్రేణ మయిసర్వ గుణాశ్రయే
మనోగతి రవిచ్ఛిన్నా యథాగంగాంభసోంబుధౌ
లక్షణం భక్తి యోగస్య నిర్గుణస్యహ్యుదాహృదమ్
అహైతుక్య వ్యవహితాయా భక్తిః పురుషోత్తమే
శ్రీమద్భాగవతమ్ (తృ.స్కం) (29 - 11 - 12)

18. పుట 3. పుష్పలత, సురవరం, 1993.

నారద పంచరాత్రంలో భక్తిలో మనసు యొక్క ప్రాధాన్యం పెరిగింది.

''మనసు ప్రేమార్ద్రమై తైలధారా రూపమున
నిష్కామములో భగవంతుని వంకకు నిరంతరము ప్రవహింప
జేయుట భక్తి యగును''. 19.

శ్రీ రామానుజులు 'నిరంతర ప్రేమ ప్రవాహమే' భక్తి అని భక్తికి 'ప్రేమ' అను ఆశ్లేయతను జోడించారు.

''కల్యాణాత్మకమై బహుధా విశిష్టమై ఎన్ని ఆటంకముల చేతను కట్టుబడని
నిరంతర ప్రేమ ప్రవాహమే భక్తి'' 20.

---

19. ''మనోగతిరవిచ్ఛిన్నా హరౌ ప్రేమ పరిప్లుతా
అభిసంధి వినిర్ముక్తా భక్తిర్విష్ణువశంకరీ''

నారద పంచరాత్రం.

పుట 4 పుష్పలత సురవరం 1993.

20. ''తత్ర భక్తిర్నామ నిరవధికాను తానవద్య
కల్యాణగుణత్వ జ్ఞాన పూర్వకః అంతరాయ
సహస్రాష్యప్రతిబధ్యః నిరంతర ప్రేమ ప్రవాహః''

శ్రీరామానుజుల శ్రీభాష్యం.

పుట 5 పుష్పలత, సురవరం 1993.

మహాభారత తాత్పర్య నిర్ణయ గ్రంథంలో శ్రీమధ్వాచార్యులు

> ''మాహాత్మ్య జ్ఞాన పూర్వకమ్మై అన్నిటి కంటెను గొప్పదై మిక్కిలి బలమ్మైన స్నేహమే భక్తి. దాని వలన మాత్రమే ముక్తి లభించును.''[21]

అని భక్తికి స్నేహ ఛాయను కూడ జతపరచారు. శ్రీకృష్ణలీలలను అనుశీలించడం మాత్రమే భక్తి అని రూపగోస్వామి భక్తిని మరో కోణంలో నిర్వచించి మధురభక్తికి సోపానం వేశారు.

> ''ఇతరాభిలాషలు లేనట్టివియు, జ్ఞాన కర్మాదులచే ఆవరింపబడనిదియు, అనుకూలముగ కృష్ణాను శీలనము చేయునట్టిదియునగు భక్తి ఉత్తమమ్మైనది.''[22]

మధుసూదన సరస్వతి 'భక్తిరసాయనం'లో ''రతిర్దేవాది విషయః'' (2 - 75) అని దేవాది విషయకమ్మైన రతిని భక్తిగా నిర్వచించారు. ఆధునికులైన డా.సర్వేపల్లి రాధాకృష్ణ ''భక్తిఅనగా ఉపాసన కాదు ప్రేమయే'' అని, వివేకానందులు (సందేశ తరంగిణిలో) ''నిజమునకు భక్తి ప్రేమ యొక్క సారమే'' నని నిర్ణయించారు.[23]

---

21. ''మహాత్మ్య జ్ఞాన పూర్వస్తు సుదృఢ సర్వతో ధికః
స్నేహభక్తి రితిప్రోక్తః తయాముక్తిర్న చాన్యథా''
పుట 5 పుష్పలత, సురవరం, 1993.

22. అన్యాభిలాషితా శూన్యం జ్ఞాన కర్మాద్యనా వృతమ్
ఆనుకూల్యేన కృష్ణానుశీలనం భక్తిరుత్తమా (1 - 1 - 11)
పుట 3 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

23. పుట 7 పుష్పలత, సురవరం 1993.

''భక్తిః పరేశానుభవః''- భగవంతుని అనుభవించుటే భక్తి అను శుకమహర్షి సూక్తి. ''కథాష్వితి గార్గః'' భగవత్కథలను వినుటభక్తి అను గార్గమహర్షి సూక్తి.[24] భక్తి నిర్వచనాలలో ప్రధానమైనవి.

వేదాంత దేశికులు ప్రపత్తి మార్గాన్ని వివరించారు. వైష్ణవ పరిభాషలో న్యాస మనగా భక్తుడు తన ఆత్మను పరిపూర్ణంగా పరమాత్మాధీనం చేయడం దీనికి ప్రపత్తి అని శరణాగతి అని పర్యాయపదాలు కలవు.

9. నవధా భక్తి :

''శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనం''

భాగవతం - సప్తమస్కంధం 5:21

భాగవతం భక్తిలోని అన్ని ఛాయలనూ తీసుకొని నవవిధాలైన భక్తులను వివరించింది. నారద భక్తి సూత్రాలలో భక్తి తాత్పర్య రూపంలో ఒక్కటే అయినా ఆసక్తి భేదాలలో ఏకాదశ రూపాలుగా విభజింపబడినది.[25] రూపగోస్వామి సాధన, భావ, ప్రేమ అను మూడు విధాలుగా భక్తి ఉదయిస్తుందని పేర్కొన్నారు.[26] వివేకానందులు

---

24. పుట 3 పుష్పలత, సురవరం, 1993.

25. ''గుణమాహాత్మ్యాసక్తి, రూపాసక్తి, పూజాసక్తి, స్మరణాసక్తి, దాస్యాసక్తి, కాంతాసక్తి,
వాత్సల్యాసక్త్యాత్మ నివేదనాసక్తి, తన్మయతా సక్తి,
పరమ విరహాసక్తి, రూపా ఏ కధాప్యేకాదశ భవతి''
పుట 16 పుష్పలత, సురవరం 1993.

26. సా భక్తిః సాధనం భావః ప్రేమా చేతి త్రిధోదితా (2 - 1)
పుట 16 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985

శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య, మాధుర్య భక్తులను తమ 'భక్తియోగం' లో వివరించారు. భక్తిలో కాలాను క్రమంగా భగవంతుని ఐశ్వర్య రూపాని కన్నా మాధుర్య రూపానికి ఎక్కువ ప్రాధాన్యత కనిపిస్తుంది.

10. భక్తి : మధురభక్తి :

> ''భక్తి ప్రియవర్గముతో పాటు శ్రీహరిని ప్రేమ పాత్రునిగా జేసి వశము చేసికొనును. అందువలన భక్తి శ్రీ కృష్ణాకర్షిణియని చెప్పబడినది.''27.

భగవంతునికి అత్యంత సాన్నిహిత్యాన్ని కలుగజేసే దిభక్తి. మధుర భక్తి తత్వానికి ప్రాముఖ్యం కలిగించిన శ్రీకృష్ణ చైతన్యుని మతానుసారం రచింపబడిన రూపగోస్వామి ''భక్తి రసామృత సింధు''లో ప్రేమాభక్తిని నిరూపించారు. ఇది పరమ ఉత్కృష్టమైన మాధుర్య భక్తికి భూమిక వంటిది.

> ''ఏ భావభక్తి తనమొదటి దశ కంటెను చిత్తమున కెక్కువ అర్ద్ర తను(స్నిగ్ధత్వమును) కలుగజేయునో, పరమానందమునకు ఉత్కర్షను కలిగించు శ్రీకృష్ణుని యందు అతిశయముగ (ప్రగాఢముగ) మమత్వమును కలగజేయునో, ఆ భావమును పండితులు 'ప్రేమ' యని చెప్పుచున్నారు.'' 28.

---

27. కృత్స్నహరిం ప్రేమభాజం ప్రియవర్గ సమన్వితమ్
 భక్తిర్వశీకరోతీతి శ్రీ కృష్ణాకర్షిణీ మతా'' (1 - 1 - 41)
 పుట 13 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

28. సమ్యఙ్మసృణిత స్వాన్తో మమత్వాతిశయాంకితః
 భావః స ఏవ సాన్ద్రాత్మా బుధైః ప్రేమానిగద్యతే'' (1 - 4 - 1)
 పుట 137 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

ఉత్పన్నతాధారంగా 'ప్రేమ' ను తిరిగి రెండు విధాలుగా రూపగోస్వామి విభజించారు.

''ఈ ప్రేమ భావముచే ఉత్పన్నము, శ్రీ వారి యొక్క లోకోత్తరము అయిన అనుగ్రహముచే ఉత్పన్నము అని రెండు విధములుగానున్నది''.[29]

భావోత్థ ప్రేమకు లక్షణంగా --

''అంతరంగములైన అంగముల యొక్క నిరంతర సేవ (పరిశీలనము) ద్వారా పరమోత్కర్షను పొందిన భావమ్ భావోత్థ ప్రేమయని చెప్పబడును''[30].

శ్రీ వారి యొక్క అతిప్రసాదము వలన (అనుగ్రహము) పుట్టిన ప్రేమ 1. మహాత్మ్య జ్ఞాన యుక్తము 2. కేవలము (మాధుర్య మాత్ర జ్ఞాన యుక్తము) అని రెండు విధములు.

'కేవలము' అనగా మాహాత్మ్య జ్ఞాన రహితమైన భగవానుని అనుగ్రహము

---

29. భావోత్థో తి ప్రసాదోత్థః శ్రీహరేరితి సద్విధా'' (1 - 4 - 4)

పుట 139 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

30. ''భావ ఏవాన్తరంగాణామంగా నామను సేవయా

ఆ రూఢః పరమోత్కర్షం భావోత్థః పరికీర్తితః'' (1 - 4 - 5)

పుట 139 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

''కృష్ణుని యందు ఫలాభి సంధాన రహితము,
ప్రేమ పరివాహ్యము, నిరవచ్ఛిన్నము నగు
మనోగతి యున్నచో దానిని 'భక్తి' యందురు.
దీని వలననే విష్ణువు వశుడగును'' 31.

మర్యాదా మార్గాన్ననుసరించిన భక్తి వైదీభక్తి కాగా, పుష్టి మార్గాన్ననుసరించిన భక్తిని 'రాగానుగభక్తి' అని రూపగోస్వామి మతము. ఇదే మాధుర్య సహితమైనది. మధురభక్తి.

''వ్రజ వాసులైన జనులు మున్నగు వారియందు (గోప్యముగ శుకాదులయందును) స్పష్టముగ విరాజిల్లు భక్తిని 'రాగాత్మిక' యందురు. ఆ రాగాత్మికను అనుసరించు భక్తిని రాగానుగ మందురు.'' 32.

ఈ రాగాత్మికమైన భక్తి రెండు విధములు. 1. కామారూపము. 2. సంబంధ రూపము.

---

31. మనోగతి రవిచ్ఛిన్నా హరౌ ప్రేమ పరిప్లుతా
అభిసన్ధి వినిర్ముక్తా, భక్తిర్విష్ణువ శంకరీ (2 - 4 - 13)
పుట 141 వాసుదేవశాస్త్రి, జన్మాభట్ల, 1985.

32. విరాజన్తీ మభివ్యక్తం వ్రజవాసి జనాదిషు
రాగాత్మికా మన సృతా యా సారాగానుగోచ్యతే (1 - 2 - 270)
పుట 101 వాసుదేవశాస్త్రి, జన్మాభట్ల, 1985.

కామ రూప భక్తి అనగా --

''ప్రేమ మయమైన భక్తి యందు సంభోగ తృష్ణకు కూడ (అంగ సంగాది విషయమున స్వసుఖ వాంఛకు కూడ) రాగాత్మిక రూపమున తన సారూప్య ప్రాప్తిని కలిగించునది కామరూప భక్తి అనబడును. ఏలయనగా దీని యందు (సంభోగ తృష్ణ కలిగినను) కేవలము శ్రీ కృష్ణ సుఖము కొరకే ప్రయత్నించుట అగుపడును'' 33.

మధుర భక్తి వెనుక నున్న దార్శనిక సిద్ధాంతము - శృంగారము లేక కామము ప్రాతి పధికగా ఉండటానికి గల కారణం పై నిర్వచనంలో స్పష్టంగా రూపగోస్వామి పేర్కొన్నారు. రాగాత్మికా భక్తిలోని మరో భాగమైన సంబంధ రూపాభక్తి ని ఈ విధంగా నిర్వచించారు.

''గోవిందుని యందు పితృత్వాద్యభిమానము అనగా నేను గోవిందునకు తండ్రిని, తల్లిని , మిత్రుడను, దాసుడను మొదలైన తలంపే సంబంధ రూపభక్తి. ''సంబంధమాత్రము వలన వృష్ణులు'' ఈ వాక్యము నందలి వృష్ణిశబ్దము ఉప లక్షణమున వ్యవహృతమైనది.

---

33. సా కామ రూపా సంభోగ తృష్ణాం : యానయతి స్వతామ్
యదస్యాం కృష్ణ సౌఖ్యార్థమేవ కేవలము ద్యమః (1 - 2 - 283)
పుట 106 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985.

దీని ద్వారా గోపకులను కూడ గ్రహింపవలెను. ఏలయన ఈ గోపాలుర యందు ఈశ్వర త్వ జ్ఞానము లేదు. అయినను రాగ విషయమున వృష్ణుల కంటే గోపకుల యందే ప్రాధాన్య మగుపడును.'' [34]

కామరూపాభక్తి, సంభోగేచ్ఛామయము. తత్తద్భావేచ్ఛాత్మికము అని రెండు విధములుగా నుండును. సంభోగేచ్ఛామయు అనగా ముఖ్యంగా కేళీ క్రీడ యందే ఉండును. తద్భావేచ్ఛాత్మికము వ్రజగోపికల ప్రేమ మాధుర్యమును పొందకోరునది అగును. [35] ఈ విధంగా రూపగోస్వామి మధుర భక్తిని నిర్వచించారు.

---

34. సంబంధ రూపా గోవిన్దే పితృత్వాద్యభిమానితా
అత్రోప లక్షణత యా వృష్ణీనాం వల్లవామతాః
యదైశ్వర్య జ్ఞాన శూన్యత్వా దేషాంరాగే ప్రధాన తా
§1 - 2 - 288§
పుట 107 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985

35. '' కేళితాత్పర్యవత్యేవ సంభోగేచ్ఛామయీభవేత్
తద్భావేచ్ఛాత్మికా తుసాం భావ మాధుర్య కామితా
§ 1 - 2 - 299§
పుట 111 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

## 11. మధుర భక్తి - రస నిరూపణ :

భక్తి రసానికి కావలసిన అన్ని అంగాలను మొదటిసారిగా నిరూపించిన వాడు జగన్నాథ పండితుడు. భగవవంతుని ఆలంబన విభావంగా, రోమాంచాశ్రుపాతాదులు అనుభావాలుగా, హర్షాదులు వ్యభిచారులుగా అనురాగ రూపమగు భక్తిని స్థాయిగా పేర్కొన్నాడు. అయితే భరతుని రస సంఖ్యకు కట్టుబడి భక్తిని రసంగా అంగీకరించలేదు.[36]

భక్తి రసంగా నిరూపించిన మధుసూదన సరస్వతి అద్వైత సిద్ధాంతాలకు అనుగుణంగా భక్తి రసాన్ని అనుశీలించాడు.

> '' విభావాలు రెండు విధాలు. ఆలంబన విభావం, ఉద్దీపన విభావం. భగవంతుడు ఆలంబన తులసీ చందనాదులు ఉద్దీపనలు. నేత్రాదులు అనుభావాలు. నిర్వేదాదులు వ్యభిచారుణులు. భగవదాకారతా చిత్తవృత్తి స్థాయి భావము.[37]

---

36. పుట 195 వేంకట రామనరసింహం, కాకర్ల, 1985.

37. '' విభావో ద్వివిధ :- ఆలంబన విభావ : ఉద్దీపన విభావశ్చ.
తత్ర ఆలంబన విభావో భగవాన్, ఉద్దీపన విభావః
తులసీ చందనాదిః అనుభావో నేత్ర విక్రియాదిః
భవ ద్భగవదాకారతా రూప రసాఖ్యః స్థాయీ భావః
పరమానంద సాక్షాత్కారాత్మకః ప్రాదుర్భవతి
స ఏవ భక్తి యోగ ఇతి ''
పుట 191 వేంకట రామనరసింహం, కాకర్ల, 1985.

భక్తిని స్వతంత్ర రసం గాను, మధుర భక్తి ఉజ్జ్వలమైన రసంగాను నిరూపించిన వాడు రూపగోస్వామి. విభావానుభావ సంచారి సంయోగా ద్రస నిష్పత్తిః' అను భరతుని రస నిష్పత్తి సూత్రాన్ని తన మతానికి అన్వయించుకొని దానికి తగినట్లుగా రస వివేచన చేశాడు. రూపగోస్వామి భక్తి రస ఆవిష్కరణ గురించి ఈ విధంగా తెలిపారు.

> ''కృష్ణ రతి రూపమైన యీ స్థాయి భావము విభావము, అనుభావము, సాత్త్వికము, వ్యభిచారి మున్నగు భావముల ద్వారా శ్రవణాదులచే భక్తి జనుల హృదయముల యందు ఆస్వాద్యత్వమును పొందినచో భక్తి రసమగును'' 38.

అని తాను పేర్కొన్న విభావ - అనుభావ - వ్యభిచారిభావ - సాత్త్విక - స్థాయీ భావాలను నిరూపించాడు.

<u>విభావము :</u>

నాట్యశాస్త్రానుసరించి విశిష్ట జ్ఞాన హేతువైనది లేదా విజ్ఞానము అను అర్థంకలది 'విభావము', విభావము, నిమిత్తము, హేతువు అనునవి పర్యాయపదాలు. నాట్య పరంగా వాచిక, - ఆంగిక - సాత్త్విక అభినయాలు దీని వలన విశిష్టముగా తెలుసుకొనబడును. కనుక ఇవి విభావములు. కవిచే

---

38. ''విభావైరను భావైశ్చ సాత్త్వికైర్వ్యభి చారిభిః ।
స్వాద్యత్వం హృది భక్తానామానీతాశ్రవణాదిభిః ।
ఏషాకృష్ణ రతిః స్థాయీ భావో భక్తి రసో భవేత్ । ॥2 - 1 - 5॥
పుట 146 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల.

శ్రవ్య కావ్యములలో వర్ణించబడి, నటులచే నాట్యము నందు అభినయించబడునవి. రూపగోస్వామి విభావమును వివరిస్తూ, ఆలంబన, ఉద్దీపన విభావములుగా వర్గీకరించాడు.

> ''శ్రీవిషయ ఆశ్రయ ఉద్బోధక రూపమున ॥ రత్యాస్వాదనకు హేతువులైన వానిని విభావములని యెఱుంగవలెను. విభామములు రెండు విధములు.
> 1. ఆలంబన 2. ఉద్దీపన.''39.

<u>ఆలంబన విభావము :</u>

శ్రీకృష్ణుని విషయ రూపమున, కృష్ణభక్తులను ఆశ్రయ రూపమున - ఆలంబనములను రూపగోస్వామి వివరించాడు.

> ''నాయక శిరోమణి స్వయముగ భగవానుడగు శ్రీకృష్ణుడు ! ఆయన యందు మహా గుణములన్నియు ఎల్లప్పుడు విరాజిల్లుచుండును. ఆయన అన్యరూపముతోను, స్వరూపముతోను నివసించుచు ఈ రతికి ఆలంబనమగుచున్నాడు''. 40.

---

39. ''తత్రజ్ఞేయా విభావాస్తురత్యాస్వాదన హేతవః
తే ద్విధాలంభనా ఏకేత త్త్వోద్దీపనాః పరే ॥2 - 1 - 14॥
పుట 148 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

40. నాయకానాం శిరోరత్నం కృష్ణస్తు భగవాన్ స్వయం
యత్ర నిత్యతయా సర్వే విరాజన్తేమహాగుణాః
సో న్య రూప స్వరూపాభ్యామస్మి న్నా లంబనోమతః
పుట 148 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1988.

ఆలంబనంగా ఉను శ్రీకృష్ణుని స్వరూపముతోను, అన్యరూపముతోను నివసించుచున్నాడు. నాయకుడైన శ్రీకృష్ణునికి 50 గుణాలను ఆరోపించాడు. [41.] ఈ 50 గుణాలే కాక

---

41. '' 1. సురమ్యాంగుడు ( సుందరమైన అంగములు కలవాడు )
2. సమస్తశుభలక్షణములతో గూడినవాడు. 3. రుచిరుడు. 4. తేజస్వి
5. గొప్పబలము కలవాడు 6. వయసాన్వితుడు ( సుందరమైన కైశోరావస్థతో కూడినవాడు) 7. వివిధము అద్భుతములు నగు భాషల నెఱింగిన వాడు.
8. సత్యవాది. 9. ప్రియవాది 10. వావదూకుడు (యుక్తి, యుక్తముగ మాటలాడు వాడు) 11. మంచి పాండిత్యము కలవాడు 12. బుద్ధిమంతుడు
13. ప్రతిభాశాలి 14. విదగ్ధుడు (కళలయందు నేర్పరి )
15. చతురుడు 16. దక్షుడు (క్రియానిపుణుడు) 17. కృతజ్ఞుడు
18. అత్యంత దృఢవ్రతుడు 19. దేశకాల పాత్రలను చక్కగా ఎఱింగినవాడు.
20. శాస్త్రచక్షువు (శాస్త్రములలో సర్వవిషయములను చూచువాడు)
21. పవిత్రుడు 22. వశి (అందఱను వశపరచుకొనువాడు)
23. స్థిరుడు. 24. దాంతుడు ( ఇంద్రియములను నిగ్రహించువాడు)
25. క్షమాశీలుడు. 26. గంభీరుడు 27. ధైర్యశాలి 28. సముడు
29. వదాన్యుడు 30. ధార్మికుడు 31. శూరుడు 32. దయాళుడు
33. మాన్యులను గౌరవించువాడు 34. దక్షిణుడు (ఉదారుడు) 35 వినయశీలుడు
36. లజ్జగలవాడు 37. శరణాగతులను పాలించువాడు. 38. సుఖి
39. భక్తులకు మిత్రుడు 40. ప్రేమకు వశుడగువాడు. 41. సర్వశుభంకరుడు (సమస్త శుభములను చేయువాడు ) 42. ప్రతాపము కలవాడు 43. యశస్వి
44. రక్తనయనుడు 45. సజ్జనులకు ఆశ్రయమైనవాడు. 46. స్త్రీలమనసులను హరించువాడు 47. సర్వులకు ఆరాధ్యుడు 48. సమృద్ధిశాలి. 49. వరేణ్యుడు
50. ఈశ్వరుడు ( ఐశ్వర్యశాలి ) (2-1-23-,24,25,26,27,28,29) పుటలు : 151, 152, వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

అంశంలో సదాశివుని యందు, భగవదవతారులగు బ్రహ్మాదులయందు కల 5 గుణాలు 1. సదాస్వరూప సంప్రాప్తుడు 2. సర్వజ్ఞుడు 3. నిత్య నూతనుడు 4. సచ్చిదానంద సాంద్రాంగుడు 5. సర్వ సిద్ధి నిషేవిదు అనునవి ఆరోపించబడ్డాయి. ఇవిగాక శ్రీ కృష్ణునికి మాత్రమే ఉన్న నాలుగు అసాధారణ గుణాలు వివరించబడినవి. అవి 1. లీలా మాధుర్యము 2. ప్రేమ ప్రియాధిక్యము 3. వేణు మాధుర్యము 4. రూపమాధుర్యము. ఇవేకాక నాయక లక్షణాలైన ధీరోదాత్త, ధీరలలిత, ధీరశాంత, ధీరోద్ధతుడు అను భేదాలన్నీ శ్రీ కృష్ణుని పరంగా అనుశీలించాడు రూపగోస్వామి. లీలా భేదము వలన శ్రీ కృష్ణుని యందు అన్ని లక్షణాలు సమన్వయించగలవంటాడు రూపగోస్వామి'' 42.

ఆశ్రయ రూపాన ఉన్న కృష్ణ భక్తుల లక్షణాలను నిర్వచిస్తూ --

> ''రత్యాది మహాభ్యోతమైన శ్రీ కృష్ణ భావము ద్వారా
> యథోచితముగ వాసితమైన అంతఃకరణము గలవారిని
> 'కృష్ణభక్తులు' అందురు.'' 43.

---

42. ''బహువిధ - గుణ - క్రియాణా - మాస్పద భూత స్య పద్మనాభస్య
తత్తల్లీలా భేదాద్విరుధ్యతే నహి చతుర్విధతా §2 - 1 - 225§
పుట 214 వాసుదేవశాస్త్రి, జన్మాభట్ల, 1985.

43. ''తద్భావభావితాస్వాన్తాః కృష్ణభక్తా ఇతీరితాః § 2- 1- 273§
పుట 330 సూర్య నారాయణశాస్త్రి, సన్నిధానము 1976.

అని చెప్పి వీరిని సాధకులు, సిద్ధులు అని రెండు విధాలుగా వర్గీకరించాడు. ఆలంబన ఉద్దీపన విభావాలను పరిశీలించినప్పుడు కావ్య శాస్త్రాలకు భక్తి వాఙ్మయ శాస్త్రాలకు ఉన్న మౌలిక భేదం ప్రస్ఫుటమౌతుంది. ఏ నాయికా నాయకుల వలన రసావిర్భావము కలుగుతుందో వారు ఆలంబన విభావములు. అనగా రసమునకు సమవాయి కారణములు. ఏది లేకపోవుచే రసావిష్కారము కాదో అది సమవాయి కారణము. 'రసోవైసః' అన్న సూత్ర ఆధారంగా ఏర్పడిన ఈ భక్తి వాఙ్మయ శాస్త్రాలు సమవాయి కారణంగా శ్రీకృష్ణుని మాత్రమే చూపినవి. 'ఉద్దీపన విభావాస్తే రసముద్దీపయంతియే' (రసమునుద్దీపింప జేయునవి ఉద్దీపన విభావము)[44] కాగా 'శ్రీకృష్ణ విషయక భావమును ఉద్దీప్తము చేయునవి ఉద్దీపనము'' అని రూపగోస్వామి నిర్వచించారు.

ఉద్దీపన విభావములు :

శ్రీ కృష్ణుని 1. గుణములు 2. క్రియలు 3. ప్రసాదన ద్రవ్యములు 4. హాసము 5. అంగసౌరభము 6. వేణువు 7. శృంగము 8. నూపురములు 9. శంఖము 10. చరణ చిహ్నములు 11. క్షేత్రములు 12. తులసి 13. భక్తులు 14. హరివాసరములు (ఏకాదశి) కలిసి శ్రీ కృష్ణునిపై భక్తికి ఉద్దీపనలుగా రూప గోస్వామి పేర్కొన్నారు.

---

44. పుట 330 సూర్యనారాయణశాస్త్రి, సన్నిధానము 1976.

45. ''ఉద్దీపనాస్తు తే ప్రోక్తా భావముద్దీపయన్తియే
తేమ శ్రీ కృష్ణ చంద్రస్య గుణాశ్చేష్టాః ప్రసాదనమ్ (2-1-301)
పుట 233 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

ప్రతాప రుద్రీయంలో ఉద్దీపన విభావాలను ఆలంబనగుణాలు, తచ్చేష్టలు, తదలంకృతులు, తటస్థములు అని నాలుగింటిని పేర్కొన్నారు[46]. పైన పేర్కొనిన ఉద్దీపన విభావములను ఈ నాల్గింటి వర్గీకరణలోనికి తీసుకొని రావచ్చు.

ఆలంబన గుణములు - గుణములు

తచ్చేష్టలు - క్రియలు, ప్రసాదన ద్రవ్యములు, హాసము, అంగసౌరభము

అలంకృతులు - వేణువు, శృంగము, నూపురము, శంఖము

తటస్థములు - చరణ చిహ్నములు, క్షేత్రములు, తులసి, హరివాసము, భక్తులు.

<u>అనుభావములు :</u>

భరతుని నాట్యశాస్త్రమునసనుసరించి హస్త, అంగ ఉపాంగములతో అర్థము

---

46. ''ఆలంబన గుణశ్చైవ, తచ్చేష్టా తదలం కృతి :
తటస్థశ్చేతి విజ్ఞేయ, శ్చతుర్థోద్దీ పన కృతి:
ఆలంబన గుణో రూప యౌవనాదిరుదాహృత:
తచ్చేష్టా యౌవనో ద్భూత హావ భావాది కామతా:
నూ పురాంగద హారాది తదలంకరణం మతం
మలయానిల చంద్రాద్యాస్తటస్థ : పరికీర్తితా: ''
పుట 123 వేంకట రామనరసింహం, కాకర్ల 1985.

వాగంగాభినయం చే అనుభావిత మగును. కావున, ఇవి అనుభావములని పేరు.[47] అయితే 'సాహిత్యదర్పణం' లోని నిర్వచనానికి దగ్గరగా రూపగోస్వామి నిర్వచనం కనిపిస్తుంది.

''తన తన కారణములచే నుద్భుద్ధమైన
భావమును, బయటకు వెల్లడించుచు లోకము
లో ఏది కార్య రూపముననున్నదో, అదియే
కావ్య నాట్యములందను భావమన బడును''[48]

రూపగోస్వామి -

''చిత్తములో నున్న భావములను తెలుపునవి, బయట వికారములవలె
తోచుచున్నవి యగు క్రియా విశేషములను అనుభావములందురు. ఇవి
'ఉద్భాస్వరము' లనియు పిలువబడుచున్నవి''.[49]

---

47. వాగంగాభినయే నేహయతస్త్వర్థో అనుభావ్యతే
శాఖాంగోపాంగ సంయుక్త స్త్వను భావస్తతః స్మృతః {నాట్యశాస్త్రం 7 - 7}
పుట 123 వేంకట రామనరసింహం, కాకర్ల, 1985.

48. ''ఉద్బుద్ధం కారణైః స్వైః రహిర్భావం ప్రకాశయన్
లోకేయః కార్య రూపః సో అనుభావః కావ్య నాట్యమోః
పుట 124 వేంకట రామనరసింహం, కాకర్ల, 1985.

49. ''అనుభావాస్తు చిత్తస్థభావానామవ బోధకాః
తే బహిర్వికిక్రియా ప్రాయాః ప్రోక్తా ఉద్భాస్వరాఖ్యయా
పుట 258 వాసుదేవశాస్త్రి, జన్మాభట్ల, 1985.

అని 14 అనుభావాలను పేర్కొన్నారు. ఈ అనుభావాలన్నీ భక్తుల పరంగానే సమన్వయింప బడినవి.

<u>సాత్త్వికభావములు :</u>

నటుని అభినయాన్ని ఆశ్రయించి భరతుడు సత్త్వాన్ని 'మనః ప్రభావమయిన విశేషస్థితి' గా నిరూపించాడు. సమాహిత మనస్కత ఉన్నపుడే సత్త్వము పుట్టును. మనస్సమాధియందు సత్త్వము జనించును. [50] చిత్తమునందు ఏకాగ్రత లేని నటుడు తనయందు లేని సుఖదుఃఖాదులను అభినయింప లేడు. లేని గుణాలను అభినయించ గల్గుట సత్త్వ ప్రభావం వలనే. ఎనిమిది సాత్త్వికభావాలను భరతుడు నిరూపించాడు.

> ''స్తంభము, స్వేదము, రోమాంచము, స్వరభంగము, వేపథువు,
> వైవర్ణ్యము, అశ్రువు, ప్రళయము'' [51]

---

50. ''ఇహహి సత్త్వం నామ మనః ప్రభవమ్, తచ్చసమాహిత మన స్త్వాదుచ్యతే, మనసః సమాధానత్వ నిష్పత్తిర్భవతీతి

(నాట్యశాస్త్రం 8 అధ్యాయం)

పుట 127 వేంకట రామనరసింహం, కాకర్ల 1985.

51. ''స్తంభః స్వేదో థరోమాంచః స్వరభంగో థవేపథుః వైవర్ణ్య మశ్రుప్రలయ ఇత్యష్టౌసాత్త్వికాః స్మృతాః (7 - 22)

పుట 193 శ్రీ రామ అప్పారావు, పోణంగి.

రూపగోస్వామి కృష్ణభక్తుల యొక్క భగవద్రతి నాశ్రయించి సాత్త్విక భావ వివరణ చేశాడు. శ్రీ కృష్ణుని పై సాక్షాత్తుగా కాని, కొంత వ్యవధానముతో కాని చిత్తము ఆక్రాంత మైనచో దానిని 'సత్త్వము' గా నిర్వచించాడు. సాక్షాత్తుగా ఏర్పడుటకు ఐదు ముఖ్యరతులు, వ్యవధానముగా ఏర్పడుటకు ఏడు గౌణరతులు కారణాలుగా ఉంటాయని పేర్కొన్నాడు.[52] కేవలము శుద్ధ సత్త్వము నుండి పుట్టిన భావములు సాత్త్వికములు. ఈ కారణం చేత అభినయాదులలోని సత్త్వమును కృత్రిమమయినవి అని వివరించాడు. భగద్రతి ఆధారంగా భక్తులలో జరిగే సాత్త్వికభావాన్ని 1. స్నిగ్ధము 2. దిగ్ధము 3. రూక్షము అని విశ్లేషించాడు. భరతుని ఎనిమిది సాత్త్విక భావాలనే ఇక్కడ కూడ స్వీకరించాడు. అయితే ముఖ్యరతుల ఆధారంగా వెలువడే సాత్త్విక భావాలను స్నిగ్ధాలని, ముఖ్యగౌణరతులు కాక ఇతర భావముల ద్వారా పుట్టిన రతిని అనుసరించి వెలువడు సాత్త్విక భావాలను దిగ్ధములని, భక్తసదృశులు- రతిశూన్యులగు పురుషులకు అప్పుడప్పుడు భగవద్భక్తుల వలన పుట్టిన రతి ద్వారా వెలువడిన సాత్త్విక భావాలను రూక్షములని విశ్లేషించారు.[53]

---

52. కృష్ణ సమ్బన్ధిః : సాక్షాత్కించిద్వా వ్యవధానతః
భావైశ్చిత్తమిహాక్రాన్తం సత్త్వమిత్యుచ్యతే బుధైః ॥2 - 3 - 1॥
పుట 265 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

53. స్నిగ్ధాస్తు సాత్త్వికా ముఖ్యా గౌణాశ్చేతి ద్విధామతాః ॥2 - 3 - 3॥
రతిద్వయ వినాభూతై ర్భావైర్మనస ఆక్రమాత్
జనే జాతరతౌ దిగ్ధాస్తే చేదత్యనుగామినః ॥2 - 3 - 9॥
మధురాశ్చర్యత ద్వార్తోత్పన్నై ర్ముద్విస్మయాదిభిః
జాతా భక్తోపమే రూక్షాః రతిశూన్యే జనే క్వచిత్ ॥ 2 - 3 - 12॥
పుటలు 266 , 267 వాసుదేవశాస్త్రి జన్నాభట్ల, 1985.

**వ్యభిచారిభావములు :**

రూపగోస్వామి తన భక్తి రసామృత సింధులో భరతముని నాట్యశాస్త్రంలో పేర్కొనిన 33 సంచారి భావాలను భక్తి రసానికి కూడ అన్వయించి చూపాడు.[54] విశ్వనాథుడు సాహిత్య దర్పణంలో విశేషించి అనగా విభావ, అనుభావ, సాత్త్విక భావాలకన్నా అతిశయించి రసానుగుణంగా చరించునవి వ్యభిచారులు అని పేర్కొన్నాడు.[55] ఇంచు మించు ఇదే

---

54. 1. నిర్వేదము 2. విషాదము 3. దైన్యము 4. గ్లాని 5. శ్రమము
6. మదము 7. గర్వము 8. శంక. 9. త్రాసము 10. ఆవేగము
11. ఉన్మాదము 12. అపస్మృతి 13. వ్యాధి 14. మోహము 15. మృతి
16. ఆలస్యము 17. జాడ్యము 18. వ్రీడ 19. అవహిత్థ 20. స్మృతి
21. వితర్కము 22. చింత 23. మతి 24. ధృతి 25. హర్షము
26. ఔత్సుక్యము 27. ఔగ్ర్యము (ఉగ్రత) 28. అమర్షము
29. అసూయ 30. చాపల్యము 31. నిద్ర 32. సుప్తి (స్వప్నము)
33. బోధ (2 - 4 - 4,5,6)
పుట 293 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985.

55. ''విశేషాదాభిముఖ్యేన చరంతో వ్యభిచారిణః
స్థాయిన్యున్మగ్న నిర్మగ్నాస్త్రయస్త్రింశత్తు కీర్తితాః
పుట 341 సూర్యనారాయణశాస్త్రి, సన్నిధానము 1976.

నిర్వచనాన్ని రూపగోస్వామి ఇచ్చారు. ''ఇవి విశేషించి అనుకూలముగ (ఎక్కువ సాహాయనము చేయుచు) స్థాయి భావమును గూర్చి చరించును.[56] ఈ వ్యభిచారి భావములను - భావము యొక్క గమనమును సంచాలనము చేయును కనుక సంచారీభావములని కూడ అంటారు.

''వాక్కు, అంగము, సత్త్వము (అంతఃకరణధర్మము) అనువాని ద్వారా చక్కగా సూచింపబడును. వానిని వ్యభిచారి భావములందురు''.[57]

<u>స్థాయి భావములు :</u>

వాసనారూపమున ఉన్న రత్యాది భావములకు స్థాయి భావములని పేరు. దశరూపకంలో రసానుగుణంగా స్థాయి పరిణామాన్ని ఈ విధంగా తెలిపారు.

''విరుద్ధములగు భావములచే కాని, అవిరుద్ధములగు భావములచే కాని విచ్ఛేదమును పొందక, నదీనదముల జలమును లవణాకారమువలె, సమస్త భావములను స్వస్వభావమును పొందించునది స్థాయి భావము.''[58]

ఈ విధమైన లక్షణాన్ని రూపగోస్వామి చూపాడు.

---

56. ''విశేషేణాభిముఖ్యేన చరన్తి స్థాయినం ప్రతి:
పుట 292 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

57. ''వాగఙ్గ సత్త్వ సూచ్యయే జ్ఞేయాస్తే వ్యభిచారిణః'' (2 - 4 - 2)
పుట 292 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల 1985.

58. ''విరుద్ధై రవిరుద్ధైర్వా భావైర్విచ్ఛిద్యతే న యః
ఆత్మ భావం నయత్యన్యాన్ స్థాయీ లవణాకరః''
పుట 141 వేంకట రామనరసింహం, కాకర్ల 1985.

''హాస్యాద్యవిరుద్ధములు, క్రోధా విరుద్ధములునగు భావములను వశము చేసికొని ఏ భావము మంచిరాజువలె విరాజిల్లుచుండునో దానిని స్థాయి అందురు''.[59]

మిగిలిన భావాలతో పోల్చినప్పుడు స్థాయిని 'రాజుగా భరతుడు నాట్యశాస్త్రంలో అభివర్ణిస్తారు. భక్తి రస శాస్త్రంలో శ్రీకృష్ణ విషయకమగు రతియే స్థాయి భావము.[60] భగవద్రతిలోని ముఖ్య గౌణ భేదాల వలనే స్థాయికూడ వివిధాలుగా ఉంటుంది.

భక్తి రస స్థాపనలో ముఖ్యంగా మధుర భక్తి ఉజ్జ్వలమైనదిగా మిగిలిన వాటిని గౌణంగా భావించి రూపగోస్వామి విభావ అనుభావ సాత్త్విక వ్యభిచారి స్థాయి భావాలను నిరూపించాడు.

---

59. ''అవిరుద్ధాన్ విరుద్ధాంశ్చ భావాన్యోవశతాంనయన్
సురాజేవ విరాజేత సస్థాయీ భావ ఉచ్యతే
(2 - 5 - 1)
పుట 375 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985.

60. స్థాయీభావో త్రసప్రోక్త: శ్రీకృష్ణ విషయారతి:
ముఖ్యాగౌణీచసాద్వేధారసజ్ఞై: పరికీర్తితా''
(1 - 5 - 2)
పుట 375 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

రాగానుగ భక్తిలో శాంత, ప్రీతి, ప్రేమ, వత్సల, మధుర భక్తులను ముఖ్య భక్తులుగా పేర్కొని, హాస్య, కరుణ, భయానక, బీభత్స భక్తిరసాలను గౌణభక్తి రసాలుగా నిరూపించాడు.

శ్రీ కృష్ణుని పతి, పుత్రుడు, సుహృదుడు (ఏమీ అపేక్ష లేకుండా మేలు చేయువాడు), సోదరుడు, తండ్రి, మిత్రుడు, మున్నగు రూపాలలో ధ్యానించే వారిని 'సంబంధ రూప' భక్తులుగా పేర్కొన్నాడు. దీని ఆధారంగా ఏర్పడినవి శాంత, ప్రీతి, ప్రేమ, వత్సల భక్తి రసాలు అని వాటికి రసనిరూపణ చేశాడు.

మధుర భక్తిలోని 'కామరూప' భక్తి ఆధారంగా 'మధుర భక్తి రస' నిరూపణ చేశాడు.[61]

---

61. ''ప్రేమ మయమ్మైన భక్తి యందు సంభోగ తృష్ణకు కూడ రాగాత్మిక రూపమున తన సారూప్య ప్రాప్తిని కలిగించునది కామరూప భక్తి అనబడును. ఏలయనగా దీని యందు (సంభోగ తృష్ణ కలిగినను) కేవలము శ్రీకృష్ణ సుఖము కొఱకే ప్రయత్నించుట అగుపడును.

సాకామారూపా సంభోగ తృష్ణాం యానయతి స్వతామ్
యదస్యాం కృష్ణ సౌఖ్యార్థ మేవ కేవల ముద్యమః''

(1 - 2 - 283)

పుట 106 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

> ''ఆత్మోచితములైన విభావాదులచే మధుర రతి
>
> సజ్జనుల హృదయములలో పుష్టినొంది 'మధుర భక్తి రస' మగు''.[62]

ఈ మధుర రసానికి ఆలంబన శ్రీకృష్ణుడు, వ్రజగోపికలైన ప్రియురాండ్రు, వేణు నాదములు ఉద్దీపన విభావములు. క్రీగంటి చూపులు, మందహాసములు 'అనుభావములు', స్తంభాదులు సాత్త్వికములు. ఆలస్యము, ఔగ్ర్యము కాక మిగిలిన వ్యభిచారి భావాలన్నీ మధుర రసమందు ఉంటాయి. దీనికి మధుర రతి స్థాయి భావము. మధురభక్తి రసము విప్రలంభము, సంభోగము అని రెండు విధాలుగా ఉంటాయి.

ఈ విధంగా రూపగోస్వామి 'భక్తిరసాన్ని' అన్ని అంగాలతో స్వతంత్రమైన రసంగానూ దీనిలో 'మధుర రసాన్ని ఉజ్జ్వలమైన రసంగాను స్థాపించాడు. కావ్య శాస్త్రాలలోని రసాలను భక్తి రసానికి గౌణ రసాలుగానే నిరూపించాడు. భక్తి వాఙ్మయ శాస్త్రాలలో 'భక్తి' మాత్రమే ప్రధాన రసంగా నిరూపించి భక్తి వాఙ్మయ కారులకు బలాన్ని చేకూర్చారు.

---

62. ఆత్మోచితైర్విభావాద్యైః పుష్టిం నీతా సతాం హృది
మధురాఖ్యో భవేద్భక్తి రసో సౌ మధురా రతిః
(2 - 5 - 1)
పుట 551 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

# అన్నమయ్య ఆధ్యాత్మిక తత్త్వం

# మధుర భక్తి

## అన్నమయ్య ఆధ్యాత్మిక తత్త్వం : మధురభక్తి

### పూర్వరంగం :

తెలుగు ప్రాంతానికి సంబంధించినంత వరకు మధుర భక్తి మార్గానికి ఆద్యుడు తాళ్ళపాక అన్నమాచార్యులు. మధురభక్తిని మోక్షమార్గంగా నిర్ణయించి సంకీర్తనలలో వాటిని ప్రచారం చేసినవాడు అన్నమయ్య. ఉత్తర భారతదేశంలో చైతన్యుని మార్గంలో అనేకమంది వాగ్గేయకారులు మధురభక్తిని సాధనంగా తీసుకొని నడుస్తున్నారు. వీరందరికీ వారధిలా పనిచేసి, ఏకతాటి మీదికి వీరి సిద్ధాంతాలను తీసుకొని వచ్చినవారు ఆంధ్రుడైన వల్లభాచార్యులు. వీరు అన్నమాచార్యులు సమకాలీనులు. కనుక తప్పక వీరి ప్రభావం అన్నమయ్యపై ఉండవచ్చు. చైతన్యుడు శిఖరాయమానం చేసిన రాధాకృష్ణప్రేమతత్త్వానికి రాధాకృష్ణులను దంపతులుగా మలచి సామాజిక ఆమోదాన్ని జోడించినవారు వల్లభాచార్యులు.

భక్త వాగ్గేయకారులందరూ క్షేత్రానికి ప్రాధాన్యత నిచ్చినవారు. చైతన్యుడు తన సిద్ధాంతాల కనుగుణంగా మధురను తిరిగి నిర్మించాడు. నామదేవుడు పండరిపురాన్ని, అన్నమయ్య తిరుపతిని తమకు ఆశ్రయ కేంద్రాలుగా చేసుకున్నారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరుని, అతని శక్తితత్త్వమైన అలమేలు మంగను నాయకా నాయికలుగా గ్రహించాడు.[2]

1. <u>అన్నమయ్య-దార్శనిక నేపథ్యం</u> :-

// దార్శనిక సిద్ధాంతాలకు సంబంధించి అన్నమయ్య రామానుజులు ప్రపంచించిన విశిష్టాద్వైత దర్శనానికి చెందిన వారు.

"తేటలైనెనా గలవు చదువులందు
తేటగా రామానుజు తెరిచెవేదములలో" (1)
{3 - 415}

అని రామానుజుల సిద్ధాంతాన్ని తనకు అంగీకారమైన మార్గంగా ఎన్నుకున్నాడు. రామానుజుల సిద్ధాంతాన్ని సంకీర్తనల రూపంలో సులభంగా అందరికీ అందుబాటుగా ఉండే విధంగా నిరూపించి చూపాడు. కఠినంగానూ, సామాన్యులకు అర్థం కాని భాషలోను ఉన్న దార్శనిక భావాన్ని సంకీర్తన రూపంలో తీసుకొని వచ్చారు. పరబ్రహ్మం, జీవుడు, జగత్తు, వీటి సంబంధం ఉత్పత్తులు - మోక్షమార్గం - సాధనం - అన్నింటినీ సంకీర్తనలలో పొందుపరచాడు.//

2. <u>పరబ్రహ్మ స్వరూపం</u> :

// విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని అనుసరించి పరబ్రహ్మము సర్వవస్తువులకు ఆత్మ, జీవులకు, ప్రకృతికి గూడ అతడే ఆత్మ. అవి అతనికి శరీర భూతమై ఉంటాయి.//

---

1. పుట 280 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986.

''వునిక్కి బ్రహ్మాండము వొక్క నీక్కి వుండగాను''[2] (11-6)

''వొడ్డి ప్రకృతి పురుషులొగి నీ దేహములు''.[3] (3-524)

సకల దేవతలు కూడ అతని అంగ భేదములు మాత్రమే.

''కలరు దేవతలు బహుగతుల మహిమల మెరయ
అలరి వారెల్ల నీయంగ భేదములే''[4] (3-544)

అతడు సర్వాంతర్యామి. జీవబ్రహ్మలకు అభేదం చెప్పిన అద్వైతాన్ని అన్నమాచార్యులు అంగీకరించలేదు.

''పరగు బ్రహ్మాదులు బ్రహ్మమే తామన లేరు
హరికే మొరవెట్టేరు ఆపదైతేను
ధరలో మనుజులింతే తామె దయివమనేరు
హరి దాము చదివి పుట్టే హాద్వైర గరు[5] (3-40)

బ్రహ్మాది దేవతలే పరబ్రహ్మం తాముగా భావించలేదు. కనుక 'అదినేవే' అను భావాన్ని ఖండించాడు. అదే నిజమైతే బద్ధుడెవడు ? ముక్తుడెవడు ? అని ప్రశ్నిస్తాడు.

---

2. పుట 5 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1955.

3. పుట 352 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

4. పుట 365 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

5. పుట 27 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

''అంతా బ్రహ్మమైతే నాతుమావాక్కులే యైతే
చింతింప నరుడ లేడు శిష్యుడు లేడు
బంటినే ముక్తుడూ లేడూ బద్ధుడూ లేడట్లయితే
వంతుల సత్కర్మ మెల్ల వట్టి పాలాయ బో'' 6.
(3-65)

అది కాని పక్షంలో జీవునికి పరబ్రహ్మానికి ఉన్న సంబంధం ఎటువంటిది ? అన్న ప్రశ్నకు సమాధానంగా జీవులు ప్రకృతి భగవంతునికి శరీరరూపులు. భగవంతుడు సకల ప్రాణులకు ఆత్మ. అతి సూక్ష్మమైనది ఆత్మ. అణు ప్రమాణమైనది.

3. జీవుడు.

జీవ పరమాత్మల సంబంధం గురించి అన్నమయ్య ఈ విధంగా అంటారు.

''అతి సూక్ష్మమా యాత్మ అందులో హరియున్నాడు
కతలే వినుట గాని కానరాదు'' 7.
(3-211)

''జీవుడణువు జ్ఞానము చింతించగా విభూవు
యీ విధముగా నానాజీవు లివే నీయందే'' 8.
(3-524)

---

6. పుట 44 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986.

7. పుట142 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986.

8. పుట352 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది. 1986.

ఇట్టి జీవుని ఉత్పత్తికి భగవంతుని సంకల్పమే నిమిత్తకారణము. జీవుని పుట్టుక భగవంతుని కుక్షి నుండి ఏర్పడినదే. కనుక అంతర్యామి తత్వం కలిగిన భగవంతుడు ఈ దేహంలో కూడ ఉన్నాడు.

"చేకొని నీవు పెరరేచిన యీ చైతన్యము
చై కొన అకర్మముల పాలు సేయదగునా
... ... ...
యెంచగ నీ కుక్షిలోన నెత్తిన యీ జన్మము
కొంచపు భోగములకు గురి సేయవలెనా". [9]
(3-55)

పుట్టేవారు జీవుడు. పుట్టించేవాడు భగవంతుడు అతని మాయలో బ్రతుకువాడు జీవుడు. భగవంతుని నిర్మితమే జీవుడు. ఈ సంబంధంలో ఎంతో అంతరువుంది. అతని రూపాన్ని ఊహించడం ద్వారా దీనిని తెలుసుకొనవచ్చు అంటాడు అన్నమయ్య.

"పొడమిన జాగములు - పుట్టిన జగములు
గుడిగానె మీరోమ కూపముల
యెడయక నీరూపమేమని ధ్యానింతు
అడరి మీ వాడ నేననుటే కాక" [10]
(3- 116)

---

9. పుట 38 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

10. పుట 78 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

గతించిన బ్రహ్మలు, రాబోవు బ్రహ్మలు అందరూ అతని నాభిలోనుండే ఉద్భవిస్తున్నారు. కనుకనే జీవుడు తాను నిమిత్తమాత్రుడను జ్ఞానం పొందగలగాలి.

> ''కారణమతడు దాకార్యమాత్రమింతే
> శూరుడై రెంటా జొరక చూచుటే సుఖము.''[11]
> (3-132)

జీవుడు తన స్వరూప జ్ఞానమును, తాను భగవంతుని శరీరభూతముగా నున్నవాడను అను జ్ఞానమును మరచుటయే అవిద్య. ఇదికర్మబంధ కారకము. కనుక తాను స్వతంత్రుడను భావన వదిలి వేయాలి. భగవంతుని నుండి జీవుని బుద్ధిని తిరోధానం చేయగల శక్తి, అవిద్యలకు కలదు, అవి జీవుని వదలక వెంటనంటి ఉంటాయి.

> ''యీ మురికి దేహమేకా యెంత గాలమ్మైన నేను
> వోముకొంటా భువి మీద నుండి గోరేది
> దోమటి నింద్రియాలేకా తోడునీడయ్యె నన్ను
> వేమరు భోగించ జేసి వెనుబలమ్మైనవి''[12]
> (3-288)

కర్మ మరలమరల జన్మలకు కారణమౌతున్నది, కామమనే కదా ఆశలాశలలో తిప్పుతుండేది అని అంటాడు అన్నమయ్య. ఈ ప్రపంచంలో పుట్టినది వేనికే చెందుతుంది కానీ మోక్షం వైపుకు మొగ్గుచూపదు. ఎందుకంటే –

---

11. పుట 89 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

12. పుట 195 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

''ప్రకృతిఁ బుట్టిన దేహి ప్రకృత గుణమేకొని
వికృతి బోధించబోతే విషమింతే కదా''

(3-123) 13.

అంతేకాదు, పంచేంద్రియాలు, సంసారం అతని లీలలోనివే. కనుక జీవుడు వాటికి వశుడౌతాడు కానీ బయటపడగలడా ? అదే సందేహాన్ని అన్నమయ్య ఇలా సమర్థిస్తాడు.

''పంచేంద్రియములు నాపై బంపువెట్టితివి నీవు
యెంచి వానినే దండించేదిది నేర మౌగాదో
పెంచేటి తల్లిదండ్రులు ప్రియమ్మై వద్దించగాను
కంచము కాల దన్ను సంగతియా బిడ్డలకు'' 14.

ఈ అవిద్యా రూపాలైన కామక్రోధాలు, ఇంద్రియాలు, ఆశలు, మాత్సర్యాలు భగవంతుని తెలియనీయకుండా ఎలా అడ్డుకుంటున్నాయో అన్నమయ్య ఈ విధంగా తెలుపుతున్నాడు. మదము, అజ్ఞానము అనే అంధకారాలను కారణాలుగా చూపాడు.

---

13. పుట 83 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

14. పుట 21 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

''ధనమదమిదె నన్ను ద్రైవము నెఱఁగ నీదు
తను మదమెంతయు తపముఁజేయనీదు
ఘన సంసార మదము కలుషముఁ బాయనీదు
మనెడి నా మనువెల్ల మదము పాలాయ

పొంది కామ్యార్థ కారము పుణ్యముగానఁ నీదు
కంచపు జనుపు దిక్కు గతి చూడదు
పెంచి యజ్ఞాన తమము పెద్దల నెరఁగనీదు
చించరాని నా బుద్ధి చీకటి పాలాయ'' 15.
(3-30)

ప్రకృతిలో భాగమైన జీవుడు తనకు తానుగా బయట పడలేడు. కనుక తాను అస్వతంత్రుడు అన్న భావంతో అంతర్యామియైన భగవంతుని శరణనడం ఒక్కటే మార్గాంతరం.

''అంతరాత్ముడై హరి పొడచూప గ
పంతపు కర్మపు భయమేది
సంతత మాత డే స్వతంత్రుడివో
కొంత కొంత మరి కోరెడిదేది'' 16.
(3-25)

---

15. పుట 21 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

16. పుట 18 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

రామానుజ మతానుసారం శరణాగతి ఒక్కటే విముక్తి మార్గం. శరణాగతి - ఆత్మ సమర్పణ యోగానికి జీవుని ప్రోత్సహించును. సమర్పణం వలన జీవుని రక్షించుకొనే బాధ్యత భగవంతుని మీదనే ఉంటుంది. ఈ భావాన్ని అన్నమయ్య చాలా సులభమైన దృష్టాంతాలతో పేర్కొంటాడు.

''ఇల మీద తమసొమ్ము లెవ్వరి వద్ద నుండినా
తలపిడి కొలుపిడి తగిలినట్లు
తొలుత పంచేంద్రియపు దొంగల వద్దనున్నాఁడ
వెలయ నీ సొమ్మునుచు విడిపించుకొనవే'' 17.
(2 - 5)

''దిక్కుమాలినట్టి వారిఁ దెచ్చి దయగలవారు
దిక్కయి కాతురు వారి దిగదోయరు
శిక్కక మాయలోఁ బడి దరిరాపు లేనివన్ను
వెక్కసాన రక్షించక విడిచేవా నీవు'' 18.
(3 - 70)

శరణాగతిని కోరిన జీవులపై భగవంతుడు అమిత అనుగ్రహం గలవాడుగా విశిష్టాద్వైతం చెబుతుంది.

---

17. పుట 4 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.

18. పుట 48 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

అతని అంతర్యామిత్వాన్ని అంగీకరించినందు వలన జీవుని వెంట ఉంటాడు. అతనికే కర్తృత్వం ఇవ్వడం వలన రక్షణభారం వహిస్తాడు. భగవంతుని శరీరభూతునిగా జీవుడు భావించడం వలన సంస్కరించే బాధ్యత అప్పగించబడింది. ఈ భావాలను అన్నమయ్య ఇలా వ్యక్తీకరిస్తాడు.

''హరి నీవు నాకు నంతర్యామివైన ఫలము
తిరిగినందే మావెంటఁ దిరిగెదవు
ఇరవుగ నీవు మాకు నేలిక వైన ఫలము
గరిమె మా పాప మెల్లఁ గట్టు కొంటివి

భువిలోన నీవు నన్ను బుట్టించిన ఫలము
ఇవల రక్షించే తోడువై దొకటాయ
తివిరి నన్ను నీకుక్షి దెచ్చుకొన్న ఫలము
జవళి నా నేరములు చక్క బెట్టు బడెను'' 19.

(3-59)

జీవునిపై భగవంతునికి అనంతమైన అనుగ్రహం ఉంది. పాపములు గమ్మని గంగను, పాతకాలు తొలగించుకొమ్మని తులసిని, కొలుచుకొనుమని శిలామూర్తులను, భవహరణం కోసమని నామాన్ని ప్రసాదించాడు అంటారు అన్నమయ్య.[20] భగవంతుని కృప పొందడానికి అతడు జీవుని తన వర్ణంలోని వానిగా భావించవలసి ఉంటుంది.

---

19. పుట 40 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

20. పుట 193 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

''గుట్టుచూపె తొల్లెవైన గుణము పాండవులందు
గట్టిగా తన వారైతే కాచుకుందు నను'' 21.
(3 - 251)

ఈ పక్షపాతము - భగవంతునికి గల దోషగుణంగా పైకి కనిపిస్తుంది. దీనికి అన్నమయ్య వైష్ణవ సిద్ధాంత పరమైన సమాధానం చూపిస్తాడు. కొందరిపై కోపము, కొందరిపై ప్రసాదము, కొంత చీకటి, కొంత వెన్నెల వీటన్నిటికీ కారణం వారు చేసిన పుణ్యమే అంటాడు.

''దాస పరిపాలనము తగు దుష్ట శిక్షణము
వాసిగ్గా కొంటివి నీకు వశమై రెండు
దోసము నీవల్ల లేదు తొలుతే శ్రీవేంకటేశ
సేసిన వారి పుణ్యమే చిత్తాన బెట్టితివి'' 22.
(3 - 43)

భగవంతుని కృప వలననే కైవల్యం లభిస్తుంది. కానీ దానికై జీవుని ప్రయత్నం అవసరం. జీవునికి కొన్ని నియమాలు విధించబడ్డాయి. వాటిని అన్నమయ్య ఈ విధంగా తెలుపుతాడు –

''ఊరకే కలుగునా వున్న తపు మోక్షము
శ్రీ రమణు కృప చేత జేరు మోక్షము.

---

21. పుట 170 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.

22. పుట 30 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

కలుషముఁ బెడబాసి కర్మగండము గడచి
మలసినప్పుడు గా మరి మోక్షము
చలన మించుక లేక సంసార వారిధి దాఁటి
నిలిచినప్పుడుగా నిజ మోక్షము ॥ 23.

(2 - 505)

పంచేంద్రియాలను జయించాలి. సమచిత్తాన్ని పొందగలగాలి. అప్పుడు భగవంతుని ఆదరణ మన్ననలతో మోక్షప్రాప్తి కలుగుతుంది. వీటిని సాధించడానికి తరుణోపాయాలను అన్నమయ్య సూచించాడు.

"పాపములు హరినామ పఠనచే బాపుకొంటా
క్షేపుగ చిత్రగుప్తుఁడాకపిలె గట్టు
కోపుల బుణము లెల్ల గోవిందుని కిచ్చితిమి
పూ పల సూర్యము తోడ భుజవేయరో ॥ 24.

(2- 145)

అని హరి దాస్యం వలన జీవన్ముక్తుడుగను, అజ్ఞాన నాశనం వలన జన్మరాహిత్యాన్ని పొందగలరని చెబుతాడు. విశిష్టాద్వైత సిద్ధాంతానుసరించి పురుషార్థాలు ఐదు - ధర్మ, అర్థ, కామ, కైవల్య, భగవత్ప్రాప్తులు. స్వస్వరూప ప్రాప్తియే కైవల్యము - మోక్షము. దానిపైన ఉన్నది భగవత్ప్రాప్తి. దీనివలన జీవునికి భగవత్ కైంకర్యం కలుగుతుంది.

---

23. పుట 342 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

24. పుట 98 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.

''కైవల్యమున కంటే కైంకర్యమెక్కుడు
శ్రీవిభుడ నీవు మాకు చిక్కేమార్గమిదివో'' 25.

(2 - 483)

అని సమర్థిస్తాడు అన్నమయ్య. దీని సాధనకు భక్తి ఒక్కటే మార్గం.

''నారదాదులగు భక్తులిందరును నానాగతులరసి చూచి
సారపు శ్రీ వేంకటపతి మాకే శరణనుటే ప్రమాణము'' 26.

కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపత్తులు అనే చతుర్విధయోగాల చేత బ్రహ్మప్రాప్తి కలుగుతుంది. దీనిలో భక్తిగా పర్యవసించే జ్ఞానాన్నే విశిష్టాద్వైతం ప్రతిపాదిస్తుంది. అన్ని మార్గాలను తరచి భక్తిమార్గాన్ని, శరణాగతిని ప్రమాణ మార్గంగా విశిష్టాద్వైతం పేర్కొంటుంది. హరిభక్తికి వేదాల, శాస్త్రాల ప్రమాణాలను విశిష్టాద్వైతం చూపుతుంది. సులభమైన భక్తి మార్గం ఉండగా ప్రయాసలతో నిండిన కర్మమార్గాన్ని విశిష్టాద్వైతం నిరసిస్తుంది.

''సులభపు మార్గములు చుట్టిరానే వుండగాను
బలుప్రయాసపు కర్మ బద్ధులైరి జీవులు
శ్రీపతి భక్తి యనేటి చింతామణి వుండగాను
యేపున మోసపోయేరు యేలో జీవులు'' 27.

(3-279)

---

25. పుట 326 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.

26. పుట 279 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1981.

27. పుట 189 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

భక్తి, మార్గాన్ని నిరసించి ముఖ్యంగా జ్ఞానమే ఉత్తమమైనదిగా భావించే అద్వైతాన్ని ఖండిస్తూ, అన్నమయ్య –

''దుర్జనులు భక్తి, నొల్లరు జ్ఞానులమంటా'' 28.

(3 - 40)

అని విమర్శిస్తాడు. భగవంతుడు భక్తసులభుడు, కరుణించుటకు తడవు చేయడు. తిరుమంత్రం అతని వద్దకు చేరుస్తుంది. ఈ భావాన్ని అన్నమయ్య ఇలా వ్యక్తీకరిస్తాడు.

''సకల కర్మము చేత సాధ్యము కాని నీవు
వొక ఇంచుకంత భక్తికగ్గి లోనైతి
ప్రకటించి బహువేద పఠన, జిక్కని నీవు
మొకరిమ్మె తిరు మంత్రమునకు జిక్కితివి.

.......

ఉగ్రతపముల మెచ్చిక్కె కానని నీవు
గాటపు వాసుల్మె తేనే,కై కొని మన్నించితి'' 29.

(3 - 56)

ఈ భక్తిమార్గం యొక్క నియమాలు చాలా ముఖ్యమైనవి. ఇది పరమ యోగీశ్వరులు పాటించినవి.

---

28. పుట 28 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

29 పుట 38 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

మొదల నాత్మజ్ఞానము దెలిసి పిమ్మట
హృదయములోని హరి నెఱుఁగుట
వుదుటైన యింద్రియాలనొడిసి వంచుకొనుట
గుదిగొన్న తనలో కోరికలుడుగుట

తన పుణ్య ఫలములు దైవము కొసగుట
పనివడి యతనిపై భక్తి చేసుట
తనివితో నిరంతర ధ్యానయోగ పరుడౌట
మనసులో బ్రకృతి సమ్మంధము మరచుట

నడుమ నడుమ విజ్ఞానపు కథలు వినుట
విడుముడి నాచార్య సేవ చేయుట

యెడయక శ్రీ వేంకటేశుపై భారము వేసి
కడు వైష్ణవుల కృపగలిగి సుఖించుట '' [30]

(3 - 212)

మిగిలిన మార్గాలు - జపయజ్ఞాలు, తీర్థ స్నానాలు, కాలానుష్ఠాలు పరిమితమైన ఫలితాలనుఇచ్చేవి అంటూ జపయజ్ఞ దాన కర్మాలు చిరకాలఫలాలు, పుణ్యతీర్థ స్నానాలు పాపవిమోచనాలు, అపరిమిత దేవతాంతర భజనలు ఆయాలోక ప్రాప్తులు, ఉపవాసాది నియములు తపోనిష్ఠకు కారణాలు, ఇంద్రియ నిగ్రహం తనుధరులకు కష్టమైనది, కనుక శరణాగతి మాత్రమే ఏకైక మార్గాంతరము అంటాడు అన్నమయ్య. [31] (3-328)

---

30. పుట 143 రామసుబ్బశర్మ , గౌరిపెద్ది. 1986.

31. పుట 220 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది. 1986.

కైవల్యం ఒకటే. దానికి ప్రయత్నించే వారందరూ జీవులే. స్త్రీలను కూడ జీవులుగా ప్రత్యేకంగా పేర్కొని కైవల్య ప్రాప్తిని బోధించాడు అన్నమయ్య.

''పొలతులు జీవులే పురుషులు జీవులే
తలప భావభేదములే కాని'' 32.
(2 - 78)

అంటాడు అన్నమయ్య. ఆత్మార్పణం చేసుకొన్న భక్తుని తనువు గుడిగా మారుతుంది. తలయే శిఖరమౌతుంది. హృదయమే పీఠం. చూపులే ఘన దీపాలు. పలుకులే మంత్రాలు. నాలుకే గంట. చివరికి జీవుడు దాసుడుగా మారతాడు (2-82).[33]

4. <u>ప్రకృతి</u>

విశిష్టాద్వైతంలోని మరో తత్త్వం ప్రకృతి. ప్రకృతి జీవులకు ఆత్మ అయినది పరబ్రహ్మం. అతనికి శరీరభూతమైనవి ప్రకృతి, జీవుడు.

''వొడ్డి ప్రకృతి పురుషులొగి నీ దేహములు
........
అనంతమైన ప్రకృతి అఖిల వికారములై
పనివడి నీమాయయై ప్రపంచమై
వొనరి జడమై యుండనొకచో దివ్యమై యుండ'' 34.
(3 - 524)

---

32. పుట 58 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.
33. పుట 56 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.
34. పుట 352 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

'వెలినున్న జాగమెల్ల విష్ణుడ నీ మహిమే అని జగత్కారణుడని విష్ణువును పేర్కొని విశిష్టాద్వైత సిద్ధాంతాలను సూక్ష్మంగా సంకీర్తనలలో అన్నమయ్య పొందుపరచాడు. క్షితి, దేహాలు ప్రకృతికి చెందిన వికారాలు ఇది తెలుసుకొనుటే సుజ్ఞానము [35] (3-211) ఈ సంబంధాన్ని మనసులో మరచుటే మార్గాంతరము.

## 5. మోక్ష మార్గము- మధురభక్తి తత్త్వము

భగవంతుని చేరడానికి అన్నమయ్య మధురభక్తి మార్గాన్ని ప్రముఖంగా ఎన్నుకున్నాడు. క్రీ.శ. 12-16 శతాబ్దులలో ఈ మార్గం భారతదేశంలో అనేకచోట్ల ప్రవర్తిల్లినది. మధురభక్తి మార్గాన్ని అన్నమయ్య తన సంకీర్తనలలో సమర్థించాడు. శుద్ధాద్వైత ప్రవర్తకులైన వల్లభాచార్యులు అన్నమయ్య సమకాలీనులు. వల్లభుడు అప్పటికే ఉత్తరభారతంలో పుష్టిమార్గాన్ని ప్రవర్తింప చేసాడు. దార్శనిక నేపథ్యాన్ని మించి భక్తిలోని పుష్టిమార్గం యొక్క గొప్పదనం ఈ సంకీర్తనలో ఇలా వెలువరించారు.

''కమలాసనాదులు గాననివిన్నే
మమకారము సేయు మార్గము గలిగే
అమరేంద్రాదులకందరాని నీ
కొమరైన నామము కొనియాడ గలిగే

---

35. పుట 142 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986.

సనకాదులును గాన జాలని నిన్ను
తనివోవ మతిలోన దలపోయ గలిగె
ఘన మునీంద్రులకు నగమ్యమై వున్న
నిను సంతతమును వర్ణింపగలిగె
పరమై దివ్యమై పరగినని
యిరవిచ్చిదని మాకు నెలు గంగ గలిగె'' 36.

(11 - 44)

భగవంతునితో భయాన్ని, అణకువను, గౌరవాన్ని కాక మమకారం చేయగల మార్గం పుష్టిమార్గం ఒక్కటే. ఈ మార్గం బ్రహ్మ, సనకాది మునులు ఎవరూ తెలియనిది. ఈ మార్గం లభించడం, భగవంతుని వర్ణిస్తూ 'నీవారమై బతుకగలిగే ఈ జన్మము చాలదే' అంటాడు అన్నమయ్య. భగవంతునితో ఏర్పరచుకున్న బంధాన్ని ఇంకో సంకీర్తనలో ఇలా వర్ణిస్తాడు.

''మూవంక గొల్లెతలు మున్ను సేసిన తపము
క్ర్రొవ సమై ఫలించిన ఘన భాగ్యమితఁడు
వరముతో యశోద వసుదేవాదులకు
పరగిన కన్నుల పండుగితడు''. 37.

(11-173)

---

36. పుట 247 అనంత కృష్ణ శర్మ, రాళ్ళపల్లి 1955.

37. పుట 118 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి 1955.

అటు గొల్లెతలను, ఇటు యశోదా వసుదేవాదులను తలచటం రాగాత్మికా భక్తిలో భాగమైనవే. రూపగోస్వామి రాగాత్మికా భక్తి, రెండు విధాలుగా పేర్కొన్నాడు.

''సాసకామరూపా సమ్బన్ధరూపాచేతి భవేద్విధా'' 38.

1. కామరూపభక్తి, 2. సంబంధా రూపభక్తి. గోపికలు కామంతోను, యశోదా వసుదేవాదులు - తల్లి, తండ్రి సఖులు అను అనుబంధంతోను భగవంతునికి చేరువయ్యారు, పొందారు. అందుకే వేదాలలోను నారదాదుల చేతనూ స్తుతింపబడిన ఈ విష్ణు కథ గొల్లెతలు చిలికిన చల్లలో వెల్లివిరిసింది అంటాడు అన్నమయ్య.[39] భగవంతుని పొందడం అనేది వారివారి కోరికను పట్టి ఉంటుంది. సర్వేశ్వరుడైన భగవంతుని వారివారి పద్ధతులలో వారు భావించారు అంటాడు అన్నమయ్య.

''పరమ యోగులకు భావవిధానము
అరయ సింధాదులకైశ్వర్యము
గరిమ గొల్లెతల కౌగిట సౌఖ్యము
సిరులొసగెడి యీ వేంకటేశుడు

---

38. పుట 102 వాసుదేవ శాస్త్రి, జన్మభట్ట, . 1985.
39. పుట 240 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

{3 - 355}

కరికి యశోదకు కన్న మాడికము
తలచిన కరికిని తగు దిక్కు
అల ద్రౌపదికిని యాపద్బంధుడు
చెలరేగిన యీ శ్రీ వేంకటేశుడు'' 40.
(11 - 2)

మార్గం ఏదైనా సరే భగవంతుని కృప వలననే సాధ్యం అవుతుంది. అన్నమయ్య మాత్రం మధుర భక్తి మార్గాన్నే సమర్థించాడు.

''ఏదైన దేవుడు పాటికయ్యేక లేదు
పాదుగ నాతని మీది భక్తే సాధనము
......
దేహమే బంధకము దేవుడింతే మోక్షము
ఊహల రెంటికి మనసొక్కటే సాధనము'' 41.
(11 - 82)

భక్తి, మనసు ఈ రెండు సాధనాల ద్వారానే దేవుడు సాధ్యమవుతాడు అంటారు అన్నమయ్య. ఎందుకంటే దేవుని పొగడేటి వేదాలు అనంతంగా ఉండగా ఒక జీవుడు అతనిని పొగడగలడా, అలాగే అతడిని పూజించే ఋషులు కోటాను కోట్లుండగా 'అలరి నిన్ను పూజించే యంత వాడనా' (3 - 337) అని అంటాడు అన్నమయ్య. కనుక చనువు ఒక్కటే మార్గంగా బోధిస్తాడు.

---

40. పుట 2 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1955.

41. పుట 55 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1955.

''ఆడుతా పాడుతా నీతోనట్టే ముద్దు నమునుతా
వోడక నీ దండ చేరి వున్నారమయ్య
ఆస దల్లి దండ్రి మోయు అట్టే మాచిశిశువులు
యేసుఖ దుఃఖములు దామెరగనట్లు'' [42]
{3 - 390}

అంటాడు. చనువు వలన ఒక నిశ్చింత వస్తుంది. ఈ సంకీర్తనలో అన్నమయ్య దృష్టాంతాలన్నీ అటువంటివే చూపుతాడు. తల్లిదండ్రులుండగా పిల్లలు తమ సుఖదుఃఖాల గురించి పట్టించుకోరు. ఏలినవారు చక్కగా పెడితే బంట్లు పరులను అడుగరు, అలాగే చేత దొక్కిన నిధానం ఉండగా కలిమిలేములనే కాదు దేనినీ పట్టించుకోడు జీవుడు. అందుకే

''గరిమ గోపికలు గావలెనన్నది
హరినీ సంభోగ మదియేపో'' [43]
{3 - 548}

అంటాడు అన్నమయ్య.

అయితే భగవంతుని మీద నున్న ఈ వలపు సామాన్యమైనది కాదు. లౌకిక శృంగార, కామాలకు సంబంధించినది కాదు. ఈ వలపు భావనలోని తీవ్రతను ఉదాత్తాన్ని ఈ విధంగా అన్నమయ్య విశదీకరిస్తాడు.

---

42. పుట 263 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986.

43. పుట 368 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

''పాపమెర గదువలపు భయమెరంగదు వలపు
రూపెరంగదు యతికి రుచి సేయు వలపు
పూప వయసున పండు వాడ మించున్ వలపు
తేపులకు గడుదేపు దినదినము వలపు

సిగ్గెరంగదు వలపు శిరసు కెక్కును వలపు
వొగ్గించు నన్నిటికి వొడిగట్టు వలపు
బిగ్గనను నటుగుండె పగిలించు నేవలపు
అగ్గలపు జాలకు నాయమీ వలపు

తెగువ దెచ్చును వలపు తేలించునేవలపు
యిగిరించి కలిమిలే తెలుఁగదే వలపు
వగల శ్రీ వేంకటేశ్వరు మాయలేవలపు
తగులు విరికాని వలె దగించు వలపు'' 44.

‖ 3 - 400 ‖

లౌకికమ్మైన వలపు భావనలో ఇవి ఎలా అన్వయిస్తాయో, ఆధ్యాత్మిక భావనలోను ఇవి అంతకు రెట్టింపు అన్వయించి మధురభక్తి, తత్వాన్ని సమర్థిస్తాయి. పాపం తెలేదు, భయంలేదు. తక్కువ సమయంలోనే పరిపక్వతని కలిగిస్తుంది. కోరిక యొక్క తీవ్రత దేహాన్ని దహిస్తుంది. తెగింపునిస్తుంది. ఇటువంటి వలపును మించినది వేరొకటి లేదంటాడు అన్నమయ్య.

---

44. పుట 270 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

''ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిదిగాక వైభవం బిఁక నొకటి కలదా

అతివ జన్మము సఫలమ్మె పరమ యోగివలె
నితర మోహాపేక్ష లిన్నియును విడిచె
సతికోరికలు మహాశాంతమ్మె యిదె చూడ
సతత విజ్ఞాన వాసన వోలె నుండె

తరుణి హృదయము కృతార్థత బొంది విభుమీఁది
పరవశానంద సంపదకు నిరవాయె
సరసిజానన మనో జయమంది యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయె

శ్రీ వేంకటేశ్వరుని జింతించి పరతత్త్వ
భావంబు నిజముగా బట్టె దెలియుచు
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లంబు దిరమాయె'' 45.
(12 - 17)

అన్ని మోహాలు త్యజించి భగవంతుని పైననే మోహాన్ని నిలపడం వలన పరమ యోగత్వాన్ని సాధించినది. హృదయాన్ని భగవదర్పణం చేసి నిశ్చలత్వం పొందినది. దీని వలన పరతత్త్వ భావం చెలి ఆత్మలో పుట్టినది. భగవంతుని కృపకు పాత్రమైన

---

45. పుట 12 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1956.

మనసు స్థిరమ్మైనది. ఇంతటి స్థితికి జీవుని కొని పోయే, మధురభక్తి, తత్వాని కన్నా గొప్పదైన తపస్సులు ఇకలేవు అని ఉద్ఘాటిస్తాడు అన్నమయ్య. గోపికలు చూపే కామాభక్తికి మూలం భగవంతుని సుఖింపించడమే అంటాడు రూపగోస్వామి. [46] అదే భావనతోనే అందరి వలె లేక ఇతర మార్గాల వలె కాదు. కేవలం నీ మేను మఱపించడం కోసమే నేను ప్రయత్నిస్తాను.

''ఇతరుల వలె నన్ను నెంచకురా నీ
మతిచొచ్చి నీ మేను మఱపింతువారి'' [47]
(12 - 10)

అని అంటాడు అన్నమయ్య. మధురభక్తి, తత్వాన్ని తన ఆధ్యాత్మ సంకీర్తనల రూపంలో వెలువరించి శృంగార సంకీర్తనలలో ఆ తత్వానికి లక్ష్యాల వంటి సంకీర్తనలను సమకూర్చారు.

''మారు చేతులేయ వద్దు మరుగాళ్ళేయ వద్దు
జీరాన గుండెలు గోసి పెట్ట వద్దు
గోరపడి చిమ్ములోన కొండాలు చొఱవద్దు
ఊరకే మీ వారమని వున్న జాలు'' [48]
(11 - 62)

---

46. ''సాకామరూపా సంభోగ తృష్ణా: యానమతి స్వతామ్
యదస్యాం కృష్ణ సౌఖ్యార్థ మేవ కేవలము ద్యమః'' (1-2-283)
పుట 106 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985.

47. పుట 7 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1956.

48. పుట 204 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1955.

అని 'జీవాల చంపవద్దు' అంటూ భక్తిలోని హింసను నిరసించి ఊరకే నీ వారమనే శరణాగతిని, నీ కోసమేననే మధుర భక్తి భావనని ప్రపంచించాడు అన్నమయ్య.

...

# అన్నమాచార్యుల సంకీర్తనల్లో
# మధుర భక్తి

## అన్నమాచార్య సంకీర్తనల్లో - మధుర భక్తి :

### పూర్వరంగం :

మధుర భక్తికి భూమిక లీలాతత్వం. దీని ఆధారంగానే మధుర భక్తి తత్వం విస్తరించింది. ఈ తత్వాన్ని వల్లభాచార్యులు భాగవతంలోని తృతీయస్కంధానికి వ్రాసిన సుబోధినీటీకలో భగవ ల్లీలను గురించి విశదీకరిస్తూ కార్యకారణ రహితమైన కృతిభగవంతుని విలాసం అంటారు. ఈ విలాసమే లీల ఈ కృతిపై భగవంతుని ప్రభావం ఉండదు. ఇది విలాసం మాత్రమే. సృష్టి వలన ఆనందంకానీ, ప్రళయం వలన దుఃఖం కానీ కర్తకు అంటవు. ఇది ప్రయోజనాపేక్ష లేని కృతి. ఇది కర్త యొక్క అంతః కరణంలో పూర్ణానందంతో కూడిన ఉల్లాసం మాత్రమే. పై టీకకు ఆధారంగా బ్రహ్మసూత్రంలో చెప్పిన ''లోకవత్తు లీలాకైవల్యం'' (2-3-33) చూపిస్తారు. పరబ్రహ్మ అయిన పరమేశ్వరుడు విశ్వ సృష్టికి సంకల్పించటం ఒక లీల మాత్రమే. ఈ సూత్రానికి భూమికగా చెప్పబడిన మరో సూత్రంలో, సృష్టి కార్య ప్రేరణలో ఏ విధమైనటువంటి ప్రయోజనం ఆధారంగా లేదని కూడ స్పష్టం చేయబడింది. ''నప్రయోజనవత్వాత్'' (2-1-32). ఎందుకంటే ఏదైనా కార్య సంకల్పంలో ప్రయోజనాన్ని ఆపేక్షించడం లోకసిద్ధం. భగవంతుడు పూర్ణకాముడు. కనుక భగవత్ సంకల్పం ప్రయోజనాపేక్షరహితంగా ఉంటుంది. ప్రయోజనారహిత కార్యక్రమం ఏ విధమైన విషమత్వం, నిర్ఘృణత్వం అను దోషాలను పొందదు. కానీ పరబ్రహ్మ జీవుల యొక్క శుభాశుభ పరిణామాల

దృష్టిలో సృష్టి కల్పన చేస్తాడు. ఈ తాత్త్విక సత్యాన్ని గ్రహించిన వాడు పరబ్రహ్మ యొక్క మూల స్వరూపాన్ని తెలుసుకోగలుగుతాడు. ఈ విధంగా మూలతత్త్వాన్ని తెలుసుకున్న జీవుడు సృష్టిమొత్తాన్ని భగవంతుని లీలా విలాసంగా గుర్తించగలుగుతాడు. అలా గుర్తించిన తాత్త్వికుడు లీలా సంబంధాన్ని ఆధ్యాత్మిక, లౌకిక స్థితుల్లో అర్థం చేసుకోగలుగుతాడు. ఆధ్యాత్మిక దృష్టితో లీలా స్వరూపుడు నిర్గుణుడౌతాడు. లౌకిక దృష్టితో లీల యొక్క సంబంధం సగుణ రూపంలో భాసిస్తుంది. ఈ స్థితిలో సగుణ బ్రహ్మ ఆధారంగా నిర్గుణ బ్రహ్మ తత్త్వాన్ని తెలుసుకోగలుగుతాడు.

వల్లభుని ప్రధాన శిష్యుడైన సూరదాసు ఈ భావననే వినయపత్రికలో ఈ విధంగా తెలుపుతారు.

''అవ్యక్తమైన బ్రహ్మస్వరూపాన్ని అనుభవ రూపంలో తెలుసుకోవడం తెలుసుకోవడం కష్ట సాధ్యం. అలాగే అవర్ణనీయం. మూగవాడు మధుర ఫలాన్ని ఆస్వాదించి కూడా అభివ్యక్తీకరించ లేడు. ఈ తత్త్వాన్ని ఎవరైతే తెలుసుకోగలరో వారే పొందగలరు. నిరాకారుడు, నిర్గుణుడు జాతి రహితుడు, అవాప్యుడు ఆధార రహితుడు అయిన పరబ్రహ్మ కోసం ఎవరు ఎక్కడని పరిగెట్టగలరు ? కావున అన్ని విధాలా అగమ్యుడైన నిరాకార బ్రహ్మ తత్త్వాన్ని వదలి సూరదాసు సగుణ బ్రహ్మయొక్క లీలా సంకీర్తనం చేస్తాడు.'' 1.

1. అవిగత-గతి కఛు కహత్ న ఆవై।
జ్యోఁ గూంగై మీఠే ఫల్ కౌ రస అంతర్గత్ హీ భావై॥
పరమ స్వాదు సు నిరంతర్ అమిత్ తోష్ ఉపజావై॥
మన్ బానీ కౌ అగమ్ అగోచర్, సో జానై జో పావై।
రూప్-రేఖ్ గున-జాతి-జుగతి బిను నిరాలంబ్ కిత్ ధావై॥
సబ్ విధి అగమ్ బిచారహిం తాతే సూర్ సగున పద్ గావై॥
పుట 15 - సూర్ వినయ్ పత్రికా - సుదర్శన్ సింగ్ - 194.

నామదేవుడు కూడ ఇదే మార్గాన్ని సూచిస్తూ, పరబ్రహ్మంలో సగుణోపాసననే లీలా వర్ణననే సాధ్యమార్గంగా బోధిస్తాడు.

> ''జ్ఞాన సత్యముక్తుడు, శుద్ధ బుద్ధియుక్తుడు కారణ రహితుడు,
> నిరంజనుడు అన్న వాణ్ని మేము చర్మ చక్షువులతో చూస్తాం.
> పండరి పురంలో ఇసుకలో నిలబడ్డాడు. వేదాలకు, ఆదిశేష
> డికి గోచరంకాని వాడు పుండరీకుని ప్రేమకు కట్టుబడ్డాడు.
> వేదాలు 'నేతినేతి' అని వదిలి వేశాయి. మేము వాణ్ని పాటల్లో
> ఆకట్టుకున్నాం. అతని స్వరూప నిర్ధారణ పురాణాలు చేయసాగాయి.
> 'వది - వది' అనే వాదంలో పడి కొట్టుమిట్టుఆడాయి. కాని
> విఠోబా చరణాలు ఆర్తితో పట్టుకుంటే అన్ని సులభ సాధ్యాలవుతాయి''. [2]

అని అంటాడు నామ దేవుడు.

నమ్మాళ్వారు కూడ భగవంతుని ప్రేమ మార్గంలోనే తెలుసుకోగలమని లేకుంటే అతని ఆకృతిని ఊహించ జాలమని అంటాడు.

---

2. పుట 42 మాధవ్ గోపాల్ దేశముఖ్, 1985.

'సలుప వచ్చుగాక విశ్వ ప్రయత్నము
తెలిసి కొనలేని అగాధమిది
కొలువలేము పొడవు వెడల్పులు
బ్రహ్మాండమ్మైన ఆకృతి.
జీవులారా !
ఎరుగ లేరు మీరు
ఎంత ప్రయత్నించినా
ఎట్లు పిలువవలెనో
ఎట్లు తెలుపవలెనో
ఎరుగను
ఆత్మజ్ఞము నాజ్ఞానము
అతడు అన్నిటిలో ఉన్నాడు
అతడు అందరిలో ఉన్నాడు.
షణ్మతముల చిక్కులు సడలించువారును
సంభావింప లేరాతనిని
అతీతు డతడు
అనిర్వచనీయుడతడు
జీవకోటి యందు వసించు
చేరవచ్చు నతనిని
పరిపూర్ణ నిస్సంగత్వమున '' 3. (మూలం: తిరుమయిమొళి)

---

3. పుట 57,58 శ్రీనివాస్ రాఘవన్ 1987.

అని నిర్గుణ బ్రహ్మ ఆకృతిని తెలియజాలం అంటాడు.

అన్నమాచార్యులు కూడ సగుణ నిర్గుణ స్వరూపాలను రెండిని వివరిస్తూ, --

''సారె శ్రీ వేంకటపతి సగుణముదల చిన
సారపు జీవుడు దాను సగుణమే
నేరుపుల నాతని నిర్గుణము దల చిన
తారతమ్యములు లేని తాను నిర్గుణమే'' [4]
{2-435}

అని సగుణ నిర్గుణ రూపాలను రెండిని సమర్థిస్తాడు.

గరిమగొందరికి సాకారమ్మైనిలిచితి
గురునిరాకారమ్మై కొందరికి
వరుస గొందరికెల్లా సగుణుడవట నీవు
ధర నిర్గుణమవట తగిలి గొందరికి
....
యిదియదియన నేల యింతయును నీ మహిమ
కదిసి నీపాదాలె కనుగొంటగాక [5]
{11 - 33}

---

4. పుట 293 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1981

5. పుట 23 అనంత కృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1955.

కొందరు సాకారమని నిరాకారమని మరికొందరు సగుణుడని నిర్గుణుడని అంటున్నారు. అన్నీ నీవే అంతా నీ మహిమే అని అను అన్నమయ్య ' ఇది కల్ల, ఇది నిశ్చయము ' అని చెప్పలేకున్నాను అని అంటూ --

'' యెదలో నుండుదునని యిన్ని వేదాలు చెప్ప గా
వెదకి ధ్యానము సేయు వె స గనుంగొంట లేదు
చెదర కందే మరి జీవు డునున్నా డందురు
పదిలముగా జూతు భావించరాదు.

అంతటా నుందువని ప్రహ్లాదుండు చెప్పెనన గా
చింతించి పట్టు దలంతు చేతికి జిక్కుట లేదు
సంతత జ్ఞానాన నీ సాకారమును దందురు
మంతనాన బిలు నొమాట విన బడదు

......

యివల శ్రీ వేంకటాద్రి నిరవై నీవున్నాడవు
తివిరి సేవించితిమి దిష్టమాయ మాకు '' 6.

(3 - 210)

---

6. పుట 141 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1996.

సగుణానికి, సాకారానికి శ్రీ వేంకటేశ్వరుని ఇరువుగా చూపిస్తాడు. సర్వాంతర్యామి తత్వాన్ని, నిర్గుణాన్ని అంగీకరించినా 'చేతికి చిక్కుట లేదు' అని వాపోతాడు. నిర్గుణ తత్వాన్ని కొలవడం సులభం కాదు.

సగుణ బ్రహ్మ ఆధారంగా నిర్గుణ బ్రహ్మ తత్వాన్ని వాగ్గేయ కారులందరూ బోధించారు. ఈ తత్వాన్ని గుర్తించగలిగిన భక్తులు లౌకిక రూపంలో (అవతార రూపంలో లేక ఆలంబన రూపంలో) భగవంతుని లీలలను భావన చేసి ఆ లీలలను పునః సృష్టి చేస్తారు. పునఃసృష్టి చేసిన భగవంతుని యొక్క దివ్య సౌందర్యాన్ని గుర్తిస్తారు. దీనినే సంకీర్తనం చేస్తారు.

వల్లభుని పుష్టిమార్గాననుసరించి సచ్చిదానందుడైన పరబ్రహ్మ మూడు రూపాలలో ఉంటాడు. 1. పూర్ణ పురుషోత్తమ రసస్వరూపుడు లేక ఆనంద రూప పరబ్రహ్మ శ్రీ కృష్ణుడు. 2. అక్షర రూపుడు 3. అంతర్యామి రూపుడు.

పూర్ణ పురుషోత్తముడు అయిన శ్రీకృష్ణుని లీలలు రెండు రకాలు. నిత్య లీలలు. అహేతు లీలలు. నిత్యలీలల్లో శ్రీకృష్ణుడు గోలోక వాసి. అక్కడ అతడు నిత్యానంద లీలా రూపుడు. ఇక్కడ నిత్యయమున, నిత్యగోపి, నిత్య విహారాలు ఉంటాయి. దీనిని 'నిత్యలీలా' అంటారు. భూలోకంలోని వ్రజ బృందావన విహారి యైన శ్రీ కృష్ణుని లీలా విలాసము అహేతు వైనది. కేవలం ఆనందకేళి కొరకు లీలను చేస్తాడు. కనుక దీనిని 'అహేతు లీలా' అంటారు. ఇక్కడ

శ్రీకృష్ణుడు పురుషోత్తముడుగా రసరూపుడుగా భావించబడతాడు. కనుక ఇది మర్యాదాతీతమైనది.

శీలము, శక్తి, సౌందర్యముల సమన్విత రూపము పరబ్రహ్మ. ఈ సంపూర్ణత్వం నుండి అవతారం అన్నది ఏదైనా ఒక దాని నుండి జరగవచ్చు. తదను గుణంగా ఆ అవతార స్వరూపాన్ని మూడు విధాలుగా గుర్తించవచ్చు. గుణావతారం, అంశావతారం, కళావతారం, కాని బృందావనంలోని శ్రీకృష్ణుడు స్వయం సాక్షాత్కారుడు. కనుక ఇది ఇతర అవతారాల వంటిది కాదు. ఇది శ్రీకృష్ణుని లీలావతారం. దీనిని 'రంజక' రూపంగా భావిస్తారు. వల్లభాచార్యులు శ్రీకృష్ణుని రెండు రూపాలలో పేర్కొంటాడు. మర్యాదా పురుషోత్తముడైన మథురాపతి, దేవకీ నందనుడు, వాసుదేవ కృష్ణుడు, ద్వారకాధీశుడు. ఈ మార్గంలో లేక ఈ రూపంలో శ్రీకృష్ణుడు అసుర సంహారం చేస్తాడు. నంద, యశోద, గోపికా ప్రియుడైన కృష్ణుడు రసరూపుడు అయిన వ్రజవాసి శ్రీ కృష్ణుడు లీలా వినోదుడు.

వ్రజవాసి అయిన శ్రీకృష్ణుడు లీలను భావ భేదంచే - దాస్య, వాత్సల్య, సఖ్య, మధుర, అను నాలుగు రకాలుగాను, వయో భేదంచే బాల, పౌగండ, కిశోర, యవ్వన అను నాలుగు రకాలుగాను విభజించారు. [7]

---

7. చూడుడు. ''లీలా'' - పుట 683, 684

వీరేంద్ర వర్మ, 1958

(విక్రమసంవత్ - 2015)

లీలాతత్వంలోని విశేషాలను భక్తుల స్థితి. పరంగా అనుశీలిస్తూ ఆచార్య, రాజ్ మల్‌బోరా గారు 'లీలాకా సౌంద్య బోధ్' అన్న వ్యాసంలో ఇలా విశ్లేషించారు. [8]

1. లీల సగుణాత్మకమైనది.
2. లీలను మాధ్యమంగా కలిగి ఉండటం వలన భక్తులు భగవంతుని సాన్నిధ్యాన్ని అనుభవించగలరు.
3. లీల వలన భగవంతుని సాహచర్య సౌఖ్యం లభిస్తుంది.
4. లీల భక్తుల హృదయాలను రంజింపజేస్తుంది.
5. లీల సృజన అవడం వలన లీల కళాత్మకమైనది.
6. ఈ కళ నాటకానికి దగ్గరైనది. నాటకం సమాహార కళారూపం. అందు వలన లీలలో సర్వకళల సమాహారత్వం భాసిస్తుంది.
7. లీల నుండి భక్తి యొక్క విధానం నిరూపించబడుతుంది.
8. లీల ఆధ్యాత్మిక బోధ కలగడానికి సహాయకారి అవుతుంది. లీలలోని ఆధ్యాత్మిక తత్వం పూర్తిగా అర్థం కానంత వరకు లీలలోని సౌందర్యం అనుభవానికి రాదు.
9. లీల అనునది తనంత తాను క్రీడ. అనగా ఆట. ఇందు వలన క్రీడ ఆడేవారికే కాక చూసేవారికి కూడ రంజనత్వాన్ని (ఆనందాన్ని) ఇస్తుంది.

---

8. 'భక్తి కావ్యకా సౌందర్య శాస్త్ర' అన్న జాతీయ సదస్సులో చదివిన వ్యాసం ఆధారంగా స్వేచ్ఛానువాదం చేయబడింది. (అముద్రితము) ఈ సదస్సు (22-26 ఫిబ్రవరి 1988) హైదరాబాదు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయబడింది.

భక్త కవులు / వాగ్గేయకారులు వారి రచనలలో భగవత్ లీలలకు విశేష ప్రాధాన్యత నిచ్చి అనేక విధాలుగా కీర్తించారు. ఈ లీలాతత్త్వం ఆధారంగా అనేక లీలా కావ్యాలు లీలా సంకీర్తనలు వెలిశాయి.

## 1. అన్నమయ్య - లీలావర్ణన :

అన్నమయ్య లీలా వర్ణనలో ముఖ్యంగా బాల, పౌగండ, కిశోర వయో వస్థలలోని శ్రీకృష్ణుని లీలల యొక్క వర్ణన చేశాడు. వాటిని శ్రీవేంకటేశ్వర పరంగా అనుశీలించాడు. యవ్వన వస్థలో ప్రధానంగా వేంకటేశ్వరుని, తరువాత కృష్ణుని, నరసింహుని లీలావర్ణన చేశాడు.

## 2. బాల లీలలు - అన్నమయ్య :

శ్రీకృష్ణుని లీలావతార అవతరణను మొదలు మధురభక్తికి ఇరవైన యవ్వనం వరకు అన్నింటినీ అన్నమయ్య వర్ణించాడు.

### జననం:

దేవకి యింట జననం జరుగుతోంది. ఆ అవతరణానికి స్వాగతం పలకడానికి ముంగిట బ్రహ్మాది దేవతలు నిలబడ్డారు.

''పరమపురుషుడీ బాలుడట
వార పి రింఛులు మొక్కేరిదివో వాకిటను'' 9.
(2 - 509)

అని అంటాడు అన్నమయ్య. దేవకి దగ్గర నుండి యశోద ఒడిలోకి చేరాడు.

చేరి యశోదకు శిశు వితఁడు
ధారుణి బ్రహ్మకు తండ్రియు నితఁడు
సొలసి చూచిన సూర్యచంద్రులను
లలి వెదచల్లెడు లక్షణుఁడు
నిలిచిన నిలువున నిఖిల దేవతల
కలిగించు సురల గనివో యితఁడు." 10.
(3 - 485)

అటువంటి పరబ్రహ్మ -

చేరి యశోదకు శిశువైనాడు. ''జానీత పరమంతత్త్వం యశోదో

త్సంగ లాలితమ్'' 11. యశోదఒడిలో ఆడుకొనిన ఆ శ్రీకృష్ణుడే పరమతత్త్వము. అతని అవతరణ లోని ప్రతి అంశమూ లీలా విలాసమే.

---

9. పుట 344 రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది, 1981.

10. పుట - 326 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

11. పుట 133 సచ్చిదానందమూర్తి, కొత్త, 1992.

''కావిరి బ్రహ్మాండము కడుపులోనున్న వాని
దేవకి గర్భమున నద్భిర మోచెను.
దేవల తెల్ల వెదకి తెలిసి కానని వాని
యీవల వసుదేవుడు యెట్టుగ నెనమ్మా'' 12.

(3 - 17)

అఖిల బ్రహ్మాండములు అతని గర్భంలో ఉన్నాయి. అటువంటి వాడు దేవకి గర్భంలో దూరాడు. వసుదేవునికి పుత్రుడై వాసుదేవుడైనాడు.

''రేపల్లె కెమున దాటి రేతిరే తెచ్చి తండ్రి
పాపని యశోద వద్ద బండగ బెట్టి
ఆపొద్దే మథురలోని కాడు బాప దెమ్ముకొని
కోపగించి కంసుని మార్కొనె నందనందని''. 13.

(3 - 509)

శ్రీ కృష్ణుని జన్మ వృత్తాంతాన్ని పదే పదే వాగ్గేయకారులు వర్ణిస్తారు. భాగవతంలోని సప్తమ స్కంధంలో లీలా కీర్తనానికి కారణం ఈ విధంగా చెబుతారు.

---

12. పుట 12 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

13. పుట 342 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

14. సోహం ప్రియస్య సుహృదః పరదేవతాయా
లీలా కథాస్తవ నృసింహ విరించిగీతాః
అంజస్తితర్మ్యనుగృణన్ గుణవిప్రముక్తో
దుర్గాణి తే పదయుగాలయ హంస సంగః ॥ (1 - 2- 147)

''  నృసింహా ! నీదాసుడనగనేను నీపాద పద్మము లయందు నివసించు భాగవత పరమహంసల సాంగత్యముచే రాగాది గుణము క్తుడనై ప్రియుడవు, సుహృదుడవు, పరదేవతవు వగు నిన్ను గూర్చి బ్రహ్మ వర్ణించిన లీలా కథలను కీర్తించుచు సులభముగ దాట శక్యముకాని దుఃఖ రాశిని కూడ తరింతును''. 14.

<u>నామకరణం :</u>

ఆ పరబ్రహ్మకు నామకరణం జరిగింది.

''ఏమని చెప్ప గవచ్చు నీ సంతోషపు సుద్ది
నామము శ్రీకృష్ణుడట నారాయణునికి'' 15.
{3 - 253}

''అదె చంద్రోదయమాయె హరి యవతారమందె
మొదల జాత కర్మములు సేయరో
అదన పుత్రోత్సవమట పుణ్యాహము చేసి
కదిసి యిట్టె నామకరణము జేయరో'' 16.
{ 3 - 461 }

---

14. పుట 60 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

15. పుట 171 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

16. పుట 175 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

'హరి' కృష్ణావతారము పొందినాడు.

''నారాయణుండు భువి నరుండు దా గాంగానే
మేర బాంధవు లెట్టిరి మేన వావిని
కౌరవుల పని దీరె కమ్మి శ్రీ వేంకటేశుడు'' [17]

(3 - 258)

శ్రీ కృష్ణుడు నరజన్మను పొందగానే వావి వరసలు మొదలైనాయి. దుష్ట శిక్షకుడుగా భావింపబడ్డాడు.

<u>ఉగ్గు పెట్టడం :-</u>

లీలా వర్ణనలో ముఖ్యమైనది. భగవంతుని మానవ రూపంగా తలచి సేవలు చేయడం. బాల్యావస్థలో మన్ను కృష్ణునికి ఉగ్గు పెడుతున్నారు.

''ఉగ్గు పెట్టరే నోయమ్మా చే
యొగ్గినిదే శిశువోయమ్మా''. [18]

(12 - 97)

సగుణ బ్రహ్మ తత్త్వ న్నుండి నిర్గుణ తత్త్వాన్ని దర్శించడం ఈ లీలల్లో భాగమే. యశోద బడిలోని శిశువు దగ్గర సామీప్యం ఉంది. కానీ అతడు పరమ

---

18. పుట 65 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1956

పురుషుడనే స్ఫురణ వెంట నంటే ఉంటుంది.

'' పరమ పురుషుడు గోపాల బాలు డై నాఁడు
మురహరుఁడు యెదుట ముద్దుగారీ నిదివో
వేదపురాణాలలో విహరించే దేవుఁడు
ఆది మూలమైనట్టి అలపరబ్రహ్మము
శ్రీదేవి పాలిట జెలగే నిదానము
సేద దేరి యశోదకు శిశువాయనిదివో''. [19]

(18 - 17)

వాగ్గేయకారుడైన అన్నమయ్య 'ముద్దుగారే బాలునిగా ఆది మూలాన్ని చాలా ఆశ్చర్యంగా వర్ణించటం కనిపిస్తుంది.

అందుకే,

''పాల దొంగ వద్ద వచ్చి పాడేరు తమ
పాలిటి దైవమని బ్రాహ్మణులు'' [20]

(11 - 99)

అని ఆ బాలుడికి పరబ్రహ్మానికి అభేదాన్ని పాటించారు. ఇక్కడ కనిపిస్తున్న లీలలో బాలుడు పాలదొంగే కానీ అతనినే దైవంగా బ్రాహ్మణులు తలుస్తున్నారు.

---

19. పుట 10 జగన్నాథ రావు, పి.టి. 1964.

20. పుట 283 అనంతకృష్ణ శర్మ, రాళ్ళ పల్లి 1955.

శ్రీకృష్ణుని కౌమారం వాత్సల్యానికి నెలవైనది. ఇదే భావాన్ని -

''కౌమారం వత్సలే తత: సంక్షిప్య లిఖితే'' [21]

(3 - 3 - 59)

కౌమార వయస్సు వత్సల రసమునందే ఉపయుక్తమని ఇచట సంక్షిప్తముగా వ్రాయబడుచున్నది. అని రూపగోస్వామి రసానుగుణంగా చేసిన వర్గీకరణలో అంటాడు.

## 3. కౌమారలీల - వాత్సల్యం :

''చిన్ని శిశువూ చిన్ని శిశువూ
యెన్ని డూ జాడ మమ్మయిటువంటి శిశువూ

తోయఁ పుంగురులతోడ దూగేటి శిరసు, చింత
కాయల వంటి జడలగముల తోడ
మ్రోయు చున్న కనకంపు మువ్వల పాదాల తోడ
పాయక యశోద వెంట బాఱాడు శిశువు'' [22]

(4 - 1)

---

21. పుట 500 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

22. పుట 1 ప్రభాకర శాస్త్రి, వేటూరి 1947.

లోయంపు కురులలో ఉను శిరసు, చింతకాయలు కట్టిన జడలు, బంగారు గజ్జలు ధరించిన ఆ చిన్న బాలుడు అంటూ ఆవిష్కరించడమే కాక 'పాయకయశోద వెంట పారాడు శిశువు' అంటూ తల్లీ బిడ్డల వాత్సల్యానికి పద రూపం ఇస్తాడు అన్నమయ్య.

''నోరు నిండా జొల్లుగార నూఁగి ధూళి మేనితో
పారేటి బిడ్డని వద్దు బాదేరు.
....
ముద్దులు మోమున గార మూలమూలల దాగే
బద్దుల బాలుని వద్దు బాదేరు'' 23.
(11 - 99)

నోటినిండా జల్లు, ధూళిమేను, మూలుదాగే ఆ బాలుడి దగ్గరకు నారద శేష శునకాదులు వచ్చి స్తుతిస్తున్నారు. 'పరమాత్మ తత్వాన్ని బాలునిలో చూపించి వేరులేని వేదాదుల వెంట వెండ దాపుమా' అంటూ అటు జ్ఞానామార్గాన్ని గౌణం చేసి వాత్సల్యాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తాడు అన్నమయ్య.

''ముద్దులు మోమున ముంచ గను
నిద్దపు గూరిమి నించేని

23. పుట 283 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1955.

మొల చిరుఘంటలు మువ్వలు గజ్జెలు
ఘల ఘలమనగా గదల గను
ఎలనవ్వులతో నేఁడు వచ్చి
జలజపు చేతులు చా చీని'' 24.

పరతత్వాన్ని బాలునిగా భావించడం ద్వారా అతడే మన వైపు 'చేతులు చాచు'తున్నాడు. మొలలో ఉన్న గంటలు, గజ్జెలు, మువ్వలు - ఘలఘలమనే శబ్దం చేస్తున్నాయి. ఆ శబ్దాలు ఎలనవ్వులు శ్రీకృష్ణుని రూపము మాధుర్యాన్ని చవి చూపిస్తాయి.

<u>కౌమార చేష్టలు - మాధుర్యం :</u>

లీల అన్నది ఒక క్రీడ. ఈ క్రీడలో ఆడేవారే కాదు చూసేవారు కూడ ఆనందాన్ని పొందుతారు. యశోదా కృష్ణుల వాత్సల్య మాధుర్య లీలలను చూసి ఆనందిస్తాడు భక్తుడు.

''మొత్తకురే యమ్మలాల ముద్దు లాఁడు వీఁడె
ముత్తెము వలె నున్నాఁడు ముద్దులాఁడు
చక్కని యశోదఁదన్ను సటిగతో మొత్తరా గా
మొక్క బోయీఁగాళ్ళకు ముద్దులాఁడు

---

24. పుట 202 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1956.

వెకుసాన రేపల్లె వెన్నలెల్లా మాపుదాకా

ముక్కున వయ్యంగ దిన్న ముద్దులాఁడు.[25]

(4 - 142)

యశోద కృష్ణుని కొట్టడానికి 'సరిగ'తో వస్తోంది. కాళ్ళమ్మె పడుతున్నాడు కారణం రేపల్లెలోని వెన్నలు తినడమే. ఆ సన్ని వేశాన్ని తిరిగి సృష్టించిన అన్నమయ్య దానిలో భాగమై పోయాడు. ముద్దుగారు తున్న ముత్యంలా ఉన్న బాలుని కొట్టొద్దని అడ్డం పడతాడు.

లీలా మాధుర్యం అక్కడే అనుభవ సాధ్యం అవుతుంది. భక్తుడు లీలను చూచి ఆనందించడమే కాదు లీలలో పాల్గొని ఆ ఆనందాన్ని పొంద గలుగుతాడు.

## 4. పౌగండలీల - వాత్సల్యం :

ఐదు నుండి పది సంవత్సరాల మధ్య వయస్సును పౌగండం అంటారు. ఈ వయస్సులో అనేక శైశవ చాపల్యాలను ప్రదర్శిస్తాడు శ్రీకృష్ణుడు. పాలు తాగిన గిన్నెలను విరగొట్టడం, పాలు పెరుగు మీగడలను పాడు చేయటం అల్లరి పనులు చేయటం వలన తల్లికి ప్రమోదం చేకూరుస్తాడు.[26]

---

25. పుట 98 ప్రభాకర శాస్త్రి, వేటూరి 1947.

26. పార్శ్వ నత్వా కిరత్య జిధరే దధీని
సన్నానికాం హరతి కున్వతి మధ్య దణ్ణమ్
వహ్నౌక్షిపత్య విరతం నవనీత పిత్తం
మాతుః ప్రమోద భరమేవ పరిస్త నోతి''. (3-3-39)

పుట 536 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985.

అమ్మా ఆకలంటూ వేకువ నే లేచిన బిడ్డ తల్లి వెంట వెంట తిరుగు తున్నాడు. ఏ తల్లి ఎత్తుకోకుండా ఉంటుంది.

''వేకువ జామున లేచి వేడుక కృష్ణుడు తల్లి
ఆ కలయ్యా నను వొయ్య నెమంచము దిగి
కా కలతో పసివాడి కన్నులు పులుముకొంటూ
యే కరుచు నున్న వాఁడు యెత్తుకోరే బిడ్డని

బాలులతో పూరనెల్ల బరువులు వెట్టి వెట్టి
చాలుకొని యాడియాడి జామెక్కగా వచ్చి
కేలు చాఁచి వెన్నడిగి కిందుపడే యంతలో
బేలున్నై వుండ గ నేల వెట్టరే బిడ్డనికి'' 27.

{30 - 160}

లీలా విలాసానికే కాదు తల్లి బిడ్డల వాత్సల్య బంధానికి అద్భుతమ్మైన అక్షర చిత్రీకరణమే సంకీర్తన.

''గామిడై పారితెంచి కా గెడె వెన్నలలోన
చేమపూవు కడియాల చేయి వెట్టి
చీమ గుట్టెనని తన చెక్కిట గన్నీరు జార
వేయురు వాపోయే వాని వెట్టు వెట్టరే'' {11 - 20}

---

27. పుట 108 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1983.
28. పుట 175 అనంత కృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1955.

కాగేటి వెన్నలో చేయి పెట్టాడు. కాలిందని తెలీదు, చీమ కుట్టిందని ఏడుస్తున్నాడు. రెండూ చురుక్కుమనేవే. చెక్కిట కన్నీరు కారుతోంది ఆ భగవంతుని ఊరడించాలి.

లీలా మాధుర్యంలో తేలే భక్తుడు బాల్య చేష్టల నన్నింటినీ ఊహించుకుని ఆనందిస్తాడు. రూప మాధుర్యానికి ఆకర్షితుడై ముట్టుకోబోయాడు. శ్రీకృష్ణుని శైశవ చాపల్యాన్ని అనుభవిస్తున్న అన్నమయ్య ఎలాంటి బాలుడమ్మా అని ఆశ్చర్యపోతాడు.

" కొట్టలేదు తిట్టలేదు కూరిమెతో దన చెక్కు
ముద్దితేనే యేడి ఛీసి మొఱు వెట్టి
యెట్టి చిన్న బిడ్డ డమ్మ యెంత యెత్తుకున్నా మాన
డట్టి యంత కంతకు నగ్గలమయ్యీని
అద్దలించ జేయ దన యంగ దూళి దుడిచిన
పొద్దువోక నేల బడి పొర లాడీని
వుద్దండుడు గదవమ్మ వుట్టి పాలలోన పాద
మద్దుకు మంటే నే యుగ్గల మయ్యీని " [29]

శ్రీకృష్ణుని ఆలంబనగా పిల్లల మనస్తత్వం చక్కగా వర్ణిస్తాడు అన్నమయ్య. ముద్దిముద్దుపెట్టనీయరు. అల్లరి పనులు మానమన్నందుకే అగ్గలమవుతారు.

---

29. పుట 41 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1983.

5.కిశోర లీలలు - మాధుర్యం :

కిశోరలీలల్లో ముఖ్యమైనవి వెన్నల దొంగతనం, పుట్టు కొట్టడం, రేపల్లెలో గోపాలుర తో కూడి ఆటలాడటం తోపాటు దుష్టవధ కూడ ముఖ్యమైనదే.

వెన్నల దొంగతనం :

''ఘన యజ్ఞములకుఁగర్తగు దేవుడు
కనిసి వెన్న దొంగిలె వీఁడే
మునుల చిత్తముల మూలపు దేవుఁడు
యెనసీ గొల్లెతల యిందింట వీఁడే'' 30.

(3 - 36)

రేపల్లెలోని లీలల్లో 'వెన్న' ముఖ్యమైనది. యజ్ఞ ఫలభోక్త అయిన హరి వెన్నను దొంగిలిస్తాడు. గోపాలురతోను, బలరామునితోను కలిసి చేసే ఈ లీలా వినోదం కృష్ణ భక్తుల భక్తికి గొప్ప ఉద్దీపన విభావం. ఈ ఘట్టాన్ని ఎంతో రసవంతంగా అనేక మంది కవులు, వాగ్గేయకారులు రచించారు.

---

30. పుట 25 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986.

ఈ ఘటాన్ని కళ్ళకు కట్టినట్టుగా వర్ణిస్తారు అన్నమయ్య. అందని ఉట్టను 'ఎగసి' నిక్కి అందుకుంటున్నాడు.

''పాలకడ వల ను బానల వెన్నలును
ఓ లింబెట్టి వుట్లున్న నుండ గాను
నేల నుండి యెగిసి నిక్కి తీసెనిదివో
పాలు గాసు సేయ పిడి పడ బోయె బిడ్డఁడు'' 31.

[4 - 114]

ఊరివాళ్ళ ఉట్లను కొట్టి వెన్నలు దొంగిలించడమే కాదు బాలురను వెంటేసుకొని అల్లరి చేస్తున్నాడు. కోపంగా ఎత్తుకున్న వారికి ముద్దులు నవ్వులు పంచి పెడుతున్నాడు --

1. ''అక్కజపు రోలికి అట్టుగన్న దాఁచిన
చక్కిలాలు నురుఁగులు జవిగొనేని
వెక్కసాన బట్టరాక వీధుల బారాడుతాను
మొక్కలాన నెత్తుకొంటే ముద్దులు వెట్టీని

పన్నారు దొంతులెక్కి బానల పెరుగు వేయి
చెన్ను మీద నారగించి చేరినవ్వీని'' 32.
[30 - 267]

---

31. పుట 79 ప్రభాకర శాస్త్రి, వేటూరి 1947.

32. పుట 179 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1983.

2. ''పుట్ట మీ దటనున్న పాలు వెన్నా

చట్టితోడనే సాధింపి

కొట్టి గొట్టుమ గోపాలులు దాను

అట్టె తోడనే యారగించెని'' [33]

(29 - 330)

వెన్నలు తినుభండారాలు అన్నీ మాయమౌతున్నాయి. కోపంగా యశోదకు ఫిర్యాదులు చేయడానికి గోపికలందరూ వెళ్ళారు.

''వినవమ్మ యశోద గోవింద కృష్ణుడు

చెనకి యెన్ని పనులు చేసెనమ్మ కృష్ణుడు'' [34]

(15 - 173)

రేపల్లె మొత్తం శ్రీకృష్ణుని విహార స్థలంగా భావించిన అన్నమయ్య కిశోరంలోని వయః చాపల్యాలన్నీ కళ్ళకు కట్టినట్టు వర్ణిస్తాడు. యశోదకు చేసే ఫిర్యాదులు నిజానికి ఆరోపణలు కావు. లీలా చరణ ఆనందాన్ని గొల్లెతల ముఖః అన్నమయ్య అనుభవించి పంచిపెడతాడు. ''పిన్న వాడు పిర్ర వేఁగ వెనది కూకట తోడ పన్ని లేఁగ తోఁక గూడ బంధించి కట్టి వుసుతి 'దొంఁగ మని వొళ్ళెల్లా దోఁగిపోయె కన్నెలార యీ కృష్ణు గందిరటరమ్మా'' [35]

(2- 165)

---

33. పుట 179 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది. 1983.

34. పుట 100 శ్రీనివాసాచార్యులు ఎ.వి. 1961.

35. పుట 110 రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది 1981.

''ఆవుల వెళ్ళ విడిచెనని నే దారి తేఁబోతే
నీవల దూడల దెచ్చి యింటిలో గట్టె'' 36.
(2 - 166)

తన బిడ్డను అందరూ దూషించడం యిష్టపడని యశోద కృష్ణుని రోటికి బంధించినది.

''విడుమనవే రోలు విడుమనవే వేగ
విడుమనవే తల్లి, వెఱవే నే బాలుడు'' 37.
(1 - 57)

అని అంటూ యశోద కోపాన్ని ఉపశమింప చేస్తున్నాడు. కృష్ణుని పక్షాన వకాల్తా పుచ్చుకున్నాడు అన్నమయ్య.

''యెన్నఁడు గొల్లెతల యిండ్ల, పేమారు జొచ్చి
వెన్నలు బాలును వెఱఁజఁడు
వన్నెల నీ కోప మింత వద్దు నీకు నేయాన
కన్నుల నవ్వుల ముద్దుగారే నీ బాలుడు

సారెకు పెరుగుల దాడెలూ నేఁడు మొదలూ
గోరమ్మె కోలల బిగుల మొత్తేఁడు''

అంటూ 'కూరిమి లేక నీవు కోపగించ గా గన్నీరు జోరుగా రాలఁగా నిన్నే చూచి చూచీ నీ బాలుడు'' 38.(1–57)

---

36. పుట 112 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981
37. పుట 38 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980.
38. పుట 38 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980

అనగానే యశోదలో మాతృవాత్సల్యం పెల్లుబికింది. తన బిడ్డ తప్పు కనిపించ లేదు.

''కానరటే పెంచరటె కటాకటా బిడ్డలను
నేను మీ వలెనే కంటి వెయ్యేమ్మైన బిడ్డను

బాయిట బార వేసిన పాలు వెన్నలును
చేయి పెట్ట కుందురా చిన్ని బిడ్డలు
మీ యిండ్ల జతనాలు మీరు సేసి కొనక
పాయక దూరేరే పతి లేని బిడ్డని'' 39.

(12 - 252)

అంటూ వెనకేసుకొచ్చింది చిన్న పిల్లలు ఉన్నచోట వస్తువులు భద్రపరచుకొనే బాధ్యత వారిదే. అది చేతకాక తన బిడ్డను కోప్పడట వారిదే తప్పు. ఈ సన్ని వేశం వర్ణనలో ఎవరు ఒదిగిపోరు.

కొడుకైన వాడు తన ఎదుట ఒక్క క్షణం కనిపించక పోతే ఆ తల్లి ఎంత తల్లడిల్లిపోతుంది.

''వెదకరే చెలులాల వీది వీదులను పేసి
కలిసి ముద్దాడిన దాఁకా గలగ్ చిత్రము.

---

39. పుట 169 అనంతకృష్ణ శర్మ, రాళ్లపల్లి, 1956.

యేమ్మరెత్తుకున్న వారో, ఇంతక ముంగిట నుంటే
చిమ్మన నగుమ నా చేయి పట్టును
నిమ్మటంట్ల గుప్త డెందు నే డు పరాక్కైనాడో
ఇమ్మల నుంటే గనుల వెల్గా నడుగును'' 40.

(30 - 185)

<u>రక్షణ - మాధుర్యం :</u>

శ్రీకృష్ణుని లీలల్లో అసుర వధ కూడ ఒకటి. మథురాపతి - వ్రజవాసి అను రెండు రకాలుగా శ్రీకృష్ణుని అవతారాన్ని వల్లభాచార్యులు వర్ణిస్తాడు. మథురాపతి మర్యాదా పురుషోత్తముడు. ఈ రూపంలో వ్రజ భూమిలో కూడ శ్రీకృష్ణుడు అసుర సంహారం చేస్తాడు.

''చన్నుదాగి పూతనను సగ్గుడుగా జప్పరించే
మిన్ను దాఁకే సుడిగాలి మెడదొక్కెను
వెన్న ముచ్చిరించి గొల్ల వెల దులవెల్ల మెచ్చు
పిన్నవాఁడే యింత సేసి బెద్దయ్యెన నేఁడు.
మద్ది మాకుఁలు విరిచె మామ యిటికేఁగి పెద్ద
యెద్దుల జీవములఁ జె నేమి వెప్పరు (నెపమా?)

---

40. పుట్ట రామసుబ్బశర్మ, గొరిపెద్ది 1983.

చద్దికూటి ముద్దలోనె జలజాసనుని మాయ
వద్దనక పతిసేసె వాడివో నేఁడిదో.

కొంప వంటి పాము నోరు కొచ్చి కొచ్చి చంపిచంపి
మెండుకొని వుకుమించె మేనమామను
కొండల వేంకటపతి కోనేటి రాయఁడు
నిండు కృప మము గాచేనేరు పిఁక నెదో'' 41.

(11 - 76)

దుష్ట వధకు సంబంధించి అన్నమయ్య ఆ కీర్తన వలనే అన్నింటినీ కలిపి సమాహారంగా పెక్కు సంకీర్తనలలో పేర్కొన్నాడు.

4- 149, 11 - 76, 11, 234, 15 - 257, 1 - 166, 2 - 65, 3 - 235, 3 - 277, సంకీర్తనలలో కూడ - పూతన, శకటాశురుడు, తృణావర్తుడు, బాణాసురుడు, కాళీ యమర్దనం వంటి అసుర సంహారణాన్నే కాక, మద్దులను కూల్చటం గోవర్ధనాన్ని మోయటం వంటి మహిమలను వర్ణించాడు అన్నమయ్య.

## కిశోర క్రీడలు - మాధుర్యం :

శ్రీ కృష్ణుని కిశోర చేష్టలు మాధుర్యానికి యిరవైనవి ఉట్టి,

41. పుట 214 అనంత కృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1955.

కొట్టడం. ఈ ఉట్టి కొట్టడమనే వేడుక పండగగా మారింది. ఆ ఉత్సవాన్ని తిరిగి సృష్టించుకోవడం వలన ఆ లీలా మాధుర్యాన్ని భక్తుడు చర్వణ చేసుకొని ఆనందించ గలుగుతాడు.

'రేపల్లె పుణ్యము సేసె' కనుక అక్కడ శ్రీకృష్ణుడు అవతరించాడు. బలరాముడు, శ్రీకృష్ణుడు అన్న దమ్ములు. వీరు గోపాలురలో కలిసి అనేక ఆటలు ఆడుతున్నారు. వారి సంబంధంలో సఖ్యం, ప్రీతి, వాత్సల్యాలున్నాయి. ఈ భావాలను ప్రత్యక్షీకరించుకోవడానికి వారి చేష్టలను, ఆటలను కలహాలను సరదాలను కళ్ళకు కట్టినట్టు వర్ణిస్తాడు అన్నమయ్య.

<u>బలరాముడు - గోపాలుడు :</u>

బలరాముడు శ్రీకృష్ణుడు అన్నదమ్ములు. అమ్మా తమ్ముడు మన్ను తిన్నాడని చెప్పే అన్న, నేనేమన్నా ఎరుగనా అనే తమ్ముల గిల్లికజ్జాలు' మనోహరంగా వర్ణిస్తాడు అన్నమయ్య.

''కాటుకయ్యె-చాయవాడు కప్పురపు వన్నె వాడు
కూటము గుడుక జోడు కొడెల్లైనారు'' 42.

(3 - 178)

---

42. పుట 120 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986.

వారు అమడల వలె ఆడుతున్నారు. ఆ ఆటలలోని లీలకు బ్రహ్మాదులు మొక్కు తున్నారు. చిన్న పిల్లల వలె పోట్లాడుకుంటున్నారు నాకు ఒక పండంటే నాకు రెండంటే అని,' ప్రేమపు తమ్ముడను గాన' నాకు రెండు ఇమ్మమంటాడు కృష్ణుడు. ఈ మాట మర్చివద్దు ఇస్తానంటాడు రాముడు.

''యెవ్వరు వాడవో సరినిటు నిలు మమురావోరి
నిమ్మటిల్ల సేవింత నిక్కువొద్దురా
రమ్మల శ్రీవేంకటాద్రి రాముడనేరు అయితే
యిమ్మల నీకంటే బెద్ద యిదిన వెలుగవా''[43]

{2 - 14}

ఎవరు ఎక్కువ పొడవో తెల్సుకోడానికి సరినిలబడ్డారు. కొంటెకృష్ణుడు నిక్కుతున్నాడు. మళ్ళీ మా మాట వెరుగుతుంది.

సాధారణ పసిపిల్లలాడే దొబూచులు, బిల్ల దీపులు, చెట్లాపట్లాలు, దాగిలి ముచ్చాలు అన్నీ ఆడారు. అవేకాక శ్రీకృష్ణుని కేళిలలో భాగమైన కాళింగునిపై నాట్యాలు, యశోదతో ముద్దు గుని నేదియాటలు, బండి విరిచేయాటలు, గోపికలతో రాసక్రీడలు[44] {3 - 179} అన్నీ అనుమయ్య ఆడించి ఆనందాన్ని తమ పొంది భక్తులకు అందించాడు. ఇవన్నీ ఒక ఎత్తు, శ్రీకృష్ణుని బాల క్రీడలో ఉట్టి కొట్టడం ఒక ఎత్తు.

---

43. పుట 10 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.
44. పుట 120 రామసుబ్బశర్మ, రాళ్ళపల్లి, 1986.

ఉట్లు కొట్టడం - మాధుర్యం :

గోపాలురతో, రామునితో కలిసి కృష్ణుడు అనేక రకాల ఉట్లు కొడతాడు. పాలవుట్లు, వెన్న వుట్లు తేనె వుట్లు, చక్కిలాల వుట్లు, పెరుగువుట్లు, దారపప్పు ఉట్లు, నారికడపు పక్కలు, నానిన సెనగలు, నానబియ్యాలు, పనిగెపప్పులు, చెక్కిన మెత్తని తూడ చెఱకులు, చిమ్మిలులు, చిన్న నురుగులు అన్నీ (27 - 137) , (1 - 256), (3 - 149) ఉట్లు కెక్కించి కొట్టించాడు అన్నమయ్య. వుట్లుకొట్టి వెన్న తిను కృష్ణుడు అను ఒక లీలను మనోహరమ్మైన ఊహాపోహలతో విస్తరించి అనేక రకాల వుట్ల రూప కల్పన చేయడం లీల మాధుర్యంలో ఒక భాగం.

ఆవుట్లు కొట్టే సంబరం అద్భుతంగా వర్ణిస్తాడు. అన్నమయ్య. గోపాలురతో కూడిన కృష్ణుడు వీధుల్లో కోలాహలంగా తిరుగుతున్నాడు. వుట్లను పడవేస్తున్నాడు. ఆ సన్నివేశాన్ని ఆ కలకలాన్ని కళ్ళకు, చెవులకు కట్టినట్లు వర్ణిస్తాడు.

> ''ఊళ్ళ వీధులవుట్లు కృష్ణుఁడు
> తాళ్ళు దెగపడ దన్ను చును
> వెళ్ళకతిల్లు పెతిల్లు చితిల్లు ని
> వెల్లుగ మ్రోసే పెనురవము'' [45]
> (12 - 57)

---

45. పుట 38 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి 1956.

(27-386) , (3 - 4),(3 - 142) సంకీర్తనలలో కూడ ఉట్ల పండుగ విన్యాసాలు వర్ణించారు.

కిశోరావస్థ తరువాతది యవ్వనం. యవ్వనంలోని కృష్ణుడు కూడ ఉట్ల పండుగ ఆడుతున్నాడు. నేతి ధారలు పాల ధారలు పడుతున్నాయి. కానీ కొడుతున్న ఉట్లు ఏవి ?

''పీతాంబరము మీద పెద్ద కిరీటము మీద
నేతిపాల ధారలెల్ల నిండెనిదివో
జాతి గొల్లెతలవుట్ల సారె గోలలెత్తి కొట్టి
చేతులు దాఁచారగించి చిమ్మిరేఁగగాను''.

. . .

అరుదుగ వీధులను అందరి వుట్లు గొట్టి
దొరతనములతోడ దొమ్మి సేయ గాను'' 46.

(3 - 150)

గొల్లెతలవుట్లు కొడుతున్నాడు. ఈ కృష్ణునికి (వేంకటేశునికి) తోడైనది రాముడు కాదు. గోపాలురు కాదు. గొల్లెతలు, అలమేలు మంగ. వీరు వెంటరాగ వీధి వీధుల ఉట్లు కొడుతున్నాడు. అలా కొట్టిన వారిష్టిన తేనెలు తెట్టెలు కట్టాయి.

---

46. పుట 101 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

''పూని శ్రీవేంకటేశుష్మె పొందెల వేలుమంగప్మె
తేనెలును జక్కెరలు దెచ్చి గట్టెను'' 47.
(3 - 150)

అంటూ సంబరంగా వర్ణిస్తాడు అన్నమయ్య. యమునలోకి ప్రవేశించిన శ్రీకృష్ణుని రూపం మాధుర్యానికి పరాకాష్ఠనందినది. ఈ మధుర రూపానికి మాధుర్య రస భక్తి భావుకులైనవ్రజభామినులు కూడారు. రాసక్రీడకు వేదికలైనారు.

## 6. యమున లీలలు - మాధుర్యం :

''జగతి నీ శృంగార సంకీర్తనముల
కగపడి మంది పాయ వ్రు వాడనయితి'' 48.

అని అన్న వేంకటేశ్వర స్వామి స్వయం పలుకుల కన్నా మించిన అర్హతా పత్రం అన్నమయ్య శృంగార సంకీర్తనలకు అవసరం లేదు. మధుర భక్తికి ఆలవాలమైనది శృంగార సంకీర్తనలు. శ్రీకృష్ణుని లీలా మాధుర్యంతో అనుబంధా భక్తి కౌమార, పౌగండ, కిశోరాలకు అన్వయిస్తే, యమునలో అనుశీలించినది కామాభక్తి. కామాభక్తితో యమునలోకి శ్రీకృష్ణుని లీలా మాధుర్యాన్ని గోలిన వారు వ్రజభామినులు.

---

47. పుట 101 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

48. పుట 42 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1982.

శ్రీవేంకటేశ్వరుని పరతత్త్వంగా భావించిన అన్నమయ్య కిశోర లీలల వరకు శ్రీకృష్ణుని లీలలను వర్ణించినా, యమున లీలా వర్ణనలో ప్రధానంగా అలమేలుమంగా వేంకటేశ్వరుల ప్రణయాన్నే వర్ణించాడు. అక్కడక్కడ రేపల్లె వాసి అయిన శ్రీకృష్ణునితో అనుసంధానించినా, నాయికగా అలమేలు మంగ, చెలికత్తెలను ఎక్కువగా వర్ణించాడు. శ్రీకృష్ణుని, గొల్లెతలను కలిపిన సంకీర్తనలు సంఖ్యాపరంగా తక్కువగానే కనిపిస్తాయి. రాధ పేరు ఒకటో రెండో సంకీర్తనలలో మాత్రమే ఉంది. వైదీభక్తిలోనే ఎక్కువగా శ్రీరాముని వర్ణన కనిపిస్తుంది. లక్ష్మీ, నృసింహ స్వాముల వర్ణన అహోబిల క్షేత్ర స్మృతి ఉన్నచోటనే కనిపిస్తుంది.

అయితే శ్రీకృష్ణునికి, వేంకటేశ్వరునికి అభేదం పాదించి అతని అన్ని గుణాలను వేంకటేశ్వరుని పరంగా అనుశీలించాడు అన్నమయ్య. శ్రీకృష్ణునికి కాక మరేస్వరూపానికి లేని నాలుగు మాధుర్య గుణాలు వేంకటేశ్వరుని పరంగా వర్ణించాడు అన్నమయ్య. ఆ నాలుగు గుణాలు -

"1. అందరకు చమత్కారమును కలిగించు లీలా రూప తరంగములకు సముద్రము వంటి వాడు.

2. సాటిలేని మాధుర్యముతో కూడిన మహాభావములు వరకు గల సమస్త ప్రేమ ద్వారా భక్తులకు అలంకరించువాడు.

3. మురళి యొక్క అవ్యక్త మధుర నినాదముచే ముల్లోకముల మనస్సు ఆకర్షించువాడు.

4. అనన్య సాధారణమైన రూప మాధుర్యముచే స్థావర జంగమాత్మకమగు విశ్వమునకు విస్మయమును కలిగించువాడు." 49.

సంక్షిప్తంగా చెప్పాలంటే లీలా మాధుర్యం, ప్రియజనులతో కూడి విరాజిల్లుట, వేణుమాధుర్యం, రూపమాధుర్యం. లీలాతత్త్వం సగుణోపాసనకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రూపమాధుర్యానికి పరాకాష్ఠ యమునలో ఉన్న శ్రీకృష్ణునికి వేంకటేశ్వరునికి అభేదం పాటించిన అన్నమయ్య, భగవంతుని రూప మాధుర్యాన్ని అద్భుతంగా వర్ణించి ఆనందించాడు.

---

49. సరాద్భుత చమత్కార లీలా కల్లోల వారిధిః ।
అతుల్య మధుర ప్రేమ మండిత ప్రియ మండలః ।।
త్రిజన్మాన సాకర్షిమురళీ కల కూజితః ।
అసమానోర్ధ్వ రూపశ్రీ విస్మాపిత చరాచరః ।।
లీలా ప్రేమ్నా ప్రియాధిక్యం మాధుర్యం వేణు రూపయోః ।
ఇత్యసాధారణం ప్రోక్తం గోవిన్దస్య చతుష్టయమ్ ।।

2 - 2 - 41, 42, 43.

పుట 154, 155, వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల 1985.

<u>రూప మాధుర్యం :</u>

> ''సౌందర్యం, కాంతి మున్నగు వాని సమవాయ విశేషము వలన అలంకారములు కూడ గొప్పగా శోభిల్లుటను 'రూప' మందురు''[50]

అవయవములు తగిన విధంగా ఉండుటను 'సౌందర్యం' అంటారు.[51] శ్రీకృష్ణుని రూపమాధుర్యానికి పరవశులై ఆకర్షితులైన వ్రజభామినులు కారణజన్ములు. వీరి జన్మ వృత్తాంతం గురించిన కథ ఒకటి ఉంది. దండకారణ్యంలో నున్న మహర్షులు సుందర శరీరుడైన రాముని రూపుడగు విష్ణువును చూచి మోహించి అనుభవించదలచిరి. అందువలన వారందరూ స్త్రీత్వమును పొంది గోకులములో జన్మించి కామము ద్వారా హరిని పొందిరి.[52] అనునది ఆ కథ. శ్రీకృష్ణుని రూపమాధుర్యాన్ని గురించి భాగవత తృతీయ స్కంధంలో చక్కగా వర్ణింపబడినది.

> ''భగవానుడు తన యోగ మాయయనుదివ్యశక్తి యొక్క ప్రభావమును చూపుటకై మర్త్యలీలకుపయోగపడు వివిధములైన ఆశ్చర్య మాధుర్యాదులతో పూరితము, పరమ మనోహరము, ద్విభుజము నగు మురళీధర రూపమును ధరించెను. ఆహా ! ఆ రూపము ఎంత మనోహరమైనది. దాని దానియందు శ్రీకృష్ణునికే విస్మయము కలుగుచున్నది. అది

---

50. ''విభూషణం విభూష్యం స్యాద్యేన తద్రూప ముచ్యతే''
పుట 244 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల. 1985.

51. ''భవేత్సావ్వర్యమంగా నాం సన్నివేశో యథోచితమ్'' ॥2 - 2 - 336॥
పుట 244 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల. 1985.

52. పురామహర్షయం సర్వే దణ్డకారణ్యవాసినః
దృష్ట్వా రామం హరిం తత్ర భోక్తుమైచ్ఛన్ సువిగ్రహమ్ ॥1 - 2 - 301॥
తే సర్వే స్త్రీత్వమాపన్నాః సముద్భూతాశ్చ గోకులే
హరిం సంప్రాప్య కామేన తతో ముక్తా భవార్ణవాత్ ॥1 - 2 - 302॥
పుట 113 వాసుదేవ శాస్త్రి, జన్నాభట్ల, 1985

మహైశ్వర్యమైన సౌందర్య పరమావధి గూడ విస్మయము ఉత్కర్షను
కలుగజేయుచున్నది. ఆ మూర్తి యొక్క అవయవములు, కౌస్తు
భ మణి, కుండలములు మొదలగు భూషణముల కు గూడ భూషణము
వంటి దై యున్నది '' 53.

స్వయంగా ఆ రూపమాధుర్యాన్ని చూచి శ్రీకృష్ణుడే విస్మితుడు కాగ, ఇక కృష్ణభక్తుల మాట చెప్పాలా. ఆ రూపమాధుర్యంలో తేలియాడారు.

## శ్రీవేంకటేశ్వరుడు - రూపమాధుర్యం :

''అదె చూడరే మోహన రూపం
పదిగోట్ల గల భావజరూపం
వెలయగ బదారు వేలు మగువలను
అలమిన ఘన మోహన రూపం
వలచిన నంద వ్రజము గొల్లెతల
కులుకు జూపులకు గురియగు రూపం

---

53. ''యన్మర్త్య లీలౌపయికం స్వయోగ
మాయాబలం దర్శయతా గృహీతమ్
విస్మాపనం స్వస్య చ సౌభగర్ధేః
పరం పదం భూషణ భూష ణాంగమ్''.
పుట 211 వాసుదేవశాస్త్రి, జిన్నాభట్ల. 1985.

యిందిరా వనిత నెప్పుడు దనవుర

మందునిలిపిన మోహన రూపం

కందువ భూపతి కౌగిటి సొంపుల

పిందులు మరిగిన వేడుక రూపం''.[54]

(30 - 208)

అంటూ ఆ అపురూపపు మోహన రూపాన్ని వర్ణించాడు అన్నమయ్య. అందరిని వలపింప జేసుకొను ఆ మాధుర్య రూపాన్ని పొందాలని తపించిన భక్తుడు వెదకుతున్నాడు.

''చెందమ్మి కన్నుల వాడు చేతి పిల్లఁ గోవివాడు

యిందు వచ్చెగంటిరా యేమిరేయమ్మా

మందల పసువుల వాఁడు మకరాంకములవాఁడు.

....

నెమలి పించము వాడు నీల మేఘ కాంతివాడు

రమణు డాతడు, మొక్కేరమ్మా వరమ్మా

జమలి చేతుల వాఁడు సంకు చక్రముల వాఁడు''[55].

(24 - 14)

శ్రీకృష్ణు ఆనవాళ్ళు తెలుపుతూ ఆ రూప మాధుర్యాన్ని స్మరించుకుంటూ వెదుకుతున్నట్లుగా భావిస్తూ, ఆనందిస్తూ, అన్నమయ్య ఆ రూప మాధుర్యాన్ని పంచుతున్నాడు.

---

54. పుట 140 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1983.

55. పుట 10 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

అన్నింటికీ మూలం అతని రూపమే అంటూ,

''ఇన్నిటికి మూలము యీ తని రూపు
యెన్నల నుపములకు నిరవైనట్టుండె'' [56]
(31 - 281)

ఆ రూపాన్ని అన్నింటిలో ఉపమించి ఆనందింపనున్నాడు. ఋతువులన్ని అతనిలోనే ఉన్నట్టుగా ఉన్నాయి.

''హేమంత కాలము నేడు యిటునే తిరుమేన
అముకొని జనియించి నట్టుండెను
భూమి గల కప్పురము పిండినేసి నలువెల్ల'' [57]
(29 - 142)

కర్పూరం అలదిన అతనిమేను హేమంతంతోను పునుగు అలదినమేను-శిశిరుడి వసకాలంగాను, అలమేలు మంగను ఉరాన పెట్టగానే వసంతంగాను వేంకటేశ్వరుని శరీరం మారింది. కాలంతోనే కాదు పక్షులతో కూడ అన్నమయ్య వేంకటేశ్వరుని పోలుస్తాడు.

''బిగ్గాని వాడు గదె వోయమ్మా
సిగ్గున నాకగపడె చిలుక చందమున

---

56. పుట 118 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

57. పుట 95 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980.

గోమున నోయని యంటే గాచున నోయనునమ్మా
కోమలపు వసంతపు కోవిల రేతి
కామించి మమ్మును శ్రీవేంకట నాథుడు గూడె
రామలలోఁ బాయలేని రాయంచ వలెను'' 58.
(16 - 115)

ప్రత్యక్షంగా వేంకటేశ్వరుని చేసే రూప వర్ణన కన్నా అలవేలు మంగ పరంగా చేసే రూపలావణ్య వర్ణనకు అన్నమయ్య ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. మధుర భక్తిలో నాయికా భావం ద్వారా నాయకుని పొందడమే పరమావధి. కనుక ఇటువంటి రూప వర్ణన అన్నమయ్య అద్భుతంగా చేశారు.

''అదె నీ చక్క దనాన కద్దముచూపినట్లు
పొదిగొని మెరసేని పొలతి మోము
కదిసి నేలా లలంతి కానుకగా బట్టినట్లు
యెదుట నాకె తుర్తోము యెక్కుడై కాన్పించెను.
బడి నే సింగారానకు పై డి కుండ లెత్తినట్లు
కుటుమించె నివిగో కాంత గుబ్బలు'' 59.
(24 - 454)

---

58. పుట 66 శ్రీనివాసాచార్యులు, ఎ.వి. 1962.

59. పుట 304 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1977.

శృంగార లీలలో ఉన్న అలమేలుమంగ వేంకటేశ్వరునికి అద్దం వలె ఉంది. అతని చక్కదనానికి ఆమె మోము అద్దం, శృంగారానికి ఆమె కుచాలు షెడి కుండ లెత్తినట్టున్నాయి. వారి ఒకరి అలంకరణలు మరొకరికి అలంకారాలవుతున్నాయి.

> ''చెలియనుదుటి మీది చిన్నారికస్తూరి బొట్టు చెలువు మీరగ నీ
> చెక్కుల నంటె సిలువు నామము నీది నెలతనుదుట నంటే
> తలకొన్న గురుతులు తారుమారులాయను'' 60.
> (24 - 477)

తారుమారవుతున్న వారి అలంకరణల రూప మాధుర్యాన్ని ఊహించుకొంటూ ఆనందిస్తాడు భక్తుడైన అన్నమయ్య.

మధురభక్తుడైన అన్నమయ్య అలవేలు మంగకు శ్రీవేంకటేశుని భావమే భోగంగా మలుస్తాడు. అంగనకు ఆ శృంగార రాయడే అఖిల సామ్రాజ్యమైనాడు.

> ''కమలావాసుపు కాంతకు నీవురము
> ప్రమదపు నీ మనసు పాలజలధి
> అమరు నీభుజాంతర మట్టి తీగ పొదరిల్లు
>
> సతికి నీ మెడ రతిసామానే సే కంబము
> ప్రతిలేని వయ్యాళి బయలు నీవు
> మతించిన కౌస్తుభమణి నిలువుటద్దము
> మితిలేని శ్రీవత్సము మించు బండారు ముద్ర

---

60. పుట 319 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

61. పుట 172 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1956.

సంభోగంలోని రూపమే కాదు - అటువంటి అలసిన ఆతని రూపమూ మాధుర్యమే.

''కరుగు జెమటలతో గంధపు చేంట్ల తోడ
బరిసి పవ్వళించున్నా జొత్త గిల్లి
సరసపు మాటలతో దాచిన పాదములతో
గురియైన సతులతో గోవిందరాజు

తెల్లని కన్నులతోడ తేనెగారు మోవితోడ
చెల్లుబడి పవ్వళించి శేషుని మీఁద
వెలిగొన్న పూర్పులతో వెన్నెల నవ్వులతోడ
కొల్ల వలపులతోడ గోవిందరాజు'' 62.
{12 - 141}

బరిగి పవ్వళించి ఒత్తిగిల్లిన ఆ రూపులో కూడ సౌందర్యాన్ని చూసి ఆనందిస్తున్నాడు అన్నమయ్య. పరకాంతతో సంభోగించి వచ్చిన దేవుని శృంగార గుర్తులు కూడ అన్నమయ్య దృష్టిని దాటి పోలేదు. ఖండితంగా వాటిని ప్రశ్నిస్తున్నా సౌందర్య వర్ణనే అంతర్వాహినిగా సాగుతుంది.

''పచ్చడాన జవ్వాది పరిమళ వేడదిరా
పచ్చి సేంతలు చెక్కుళ్ళ నే కేడవిరా
గచ్చు మోవి మీద మున్ను కసిగాటు లేదనిరా
యిచ్చుకుఁడ కను గెంపులేడవి గలిగెరా

---

62. పుట 94 172 శ్రీనివాసాచార్యులు, ఎ.వి. 1961.

ముద్దుల చెకుని నేదు మోము కళ లేదవిరా
కొద్దిగాని సందొత్తు గోరేదదిరా
గద్దరి ద యాచిట్లు గందము నేకేదదిరా
తిద్దెను గస్తూరిబొట్టు దిమ్మరాయెవ్వతెరా ''63.
(12 - 221)

స్త్రీపురుషులందరూ అతని వైపు ఆకర్షించబడడానికి కారణం రెండిలోని గొప్పదనం అతనిలో ఉన్నాయి.

''మగరూపు నాఁడు రూపు మక్కళించి ఇట్లే తన్ను ।
దగిలిన వారికెల్ల దమిరేచే నితఁడు ''64.
(29 - 224)

ఇందులో దోషం ఏమీ లేదంటాడు అన్నమయ్య.

''వలచి యుందిరా దేవి వన్నెలు జక్కదనులు
తలపులో నేపొద్దూ దలపోయగా
సరిగె తోడులో నావె సారూప్య మందినట్లు
నలువ్వె గోవిందుడే నారాయణీ. యాత్ముసు.

---

63. పుట 149 అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి, 1956.

64. పుట 150 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980.

యెడయ కింతులలో వేలెల్లా తెలియ డాని
కడఁగి యాడు రూపము గైకొని చూచి
బడిని తనకు నెందూ బతిలేని వాడుగాన్
కడ గొపెందుఁడే శ్రీవేంకటనాథుడాయను'' 65.

అని కారణం చూపుతాడు. కౌమారాదులలో వాత్సల్యానికి శ్రీకృష్ణుడు ప్రధాన ఆలంబనగా ఉన్నా, మాధుర్యానికి యమునలోని శ్రీకృష్ణుడు, వ్రజ భామినులు ఇద్దరూ ఆలంబన విభావాలే. మధుర రస పరంగా చెబుతూ రూపగోస్వామి 'భక్తి రసామృత సింధులో' శ్రీకృష్ణుడు, ప్రియురాళ్ళ ఆలంబనగా నిరూపిస్తాడు. 66. కనుక నాయికలు కూడ మాధుర్యానికి ఆలంబన్నైనారు. వారి చేష్టలు రూపం, కూడ లీలామాధుర్యానికి ఉద్దీపనగా ఉంటుంది. అలవేలు మంగ ఇతర నాయికలను కూడ ఇదే భావనతో వర్ణించాడు అన్నమయ్య.

<u>అలవేలు మంగ - రూపమాధుర్యం :-</u>

అన్నమయ్య సంకీర్తనలలో వేంకటేశ్వరుని రూప వర్ణన కన్నా కూడ నాయిక రూపవర్ణనే ఎక్కువగా చేసినట్లు తోస్తుంది. నాయికా వర్ణనలో అటు సంప్రదాయ కవిసమయాలే కాక ఉపమలను కూడ ఒక్కటికూడ వదలకుండ రచించాడు అనిపిస్తుంది వాటి రాశిచూస్తే.

65. పుట 69 శ్రీనివాసాచార్యులు, ఎ.వి. 1962.

66. ''అస్మిన్నాలంబనః కృష్ణః ప్రియాస్తస్యవ సుభ్రువః''
పుట 551 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

''పలచని కెమ్మోవి బలువరుసల కెంపు
దొలక మాటలాడే దొయ్యలి
కలువరేకు గన్నుల దళుకులు మెరవగా
పొలసే నిన్ను జూచి సొబగులు దేరును''[67]

(24 - 1)

పలువరసల కెంపులు, పసిడి వన్నెల గుబ్బ పాలిండ్లు, సోగ కరముల గోళ్ళు అని వర్ణించడమేకాదు చెంచెతల అడవి అలంకారాలను కూడ అంతే సహజంగా వర్ణిస్తాడు అన్నమయ్య.

''కమ్మని మామయి పూత గదరక బిల్లుల గబ్బు
యెమ్ముల మాపట్టుచేర యేపనార
నోములు బెంచపు కన్ను జూపుల యమ్ములవె
వాముదు నే పొందు నాకు నొల్లమయ్యా

కొప్పుకే దగులు మాకు కొన నమలీకలు
గొప్ప ముత్యాలివి మాకు గురిగింజలు
కప్పురంబు మాలేల యిచ్చే వొల్లము నేమయ్యా''[68]

(12 - 119)

నెమలీకలు, గురిగింజలు చెట్ల దగ్గరి తెల్లని మన్ను, (పుణుగు) పిల్లుల గొబ్బు వారి అలంకరణలో ఉన్నా వాటి అసలు అర్థాలతో వారిమేనిని అలంకరిస్తారు.

---

67. పుట 1 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

68. పుట 80 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి 1956.

అన్నమయ్య. అడవి అలంకరణ లే కాదు రకరకాల అడవులను ఆమె మేనితోను సింగారాలతోనూ ఉపమిస్తున్నాడు.

''గనియైన నెరుల చీకటి పెనుయడవి
ఘనమైన జఘన కందకములడవి
ననుపు నడపుల యేనుక పెద్దయడవి
చెనకు నట్టనడిమి సింహపుటడవి'' [69]

(12 - 152)

అన్నమయ్య నాయిక జగదేక మోహిని. కనుక 'ఆమె' అన్ని జాతుల లక్షణాలు సంతరించుకొంది. శంకిని, చిత్తిని, హస్తిని, పద్మిని జాతులన్నీ జాతులుదానెయ్యి వున్నది.[70] సర్వేశ్వరుడైన శ్రీకృష్ణుని కలవడానికి ఏర్పడిన నాయికలో సకల లక్షణాలనూ ఆరోపించాడు అన్నమయ్య. అన్నిరాశుల గుణాలు ఆమె శరీర లావణ్యాలలో కలిసి పోయాయి.

''ఇన్ని రాసుల యునికి యింతిచెలువపురాశి
కన్నె నీరాశి కూటమి గలిగిన రాశి'' [71]

(12 - 143)

అన్ని అందాలు ఆమెలో కలిగి ఉండడానికి కారణాలు కూడ ఊహిస్తున్నాడు అన్నమయ్య. ఆమె గుణాలు సముద్రునితోను, పాదాలు కల్పతరువు చిగురుతోను, కన్నులు మీనాలతోను, పోలిక కలిగి ఉండడం అవన్ని ఆమెకి తోబుట్టువులే కావడం కారణం.

---

69. పుట 101 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి 1956.

70. పుట 82 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి 1956.

71. పుట 95 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956.

''తగిన పుడీ యింటి ధనమే కనుక''72.
(26 - 197)

ఇన్నింటి వలన ఆమె సహజ సౌందర్యవతి. సంభోగంలో అలసిన ఆమె రూపం సహజ సింగారాలను సంతరించుకుంది.

''అమరిన ముత్యాల హారములు వెట్ట బోయి
చెమటముత్యాలు చూచి చెలినవ్వెను
కొమరె యరవిరులు కొప్పున ముడువ బోయి
తమి బులక విరులు తా జూచి కొంకెను''. 73.
(15 - 90)

సౌందర్య వర్ణనతో పాటు శృంగార మూర్తిగా ఉన్న అలవేలు మంగను కూడ వర్ణిస్తున్నాడు అన్నమయ్య. ఆ వర్ణనలో కదలిక ఉంది. అలవేలు మంగలో కలిగిన సాత్త్విక భావాలను కూడ వర్ణిస్తున్నాడు. జారిన పయ్యెద, తొరిగేటి చెమట, మొక్కిమొక్కి - విన్నవించడం వంటి వర్ణన ఉంది. --

''జక్కువ చన్నుల మీఁద జారినపయ్యదవోడ
చక్కుల నిండ దొరిగేటి చెమట తోడ
మొక్కి మొక్కి నీకుఁ దన మోహమెల్లా విన్నవించే
అక్కర గల చెలియ నాదరించరాదా''. 74.
(24 - 335)

---

72. పుట 132 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1979.

73. పుట 53 శ్రీనివాసాచార్యులు, ఏ.వి. 1961.

74. పుట 225 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

వేది వలన నాయికలలోని లేదా రూపంలోని చైతన్యాన్ని కూడ అన్నమయ్య వర్ణించాడు.

<u>క్రీడామాధుర్యం</u> :

''చేష్టా రాసాది లీలాః స్యుస్తథా దుష్ట వధాదయః'' 75.

(2-2-343)

రాసాదిలీలలు, దుష్టవధాదులు యమున కృష్ణుని చేష్టలుగా వర్ణించారు. అన్నమయ్య దుష్టవధలలోనూ, అవతార వర్ణనలోనూ కూడ శృంగారాన్ని అన్వయించి వర్ణించాడు.
దశావతార వర్ణనలో ప్రముఖ్యాయించా శృంగార వర్ణనకు (త్రిక్కి వామన, రామ, రాముల).

''ఇంతి చెప్పితే చాలు యెంతైన గొంటెపడేవు
అంతలో బిగర జంపుమన్నా జంపేవు
చెంత నాపె తపములు సేయుమన్నా జేసేవు
కొంత దన పసులను గావు మన్నా 'గాసేవు'' 76.

(16 - 75)

యమునలోని శ్రీకృష్ణుని క్రీడలలో రాసక్రీడలో మిళితమైన శృంగార లీలయే పరమార్థమైనది. ఈ క్రీడలో నున్న నాయికా నాయకుల చేష్టామాధుర్యాన్ని గోలుతునాడు భక్తుడైన అన్నమయ్య. సంభోగం, విరహం, సంభోగానంతర స్థితి-అన్నింటిని వర్ణించి మాధుర్యాన్ని (నందాన్ని) పొందు వాడు మధుర భక్తుడు.

7. <u>సంయోగ లీల : మాధుర్యం</u> :

''దయిన్మిళిత యోర్యోగః సంభోగ ఇతి కీర్త్యతే'' 77.

---

75. ,, పుట 245 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985

76. పుట 43 శ్రీనివాసాచార్యులు, ఎ.పి. 1962.

77. పుట 560 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

ప్రేయసీ ప్రియుల కలయికచే కలుగు భోగము 'సంభోగము' అని రూపగోస్వామి భక్తి రసామృతసింధులో నిర్వచించాడు. అయితే అన్నమయ్య మధురభక్తిలో ప్రధాన మయినది దాంపత్యం. చాలామంది వాగ్గేయకారులు రాధాకృష్ణుల ప్రణయాన్ని వర్ణించగా అన్నమయ్య అలువేలుమంగా వేంకటేశ్వరులకు కల్యాణం చేసి వారి దాంపత్యంలోని మాధుర్యాన్ని చవి చూపించాడు. పరకాంత అయిన రాధ వలన ప్రేమాకర్షణ ఎక్కువగా ఉంటుంది అన్నవాదాన్ని ఖండించి శృంగారానికి మాధుర్యానికి దాంపత్య జీవనాన్ని నెలవుగా చూపించి సామాజిక ఆమోదాన్ని కూడా పొందాడు. ఇది అన్నమయ్య అభిప్రాయమైన కావచ్చు లేక ఇటువంటి సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన వల్లభాచార్యుల ప్రభావమైనా కావచ్చు.

## <u>దాంపత్య మాధుర్యం:</u>

చాలామంది భక్తకవులు రాధాకృష్ణుల సంభోగాన్ని అద్భుతంగా వర్ణించారు. కానీ దాంపత్యాన్ని పెండ్లి వేడుకలను శృంగారపరంగా వర్ణించగలగడం ఒక్క అన్నమయ్యకే చెల్లింది.

'' పచ్చని మోవిచిగురు పందిలి వెట్టె మాటల
దిచ్చరి సిగ్గుల నింతి తెరగట్టెను
పెచ్చువలపుల దానె పెండ్లి కూతురైవున్నది.
రచ్చ చేసేవెందుకు రావయ్య లోనికి
పెలుచ దమకమున పెండ్లిపీట వెట్టుకొని
నెలవి నవ్వుల నించె సేసపాలు
కలికి కన్నుల.........''

వెగడె కాటుక వెట్టెను చలువగా నీకరుణ చల్లవయ్య సతికి
పానుపు మీదికి, దీని పాణిగ్రహణమున నానారతుల జేసే
నాగవెల్లి మోనాన శ్రీ వేంకటేశ మోవిబువాళ్లు దొడికె
ఆనిన వేడుకలనే అందవయ్య వియ్యము. [78]

(14 - 259)

(15 - 55), (18 - 61, 153), (26 - 412) సంకీర్తనలలో కూడ ఇటువంటి అద్భుత వర్ణనే కనిపిస్తుంది. ఆ సంకీర్తనలోని వర్ణనలను వ్యాఖ్యానించడం కన్నా ఒదిగి వదిలేయటం మేలు. పెండ్లైన యిల్లాండ్లు చేసే పనులన్నీ అన్నమయ్య అలమేలు మంగ చేసింది. వంటలు వండింది, ముగ్గులు తీర్చింది. కానీ ఎలా ? ''మాతువు రావయ్య సుదతికాపురము'' అని పిలిచి చూపిస్తున్నాడు. ఆమె వలపు పొంగళ్ళు వండుతోంది.

''తీపుమోవిలోని తేనెలు గరచే
చూపుల కాకల చురుకులను
దాపగు చెక్కుటద్దములు దోమె
పూపల నవ్వుల గప్పురానను

---

78. పుట 151 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1961.

పులక బియ్యాల బొంగలివెట్టి

చలి వలపుల చన్నులను

పొలుపు నెరుల పోరులు వాపి

ములువాఁడి గోళ్ళ ముచ్చటను'' 79.

(14 - 10)

వేంకటపతికి విందు చేయడానికి ఆమె వండిన వలపు కజ్జాన గూళ్ళను (16 - 101) మరో సంకీర్తనలో కూడ వర్ణించాడు అన్నమయ్య. అంతేకాదు ఆమె యిల్లాలు 'మొనసి సిగ్గులనే ముగ్గులు 80. పెడుతున్నది. నోములు నోమింది --

''చెదురుగంధంబునకు చిట్టిబొట్టు నోమె

కదియు పులపులకలకు మొలకల నోమునోమె

ముదిత మాటాడకిదే మౌనదాగెలునోమె

పొదలు చెమటలకు సినుపుల నోమునోమె'' 81.

(12 - 126)

అలవేలు మంగ పరంగా చేసిన ప్రతి పనీ మధురంగా, శృంగారమయంగా భావన చేశాడు అన్నమయ్య. ఆమె దేవునికి చేసిన పూజలూ అటువంటివే.

''కలికి నీ కనుచూపు కలువరేకుల పూజ

లలన నీ నగవు మొల్లల పూజ

తలపోఁత చింత చిత్రపూగమలపు పూజ

చలివేడి పుర్వు నీ సంపంగి పూజ 82. (12 - 95)

---

79. పుట 7 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1961.

80. పుట 7 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1961.

81. పుట 85 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1956

82. పుట 64 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1956.

ఇన్ని యింటి పనులు చేసిన కొత్త పెండ్లి కూతురు మగని చేష్టలను రట్టుచేస్తోంది. వారి కొత్త కాపురంపైనే దృష్టి ఉంచిన అన్నమయ్య ఊరు కుంటాడా బుద్ధి చెబుతున్నాడు.

> ''పంతమాడి యాతఁడు నీ పాదముఁదొక్కినంతాను/చెంతనున్న
> చెలులతో జెప్పుదురటె/మంతనపు నేచన్నులు మళీమళీ చూచినంటా/
> నింతలో సాకిరి పెట్టి విధ్ధిమేచే నీవు'' 83.

సంసారం గుట్టురట్టు చేసుకోవద్దని వారిస్తున్నాడు. అతడిని గెలవాలనేదే ఆమె పంతం. 'పంతమాడి గెలిచితే బంటుమ్మేవా' అని పందెం కాసింది.

> ''కానీ లేరా పొడుపుఁగతలు పొడువుమని
> ఆనవెట్టి నన్నేల అడ్డంగించేవు
> పూసినాకతలు నీకు బొందుగా తెలియకుంటే
> పాసిపట్టి నీవె నా బంటు వయ్యేవా'' 84.
> (16 - 88)

దాంపత్య జీవనంలో 'అలిమగని సంధికి నడ్డమున్నదా' (24 - 432) అని పతి అంశాన్ని సల్లాపాలను వర్ణించాడు అన్నమయ్య.

---

83. పుట 178 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

84. పుట 51 శ్రీనివాసాచార్యులు, ఎ.వి. 1962.

దాంపత్యంలోని సంభోగ శృంగారాన్ని వర్ణిస్తున్నప్పుడు పచ్చిదనం కనిపిస్తూ ఉంటుంది. అంతలోనే సున్నితమైన భావ వేదికను వేసి దానిని తొలిగిస్తాడు. అన్నమయ్య. ఈ క్రింది సంకీర్తనలో సాగిన శృంగార వర్ణన చివరి రెండు పంక్తులతో మాధుర్యంగా మలుస్తాడు.

''మురిపెపు జవ్వనము మొనచన్నుల గారగా
శిరసేల వంచేవే చెల్లబో నీవు
నిరతపుటాసలు నిలువెల్లాఁగార గాను
నెరపేని సరసాలు నీరమణుడు
పిలుపు నీ మాటలలో ప్రియమెల్లా గారగాను
అలవేలు మంగవు యేమ నేవే నీవు
ఇల శ్రీ వేంకటేశుఁడు ఇదె నిన్ను రము మీఁద
నిలిపె ముద్దుగారఁగా నీరమణుడు''[85]
(31 - 277)

అంతటి వలపుల యిల్లాలు ఉన్నా, ఉరము మీద ఆమెను నిలిపినా అతడు గోపికా లోలుడు అతని ఆ బుద్ధిని నిలవేస్తున్నది అలవేలు మంగ.

''ఆసవెట్టి మగ వాండ్లు అట్టె కానుక లంపగా
నెనెవెట్టి వాండ్లున్నె చిత్రమున్నదా''[86]
(24 - 514)

కానీ దాంపత్య శృంగారాన్ని ప్రముఖంగా పేర్కొను అన్నమయ్య దృక్పథం గోపికల అందరితో వివాహం జరిపిస్తుంది.

---

85. పుట 186 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

86. పుట 514 రామసుబ్బశర్మ , గౌరిపెద్ది, 1977.

''చిలుతవాడవై నీవు చేకుల దొంగిలు కొని
కొలితలు మాన్పితివి గోవిందరాజ
యెలింగి శ్రీవేంకటాద్రి నిందరినిం చెండ్లాడి
గుటిగా నిలిచితివి గోవిందరాజ'' [87]
॥24 - 516॥

శృంగార - మాధుర్యం:

కామానుగా భక్తిలోని మాధుర్యం గురించి రూపగోస్వామి భక్తిరసామృత సింధులో వివరించారు.

''ఈ కామా రూప భక్తి వ్రజస్త్రీల యందు సుప్రసిద్ధమై విరాజిల్లుచున్నది. వీరి యీ ప్రేమ విశేషము ఒకానొక అనిర్వచనీయ మగు మాధుర్యమును పొంది ఆయా క్రీడలకు కారణమగుటచే పండితులు ఈ ప్రేమ విశేషమునే కామశబ్దముతో పిలుచుచున్నారు. [88]
॥1-2-284॥

అయితే అన్నమయ్య ఈ భక్తిని, ఆలంబనగా అలమేలు మంగా, గొల్లెతలు, చెంచెతలు, చెలికత్తెల పరంగా వ్యక్తీకరించాడు. మధుర భక్తి రసావిష్కరణకు వీరు కృష్ణునితో కలిసి ఆలంబనగా మారారు.

---

87. పుట 346 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

88. పుట 106 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

అన్నమయ్య శృంగార వర్ణనలో నవ్వులు పలుకులు, చూపులు హావభావాలు మొదలైన వాటికి అక్షర రూపం ఇచ్చి వాటిని సాక్షాత్కరింప జేస్తాడు. రకరకాలైన చూపులను వర్ణించాడు అన్నమయ్య. వాటిలో రెండు మూడింటిని ఉదాహరణగా స్వీకరించబడుతాయి.

''సానబట్టకు చూపులు సాధించే నంటానాషె'' 89.
(31 - 349)

చూపులను సానపెట్టడమే కాదు వాలుక చూపులను పంచుతోంది.

''వాలుక చూపుల యూరపె వంచివంచి మాటడగా నారిసేసి
నే వేల నవ్వే వీడ'' 90.
(31 - 409)

**అలాగే**

''సోయగపు చూపు చూచి సుదతి నిన్ను జొక్కించె'' 91.
(31 - 424)

ఇంతేకాదు 'చల్లని నవ్వు' లను నవ్విస్తాడు మెల్లని మాటలాడిస్తాడు అన్నమయ్య.

''మెల్లని మాట లాడి యెలుత నిన్ను భ్రమించె
చల్లని నవ్వులు నవ్వి సాధించెను'' 92.

న వ్వులను సానపెట్టడం ఆయనకే సాధ్యమైంది.

---

89. పుట 234 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.
90. పుట 274 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.
91. పుట 284 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.
92. పుట 284 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

''నానబెట్టి కంతేసి నవ్వులు నా మోము చూచి'' 93.

(31 - 349)

అని అంటాడు  వారి పలుకులు తేనెలు కురుస్తుంటాయి.

1.''తేనె గారే పెదవుల తేటమాట లాడే నాపై'' 94.

(31 - 426)

2.''చిగురాకు మోవి మీద జెరియాడే మాటలు

మిగులా దేనెల కంటే మించు దీపులు

జగిమించెనే తోడ జేసేటి చెలములు

జిగురు గుజెల కంటె జిక్కించే బంధనము'' 95.

(24 - 80)

వీటితో పాటు ఒరగినిలు చోవడం,సరసాలాడటం, నిట్టూర్పులు విడవటం, చన్నుల నొత్తడం, కౌగిలించడం, సన్నలు వేయడం - అన్నమయ్య రచనలలో సర్వ సాధారణం.

''ఉన్నతి వెలిపై నొరగి నిలుచు తన ~~సమ్మపు నడిమికి~~

సన్నపు నడిమికి చాగుబగా'' 96.

12 - 107)

అలవేలుమంగ భర్త వద్ద ఊరకే నిలుచో లేదు.  'ఒరిగి' నిలుచుంది.

---

93. పుట 234 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1984.

94. పుట 285 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1984.

95. పుట 54 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

96. పుట 72 అనంతకృష్ణ శర్మ, రాళ్లపల్లి, 1956.

‘‘ చనుమొనలు చూపుచు సరసము లాడ గాను
సినుపు సిటూర్పులేల సించే వేడ ’’ 97.
{31 - 409}

వియోగంతో, సరసాలను తలచుకొని, సినుపు సిటూర్పులు సించుతోంది.

సంభోగంలో నున్నపుడు

‘‘ సోయగపు చూపు చూచిసుదతి సిన్ను జొక్కించె
ఆయాలు చన్నుల నొత్తి ఆస ేరే చెను
పాయపు మదము చిమ్మి భావమెల్ల గరగించె ’’ 98.
{31 - 424}

చన్నుల నొత్తడం, కౌగిలించడం వంటివే కాక మదము చిమ్మడం వంటి ప్రయోగాలు కూడ అద్భుతంగా చూపిస్తాడు అన్నమయ్య. సిగ్గులు పడటం నాయికానాయకుల కిద్దరికీ వేర్పులాడు అన్నమయ్య.

‘‘ తమకించి ఆపె సిన్ను దగిలి కౌగిలించఁగా
చెమట మేని తోడ సిగ్గులు వడేవు ’’ 99.
{31 - 350}

---

97. పుట 274 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

98. పుట 284 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

99. పుట 234 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

చేతులు చాచడం, సన్నలు చేయడం వంటి చేష్టలను కళ్ళకు కట్టినట్లు వర్ణించి చిత్రీకరణం చేస్తాడు అన్నమయ్య.

1. ''పువ్వులు ముడుచుకోంగా పొంచి చేయెల చా చేనే
నవ్వగా నేమిటికి సన్నలు సేసేనే'' [100]
(31 - 354)

2. ''ముసురి నవ్వుల తోడ ముంజేతి కంకణముతో
చిప్పిలనే యెదుటను సిగ్గువడని.'' [101]
(24 - 53)

ఇంచుమించు ప్రతి సంకీర్తన లోనూ హావభావాలను సంబంధించిన పదాలు మనకు కనబడతాయి. లీలను ఊహిస్తాడు. తన కన్నుల ఎదుట భౌతికంగా దానిని భావిస్తాడు. అందులో జరుగుతున్న లీలను అనుభవించి మాటలతో వర్ణిస్తాడు. కనుక ఇటువంటి చేష్టల కు సంబంధించిన మాటలు మనకు చాలా సాధారణంగా ఇంచుమించు ప్రతి సంకీర్తనలోనూ కనిపిస్తాయి.

అన్నమయ్య రచనలో కనిపించే పదచిత్రాలను గురించి రామసుబ్బశర్మ గారు ఇలా అంటారు.

---

100. పుట 237 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

101. పుట 36 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

> "తన ఎదుటనున్న వేంకటేశ్వర ప్రతిమయే సజీవ
> పురుషోత్తమ నాయకుడుగా చరించడంవల్ల, ఈయన
> రచనలో కొంత స్వాతంత్ర్య భావము, పెంకిదనము,
> దుందుడుకుదనము, సొల్లుంతగవు మాటలు ఎక్కువగా
> కనిపించుచున్నవి." [102]

అన్నమయ్య శృంగార వర్ణనలనుండి బహుశ ఏ ఒక్క అంశం తప్పించుకోలేదనే చెప్పవచ్చు. సున్నితత్వం, మొరటుతనం, విరహం, సంయోగం మాత్రమే కాక సంయోగానంతర స్థితులనుకూడ అన్నమయ్య వదల్లేదు. ప్రతి భావనవీ సంకీర్తనబద్ధం చేశాడు.

> "వేళలు గాచితి నీకు మేగించితి నిందాక
> మూలమైన దేవరకు మొక్కుకొంటిని
> యీలీల శ్రీ వేంకటేశ యిటునన్నుఁ గూడితివి
> చాలకి నమ్మిక్కే చేసుట్టుదువు గాక" [103]
> (14 - 17)

అంటూ చాలా సున్నితంగా శృంగార భావాలను చెప్పి ఏకాన్తా నాయిక వర్ణన

---

102. పుట - 6 (పీఠిక) రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1983.

103. పుట - 11 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1961.

చేశాడు అన్నమయ్య. నాయకుని రెచ్చగొట్టి సమరతుల కూడమనే నాయిక మాటలనూ వర్ణించాడు.

"బత్తైతే నేమిఁ గాదు పరు లిందరూ మెచ్చ
యెత్తై నీచేత సేయు యితవెరిఁగి
సత్తైన గొల్లెతలలో సాములు సేసిసేసి
కొత్తరతులు నేర్పితి గుట్టుగా నీవు"[104]

(31 - 225)

కొత్త రతులలో తేలే నాయికా నాయకులను ఇలా వర్ణిస్తాడు అన్నమయ్య.

"పరిమళము లందుతా పై దొడవే నీ నాపె
కరఁగి చెమటల గక్కున వాఁడు
యెరవుల యాతనికి యేమి విడెమిచ్చేవే
మరగించు కొంటేను మరి నీవే సతివి"[105]

(31 - 445)

సంయోగం పొందిన వారి సంతోషాలను చెబుతూ

---

104. పుట 151 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

105. పుట 298 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

''చేరి నీకు దమకము సిగ్గులు లోలోనణఁగి
కూరిమి నాపె నిన్నుఁ గూడఁగాను
యీరీతి శ్రీ వేంకటేశ ఇంపులాయ రతులెల్లా
గారవించి యాపె నిన్నుఁ గైకొనఁగాను'' 106

అంటాడు అన్నమయ్య. రతి భోగంలో తేలిన నాయికా నాయకుల స్థితిని కూడ అన్నమయ్య ఊహిస్తాడు. నాయికను వేళాకోళం పట్టిస్తున్న చెలులు ఇలా అంటున్నారు.

''ముద్దియ చెక్కుల కెలకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగు లివేవో వూహించరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపు జెమటల అందము గాదు గదా'' 107

(12 - 82)

ఆమె చెక్కులపై చమర్చిన ముత్యాలు ఆమెవో లేక వేంకటపతి వదనంపై వెలసిన సురతపు చెమటలా ఎవరి అందాలు ఎవరిపై వాలాయి.

---

106. పుట 192 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

107. పుట 55, అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956.

గొల్లవాడలలో కొల్లరతులు సలిపిన వేంకటపతి అలసిన రతి అందాలు పచ్చి సరసాల గాటులు కూడ అన్నమయ్య వర్ణించాడు.

"పచ్చడాన జవ్వాది పరిమళమేదదిరా
పచ్చిసేతలు చెక్కిళ్ళనే నేకేడవిరా
గచ్చుమోవి మీఁద నున్న కసిగాటు లేడవిరా
యిచ్చకుఁడ కనుకెంపు లేడవి గబిగెరా"[108]

(12 - 221)

రతిలో అలసిన వారికి అప్పుడే మేలుకొలుపులు తెలిపి విన్నపాలు తెలిపేవేళ కాలేదు అంటు సంయోగానంతర బడలికను వర్ణిస్తాడు అన్నమయ్య.

"తెల్లని కన్నుల నిద్ర దేరఁగాను
చిల్లర్లి గంధపు బేఁటు చిట్టఁగాను
వొల్లనె కొప్పున విరులొలుకఁగాను
పుల్లసాన నరవిర్లి వున్నాడు దేవుఁడూ"[109]

(15 - 93)

అరవిర్లైన దేవుడిని సొలసిన దేవిని పవళింపు నుండి కదలనీయడు అన్నమయ్య.

---

108. పుట 148 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి. 1956.

109. పుట 54 శ్రీనివాసాచార్యులు, ఎ.వి. 1961.

అంతటి సంయోగానందంలో ముంచిన దేవుడు విరహంలో ముంచితే ఆనాయిక పరిస్థితి ఏమిటి?

''సామాన్యమా వలపు సతులు బతులను భవన
లేమరినఁ బ్రాణంబులేరీతి నుండు'' [110]

(12 - 101)

ఆతడు ప్రాణవిభుడు అతనినెడబాసితే ప్రాణాలుంటాయా సతికి.

''ప్రాణవల్లభునిఁ బెడబాసి మరుబాణముల
ప్రాణబాధల నెసలుపడుటేఁటి వలపే
ప్రాణేశ్వరుఁడు నన్నుఁ బాయజూచిన యపుడు
ప్రాణంబు మేనిలోఁ బాయంగ వలదా'' [111]

(12 - 229)

తన బాధను చెలులకు చెబుతూంది నాయిక.

''చెలులాల కలికి తొయ్యలులాల వో
యేలజవ్వనముల మోహినులాల
చెలువంపు హరి దలచిన నాకు నే (?)
నులుకుఁ గన్నీరాపకుండలేనిఁకను'' [112]

(12 - 99)

---

110 పుట 67, అనంతకృష్ణశాస్త్రి, రాళ్ళపల్లి. 1956.

111 పుట 154 అనంతకృష్ణశాస్త్రి, రాళ్ళపల్లి. 1956.

112 పుట 67, అనంతకృష్ణశాస్త్రి, రాళ్ళపల్లి. 1956.

ఆమె కన్నెత్తి చూడలేని చెలులు శీతోపచారాలు చేస్తున్నారు.

''కాంతుని చూపుల చిక్కినంత వియోగాగ్నికిఁ దగ
శాంతికిఁ జెంగలువలు పైఁ జల్లిరి నెచ్చెలులు
కాంతుడు చూచిన తొల్లిటి కనుచూపులే బహుళమ్ములై
కాంత శరీరంబంతయుఁ గప్పిన తెఱఁగాయ''[113]

(12 - 144)

చెలులు కలువలను చల్లినారు. కాంతుడు చూచిన చూపులే కలువలై ఆమె శరీరానికి కప్పివుంచాయి. ఇక తరుణోపాయం కనిపించలేదు. అందుకే ఆతడి దగ్గరికి వెళ్ళారు

''తలపులో నేరూపు తలపోసి మదిరాక్షి
సొలసి మాఁటలాడి చొక్కుచునుండు
వలపు లూరకే చల్లు వాడికలు చేసుకొని
పులిపెచ్చు రతులలో నోలలాడును''[114]

(24 - 33)

ఆమె పడుతున్న వేదనను వివరించారు. అందుకే అన్నమయ్య సంకీర్తనలలో

---

113. పుట 96, అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956.

114. పుట 23, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.

విరహం ఉన్నా కలయిక వెంటనే ఉంటుంది. దీనిని వివరిస్తూ, రామసుబ్బశర్మ గారు ఇలా అంటారు.

> ''అన్నమయ్య నాయికగా శ్రీ వేంకటేశ్వరుఁడు
> నాయకుడుగా సాగిన విరహ వర్ణనమంతా మూడవ
> చరణము వరకే, మూడవచరణములో ఏదో ఒక
> విధముగ సంయోగముతో ముగియవలసినదే.
> రెండు చరణములవరకు సాగిన వియోగమే అన్నమయ్యకు
> భరింపరానిది'' 115

ఈ విషయాన్ని స్పష్టీకరిస్తూ, వారు అన్నమయ్య ఒక సంకీర్తనలో తెలిపిన భావాన్ని ఉదహరించారు.

> ''ముద్దుల నీమోము చూచి మొక్కకుండలేను నీతో
> గద్దించి నేనలుగగలనా
> హద్దుహద్దు నే దలచి పులకించకుండలేను
> వద్దని నీగుణములు వారించగలనా'' 116
>
> (30 - 75)

---

115. పుట 13, పీఠిక : రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1983.

116. పుట 51, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1983.

## ౩. లీల : ద్రష్టత్వం - మాధుర్యం

లీలా మాధుర్యాన్ని సూక్ష్మంగా పరిశీలించి, భక్తునిపరంగా అనుశీలించి చూస్తే, లీల మాధుర్యం రెండు విధాలు ఉంటుంది.

1. లీల జరుగుతోంది అన్న స్పృహతో దానిని వర్ణించడం
2. లీలలో భాగంగా మారి కీర్తించటం.

దీనిని విశ్లేషించడానికి ఆసందర్భాన్ని సంకీర్తన పరంగా చూసి తిరిగి నిర్ణయించాల్సి ఉంటుంది.

భక్తుని ఎదురుగా కొన్ని సన్నివేశాలు కదలాడుతున్నాయి. వాటిని వర్ణిస్తున్నాడు. లీల అన్నది నాటక లక్షణాలను కలిగి ఉంటుందని రాజ్‌మల్ బోరా గారు పేర్కొన్నారు. అలాగే లీల క్రీడవంటిది ఆడే వానికీ అది చూసేవారికి కూడ ఆనందాన్ని కలిగిస్తుంది. ఒక లీలను చూస్తున్న వానిగా అన్నమయ్య కొన్ని సన్నివేశాలను వర్ణించారు.

''ఎట్లు ధరింపనగు భువినిట్టి వియోగావస్థల

నట్లను నిట్లను విధి దమ్ము నారడిఁ బెట్టగను

రమణుని మాటలఁ దగిలిన రమణికి నంగజతాపం

బమరగ మకరందమున్ సరికిరి నెచ్చెలులు

రమణుని తియ్యని మాటల రచనలె కడునగ్గలమై

కమల దళాక్షికి చెప్పెగ దీన తెలగాయ'' [117]

(12 - 144)

లీల లోని సన్నివేశంలో విరహంతో ఉన్న నాయిక ఉంది. శీతోపచారాలు చేస్తున్న చెలులున్నారు. దీనినంతా చూస్తున్న అన్నమయ్య ఆ సన్నివేశాన్ని వర్ణిస్తున్నాడు.

''పోడిగా నేఁడతనికి పొలఁతి మానము గావ

నేడ దేరఁజెమటలు చికిలించెఁ జూడరే

కుంతలపు నెరుల చిక్కుల చీఁకటులఁ జిక్కి

యింతలోనే ముఖచంద్రుఁడింతికి నేడు

చెంతవాయుఁ బతి నవ్వు చిగిచన్నుఁ గొండలనే

వింతచందురుల దండు విడియించెఁ జూడరే'' [118]

(12 - 108)

---

117 పుట 96, అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి, 1956.

118. పుట 72, అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి 1956.

వేంకటపతి, అలమేలుమంగల శృంగారలీలను భక్తుడయిన అన్నమయ్య చూస్తున్నాడు. సన్నివేశంలో ఉన్నది నాయిక, నాయకులిద్దరే. వారి లీల అన్నమయ్య వర్ణిస్తున్నాడు. కాని సంకీర్తనలలో నాయికా నాయకులిద్దరూ ఉన్నా ఒక్కరినే ప్రధానంగా వర్ణించడం కూడ ఉంది.

''చక్కని తల్లికి చాఁగుబళా తన
చక్కెర మోవికి చాఁగుబళా
కలికితనముల విభుని గెలిచెనని
పలుకుల సొలపుల పతితోఁ గసరెడి
చలముల యలుకకు చాఁగుబళా''[119]

(12 - 107)

పతిని కూడిన అలమేలుమంగ సన్నివేశంలో ఉన్నారు. వారి శృంగార లీలను వర్ణించడమే ప్రధానం. అయితే దానిలో అలమేలుమంగ చేష్ట అన్నమయ్యను ఎక్కువ ఆకర్షించింది. ఆమె అలుకను వర్ణిస్తున్నాడు. ఇక్కడ చెలులు లేరు. వర్ణిస్తున్నది కూడ ఎవరు అన్న దానికి అన్నమయ్య అనిమాత్రమె సమాధానం చెప్పగలం. వేంకటేశ్వరునితో ప్రత్యక్షంగా మాటాడే అన్నమయ్య అంతకు మునుపు జరిగిన శృంగారలీలను స్మరణకు తెచ్చుకొని వేంకటపతికి బుద్ధిమాటలు

---

119. పుట 72, అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి, 1956.

చెబుతున్నాడు.

''కొలువు సేయుంచుకొనే గోవిందరాజా
అలరి పోరుచుకొంటే నందమయ్యా
చిగురు మోవులవారు చేరి నీతో మాటాడితే
వాగరు వేయకుండును వాక కొంతైనా
వెగటున విని నీవు వెంగెములు సేసుకొనేవు
నగవు సేసుకొనేదే న్యాయమయ్యా'' [120]

(29 - 132)

ఈ సంకీర్తనలో మనకు కనపడేది వేంకటేశ్వరుడు - పక్కనున్న అన్నమయ్య. అన్నమయ్య భక్తుని గొంతుకగానే ఈ పాట వినిపిస్తుంది. ఆ లీలను కనుగొనడం వలన తనకు కలుగుతున్న భాగ్యం ఇలా చెబుతాడు.

''వాకిలిలో మోపితేనె లోకరాక రిమ్మకోగా
మీవద్దనే కూచుండి మెచ్చునా నేను'' [121]
(31 - 26)

---

120. పుట 89, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980

121. పుట 18 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

మోపి తేనెలు పంచుకుంటే ఆ లీలను చూచి ఆనందిస్తాడు భక్తుడు. దానినే వాచ్యం చేశాడు అన్నమయ్య. తానేకాదు ఆ లీల అందరికీ ఆనందదాయకమైనదే అంటాడు.

''వింటిమే మీ కతలెల్లా, వీనుల పండుగగాను
ఇంటింటా మీ గుణాలెన్ను కొనేరందరూ
మనసు గరగంగ నేతో మాటలాడ నేర్చునావె
నను సు సేసుక మరికమ్మ నోపును
పనిమాలిన పనికి భ్రమతువు నీవును
అనిశము మీ సుద్దులే ఆడుకొనేరిందరు'[122]
(31-79)

అంటూ వారి లీలా మాధుర్యాన్ని అందరూ పంచుకుంటారని చెప్పాడు అన్నమయ్య. లీలామాధుర్యాన్ని చూసి, చాటి ఆనందించిన భక్తుడు దానిలో లీనం కాకుండా ఉండలేడు. కనుకనే ఆ లీలలో భాగంగా మారిన అన్నమయ్య అనేక సంకీర్తనలను వ్రాశాడు. ఇవే వీరి రచనలలో ఎక్కువ శాతాన్ని ఆక్రమించాయి.

---

122. పుట 53, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1984.

## 9. లీల : అనుభావనామాధుర్యం

లీలలో భాగమైన అన్నమయ్య రెండు రకాల పాత్రలను పోషించాడు. నాయకుడు వేంకటేశ్వరుడు. నాయిక అలమేలుమంగ; చెంచెతలేక గొల్లెత. నాయికగా ఉన్న వారికి చెలికత్తెగానో, దూతిగానో ఉండి వారికి కావలసిన రకరకాల సేవలను చేస్తూ ఉండటం. రెండవది తానే నాయికగా మారడం. దీనిని రూపగోస్వామి 'భక్తిరసామృత సింధు'లో ఇలా వివరించారు.

> ''అది (కామానుగా భక్తి) సంభోగేచ్ఛామయము, తత్తద్భావేచ్ఛాత్మకము అని రెండు విధముల ఉంటుంది''[123]

కామానుగా భక్తిలోని ఈ రెంటిని తిరిగి నిర్వచించాడు.

> ''సంభోగేచ్ఛామయి తాత్పర్యము ముఖ్యముగ
> కేళీక్రీడయందే ఉండును, తద్భావేచ్ఛాత్మిక
> ము ఆవ్రజ గోపికల ప్రేమమాధుర్యమును
> పొందగోరునది యగును''[124]

---

123 ''సంభోగేచ్ఛామయీ, తత్తద్భావేచ్ఛాత్మేతి సా ద్విధా (1 - 2 - 298)
పుట 110, వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

124. ''కేళితాత్పర్యవత్యేవ సంభోగేచ్ఛామయీ భవేత్
తద్భావేచ్ఛాత్మికా తాసాం భావమాధుర్యకామితా (1 - 2 : 299)
పుట 111 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

నాయికాభావాన్ని పొంది సంభోగేచ్ఛను కలిగి ఉండటం. వ్రజగోపికలు పొందిన మాధుర్యాన్ని తలచుకొని వారికి సహాయము చేయుచు వానియందే అభిలాషను కలిగి ఉండుట తత్తద్భావేచ్ఛాత్మ.

కామానుగా భక్తిలోని సంభోగేచ్ఛామయము, తత్తద్భావేచ్ఛాత్మికము అను రెండు ఛాయలతోనూ అన్నమయ్య మధురభక్తిలీలను గ్రోలాడు.

చెలిగా మారిన అన్నమయ్య నాయిక లాలిత్యాన్ని పొగుడుతూ హెచ్చరిస్తున్నాడు -

“కులుకక నడవరో కొమ్మలాలా
జల జల రాలీని జాజులు మాయమ్మకు”[125]
(12 - 73)

సౌకుమార్యానికి నెలవైన అమ్మవారు పల్లకిలో ఉంది చెలులు బోయలైనారు. అయినా ఇంకా జాగ్రత్తలు చెబుతున్నాడు వారిలో ఒకడైన అన్నమయ్య వారి నుద్దేశించి, అమ్మవారు మౌనంగానో మందస్మితంతోనూ వింటూ ఉండాలి.

సముఖంలోనే ఉన్న నాయికా నాయకులు పెడమరలి ఉన్నారు. వారికి సయోధ్యకు దర్పాటైన బాధ్యత తనపైనే ఉంది అంటాడు చెలియైన అన్నమయ్య. ఒక్కసారి ఆ భావచిత్రాన్ని కళ్ళకు కడతాడు.

---

125. పుట 48, అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి 1956.

"చెలికత్తె గనక నే జెప్పకపోదు
కలవంటిది వలపు కడమలు సేతురా"[126]
(31 - 81)

అంటూ ఒక్కసారిగా ఆ సన్నివేశంలో దూరిపోతాడు. నాయికా నాయకులిద్దరూ ఉన్నారు. మొదటి పల్లవి ఒక 'వ్యాఖ్య'లా ఉన్నా తరువాత చరణంలో వేంకటపతినే ఉద్దేశించి పలుకుతూ వారిని కలపాలని చూస్తారు అన్నమయ్య.

"అంగవించి నీతో మాటలాడక యిట్టివున్నది
అంగన చిత్తము దెలియఁగఁ గలదు
యెంగిలి మోవితోడ నేమి మాటలాడినాను
పంగించె యెంత్నైనా నంటు పాయదంటాఁ జుమ్మీ[127]
(14 - 249)

నాయికకు చెలిగామారాడు. తరుణి మాటాడకుండా ఉండడానికి కారణం తెలుసుకో అంటూ 'ఎంగిలిమోవి తోడ మాటాడడం అంటు కాదా' అని ఆమె భావిస్తోంది అని అద్భుతంగా వారి మౌన కేళిని భావిస్తాడు అన్నమయ్య.

---

126. పుట 55 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

127. పుట 145 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1961.

నాయికా నాయకుల కలయికలోనే కాదు ఏకాంతములలో కూడా వారిని కలుస్తాడు చెలియైన అన్నమయ్య. ప్రణయ కోపంతో ఉన్న నాయికను బుజ్జగించి సంధి కుదురుస్తున్నాడు. సన్నివేశంలో అలమేలుమంగ అన్నమయ్య మాత్రమే ఉన్నారు. ఆమెనుద్దేశించి పాడుతున్నాడు.

''అలిగిన విభుఁడు నిన్ను బ్రో వేడుకొనవచ్చె
చలమో ఫలమో సతినీకు
వెలలేని కోపములు వేగినంతా జేసినాను
కలయక మానేరు కాకలెల్ల దీరను''[128]

(14 - 1)

ఇక ఇద్దరినీ ఉద్దేశించి తాను పెద్దరికం వహించి బుద్ధిమాటలు చెప్పి ప్రణయ కలహాలు తీరుస్తున్నాడు చెలియైన అన్నమయ్య.

'' కొంగువట్టి తీసితేను కోపగింతురాయెమి
అంగవించి అందుకు లోనౌదురుగాక
అంగనల చేతలకు అంగీకరించవలదు
సంగతితో నీరాజనము చూపవలెనా''[129]

(14 - 98)

---

128. పుట 1 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1961.

129. పుట 59 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1961.

వారి శృంగార లీలను చూసి వారిని మేళమాడుతూ ఆనందిస్తున్నాడు.

''మెలచిన దిగదవే మోవినే చిరునగవు
తలచిన పని యేదో తరుణి నీవు
చెలువు దంతటిలోనె సిగ్గుపడే నీయెదుట
యేలమి దెలియవు ముకిదమీది పనులు''[130]

అన్నమయ్య వేంకటేశ్వరునితో కూడిన అలమేలుమంగ చెంచెత, గొల్లెతలనే కాక వారి మధ్య బావమరదలు సల్లాపాలను కూడ ఊహించి కీర్తించాడు.

''దేవుడవు నీవు దేవుల నేను
వావులు గూడ గాను వడినేసవెట్టితి''[131]

(29 - 129)

అలమేలుమంగ తనపతితో పాడుతును సన్నివేశాన్ని ఊహించి ప్రత్యక్షరీకరించి తత్ సంయోగ మాధుర్యాన్ని పొందుతున్నాడు అన్నమయ్య.

వేంకటేశ్వరుడు గొల్లెతతో కూడుతున్నాడు. అప్పుడు గొల్లెతో పొందిన మాధుర్యంతో సహా అనుభూతిని పొందుతున్నాడు అన్నమయ్య. నాయకుని ఆట పట్టిస్తున్నాడు.

---

130 పుట 15 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1961.

131 పుట 87 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980.

''గొల్ల చల్లంటూనే యెక్కువ బోయుమనేవు
చెల్లఁబో గొల్లమరింత చెడఁబోయురా
గొల్ల వేసి యాలకల కొప్పున నేముడిచిన
మల్లెపూవు లేల నీకు మనసాయనిపుడు''[132]

వేంకటేశ్వరుని గొల్లెతల సంవాదాన్ని కూడ హృద్యంగా వర్ణిస్తాడు అన్నమయ్య.

''యేఁలే యేఁలే యేలే గొల్లెత
నాలాగె ఆగను నన్ను నేఁచేవు
చాలుఁ జాలు నీకేఁజాలు నేరచనలు
పోలవు బొంకులు పోవయ్యా''[133]

(12 - 61)

వాయెక్కిన చెంచెత తమవద్దకు వేంకటేశ్వరు రావద్దని వారిస్తోంది.

''చెంపల యేరుముండ్ల చెంచువారము నీకు
సొంపు గాని మా పొందులేలయ్యా''[134]

(12 - 121)

---

132. పుట 100 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956.

133. పుట 41 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956.

134 పుట 81 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956.

"మా పొందు నీకేమి యింపులు" అని తన మనసులోని ఇష్టాన్ని పక్కకు పెట్టి వారిస్తోంది. తెలుగు దేశంలో బావామరదలు సరసాలు వాసికెక్కినవి. నాయికా నాయకులకు ఆ వరసలు అంటగట్టి పాటలు పాడిస్తున్నాడు అన్నమయ్య.

''గాఁటపు గుబ్బలు గదలఁగఁగులికేవు
మాటలఁ దేటల మరదలా
చేటికి మాటికిఁ జెనకేవే వట్టి
బూటకాలు మాని పోవే బావ''[135]

(12 - 162)

లీలను భావిస్తూ భాగమైన అన్నమయ్య చెలికత్తెగానో లేక నాయికయైన అలమేలు మంగ, చెంచెత గొల్లెతల సంభోగానందాన్ని వర్ణించి తత్ మాధుర్యాన్ని పొందాడు.

మధురభక్తిలో మరింత ముందుకు సాగిన అన్నమయ్య తనకుకూడా ఆ సంభోగం మాధుర్యాన్ని కోరుకున్నాడు.

''నా దిక్కు చూచి నాపై నమ్మి తలవంచేవు
యీడెగు నీ జాణతన మేఁటిదయ్యా
అదిగో నాపై దూఁటిక న్నైవచ్చితి నీ వద్దకి
పాదుగా నన్నింత సేసి పరికెక్కితివేమయ్యా''[136]

(14 - 232)

---

135. పుట 107 అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి, 1956.

136. పుట 135 అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి, 1961.

అన్నమయ్య నిజానికి దూతికగా వచ్చాడు. కాని స్వామి సౌందర్యానికి దాసుడైనాడు. చనవు చేశాడు నాయకుడు. మధురభక్తి రసానికి ఆలంబనగా మారిపోయాడు అన్నమయ్య.

''పలుమారు నీతో నవ్వి పరికెక్కి వుండిన నీతో
పలుకగ సిగ్గుపడి భావింపుచు నున్న దాన
కలగన్నట్లు వచ్చి కందువలంటే నన్ను
బలిమి యేమున్నది నా బతుకు నీ చేతిది''[137]

(14 - 35)

నాయికగా మారినా అన్నమయ్యలో ఇంకా కొంత ఉన్న బెరుకులను ఈ సంకీర్తనలో గుర్తించవచ్చు. వేడుకోలు కనిపిస్తుంది. కారణం కూడ చూపుతున్నాడు.

'' వాలసితే నాకతెను వురమెక్కించుకొందువు
పిలిచి నాకతె నెత్తిఁ బెట్టుకొందువు
తలపుఁ దెరచి తౌను దండ నెల్ల గొల్చితలే
యిల నిన్ను గెలువలే మేమునేము నిన్నును''[138]

(29 - 332)

---

137. పుట 22 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1961.

138. పుట 222 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980.

నాయికలనేకమంది ఉన్నారు. అతని కొరకు వేచి వేచి. కానీ తనను కూడిన ఆ భాగ్యమిచ్చినందుకు ఆనందపడుతున్నది అన్నమయ్య నాయిక మనసు. సంభోగేచ్ఛామయుమైన మధురభక్తుడు నాయికగా మారాడు. తాను పొందిన ఆనందాన్ని తనకు భగవంతునివల్ల వచ్చిన అధికారాన్ని చెలులకు వర్ణిస్తోంది ఆ నాయిక.

"కంటి లేవే యిద్దీ తన్ను కాఁగిలించి కూడితేను
జంటతో తనపాలికి జాణన్నైతిని
యింటిలో శ్రీ వేంకటేశ్వుఁడితనినే నోడించి
దంట తనపు సేతల తరుణి నేను"[139]

(29 - 175)

సాన్నిహిత్యాన్ని, చనువును సాధించిన మధురభక్త నాయిక భగవంతునితో పోట్లాడుతుంది. అలుగుకుంది చివరకు తన పంతాలను పక్కకు పెట్టి అతని ఆదరణను గుర్తిస్తుంది.

"ఆదరించి కూడితివి అన్నటా శ్రీ వేంకటేశ
ఆడిగాని పంతాలు నేనాడితిఁగాని
నేరయిల్లా పించితివి నిండానాస్పైనిట్టి
సాదించి వేడుక నిన్ను జట్టి గొంటిగాని"[140]

(31 - 322)

---

139. పుట 118 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980

140. పుట 26 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984

నాయికగా మారిన అన్నమయ్యకు అలమేలుమంగకు వావివరసలు కుదిరాయి

''అక్కచెల్లెండ్ల మిద్దరమైతే నైతిమి గాక
చక్కగా జాణతనాలు సరి దూఁచ వచ్చునా''

-----

అద్దుక శ్రీ వేంకటేశుఁడలమె నిన్నును నన్ను
గద్దించి నేరుపు లెల్లా గాదెఁ బోయ వచ్చునా''[141]

(31 - 138)

శ్రీ వేంకటేశ్వరుడు నిన్ను నన్ను ఇద్దరినీ అలమినాడు. కనుక అలమేలు మంగతో సామ్యాన్ని సూచిస్తుంది ఈ నాయిక. దీని వెనుకనున్న భావాన్ని శ్రీ రామసుబ్బశర్మగారు వివరిస్తూ ఇలా అంటారు.

''అలమేలుమంగ వలెనటు శ్రీ వేంకటేశ్వరు
గలయఁగ వలె గాక కామినికిని'' (30 - 447)
అని చెప్పడముతో అలమేలు మంగ
సారూప్యమును తాను కోరుకున్నట్లు
వ్యక్తమగుచున్నది. ఆయన జీవితములో
సగభాగమునకు పైగా శృంగార సంకీర్తనలే రచించి,
అందులో నాయికగా, ప్రతినాయికగా, దూతిగా, చెలికత్తెగా

---

141. పుట 93 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

తానే బహురూపములు ధరించి, వేంకటేశ్వరుని శృంగార సరసముగా తానే నిలిచిన అన్నమయ్య, తన శృంగారారాధనకు ప్రతిఫలముగా అలమేల్మంగా సారూప్యమును కోరుకొనుట అసంభావ్యమేమీ కాదు. అందువల్లనే ప్రతి సంపుటము నందును అలమేలు మంగకు సంబంధించిన పాటలు కనీసము ఇరువదియైన యుండుట కనుడుచున్నది. ఇట్లు అన్నమయ్య కోరుకొనుట అలమేల్మంగను తోసి తనచట నిలువవలెనను భావము కాదు. ఆమెకు వలె తనకు కూడ శ్రీ వేంకటేశ్వర మనోహరాంగ సంబంధము శాశ్వతముగ ఉండకోరుట మాత్రమే అని దీని పరమార్థముగ మనమూహింప వచ్చును [142]

మధురభక్తిలోని నాయిక యొక్క సంభోగేచ్ఛలోని తత్త్వాన్ని నాయికతో సారూప్యాన్ని పొందడంలోని లీలాతత్త్వాన్ని సులభమైన మాటలలో తెలిపారు రామసుబ్బశర్మగారు.

మధురభక్తితో లీలమాధుర్యాన్ని పూర్తిగా అర్థంచేసుకున్న భక్తుడు మాత్రమే చేరుకోగల స్థితిని అన్నమయ్య చేరుకున్నాడు. కనకనే తాను అలమేలుమంగను అంటాడు.

---

142. పుట : పీఠిక 21 - 22 : రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1983.

1. ''నన్నుపైన నీవలపు నాకు నాకే యెఱిఁగితి
యెనసి తలపించఁగ లా నీకు
అనుగు శ్రీ వేంకటేశ అలమేల్మంగను నేను
ఘనత నన్నేలితివి కల్లలాడేను''[143]

{24 - 515}

2. ''పెనఁగితే సంతలోనే బెరసిన వాఁడాయె
గనముగా మొక్కితేను కాఁగిలించేని
మనసిచ్చి యలమేలుమంగను నేనే కనక
యెనసె శ్రీ వేంకటేశు డన్నుఁడు నేరిచెనే'[144]

{31 - 273}

అంటూ అలమేలుమంగగా మారిపోయాడు అన్నమయ్య. మధురభక్తికి పరాకాష్ఠ వ్రజసీమలోని లీలామాధుర్యం. దానినే పొందాలి. అసలు ఆ కామినులకు కాని శ్రీకృష్ణుడు లేక వేంకటేశ్వరుడు లొంగడు. అందుకే తాను కూడా అలాగే మారతానంటుంది ఈ నాయిక.

-----------------------------------------------

143. పుట 345 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977.
144. పుట 183 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1984.

''యే పొద్దున నీరూపె యెఁగదిగ జూడగాను
నా పొంత నేవుండి నీకు నగవు రాదా
చేపట్టి మానాలు చూడ చెట్టెక్కించి
కాపించే గొల్లెతలకు గాని నేవు లోగవు''[145]

(14 - 209)

తాను ఎదురుచూస్తూ, ముంగిగా ఉండటం అతనికి నచ్చదనే రాసక్రీడలు, పచ్చిదనాలు అతనికి దగ్గరవడానికి మార్గాలని తెలుసుకున్నానంటూంది అన్నమయ్య లోని నాయిక. శ్రీకృష్ణుని రాసక్రీడే మాధుర్యానికి, మధురభక్తికి భూమికైనది. దానిని తలచుకుంటూనే ఆనందాన్ని పొందుదామని అన్నమయ్య చెబుతాడు.

''వెన్నలారగించే నాటి వేడి వేడి పొందులూ
చన్నుల కొనల నొత్తే చద్ది పొందులూ
అన్నిటా రాసక్రీడ యమునలో పొందులూ
మున్నిటివి దలచుకో ముచ్చటల పొందులూ

---

145. పుట 122 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి. 1961.

చల్లలమ్మే చోట్ల సరసపు పొందులూ
పిల్లఁగోవిరాగాల వెను పొందులు
తొట్లినేవు గాచుకున్న దొడ్డి పొంతపొందులూ
వెల్లవిరి దలచుకో వేడుక నీ పొందులు

ఆవు లఁటికికే చోటి ఆనవాల పొందులూ
కావరపు మందల పొంగటి పొందులూ
యీ వేళ శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడితివి
గోవాళుడ తలచుకో గొల్లవారి పొందులూ ॥[146]

[29 - 114]

---

146. పుట 77 రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది, 1980.

## 10. మధురభక్తి - క్షేత్రప్రాధాన్యత : మాధుర్య భావనం

''స్మితాఢ్యే సౌరభే వంశ శృంగ నూపుర కంబవః ।
పదాంక : క్షేత్ర తులసీ భక్తతన్యా సరుదయః ॥ ''[147]

శ్రీకృష్ణ విషయక భక్తిని ఉద్దీపించే వాటిలో క్షేత్రం ఒకటి. రూపగోస్వామి తన భక్తిరసామృత సింధు' లో శ్రీకృష్ణుడు పారాడిన మధురక్షేత్రం గురించి ఇలా చెబుతాడు.

''ఆహా ! సుదుర్లభమగు శోభతో గూడిన
హరి యొక్క క్రీడాస్థానములను చూచుట
అట్లుండనీయుము. 'మధుర' యను
శబ్దము చెవిన పడినంతనే నామనస్సు
చంచలమగు చున్నది'' [148]

(2 - 2 - 380)

సగుణోపాసనకు సాకారాన్ని కల్పించిన మధురభక్తి, వాగ్గేయకారులు క్షేత్రానికి కూడ ప్రాధాన్యతనిచ్చారు. క్షేత్రాన్ని అందులో విగ్రహరూపంలో ఉండే

147. పుట 234 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985.

148. పుట 256 వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985
హరికేళి ధురాం విలోకనం
బతదూరేఽస్తు సుదుర్లభశ్రియామ్ ।
మధురేత్యపి కర్ణపద్ధతిం
ప్రవిశన్నామ మనోధినోతి నః ॥

భగవంతుని, స్థలమాహాత్మ్యాన్ని, ఉత్సవ విశేషాలను కీర్తించారు. పరతత్త్వాన్ని మూర్తిలో దర్శించారు. అన్నమయ్య తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వంగా, అమూర్తిలో అనుసంధానించుకుని, వేంకటేశ్వరుని ఆస్థాన కవిగా మారాడు. ఆ దివ్య విగ్రహాన్ని స్తుతించాడు.

''మొక్కు మొక్కు వాఁడె వాఁడె ముందరనే వున్నాడు
చెక్కులవే నగవుతోఁ జిగిమోమదే
పుక్కిట లోకములవె భుజకీర్తులునవె
చక్కనమ్మ అలమేలు జవరాలదె'' [149]

(1 - 133)

ఆ దివ్యమంగళ రూపాన్ని సాక్షాత్కరించుకొని, ఎదురుగానున్న వేంకటేశ్వర ప్రతిమతో సమన్వయించుకున్నాడు అన్నమయ్య. షోడశోపచారాలు చేసినా అతడి అంతర్యామి తత్త్వాన్ని సూచిస్తూనే ఉన్నాడు.

''అంతర్యామి వైన మీకు నా వాహనమేదివో
అంతటా విష్ణుడ మీకు నాసనము వేసినది
పంతపు కోనేరే మీకు బలు మారునర్ఘ్యము
వెంతనే గంగాజలము చల్లేమీకుఁ బాద్యము'' [150]

(2 - 272)

---

149. పుట 91 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980

150. పుట 182 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.

అంటూ షోడశోపచారాలు సమర్పయామి అంటాడు అన్నమయ్య. అతడు చేసే నిత్య పూజలూ అటువంటివే.

''పలుకే మంత్రమట పాడైన నాలికే
కలకలము సు పిడిఘంటయట
నలువైన రుచులే నైవేద్యములట
తలంపు లోపల నున్న దైవమునకు''[151]

పరమాత్మునికి మేలుకొలుపులు పాడాడు అన్నమయ్య.

''ఎందాక నిద్రవేకిదె తెల్లవారెఁగదె
యిందిరారమణ నీవిటు మేలుకొనవే''
కమలనాభుఁడ నీకు గంగాదినదులెల్ల
నమర మొకమజ్జనం బాయితము సేసె
తమి తోడ గనకపీఠి తానే సింహాసనము
విమలమై యిమై నదే విచ్చేయదే''[152]

(2 - 436)

---

151. పుట 56, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.
152. పుట 294, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981.

అని సమస్త నదులను తీసుకొని వస్తూనే కనకాద్రి అంటూ తిరుమల కొండష్కెకి ఎక్కించాడు అన్నమయ్య. అతడికి చేసే ఆరగింపు సేవ చిత్రమైనది.

''అతి బ్రహ్మాండాలు కుక్షినటు ధరించినయట్టి
ఆతనికిఁ జేయరో ఆరగింపులు
ప్రతిలేని క్షీరాబ్ధి బవళించి లేచినట్టి
చతురునికిఁ జేయరో చవినారగింపులు''[153]

(3 - 298)

భగవంతుని మాధుర్య రూపాన్ని కొలిచే అన్నమయ్యలో ఆరూపానికి ప్రత్యేకంగా ఆరగింపులు పెడుతున్నాడు.

''యేడు దినముల దాకా నెత్తెను గోవర్ధనము
ఆడివచ్చే బాలునికి నారగింపులు
మేడపు గోపికలతో మిక్కిలి బెనగినట్టి
వేడుక కానికిఁదేరో విందులారగింపులు''[154]

(3 - 298)

---

153. పుట 201, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

154. పుట 202, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

పవళింపు సేవలు చేశాడు. దోమతెర కట్టాడు. ఊయలలో ఊపుతున్నాడు.

''సరగున యోగనిద్ర చాలించి లోకమెల్ల
కరుణించ దలచి వేంకట గిరీశు
అరుదుగ సకల లోకారాధ్యుడాయె మించా
విరివి నాలవట్టాలు విసరరే సతులు'' [155]

((11 - 39)

తిరుపతిలో జరిగే బ్రహ్మోత్సవాలలోని గరుడవాహనం, శేషవాహనం, రథము మొదలైనవాహనాలన్నింటిని అద్భుతంగా వర్ణిస్తాడు అన్నమయ్య.

''గరుడుని మీద నెక్కి గమనించితివి నాడు
అరుదైన పారిజాత హరణానకు
గరిమతో రథమెక్కి కదలితివల్లనాడు
సొరిది బ్రాహ్మణ పడుచులను ధరించను''[156]

(26 - 105)

అంటూ వాహనవేడుకలో కూడ లీలలను వర్ణించాడు అన్నమయ్య.

---

155. పుట 188 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956.

156. పుట 71 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1979.

తిరుపతి ఉత్సవాలలో ప్రధానమైనది రథోత్సవం. దీనిని అన్నమయ్య ఎంతో మధురభావనతో వర్ణిస్తాడు. నాయిక తనువే రథమైంది.

''తరుణి దేహమే నీకు తగుదివ్య రథము
గరుడధ్వజంబా పె కప్పు పయ్యెద
తురగములు రతులు తోలెడు కోరికలు
సరినెక్కి వలపులు జయించవయ్యా'' [157]

(14 - 90)

అంటూ నాయికా పరంగా ఉత్సవవైభవాన్ని వర్ణిస్తాడు మధురభక్తుడైన అన్నమయ్య. పురాణాలలోని కథలను కూడ తనకనువుగా మలచుకున్నాడు. కాంతునితో ప్రణయంలో పెట్టే అలుకకూడ చిత్రమైనవి.

''సుతుని నరకుని జంపజూచినాడవు సుమ్మీ
మతి నన్ను దలంచక మాసిన నీకున
సిరులమేనమరంది శిశుపాలు నేవిట్టి
హరిగొంటివి సుమ్మీ పోయితే నీవు
తిరువేంకటేశ నన్ను దివిరి కూడితివి
కరుణ బెట్టితి నీకు గపటాన నాన''[158]

---

157. పుట 54 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి. 1961.

158. పుట 44 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి. 1956.

అంటూ కంసుని హిరణ్యకశపులతో ఉన్న సంబంధం, విధించిన శిక్ష రెండూ పేర్కొన్నాడు. దశావతార వర్ణనలో కూడ ఈ మాధుర్య భావన కనిపిస్తుంది.

''భ్రమయించే విష్ణు పదిమారులు
నిమిష మేడాయె నే చేతనాకు
...
అలవిగాని మోహపుటాస కాఁడన్
వలుగకురా వెలుయ్యాని
అలరి నేటఁ గొండల్నైన దేలించేవు
లలనమైన నేలావింత వలెనా'' 159

(4 - 103)

ఇక్కడ వామన, పరశురామ, రామ, కృష్ణ అవతారాలను వర్ణన - శృంగార వర్ణనగా కూడ భావించవచ్చు. శ్రీ వేంకటేశ్వరుడు వెలసిన కొండను సగుణ నిర్గుణ బ్రహ్మల, జీవుల పరంగా వర్ణిస్తాడు.

''విశ్వరూప మిదివో విష్ణురూప మిదివో
శాశ్వతులమ్మైతిమింక జయము మా జన్మము.

---

159. పుట 72 ప్రభాకరశాస్త్రి, వేటూరి, 1947.

కొండవంటి హరి రూపము గురుతైన తిరుమల
పండిన వృక్షములే కల్పతరువులు
నిండిన మృగాదులెల్ల నిత్యముక్త జనములు
మెండుగ బ్రత్యక్షమాయ మేలువో నాజన్మము.

మేడవంటి హరిరూపు మించైన పైడి గోపుర
మాడనే వాలిన పక్షులమరులు
వాడలఁ గోనేటి చుట్ల వైకుంఠనగరము
యీడ మాకు బొడచూపె ఇహమే పో పరము
కోటిమదనులవంటి గుడిలో చక్కని మూర్తి
యీటులేని శ్రీ వేంకటేశుడితఁడు
వాటపు సొమ్ములు ముద్రవక్షపుటలమేల్మంగ
కూటువైనసేలీతి యెక్కువవో నాతపము ॥ [160]

(3 - 409)

ఈ సంకీర్తనలో అన్నమయ్య క్షేత్రాన్ని దాని ప్రాశస్త్యాన్ని, తత్మూర్తిని వాటి వెనుకనున్న దార్శనిక సిద్ధాంతాన్ని అంతా వ్యక్తీకరించాడు. ఆ తిరుమల కనిపిస్తున్న పరము. ఇహమైన పరము. పశుపక్ష్యాదులు ముక్తి పొందిన జీవులు. గుడియే కోటిమదనులరూపు కలది. అందులో

---

160. పుట 275 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1986.

చక్కని మూర్తి. తాననుసరించిన మార్గంలో దేవుని అనుగ్రహం పొందాడు. ఇదే తపము. వక్షస్థలంపై అలమేలుమంగ ముద్రను ధరించిన శ్రీ వేంకటేశుడే పరతత్త్వం. శ్రీకృష్ణునికి గల దివ్యాకర్షణ శక్తిగల మోహనరూపం ఆ మూర్తికి వచ్చింది అంటాడు అన్నమయ్య.

> ''త్రిపుర సతుల బోధించి రమించిన
> అపురూపపు మోహన రూపం
> కపురుల శ్రీవేంకటపతియై యిల
> నుపమించ గరాని వున్నతరూపం''[161]

(30 - 208)

భగవంతుని ప్రతిరూపంగా భావించిన క్షేత్రాన్ని, అందులోని పశుపక్ష్యాదులను, మూర్తిని, ఆమూర్తియొక్క అలంకారాలను, ఆయుధాలను, మహాత్మ్యాలను, ఉత్సవాలను సేవలను మధురభక్తి కవులు తమ మధురభక్తి భావనకు ఆలంబనగా చేసుకొని వర్ణించి, తత్భావ మాధుర్యాన్ని కూడ పొంది ప్రశస్తిని కలిగించారు.

...

---

161. పుట 140 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1983.

# ఉపసంహారం

## ఉపసంహారం

పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమయ్య. మధురభక్తిమార్గంలో భగవంతుని చేరవచ్చని పథనిర్దేశం చేసినవాడు అన్నమయ్య. తాను అనుసరించిన భక్తిమార్గాన్ని ప్రజలకు చేరువ చేయడానికి సంకీర్తనని మాధ్యమంగా వాడుకున్నాడు. క్రీ.శ. 12 - 16 శతాబ్దాలలో భారతదేశంలో వచ్చిన అనేకమంది వాగ్గేయకారులు ఇదే పనిచేశారు. సంగీత, భక్తి, నాట్య, రూపక, కావ్య ప్రక్రియలతో సంబంధం ఉన్న ఒక శక్తివంతమైన కొత్త ప్రక్రియను రూపకల్పన చేశారు. అదే సంకీర్తన. ప్రజలకు సులభంగా దార్శనిక సిద్ధాంతాలు అర్థంకావడానికి ప్రాంతీయ వాడుక భాషలను ఉపయోగించారు. 'సంకీర్తన' భక్తివాఙ్మయ రూపాలన్నింటిలోకీ ప్రచారంలో ప్రాముఖ్యాన్ని పొందింది.

తమ సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి వారు ఉపయోగించిన 'సంకీర్తన' లోని రసస్థానం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటికి ప్రచారంలో ఉన్న రూపక, కావ్య, భక్తివాఙ్మయ, సంగీత, నృత్య అంగాల ప్రభావం సంకీర్తనలో ఏ ఏ విధంగా ఉందో, సంకీర్తనలోని రసనిష్పత్తిలో వేటి భాగాలెంతో పరిశీలించడమైనది. దీనివలన మధురభక్తి రస ఆవిష్కరణ జరగడానికి సంకీర్తన ఎలా ఉపయోగపడుతుందో తెలుస్తుంది.

వైదిక దర్శనాలన్నీ పరబ్రహ్మ, జీవుడు, జగత్తుల స్వరూపాలగురించి పరస్పర సంబంధాల గురించి చర్చించాయి. అయితే భగవంతుని నాయకునిగా భక్తుని నాయికగా భావించే ఈ తత్త్వం ఎక్కడ పరికల్పించబడినది అన్నది ముఖ్యాంశం. ఈ విషయం చర్చించడానికి అద్వైతం, ద్వైతం, ద్వైతాద్వైతం, అచింత్య భేదాభేదం, విశిష్టాద్వైతం శుద్ధాద్వైతం దర్శనాలు చాలా స్థూలంగా పరిశీలించ బడినది. మోక్షమార్గానికి ఒక్కో దర్శనం ఒక్కో మార్గాన్ని సూచించింది. ఇది తిరిగి భగవంతునికి జీవునికి ఉన్న సంబంధానికి ఆ దర్శనం ఇచ్చిన నిర్వచనంపై ఆధారపడి ఉంటుంది. మోక్షమార్గంగా జ్ఞానాన్ని అద్వైతం సూచించగా, మిగిలిన దర్శనాలన్నీ భక్తిమార్గాన్ని ప్రముఖంగా పేర్కొన్నాయి. ఈ భక్తిలోకి అనేక ఛాయలు కలిసాయి భగవంతుని సన్నిహిత పరచడానికి స్నేహం, ప్రేమ, వాత్సల్యం, మాధుర్యం మొదలైన భావాలు భక్తిలోకి వచ్చాయి.

మధురభక్తి సంపూర్ణావిర్భావానికి దార్శనిక నేపథ్యాన్ని వెలయించిన వారు ఆంధ్రుడైన వల్లభాచార్యులు. వీరు అన్నమయ్య సమకాలీనులు. పుష్టి మార్గంలో 'సమర్పణ' ద్వారానే ముక్తి లేక భగవత్ప్రాప్తి సాధ్యమవుతుంది అని వక్కాణించాడు వల్లభాచార్యులు. ఈ భావనకు మూలం ఆళ్వారుల భక్తిభావన. ఈ మధుర, భావనకు పరాకాష్ఠ తను చేకూర్చిన వారిలో అన్నమయ్య ఆద్యులు. విశిష్టాద్వైతంలో భగవంతుని కృపే జీవునికి మోక్ష హేతువు. కనుక వీరు భగవంతునికి జీవునిపై కృప కలిగించడానికి 'శ్రీతత్త్వాన్ని' ప్రవేశపెట్టారు. ద్వైతాద్వైతులు, అచింత్య భేదాభేద వాదులు శ్రీకృష్ణుని పరతత్త్వంగా, అతని శక్తిని రాధగా భావించి 'నారీభావన' చేశారు. //

శ్రీకృష్ణుని లీలా విలాసునిగా, గోలోకవాసిగా రాసలీలా ప్రియునిగా భావించి రూపకల్పన చేసిన వల్లభులు ఆ లీలలో భాగంగా ఉన్న వ్రజభామినులను మోక్షమార్గానికి ఆలంబనగా చేశారు. అలా భక్తిలో నారీతత్త్వం మొదలైంది. ఇక్కడనుంచే లీలలను భావించి ఆ మాధుర్యాన్ని భక్తులు అనుభవించడం మొదలైంది. వల్లభాచార్యులు లీలాతత్త్వాన్ని భాగవతం ఆధారంగా భాష్యీకరించారు.

నాలుగు వయోవస్థలలో రసరూపుడైన శ్రీకృష్ణుని లీలలను రూప, క్రీడామాధుర్యాలుగా వర్గీకరించారు. యమున లీలలోని భాగమే రాసక్రీడ. అయితే క్రీడ సహజంగా ఆడేవారికే కాక చూసేవారికి కూడ ఆనందాన్ని కలిగిస్తుంది. ఈ రెండు రకాల ఆనందాన్నీ వర్ణించారు భక్తులు. కొన్ని సందర్భాలలో భక్తుడు రాసక్రీడ లేక శృంగార లీలను దర్శించి, ఊహించి తత్ మాధుర్యాన్ని పొందుతాడు. ఒక్కొక్కసారి ఆ లీలలో తాను భాగమై ఆ మాధుర్యాన్ని పొందుతాడు.

ఈ లీలాతత్త్వం భూమికగా మధురభక్తి మార్గం భగవత్ప్రాప్తికి ఉజ్జ్వలమైన మార్గంగా ఏర్పడటంతో అన్నమయ్య ఈ మార్గాన్ని తనకు అంగీకారమైనదిగా భావించి వేల సంకీర్తనలలో ఈ భావాలను వ్యక్తీకరించాడు.

నిర్గుణతత్త్వాన్ని అంగీకరించినా భక్తివాగ్గేయకారులందరూ సగుణ తత్త్వాన్ని కూడా ప్రముఖంగా ప్రచారం చేశారు. దానికి వారు లీలాతత్త్వాన్ని జోడించారు.

అన్నమయ్య తిరుపతి క్షేత్రంలోని వేంకటేశ్వరుని పరతత్త్వంగా భావించి, రంజక అవతారరూపుడైన శ్రీకృష్ణునితో అభేదం కల్పించాడు. పరబ్రహ్మ, జీవుడు, ప్రకృతిల స్వరూపాలను, పరస్పర సంబంధాలను వివరించిన అన్నమయ్య దార్శనికంగా రామానుజులు ప్రపంచించిన విశిష్టాద్వైతంకు చెందినవారు. అయితే మోక్షమార్గంగా మాత్రం మధురభక్తి మార్గాన్ని ఎన్నుకున్నాడు అన్నమయ్య.

మధురభక్తి, లీలలను అనుభావన చేయడం ద్వారా సాధింపబడుతుంది. సూరదాసు మొదలైన అష్టచాప్ కవులు, చండీదాసు మీరా వీరందరూ మధురభక్తి మార్గాన్ని అనుసరించినా వీరితో తులనాత్మకంగా పరిశీలిస్తే, అన్నమయ్యలో ప్రముఖంగా పేర్కొనవలసినది 'దాంపత్యలీల - మాధుర్యం'. సమాజంలోని కట్టుబాట్లను అనుసరించి అన్నమయ్య వేంకటేశ్వర, అలమేలుమంగల దివ్యదాంపత్యాన్ని అద్భుతంగా మధురభక్తిపరంగా వర్ణించాడు.

అన్నమయ్య బాల్యలీలలను వర్ణించడానికి శ్రీకృష్ణుని లీలలను ఆధారం చేసుకున్నా, యౌవనలీలలను వర్ణించడానికి శ్రీవేంకటేశ్వరుని ఆలంబన చేసుకున్నాడు. కొన్నిచోట్ల శ్రీకృష్ణుని, నరసింహుని వర్ణనలున్న వానినికూడ శ్రీవేంకటేశ్వరుని తత్త్వంలోనికి అనుశీలించాడు.

చిన్నికృష్ణుని చిలిపి చేష్టలు, వెన్నల దొంగతనం, అసురమర్దనం, ఉట్లుకొట్టటం బాల్యలీలల్లో ప్రధానమైనవి వాటిని పునః పునః స్పృశించడం ద్వారా వాగ్గేయకారులు ఆ లీలామాధుర్యాన్ని తిరిగి తిరిగి పొందుతారు. అన్నమయ్య

అనేక సంకీర్తనలలో ఈ బాల్యలీలలను వర్ణించాడు. ఆ లీలల్లో, గోపాలురు, బలరాముడు, యశోదలు పొందిన ఆనందాన్ని చూసి మాధుర్యాన్ని పొందాడు. అలాగే లీలలో భాగం పంచుకొన్న దశలో తానే యశోదగా, సఖుడుగా మారిన అన్నమయ్య ఆ మాధుర్యాన్ని పొందాడు.

సంయోగలీలలో అలమేలుమంగ, వేంకటేశుల ప్రణయాన్ని సఖిగా, చెలికత్తెగా, దూతికగా లీలలో పాలుపంచుకుని వారి ఆనందాన్ని చూసి తత్సదృశ్యభావాన్ని పొంది మాధుర్యాన్ని పొందడం, తానే చెలికత్తె లేక నాయికగా మారి భగవద్ సంయోగలీలలో భాగం పంచుకొని తత్ మాధుర్యాన్ని పొందడం కూడ మధురభక్తిలో భాగమే. ఇదే భగవంతుని నాయకునిగా, భక్తుని నాయికగా భావనం చేయడం వెనుకనున్న తత్త్వం. ఇదే మధురభక్తి మార్గంలో సమర్పణ ద్వారా భగవత్ప్రాప్తిని పొందడం. అన్నమయ్య తన సంకీర్తనల ద్వారా తాను పొందిన భావప్రాప్తిని ప్రపంచించాడు.

అలమేలుమంగా, వేంకటేశ్వరుల లీలామాధుర్యాన్ని వర్ణించి తత్ లీలల్లో, భాగం పంచుకొని తాను నాయికగా అన్నమయ్య మారాడు. బాల్యలీలలు వర్ణించినప్పుడు యశోదగానో, గోపికగానో మారినా, లేక యమున లీలలు వర్ణించినప్పుడు సఖిగానో, లేక నాయికగానో మారినా భగవంతునితో ఏర్పరచుకున్న రాగానుగా భక్తి లేక మధురభక్తియే కారణం. ఈ స్థితికి అన్నమయ్య చేరుకున్నాడు. ఆ 'ప్రాప్తి'ని సంకీర్తనల రూపంలో వెలయించడంలోనూ కృతకృత్యుడైనాడు.

మధురభక్తిని అనుసరించిన వాగ్గేయకారులందరూ రెండురకాల సంకీర్తనలను వ్రాశారు. తమ ఆధ్యాత్మిక తత్త్వాన్ని తెలుపడానికి ఆధ్యాత్మిక సంకీర్తనలు, ఆ లక్షణానికి లక్ష్యాలుగా శృంగార సంకీర్తనలు రచించారు.

అన్నమయ్య సగుణోపాసనకే ప్రాముఖ్యం ఇచ్చినవాడు. కనుకనే తిరుపతి క్షేత్రదైవానికి నిత్యానుష్ఠానులను చేశాడు. రకరకాలైన ఆలయసేవలను కొనియాడాడు. ఉత్సవాలను వైభవంగా వర్ణించాడు. షోడశోపచారాలు, నిత్యపూజలు నిరూపించాడు. క్షేత్రంలోని దివ్య ప్రదేశాలను స్తుతించాడు. విగ్రహంలో సజీవ తత్త్వాన్ని దర్శించగలిగాడు. నిర్గుణతత్త్వాన్ని అంగీకరించినా సగుణమే జీవుని చేతికి అందగల తత్త్వంగా భావించారు. మధురభక్తిలో విగ్రహ రూప వర్ణనలు, క్షేత్ర వర్ణనలు, అవతార, పురాణాల ఆధారంగా వర్ణనలు కూడ అంగీకారమేనని స్వీకరించాడు. సామాన్య భక్తులు కూడ తత్ భావావేశాన్ని అందుకొని ఆనందించి మాధుర్య భక్తిని పొందగలిగే విధంగా అన్నమయ్య తన సంకీర్తనలను మధురభక్తి రస స్థావరాలుగా రచించాడు. అతని మధురభక్తి సంకీర్తనలలో స్థాయీ భావాన్ని పొంది మధురభక్తి రసాన్ని వెల్లివిరియింపజేసాయి సామాన్య భక్తుని కూడ తత్ స్థాయికి తీసుకొని వెళ్లడానికి మధురభక్తి రసావిష్కరణ తొందరగా జరగడానికి సమ్మిశ్ర ప్రక్రియ అయిన 'సంకీర్తన' ను నూతనంగా వెలయించి, మధురభక్తిద్వారా తాను పొందిన భగవత్ప్రాప్తిని, తన సంకీర్తనలద్వారా ప్రపంచించాడు. అంతేకాక, మధురభక్తి రసానికి,

రూపగోస్వామి లా లక్షణగ్రంథాన్ని వ్రాయక పోయినా, లక్ష్యాలను వేల సంఖ్యలో చూపాడు. ఈ దృష్టితో లక్ష్యలక్షణ సమన్వయం చేస్తూ కూడ ఈ సంకీర్తనలలోని మధురభక్తి రసాన్ని పరిశీలించవచ్చు.

...

# ప్రేమబంధం

౪

# అన్నమాచార్యుల జీవితచరిత్ర

## అనుబంధం '' అ ''

### 1. అన్నమాచార్యుల జీవిత చరిత్రము :-

అన్నమయ్య (శక.సం. 1346) క్రీ.శ. 1424 క్రోధి వైశాఖమాసము విశాఖ నక్షత్రమున జన్మించి, (శక 1424) క్రీ.శ. 1503 దుందుభి ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు పరమ పదించినాడు. ఇతని జీవిత పరిమాణము 79 ఏండ్లు.[1]

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి ''అన్నమాచార్యుల జీవితచరిత్రము'' యొక్క పీఠికలో అన్నమయ్య జీవిత విశేషాలను వివరించారు.

వీరు తాళ్ళపాక గ్రామస్థులు. అదే ఇంటిపేరుగా మారింది. నందవరీక శాఖలో భరద్వాజస గోత్రికులు. వీరి వంశస్థులందరూ విష్ణుభక్తిపరాయణులు. దైవానుగ్రహం కలవారుగా వీరి తండ్రిచరిత్ర చూస్తే తెలుస్తుంది. వీరి తండ్రిపేరు నారాయణుడు. చదువబ్బలేదు. గురువుగారుపెట్టే బాధలు పడలేక పాములపుట్టలో చేయిపెట్టగా చింతాలమ్మ ప్రత్యక్షమవడం మూడవ తరంవరకు వీడని కీర్తి, మీవంశానికి లభిస్తుందని, పరమభాగవతుడు జన్మిస్తాడని చెప్పడం. సరస్వతీ కటాక్షంతో విద్యను అభ్యసించడం - వంటివి వీరి తండ్రిగారికి సంభవించిన దైవానుగ్రహం. కాగా తల్లి లక్కమాంబకు మాధవమూర్తి తోడునీడై ఆమెతో మాట్లాడటం - తల్లికి గల దైవభక్తిని నిరూపిస్తుంది. ఈ వివరాలన్నీ అన్నమయ్య చరిత్రలో చిన తిరువెంగళనాథుడు వివరించారు.[2]

---

1. ప్రభాకరశాస్త్రి, వేటూరి 1977 పుట 3. పీఠిక

2. పుట 5, 6 ప్రభాకరశాస్త్రి, వేటూరి, 1977.

నారాయణ, లక్కమాంబలకు చాలాకాలంవరకు సంతానం కలుగలేదు. శ్రీవేంకటేశ్వరుని వేడుకొనగా

"బిరుదు గజ్జియల ముష్టిడి కఠారంబు
కలలోన నొసఁగ ....."[3]

నందకము (స్వామి ఖడ్గము) అంశమున

"అనుపమ లగ్నంబునందు
వైశాఖమును విశాఖను జగంబున నుల్లసిల్ల"[4]

జన్మించెను. హేమాంబరుడు ఆనతిచ్చిన విధంగా అతనికి అన్నమయ్య అనుపేరు పెట్టారు. అన్నమయ్యకు గల విష్ణుభక్తి, ఉగ్గుపాలతో అలవడింది.

"తల్లి బిడ్డ పెట్టరమ్మని యుగ్గుపెట్ట బోయినను
పని బూని తిరుమలప్పని ప్రసాదంబు
గొనుమని యనక లో గొనఁడు కేరుచును"[5]

భగవదనుగ్రహం వలన పిన్ననాడే

"విద్యలన్నియును నవిశంబులగుచు
జిహ్వారంగసీమ తము దామె నొచ్చి నర్తనమాడదొడగి"[6]

---

3. పుట. 9 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1982.
4. పుట. 9 " "
5. పుట. 10 " "
6. పుట. 11 " "

సకల విద్యలు అభ్యసించినాడు. ఉపనయనం అయినది. వొదిన గడ్డి కోసుకు రమ్మనడం కారణంగా మారి భక్తులగుంపులో కలిశాడు. తిరుపతి చేరుకున్నాడు.

తిరుమల కొండెక్కి ఎక్కుతూ అలసిన అన్నమయ్యకి, అలర్మేల్ మంగ సేద తీర్చింది. వేంకటేశ్వరుడు ప్రసన్నుడైనాడు, దర్శనానికి, మూసిన తలుపులు తెరిచాడు. ఘన విష్ణుయతి ద్వారా ముద్రాధారణ చేయించాడు.

సాళ్వ నరసింహరాయని చెలిమి దైవకీర్తనమా, రాజకీర్తనమా అన్న సంకట స్థితిని తెచ్చింది. దేవుని సన్నిధిని మిన్నగా భావించాడు. ఫలితం సంకెలలు. తన భక్తుని రక్షణాభారం ఆ వేంకటేశ్వరునిదే అని తలపోశాడు. సంకెలలు వీడాయి. రాజు అహంకారం వదలింది. భక్తుడు స్వతంత్రుడు అన్నది గెలిచింది.

పుల్లని మామిడిపండ్లు తీయనివిగా మారడం, విప్రునికి ధనము నొసగటం మొదలైనవి అన్నమయ్య చూపించిన మహిమలలో కొన్ని.

దేవుడే స్వయంగా

''ఇంగితి నే శృంగార సంకీర్తనముల
కగపడి మంచి ప్రాయపు వా డనయితినని''[7]

చెప్పడం చివరికి ఆ దేవునిలో లీనం కావడం అన్నమయ్య జీవితంలో జరిగిన ముఖ్యమైన ఘటనలు. ఆయన మనుమడు తాళ్ళపాక చినతిరువేంగళనాథుడు రచించిన ''శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్రము'' అన్న గ్రంథం ఆధారంగా ఈ విషయాలు క్రోడీకరించడమైనది.

---

7. పుట 42. రామ సుబ్బశర్మ, గౌరిపెద్ది, 1982.

## 2. మహాపురుషులు - జీవితకథలు - తులనాత్మక పరిశీలన:-

అనేకమంది మహాపురుషుల జీవితగాథలను పరిశీలిస్తే, వీరి కథలకు ఒక చట్రం ఉన్నట్లుగా గమనించవచ్చు. జయదేవుడు, లీలాశుకుడు, తులసీదాసు, కబీరు, నమ్మాళ్వారు, నారాయణతీర్థులు, వ్యాసరాయలు, పురందరదాసు, రామదాసు మొదలైన వారి జీవిత గాథలను తులనాత్మకంగా పరిశీలించితే వీరి గాథలలో కొన్ని సామ్యాలు కనిపిస్తుంటాయి.

### 2.1. జననం:-

వీరి పుట్టుకకు ముందే వీరి ఆగమనవార్త తెలియపరచబడి ఉంటుంది. కలలో కనిపించడమో, ఎవరైనా మహనీయులవంటివారు ముందుగా జోస్యం చెప్పటమో, అశరీర వాణిలో, దైవాలో ముందుగా పొచ్చరించడమో జరుగుతుంది. సాధారణంగా వీరు ఎవరో ఒకరి అంశతో జన్మించి ఉంటారు.

### 2.2. బాల్యం:

వీరు బాల్యంనుండి అసాధారణంగా ఉంటారు. విచిత్రమైన అల్లరిపిల్లరగా (సిద్ధేంద్రయోగి) ఉండటమో లేక ప్రత్యేక శ్రద్ధ కలిగి అసాధారణ ప్రతిభను (వ్యాసతీర్థులు, అన్నమయ్య) ప్రదర్శించడమో ఉంటుంది.

### 2.3. విద్యాభ్యాసము:

వారు ప్రవేశించిన రంగంలో ప్రావీణ్యం కలిగి ఉండటం, (రత్నాలను విలువకట్టడంలో పురందరదాసు, సంగీతంలో త్యాగరాజు), ఆ రంగంలో గొప్పవారు విద్యాబోధన చేయటం (త్యాగరాజుకు నారదుడు, తులసీదాసుకు అనంతానందస్వామి) ఉంటుంది.

2.4. పరివర్తన:

వీరి సాధారణ జీవితంనుండి అసాధారణ జీవితంవైపుకు మారడానికి ఏదో ఒక సంఘటన కారణం అవుతూఉంటుంది. (అర్ధరాత్రి పొంగుతున్న యమునను దాటి భార్యను కలవటం - తులసీదాసు, వాదిన గడ్డి కోసుకు రమ్మనడం - అన్నమయ్య).

2.5. ఉపదేశం:

ప్రతి ఒక్కరికి ఉపదేశ గురువుంటాడు. (రామదాసుకు కబీరు, అన్నమయ్యకు శఠకోపముని).

2.6. పేరుమార్పు:

సాధారణంగా వీరందరికీ పేరుమార్పు కనిపిస్తుంది. (వ్యాసరాయలు - వ్యాస తీర్థులు, రామ్‌బోలా - తులసీదాసు, కంచర్ల గోపన్న - రామదాసు, లీలాశుకుడు - బిల్వమంగళుడు) ఒక్క కబీరు, అన్నమయ్యలకు మాత్రం ముందే పెద్దవారు సూచించడం వలన మార్పు కనపడదు.

3.0 మహిమలు - గుణాలు:

ప్రాణదానం చేయటం, శత్రువున్నైనా రక్షించడం, ధనాన్ని అర్థించిన వారికి సమకూర్చటం, రాజుల ఆజ్ఞను, ధనాన్ని ధిక్కరించడం. (అన్నమయ్య, కబీరు, త్యాగరాజు) వంటి గుణాలు వీరి జీవితాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

పై అంశాలతో కూడిన వీరి జీవితగాథలను ఒక క్రమంలో పరిశీలిస్తే, ఈ సంఘటనలకు ఒక క్రమం ఉంది అని తెలుస్తుంది. వీరి జననం సాధారణంగా ఉండదు.

పుట్టుక నుండి ఏదో ఒక విశేషాన్ని కలిగి ఉంటారు. వీరి బాల్యం కూడ ఒక విపరీత ధోరణిలో ఉంటుంది. వారు పయనించబోయే మార్గంలో మంచి ఆసక్తిని కలిగి ఉండడమో లేక భరించలేనంత అల్లరి పిల్లరగా ఉండడమో జరుగుతుంది. వీరు రాణించబోయే రంగంలో ప్రఖ్యాతులైన వారు వీరికి విద్యాభ్యాసం చేస్తారు. గురువుల ఆశీర్వాదం లభిస్తుంది. ప్రతి ఒక్కరికి ఉపదేశం ద్వారానే మార్గం నిర్దేశితమవుతుంది. ఏదైన ఒక గొప్ప కార్యం సాధించాలన్నా, అంతకు ముందున్న జీవితంనుండి రాబోయే జీవితానికి పరిణామం చెందాలన్న ఎక్కడో ఒక చోట ఒక బలవత్తరమైన సంఘటన జరగాలి. అది వారి జీవిత గమనాన్ని మార్చివేయాలి. అంత వరకున్న వ్యామోహం నుండి బయటపడాలి. ఇటువంటి సంఘటన దాదాపు ప్రతి ఒక్కరి జీవితంలోను ఉంది. ఒకసారి మలుపు తిరిగి ఉపదేశం పొందారంటే పునర్జన్మ కలిగినట్లే. పూర్వపు జీవితం అంతమౌతుంది. కొత్తజీవితం ప్రారంభమౌతుంది. కనుక ప్రజాదరణ పొందే ప్రజల ఒప్పుదల పొందిన పేరుతో ఇంక చలామణీ అవుతారు. వారి ఆధ్యాత్మిక జీవితం మొదలౌతుంది. కొన్ని కొత్త శక్తులు అలవడతాయి. సామాన్యులకన్నా ఉన్నతులు కావడానికి ధనము, స్త్రీ, మరణం వీటిని జయించగలగాలి. రాజుల ద్వారా కానీ, మరేవిధంగా కానీ లభించిన ధనాన్ని వీరు సులభంగా నిరాకరిస్తారు. వ్యాధులను నయం చేయగలరు. అకాలమరణాలను నివారించగలరు. ఈ రెండు అంశాలు ప్రత్యేకించి ప్రతి ఒక్కరి కథలోను కనిపిస్తాయి.

ఈ కథలలో కొన్ని నిర్మాణాలున్నాయని వాటికి అనుగుణంగానే అవి తయారౌతాయని మనం చెప్పవచ్చు. అన్నమయ్య కథను దీనికి ఉదాహరణగా చూడవచ్చు. అయితే అన్నమయ్య సంకీర్తనలలో ఈ కథలు బయట పెట్టని అనేకాంశాలు చోటుచేసుకున్నాయి.

''కొసరేరు మసరేరు కోరిక దీర్చుమనేరు
పసలేని పనులకు బడలనే నోపను''. [8]

అని నిష్ఠుర్యంగా పేర్కొన్నాడు. ఏవేవో కోరికలు అన్నీ ''బుడి బుడి పంగతాలు'', కానీ చిన్నను అన్నమయ్య చరిత్రలో

''ఆ వార్తవిని జనులరు దండి కొనుచు
వారిరి దోడి వళావళికి గా బెగడి
చెలువొందు నాగురు శ్రీ పాద రక్ష
తలనిడి తమ యాపదలు వేడుకొనిరి'' [9]

అని పేర్కొన్నారు.

అన్నమయ్య విద్యానగరానికి తరచు వెళ్ళివస్తూ, ఉండెడి వాడు. ఆ కాలములో అతనికి అక్కడి రాజుల దౌర్జన్యములు తెలిసినవి. [10]

రాజ్యాల కొరకు రాజులు చేసిన భాతృ మాతృ పితృ హత్యలను ధైర్యంగాను, సూటిగాను నిందించాడు.

---

8. పుట.220. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1986. సం.3.

9. పుట 44. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1982 సం.

10. చూ. పుట 44 అన్నమాచార్య చరిత్ర పీఠిక - వేటూరి ప్రభాకర శాస్త్రి

''దేహమిచ్చిన వాని దివిరి చంపెడు వాడు
దోహిగాక నేడు దొరయట
....................
యింటి వేలుపు వేంకటేశ్వరుదనవెంట
వెంట దిహెడు వాడు పిథుడటా
దంటన్నె యాతని దాసాను దాసిన్నె
వొంటి నుండెద నేమి నొల్లనోయయ్యా'' 11.

అ.అధ్యా.38 కీతు.

అంటూ రాజు దౌష్ట్యాలను ఎండకట్టడం సామాన్య విషయం కాదు. అందుకే వేంకటేశ్వరుని ''దాసానుదాసిన్నె వొంటినుండెదనేల'' అని నొక్కి వక్కాణించాడు. ఎవరకే లేగి కర్పించను అని ధైర్యంగా చెప్పాడు. వాళ్ళకు అర్హత కూడ లేదని తెగేసి చెప్పాడు. గ్రంథ చోరులను నిందించాడు.

''ఉమిసిన తమ్మలో నొక కొంత కప్పము
సమకూర్చి చవిగొని చప్పరించనేల
అమరగ భాయపహారము చేసుక
తమ మాట గూర్చితే దైవము నగడా
- - - -

11. 45 పుట అనుమాచార్య చరిత్ర పీఠిక - వేటూరి ప్రభాకర శాస్త్రి.

ఎన్న గ శ్రీవేంకటేశు దాళ్లపాక
అన్నమాచార్యులు అఖిల దిక్కులు మెచ్చు
నున్నతిలో బాడి రొక్కడెమ్మ ఁ డోతాను
సన్నుధారసున సమ్మతావారికి '' [12]

అంటూ పది చరణాలలో తీవ్రంగా విమర్శించాడు. సమకాలీన విద్యలగురించి భౌతికమ్మైన వాటి లక్ష్యాల గురించి తనను అవహేళన చేసిన వారి గురించి చాలా పదునుగా చెప్పాడు.

'' ఎనయు నీతని నెఱఁ గుటకేపో
వెనుక వారు చదివిన చదువు
మనసున నీలని మఱచుటకేపో
పనివడి యిప్పటి పౌఢుల చదువు
. . . . . . . . . . . . . . .
కలిగిన యీతని గాదననేపో
కలియుగంబులో గలిగిన చదువు
సిరులనిచ్చని మఱచెడి కోరికేపో
విరసపు జీవుల విద్యల చదువు ''. [13]

12. అ.అధ్యా.సం. జే 196 (సరిచేయాలి)

13. పుట 63. సం 1 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది - 1980.

తన రచనా విధానాన్ని ఎందరు ఏ విధంగా విమర్శించినా తన దైన పద్ధతిపై అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించాడు. తన ''వ్రాత'' ను సమర్థించు కున్నాడు.

ఎవ్వరికైనను యీ వ్రాత । నను
నవ్వులు సేసె బో నా వ్రాత
...............
సామజితనమున బహువేదనలను
నామన సెనపెఁ బో నా వ్రాఁత
కామితఫలు వేంకట పతినిఁ గొలిచి
నా మతిఁ దెలిపె బో నా వ్రాత'' [14]

తన చుట్టూ ఉన్న సమాజంలోని కలిమి లేముల తారతమ్యాలను గమనించి ప్రశ్నించాడు.

''కొందరు సుఖులై కొదలేక మెల గఁగ
కొందరి దుఃఖపు కొరత మెవ్వరిది ?'' [15]

ఇన్ని అంతరులున్న మానవ జన్మ కన్నా జంతుజన్మయే విశిష్టమైనదని,

''తొలఁగక పేయజంతువుల యందుఁ బుట్టి
పలువేదనల నెల్లఁ బడిలేగాని
కలిమియు లేమియుఁ గాన నేఁ డెటిగి
నలఁగి తిరుగుకంటే వాఁడే మేలు''. [16]

---

14. పుట 157 సం । రామసుబ్బశర్మ, గౌరిపెద్ది - 1980.
15. పుట 225 - సం । గౌరిపెద్ది, రామసుబ్బశర్మ 1980.
16. పుట 3 - సం । గౌరిపెద్ది, రామసుబ్బశర్మ 1980.

అంటూ మానవులలోని కలిమి లేములనే తారతమ్య భావాన్ని నిరసించాడు. కులానికున్న ప్రాధాన్యతను దుయ్యబడుతూ చదువుకి దానికి గల సంబంధాన్ని చాలా తార్కికంగా నిరూపించాడు.

" పదిలమగు కులముగల ఫలము తాఁ జదువుట "[17]

వేంకటేశుని గిరిశిఖరం చూచుటనే మిక్కిలి గొప్పదైన పదవిగా భావించాడు.

"పడిచంపే వేళను పట్టము గట్టే వేళ
అటునిటు చలించని యాతడేసుఖి "[18]

అని తానునమ్మిన దానిని ప్రచారం చేసి

" చదివించి, కూడు పెట్టి, జారకుండనిల్పుగట్టి,
బెదురు లేని బుద్ధి పిన్ననాడేచెప్పి,
యెదిరిన డిగ్గి, ద్రవ్యమిదిగొమ్మనుచునిచ్చి,
పదిలమై తమ్ము బాలించువాఁడు "[19]

అగు ఆ వేంకటేశ్వరుని దేవస్థానాన్ని వదలక నిలిచాడు. సంకీర్తన ప్రక్రియను మాధ్యమంగా వ్యావహారిక భాషను, జానపద బాణీలను యథేచ్ఛగా స్వీకరించి వైష్ణవాన్ని ప్రచారం చేసాడు. మధురభక్తిని తెలుగునాట వెలయించాడు. భాష,

---

17. పుట 159 - సం - 1 గౌరిపెద్ది, రామసుబ్బశర్మ 1980.

18. పుట 159 - సం - 1 గౌరిపెద్ది, రామసుబ్బశర్మ 1980.

19. పుట 129 - సం - 1 గౌరిపెద్ది, రామసుబ్బ శర్మ 1980.

సంగీతం, సాహిత్య ప్రక్రియ అని నూతనంగా తీసుకొని ప్రజలకు చేరువైనాడు.

14వ శతాబ్దిలో పద కవితలకున్న స్థానం - శ్రీనాథుని చాటువుగా చెప్పబడుతున్న ఈ పద్యం.

ముదిపిటులు విధవ లంజెలు
పదకవితలు మారుబాసదాపన వారల్
చదువని పండితవర్యులు
కదనాస్త్రిర వీరవరులు కడిదిపురమునన్

తెలుపుతుంది. ఆటువంటి సమయంలో సంకీర్తనం యొక్క వైశిష్ట్యాన్ని ఇలా చెప్పాడు.

''చాలదు బ్రహ్మమిది సంకీర్తనం మీకు
... ...
సామమున కెక్కుడీ సంకీర్తనం
సామాన్య మిందరికి సంకీర్తనం''.

''సరిలేని దిదియపో సంకీర్తనం''[20].

అటి సంకీర్తనలను విని శ్రీవేంకటేశ్వరుడు స్వయంగా

'' జగతి నే శృంగార సంకీర్తన మాల
కగపడి మంచి ప్రాయపు వాడనయితి''.

---

20. పుట 119 - సం - 1 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1980.

అని పొగిడినట్లు, ప్రాశస్త్యాన్ని పొందిన ఈ సంకీర్తనలు ఎందుకు చీకటి భాండాగారాన ఉండిపోయినవో అర్థం కాదు.

'' మిగిలినవి నీ భాండాగారాన

దాచి ఉండనీ '' అను మాట కాకతాళీయంగా అను మాటనో లేక దానికి తగిన సందర్భం వచ్చిందో చెప్పడం కష్టంకానీ ఆ భాండాగారం నేడు విద్వ ల్లోకానికి పెన్నిధి అయ్యింది.

# అన్నమయ్య రచనల వివరాలు

# అనుబంధం - "ఆ"

## 1. అన్నమయ్య : రచనలు - వివరాలు :

తాళ్ళపాక చిన్నన్న గారి 'అన్నమయ్య జీవిత చరిత్రము' ఆధారంగా అన్నమయ్య రచనలు ఈ విధంగా పేర్కొనబడినవి.

1. యోగ సంకీర్తనలు
   శృంగార సంకీర్తనలు
   వైరాగ్య సంకీర్తనలు - 32 వేలు
2. ద్విపద రామాయణము
3. వేంకటాద్రి మాహాత్మ్యము (దివ్యభాషయందు)
4. శృంగార మంజరి
5. పండ్రెండు శతకములు

కాని ఇప్పటి వరకు లభ్యమైన అన్నమయ్య రచనలు - 12 వేల శృంగార ఆధ్యాత్మ సంకీర్తనలు, శృంగార మంజరి, పండ్రెండు శతకములలో 'వేంకటేశ్వర శతకము' మాత్రమే. 'వేంకటాద్రి మాహాత్మ్యము' అలభ్యము.* ద్విపద రామాయణము కూడ పూర్తిగా

---

* శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు 'శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్రము' అను గ్రంధ పీఠికలో (పుటలు 70 - 71) కొంత చర్చ చేసి ఎక్కడను 'శ్రీ వేంకటాచల మహాత్మ్యము' ఆనవాలు కూడ చిక్కుటం లేదని తెల్పారు.

ద్విపద రామాయణము కూడా పూర్తిగా లభించలేదు.(1) కాని దానికై శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు కొంత పరిశ్రమించారు. తాళ్ళపాక చినతిరుమలాచార్యుడు పేర్కొనిన

1. సంకీర్తన లక్షణము (సంస్కృతము)

లభించలేదు. అన్నమయ్య రచించిన సంకీర్తన లక్షణమునకు పెదతిరుమలాచార్యుడు వ్యాఖ్య వ్రాసినట్లు, దాని ననుసరించి చినతిరుమలాచార్యుడు తెలుగు చేసినట్లు చెప్పబడినను సంస్కృత రచన అలభ్యము. దీనిని చిన్నన్న (అన్నమాచార్యుని జీవిత చరిత్రములో) పేర్కొన లేదు.

---

1. ''అలభ్యమగు అన్నమాచార్య రామాయణము'' (భారతి ఏప్రిల్ 1963) అను వ్యాసంలో శ్రీ వేటూరి ఆనందమూర్తిగారు అన్నమయ్య 'రామాయణా'న్ని గుర్తించటానికి కొంత చర్చ చేశారు. కాలక్రమంగా వెలువడిన రామాయణాలు - 1. రంగనాథ రామాయణం (13వ శతాబ్ది) 2. అన్నమయ్య రామాయణం (15వ శతాబ్దం) 3. కట్ట వరద రాజ రామాయణం (14వ శతాబ్దం) 4. భోసల ఏకోజీ రామాయణం (18వ శతాబ్దం) (అముద్రితం) - పేర్కొని ఒక ఒకదానితో ఒకటి కలగలసిన తీరులు - తంజావూరు ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో శిథిల తాళపత్ర గ్రంథాలలో లభ్యమైన రామకథల గురించి చర్చిస్తూ, విభీషణుని శరణుసీగా శరణాగతను వర్ణించిన కొంత ప్రతి అన్నమయ్య 'రామకథ' గా శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు అనుమానించారు. 'వరదరాజు రామాయణము'ను పరిష్కరించిన శ్రీ నిడదవోలు వేంకటరావు గారు దాని పీఠికలో ఇదే అభిప్రాయం వెలువరించినట్లు ఉటంకించారు.

శృంగార మంజరి' లభ్యమైన రచన, దీనికి చిన్నన్న 'అన్నమాచార్యుని జీవిత చరిత్రము'లో కూడ పేర్కొన్నారు.

## 2. అన్నమయ్య : సంకీర్తనలు : వివరాలు.

తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన జీవిత చరిత్రము ఆధారంగా అన్నమయ్య

''యోగమార్గంబున నొక కొన్ని బుధులు రాగిల్ల శృంగార
రసరీతి గొన్ని వైరాగ్య రచనతో వాసింప గొన్ని సారస
నేత్రుడై సంకీర్తనములు సరసత్వమున దాళ సముఖముల్
గా గ పరమతంత్రములు ముప్పది రెండు వేలు'' 2.

సంకీర్తనలు రచించెను. ఇప్పుడు రాగిరేకుల ద్వారా, శ్రీ తాళ్ళపాక వేంకట శేషాచార్యుల వారింటి వ్రాతప్రతి ద్వారా, తంజావూరు సరస్వతీ భండారపు వ్రాత ప్రతి ద్వారా లభ్యమైన సంకీర్తనల సంఖ్య 12,000ల పై చిలుకు

ఇప్పటి వరకు అన్నమాచార్యుల సంకీర్తనలు 32 సంపుటాలుగా వెలువడ్డాయి. తిరుపతి దేవస్థానం లో ఉన్న సంకీర్తన భాండాగారన లభ్యమైన రాగిరేకులలో అన్నమయ్య, పెదతిరుమలాచార్యుల, చినతిరుమలాచార్యుల అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు లభించినవి.

---

2. అన్నమాచార్య చరిత్రము : పుట 45.

2.1 రాగి రేకుల వివరాలు.

| | రాగి రేకుల సంఖ్య | లఘు కృతులు ఉన్న రాగి. సం. | అ.సం. రాగి. రే. సం. | శృం. సం రాగి.రే. సం. |
|---|---|---|---|---|
| అన్నమయ్య | 2,289 | 5 | 363 | 1921 |
| పెదతిరుమలాచార్యులు | 205 | 40 | 76 | 89 |
| చినతిరుమలాచార్యులు | 37 | 7 | 10 | 20 |

32 సంపుటాల ద్వారా వెలుగుచూసిన రాగి రేకుల సంఖ్య 1700 రేకులు. ఇక ముద్రణకు తయారుగా ఉండి ప్రకటన కోసం ఉన్నవి 300 రేకులు.

రాగి రేకులు నిడురేకులన్, సాధారణ రేకులన్ రెండు పరిమాణాలలో ఉన్నాయి. శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు [3] వాటి పరిమాణాలను ఈ క్రింది విధంగా తెలిపారు.

అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు - పొ. 15 1/2 అం - వె. 7 అం.

పెదతిరుమలాచార్యుల శృంగార సంకీర్తనలు - పొ. 16 అం - వె. 7 అం.

చినతిరుమలాచార్యుల శృంగార సంకీర్తనలు - పొ. 15 1/2 అం. - వె. 7.2 అం.

అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనలు - పొ. 15 1/2 అం. - వె. 7 అం.

పెదతిరుమలాచార్యుల అధ్యాత్మ సంకీర్తనలు - పొ. 15 3/4 అం. - 6 3/4 అం.

చిన తిరుమలాచార్యుల అధ్యాత్మ సంకీర్తనలు - పొ. 15 అం. - వె. 7 1/2 అం.

---

3. సంపుటము 4 పుట : 8 ప. వేటూరి ప్రభాకరశాస్త్రి, 1947

రేకుల మధ్యభాగంలో చతురస్రంగా , ఉబ్బెత్తుగా ఉన్న రంధ్రములున్నాయి. అయితే ఈ రేకుల కొలతల్లో కొంత వ్యత్యాసాలున్నాయని శ్రీ గౌరిపెద్ది రామ సుబ్బశర్మ గారు తెలిపారు. ఇవికాక 33 అంగుళాల పొడవు 2 1/2 అంగుళాల వెడల్పు ఉన్న రేకులు (తాళపత్రాలవలె) 120, తునకలు 5 ఉన్నాయని వీటిలోని పాటలు తిరిగి లభించబడినాయని వీటి నాణ్యత దృష్ట్యా కొలతలు మార్చి ఉంటారని శ్రీ వేటూరి వారు ఊహించారు.[5] కొన్నిచోట్ల మినహాయింపులున్నా స్థూలంగా చెప్పాలంటే ఆధ్యాత్మ సంకీర్తనల రేకులపై 'అ' అను పేడి అక్షరం శృంగార సంకీర్తనల రేకుల్లో 'శ్రీ' అను అక్షరం లిఖించబడినది. చిన్నను రేకులపై 'ముద్ర' సరిగా ఉండడం వలన సరిపోయినదని, అన్నమయ్య - పెదతిరుమలాచార్యుల రేకుల మధ్య భేదాన్ని గుర్తించడం కష్టమైన పనిగా ఉందని అధ్యాత్మిక సంకీర్తనల పరిష్కర్త శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు పేర్కొన్నారు.[6] ఆయన 'రాగి రేకుల చరిత్ర' అను శీర్షికతో వానిని గురించిన వివరాలు, అందులో తాళ్ళపాక కవుల వారీగా రేకుల వివరణ, అధ్యాత్మ శృంగార లఘు కృతుల పట్టికను పత్రికలో పొందుపరచారు. దానిప్రకారం --

---

4. సంపుటము 22 పుట 10 గౌరిపెద్ది రామసుబ్బశర్మ 1975.

5. సంపుటము 4 పుట 8 , వేటూరి ప్రభాకరశాస్త్రి 1947.

6. సంపుటము 22 పుట 10, గౌరిపెద్ది రామసుబ్బశర్మ, 1975.

| | | |
|---|---|---|
| 1. | అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు<br>లఘు కృతులు ఉన్న రాగి రేకులు | 2531 సాధారణ రేకులు |
| 2. | కడియములు వేసినవి, వేయనివి<br>{పొ 2 అం. వె.16అం} | 36 రేకులు |
| 3. | శాసనములు వగైరాదులు కలిగి<br>కడియములు వేసినవి వేయనివి<br>{పొ.11 అం. వె. 8 అం.} | 10 రేకులు |
| 4. | తాళపత్ర ఆకృతిలోనివి<br>{పొ. 33 అం. వె 2 1/2 అం.}<br>{వే. ప్ర.శాస్త్రి గారి లెక్కలో 120} | 119 రేకులు |
| 5. | వేనితుంటలు. | 5 రేకులు |
| | మొత్తం రేకులు | 2,701 |

## 2.2 రాగిరేకులు - పరిష్కర్తలు :

రాగి రేకుల నుండి పుస్తక రూపంలోకి రావడానికి అనేక మంది పరిష్కర్తలు పాటుబడ్డారు. 1922 సం ॥ నుండే ఈ పని ప్రారంభమైనట్లు మనం గుర్తించవచ్చు. అయితే అప్పుడది వేగాన్ని గానీ, వెలుగును గానీ పొందలేదు. శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి గారు దేవస్థాన ఉద్యోగిగా ఈ పనిని ప్రారంభించారు.

తరువాత 1935 లో దేవస్థానంలో EPIGRAPHIST గా పనిచేసిన పండిత వి. విజయరాఘవాచార్యులు తాళ్ళపాక కవుల లఘు కృతులను మొదటి సంపుటముగాను, అధ్యాత్మ శృంగార సంకీర్తనలను II, III, సంపుటాలుగాను వరుసగా 1936, 1937 సం॥లలో ప్రచురించారు. అయితే వీటిలోంచి రాగి రేకుల వివరాలుగాని, క్రమంగాని లేకపోవడంతో మళ్ళీ ముద్రించారు. తరువాత శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు 1940లో దేవస్థానంలో ఉద్యోగిగా చేరి పరిష్కరణకు ఒరవడిని దిద్దారు. ఇంచు మించు అదే దారిలో సాగిన వారు శ్రీయుతులు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, ఉదయగిరి శ్రీనివాసాచార్యులు, పి.టి. జగన్నాథాచార్యులు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ , కామిసెట్టి శ్రీనివాసులు గార్లు.

వారు పరిష్కరించిన రాగి రేకుల వివరాలు, ఎవరు ఎన్ని రేకులు పరిష్కరించారు, మొదలైనవి తెలిపే పట్టిక ఈ విధంగా ఉంది. లభించిన రాగి రేకుల క్రమ సంఖ్య అ.సం.రేకులు 391, శృ.సం రేకులు 2002 వరకు ఉన్నాయి. కానీ లభించిన రేకులు అ.363 శృ. 1921. మధ్యలోని కొన్ని రేకులు పోయాయి . అధ్యాత్మ, శృంగార సంకీర్తనల రాగి రేకులకు వేరు వేరు క్రమ సంఖ్యలు ఇచ్చారు. రాగి రేకుల మొదటి రేకుపై ''స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౩౪౬ అగు నేటి క్రోధి సంవత్సర మందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారు యేండ్లకు తిరువేంగళనాథుడు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను , శాలివాహన శక వరుషంబున ౧౪౨౪ అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిర్యాణకు తిరువేంగళ నాథుని మీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనలు'' అను ప్రారంభం కనిపిస్తుంది.

''వలచిపై గొన రాదు ........

అన్నది మొదటి సంకీర్తన.

## 2.3 అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనలు

| సంపుటము | రాగిరేకుల సంఖ్య | లేనివి | పరిష్కర్త | వెలువడిన సం॥ | ఇతరములు | సంకీర్తనల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| Vol II | — | — | వి. విజయరాఘవాచార్య | 1936 | రాగిరేకుల వివరాలు ఇవ్వలేదు. § మొదటి వరుస రేకులు ఉన్నాయి. అంటే 1-80 లోపలివి. | 413 |
| Vol V | 1-10, 21-30, 37-50, 81-100 | 51-60, 71-77 } 17 | వేటూరి ప్రభాకరశాస్త్రి | 1950 | | 331 |
| Vol VI | 101 - 150 | 10 | ఉదయగిరి శ్రీనివాసాచార్యులు | 1951 | | 234 |
| Vol VII | 151 - 200 | - | రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ. ఉదయగిరి శ్రీనివాసాచార్యులు | 1951 | - | 285 |

| సంపుటములు | రాగిరేకుల సంఖ్య | లేనివి | పరిష్కర్త | వెలువడిన సం॥ | ఇతరములు | సంకీర్తనల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| Vol VIII | 200 - 250 | | ఉదయ శ్రీనివాసా చార్యులు. | 1952<br>15·4·52 | - | 289 |
| Vol IX | 250 - 300 | 300 1 | రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ. | 1952<br>18·6·52 | | 288 |
| Vol X | 300 - 350 | | రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ | 1952 | | 296 |
| Vol XI | 351 - 391<br>4 - 121 (సి·రే)<br>11-80 | | రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ | 1955 | (సాదా·రే·లోని సం· లుని·రే· లభించినవి 77, Vol II లోని సం·పునః పరిష్కరించి ముద్రనందినవి· | 236<br>77<br>173 |
| సం · 1 | 1 - 100 | | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ | 1980 | పునర్ముద్రణ | 506 |
| సం · 2 | 101 - 200 | 121-130/10 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ | 1981 | పునర్ముద్రణ | 519 |
| సం · 3 | 200 - 300 | 216 / 1 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ | 1986 | పునర్ముద్రణ | 583 |

## 2.4 అన్నమయ్య శృంగార సంకీర్తనలు

| సంపుటము | రాగిరేకుల సంఖ్య | లేనివి | సంకీర్తనల సంఖ్య | వెలువడిన సం॥ | పరిష్కర్త |
|---|---|---|---|---|---|
| 3 | రాగిరేకుల సంఖ్య ఇవ్వలేదు. | - | 664 | 1937 | వి. విజయరాఘవాచార్యులు |
| 4 | 31 - 60 | - | 179 | 1947 | వేటూరి ప్రభాకరశాస్త్రి |
| 12 | 1 - 30<br>61 - 95 | 19, 96-100 } 6 | 379 | 1956 | రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ |
| 13 | 101-200 | - | 596 | 1960 | రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ |
| 14 | 201-250 | -- | 300 | 1961 | రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ |
| 15 | 251-300 | -- | 300 | 1961 | ఉదయగిరి శ్రీనివాసాచార్యులు<br>రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ |
| 17 | 301-400 | -- | 600 | 1963 | ఉదయగిరి శ్రీనివాసాచార్యులు |
| 18 | 401-500 | 451-460<br>10 | 540 | 1964 | పి.టి.జగన్నాథం |

| సంపుటము | రాగిరేకుల సంఖ్య | లేనివి | సంకీర్తనల సంఖ్య | వెలువడిన సం॥ | పరిష్కర్త |
|---|---|---|---|---|---|
| 19 | 501 - 600 | 521-530 10 | 538 | 1965 | గౌరిపెద్ది రామసుబ్బశర్మ<br>రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ |
| 20 | 601 - 700 | -- | 600 | 1970 | రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ<br>గౌరిపెద్ది రామసుబ్బ శర్మ |
| 22 | 701 - 800 | 706 1 | 594 | 1975 | రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ<br>గౌరిపెద్ది రామసుబ్బశర్మ |
| 24 | 801 - 900 | 889 1 | - | 1977 | గౌరిపెద్ది రామసుబ్బశర్మ |
| 25 | 901 - 1000 | 912, 915 } 2 | 287 | 1977 | గౌరిపెద్ది రామసుబ్బశర్మ |

| సంపుటము | రాగిరేకుల సంఖ్య | లేనివి | సంకీర్తనల సంఖ్య | వెలువడిన సం॥ | పరిష్కర్తలు |
|---|---|---|---|---|---|
| 26 | 1001 - 1100 | - | 600 | 1979 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ |
| 27 | 1101 - 1200 | 1105, 1151-1160 - 11 | 534 | 1979 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ |
| 28 | 1201 - 1300 | 1271-1280 - 10 | 540 | 1980 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ |
| 29 | 1301 - 1400 | - | 600 | 1980 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ |
| 30 | 1401 - 1500 | - | 600 | 1983 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ |
| 31 | 1501 - 1600 | 1521 - 1530, 1581 - 1590 - 20 | 479 | 1984 | గౌరి పెద్ది రామసుబ్బశర్మ |
| 32 | 1601 - 1700 | - | 599 | 1992 | గౌరిపెద్ది రామసుబ్బ శర్మ<br>కామిసెట్టి శ్రీనివాసులు |
| 33 | 1701 - 1800 | - | - | - | శ్రీ గౌరిపెద్ది రామసుబ్బ శర్మ |
| 34 | 1801 - 1900 | - | - | - | గారిచే పరిష్కరింపబడి ముద్రణకు<br>సిద్ధముగా ఉన్నాయి. |
| 35 | 1901 - 2002 | - | - | - | {పి. 26 సం.3. 1986} |

తాళ్లపాక వారి రచనలు ఎన్నో సంవత్సరాలు చీకటి భండాగారాన పడి ఉన్నా పరిష్కరణ మాత్రం సద్విమర్శకుల చేతిమీదుగా సాగింది. శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రిగారు 1922 లో కొంత తాళపత్రములను తయారు చేసి ఉంచగా శిథిలమైనవి పోగా పండిత వి. విజయరాఘవాచార్యులు (1935 - 37) ఆ శోధిత ప్రతులను ముద్రణ రూపంలోకి తేసుకొచ్చారు. ఇది తొలి ప్రయత్నం.

## 2.5. వేటూరి ప్రభాకర శాస్త్రి గారు (1940 - 50)

శ్రీ ప్రభాకరశాస్త్రి గారు 1940 - 50 మధ్య కాలం తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగిగా పని చేశారు. ఈ కాలంలోనే శ్రీ శాస్త్రిగారు అన్నమాచార్య సంకీర్తనలను పరిష్కరించే బాధ్యతను వహించారు. శ్రీ శాస్త్రిగారు తిరుపతికి చేరిన తరువాత పాత పరిష్కరణను ఒక యజ్ఞంగా నిర్వహించి కళగా వెలువరించారు. 1. రంగనాథ రామాయణము (1942) 2. శ్రీ వేంకటేశ్వర వచనములు (1945) 3. అన్నమాచార్య సంకీర్తనలు 4,5 సంపుటాలు(1949) 4. అన్నమాచార్య చరిత్ర (1949) 5. ధనుర్విద్యావిలాసము 6. శృంగారామరుకము (1949) 7. ఆంధ్ర కామందకము (1950) 8. కాటమరాజు కథ (1980) సుభద్రా కళ్యాణము (1950) 10. పావులూరి మల్లన - సారసంగ్రహ గణితము (1950) వంటి ప్రాచీన గ్రంథాలను పరిష్కరించి ప్రకటించారు.[7] శ్రీ శాస్త్రి గారు పరిష్కరణలో పాటించిన పద్ధతులను వారి శిష్యులైన శ్రీ శేషగిరి రావు ఇలా వివరించారు.

---

7. పుట 55 శేషగిరి రావు, పేచిరాజు (1988)

''ఆయన పరిష్కరణలో కొన్ని నియమాలను పాటించారు.

1. మూలగ్రంథాన్ని నిర్ధారణ చేయటం.

2. ప్రక్షిప్త భాగాలను అనుబంధంలో ఇవ్వటం.

3. భిన్న ప్రతులతో సంప్రదించడం.

4. ప్రక్షిప్తాలను వేరుగా చూపడం వలన భావి పరిశోధకులకు అను శీలనానికి అవకాశం ఒసగటం.

5. ప్రతి పుట అడుగునా పాఠభేదాలతో మూలాను సరణాలొసగటం.

6. శబ్ద విశేషాలు, సంప్రదాయాలు తెలపటం''. [8]

ఇవేకాక తాళ్ళపాక వారి రచనలను వెలువరించేటప్పుడు భాషా పరమైన 'అవ్యాకరణ', 'అపశబ్దా'లుగా భావించే వాటికి ఉన్నవి ఉన్నట్లుగానే ముద్రించారు. వాటిని సంస్కరించలేదు. ఇది ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయం. ఇవే నియములను అందరు పరిష్కర్తలు తరువాతి కాలంలో పాటించారు.

2.6 రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ :

వేటూరి ప్రభాకర శాస్త్రిగారి అకాల మరణం తరువాత అప్పటి వరకు వారితో కలిసి పని చేసిన శ్రీ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులు ఆరు, ఏడు సంపుటాలను వెలువరించారు.

---

8. పుట 55 శేషగిరిరావు, పోచిరాజు (1988)

ఏడో సంపుటం ముద్రణ చివరి దశలో శ్రీ రాళ్ళపల్లి వారికి పరిష్కరణ బాధ్యత అప్పగించబడింది. వీరు పాఠ నిర్ణయం గురించి ఈ విధంగా తెలిపారు.

'' ౧౧ -వ సంపుట మందు వలె ఇందును సాధారణపు రేకులు ( సా -రే) నిడురేకులు (ని - రే), పెద్ద రేకులు (పె - రే), తంజావూరి సరస్వతీ భండారపు వ్రాత ప్రతి (తం - ప్ర), శ్రీ తాళ్ళపాక వేంకట శేషాచార్యులు వారింటి వ్రాత ప్రతి (తా. వేం.) - అన్వైదు మూలములను పోల్చి పాఠములను నిర్ణయించితిని. పాఠభేదములు (క్రింద సూచింప బడినవి''). [9]

ఈ విధంగా శ్రీ రాళ్ళపల్లి వారు పాఠ్య నిర్ణయానికి వారు అనుసరించిన విధానాన్ని తెలిపారు. అదే విధంగానే శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు కూడ నడిచారు.

## 2.7 శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ :

వీరు 1964 లో శ్రీ రాళ్ళపల్లి వారితో కలిసి ఒక సం|| పాటు పనిచేశారు. తరువాత కొంత కాలం పాటు పరిష్కరణ కార్యక్రమం సాగలేదు. తిరిగి ఈ కార్యక్రమం తి.తి.దే. నిర్వాహక సంఘాధ్యక్షులుగా శ్రీ చెలికాని అన్నారావుగారి రాకతో 1974 లో మొదలైంది. అప్పుడు పరిష్కరణ బాధ్యత శ్రీ గౌరిపెద్ది గారికి అప్పగించబడింది.

వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గార్ల గురించి విద్వల్లోకానికి అన్నీ తెలిసిన విషయాలే. గౌరిపెద్ది గారి గురించి చెప్పాలంటే రాళ్ళపల్లి వారి

---

9. పుట । అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, (1956).

మాటల్లో,

'' ఈ గొప్ప పనికి నాకు చేదోడు వాదోడుగా (తి.వి.వి.) వారు శ్రీ వేంకటేశ్వర సంస్కృత కళాశాల యందలి ఆంధ్ర - సంస్కృత - సాహిత్యోపాధ్యాయులగు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శిరోమణి - విద్వాన్ గారిని ఏర్పరచారు. నాయదృష్టము : శ్రీ శర్మగారు అష్టావధానము ఉభయ భాషలందును ఆశు కవిత, మంత్ర తంత్ర శాస్త్రములు ఆయుర్వేదము మున్నగు పలు విషయములలో పరినిష్ఠితులు, నిష్కల్మషమైన నిష్పక్షపాతమైన మేధ, ప్రామాణికమైన దృష్టి, ఆశ్చర్యమైన సంచార సంపత్తి గల వారు. ఈ పల్లెపట్టులందలి దేశి తెలుగు నుడికారములు చక్కగా నెరిగినవారు .....''[10]

సుమారు 15 వందల రాగి రేకులను పరిష్కరించిన శ్రీ గౌరిపెద్దివారు పరిష్కరణ గురించి చెప్పిన మాటలు వారికి పాఠపరిష్కరణమ్మీ గల సూక్ష్మ పరిశీలన, పరిష్కర్త బాధ్యతలను తెలుపుతాయి.

పరిష్కరణ గురించి సారంగధర చరిత్ర పీఠికలో శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు చెప్పిన ఈ మాటలను పేరు ఉటంకించారు. ''శివ కవులు గాని, వేంకట కవి గాని, భారత భాష యెఱుఁగని వారు కారు. ఎఱిగియు, తద్భిన్నముగా ప్రయోగ ములేల చేసిరనగా, వారు వ్యవహార సిద్ధ భాషా ప్రవర్తకులు. కాల క్రమమున భాషయు, దాని మర్యాదలును మారుచుండు ననియు, కవి యైనవాడు తన కాలమున

---

10. పుట 1 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి (1965).

వ్యవహార సిద్ధమైన భాషను యథోచితముగ నుపయోగించుననుట సంభావ్యమనియు, కావ్యములోని భాష వ్యవహారమున కెంత సరూపముగా ఉంటే, పఠితల కంత ఆనందదాయక మనియు భావించి, వారు భారతమున కెక్కని భాషను సంతరించియు, భారత కాలమునందలి నియమ బంధములను కొంత వరకు సడలించుయు వాడుకొన్నారు. అది యొక మార్గము. దానినే దేశి అంటారు. ఆ తత్త్వము తెలుగని పెద్దలు పరిష్కర్తలై, వారి ప్రయోగములు దుష్టములని, తమ ఇష్ట ప్రకారము ఆయా కవుల ప్రయోగములను మార్చి వేశారు. ముందటి కవుల ప్రయోగము లుండిననే గాని, భాషా పరిణామ చరిత్రను తెలిసికొనుటకు వెనుకటి వారి కాధారముండదు. కాబట్టి వాటిని మార్చకూడదు. అవి యట్లుండగా కవి యిప్పటి వాడుకున్న భాషను మార్చుటకు పరిష్కర్తకేయధికారము ? అట్లు మార్చుట 'లిటరరీ ఫోర్జరీ' అనిపించుకొనును''.[11] అన్న పిచ్చయ్య శాస్త్రి గారి భావాలతో ఏకీభవించిన శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు 'యథా లిఖితముగా ముద్రింపించుట యే ఉత్తమమని భావించారు. '' ఈ పద కవిత్వమున కవులే పనిబూని వ్యావహారిక పదములను వాడినారు. అవి వారి ఉద్దేశము, అభిమానము, వాక్కులకు సంబంధించినది''[12] కనుక ఈ పరిష్కర్తలు కవిహృదయము తెలిసి పరిష్కరించారు. రాగి రేకుల పాఠం - ముద్రిత పాఠం ఎక్కువ తేడా లేనిదిగా మనం గ్రహించవచ్చు. ఎక్కడైనా పాఠ భేదం ఉన్నా, మరీ తప్పుగా తోచినా 'పాదదీపిక'లు సూచించారు.

---

11. పుట 20 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1975.

12. పుట 19 రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1975.

3.పరిష్కర్తలు - పీఠికలు :

తాళ్ళపాక వారి రచనలను పరిష్కరించిన వారందరు ప్రతి సంపుటం వెలువరించేటప్పుడు ఏదో ఒక అంశాన్ని గూర్చిన చర్చ సాగించారు. వాటిలో అనేక విషయాలు దొర్లినాయి. వాటిని సంపుటాల క్రమంలో లఘు వివరణ ఇస్తారు.

సంపుటము I :

తాళ్ళపాక కవుల వివిధ నామములు, జాబితా [List of various names of Tallapakam Poets] వంశాను క్రమణిక [The Genealogy of The Tallapakam Poets] కవులు - రచనలు [The authors of the Various works] గురించిన పట్టికలు ఇచ్చారు.

సంపుటము II :

సంపుటము I లో ఇచ్చిన వివరాలే ఇందులోనూ పొందుపరచారు.

సంపుటము III :

సంపుటము I లో ఇచ్చిన వివరాలే పునర్ముద్రించారు.

సంపుటము IV :

ఇది ప్రభాకరశాస్త్రి గారికి మొదటి సంపుటం. పరిష్కరణ గురించిన

వివరాలు, రాగిరేకుల పరిమాణ వివరాలు, ముద్రణలో తొలి ప్రయత్నాలు వివరించారు.

సంపుటము V :

II వ సంపుటంలో కలగాపులగంగా ముద్రణ పొందిన సంకీర్తనలు ఈ సంపుటంలో సజావుగా ముద్రించిన తీరును శాస్త్రిగారు పేర్కొన్నారు.

సంపుటము VI :

క్రొత్తగా వెలుగు చూసిన సంకీర్తనల ప్రచారము, ఆదరణ గౌరవములు గురించి ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారు తెలిపారు.

సంపుటము VII :

అప్పుడే పరిష్కరణ బాధ్యత స్వీకరించిన రాళ్ళపల్లి వారి కృతజ్ఞతలు సంపుట పీఠికగా ఉంది.

సంపుటము VIII :

దీనిలో రెండు సంకీర్తనలు 126, 183 అన్నమయ్యవి కావని తత్ వంశ కర్తలవని చెప్పారు.

సంపుటము IX :

ఇందులోని 184 సంకీర్తనము అన్నమయ్యవి కాదని పుత్రపౌత్రులదని వివరించారు.

సంపుటము X :

(ఈ సంపుటము నాకు ఎక్కడను లభించ లేదు)

సంపుటము XI :

పాఠ పరిష్కరణకు సంపాదించిన ప్రతుల వివరాలు ఇచ్చారు.

సంపుటము XII :

రాగిరేకులపై లేఖనం గురించిన వ్యాఖ్య ఉంది.

సంపుటము XIII :

చిన్న ముందుమాట తప్ప మరేం లేదు.

సంపుటము XIV :

అప్పటి వరకు జరిగిన తాళ్ళపాక వారి రచనల ముద్రణా కార్యక్రమము, రాగి రేకుల అస్తవ్యస్త లభ్యముల గురించి వివరించారు.

సంపుటము XV :

తాళ్ళపాక వారి రచనలు ఇతర ప్రదేశములు - శాసనంలలో లభించిన వాటి గురించిన వివరాలు పొందుపరచారు.

సంపుటము XVI :

అన్నమయ్య - జీవిత చరిత్ర, గురువు, కవిత్వము, మహిమలు, పురందరదాసు తాళ్ళపాక వంశస్థులు - వారి రచనలు, వంశ వృక్షము, శిలాఫలకము యొక్క జెరాక్స్ ప్రతి - ఇచ్చారు.

సంపుటము XVII :

మంగళగిరిలోని శాసన వివరాలు, అన్నమయ్య కీర్తించిన వేల్పులు గురించి వివరించారు.

సంపుటము XVIII :

తాళ్ళపాక కవుల రచనల ముద్రణ ఆగిన కారణాలు, వారి భక్తి, భాషా సంబంధి విశేషాలు వివరించారు. కొన్ని పదములకు అర్థాలను కూడ ఇచ్చారు.

సంపుటము XIX :

చిన్నన్న - పద కర్త : పాటల స్వరముల లేఖన పద్ధతి, సంకుసాల నరసింహ కవి తాళ్ళపాక వాడా ? తిరుమలలో దివ్య ప్రబంధముల పారాయణము, అనుబంధంలో సందిగ్ధపద సమీక్ష ఇచ్చారు.

సంపుటము XX :

ప్రాచీనమైన తమిళ - ఇంగ్లీషు నిఘంటువు లభించిందని దాని సహాయం - సందిగ్ధ సమీక్షకు ఉపకరించిందని పేర్కొన్నారు.

సంపుటము 21 :

పెద తిరుమలాచార్యుల రచనల పరిష్కరణ, వారు వాడిన భాష - శ్రీరంగంలో లభించిన రాగిరేకులు - వాటి వివరాలు , తాళ్ళపాక వారి ఆధ్యాత్మ తత్త్వము, అన్నమయ్య పురందరదాసు - భాష జడ్కక్కరములు విఱుపులు - భావసామ్యము మొదలైన విషయాల గురించి చర్చించారు.

సంపుటము 22 :

రాగిరేకుల చరిత్ర, తాళ్ళపాక కవుల రాగిరేకుల వివరణము లఘు కృతుల రేకుల వివరణము. కవుల వారీగా రేకుల లెక్క. వ్రాతలు - ముద్రణలు, రాగి రేకులలోని - భాష, లిపి, లేఖనము - ల గురించి వ్రాశారు.

సంపుటము - 23 :

1. కొన్ని విశేష పద ప్రయోగములు 2. మారుమూల పదములు 3. లిపిరూపములు 4. రాగి రేకుల లిపి. అనుబంధంలో తాళ్ళపాక వారి శృంగార రస పోషణము. అన్నమయ్య - క్షేత్రయ్య నాయికా వర్ణనము, అన్నమయ్య అనుప్రాసలు, ఛందస్సు - వ్యాకరణము: పరుష సరళ అక్షర వ్యత్యయ రూపములు: అలర్మేల్మఙ్గై : అను అంశములను గురించి చర్చించారు.

సంపుటము - 24 :

అన్నమాచార్యునకి వ్యావహారిక భాషా వాదన గురించిన విపులమైన పీఠిక ఉంది.

సంపుటము - 25 :

ఈ సంపుటములో 1. అనుస్వారము 2. రాగిరేకుల వ్రాతలోకొన్ని విశేషములను గురించి చర్చించారు. అనుబంధంలో సందిగ్ధ పద సమీక్ష చేశారు.

సంపుటము - 26 :

'భక్తి, శృంగారము - అన్నమయ్య' అన్న అంశాన్ని పూర్వ పక్ష సిద్ధాంతాలతో చర్చించారు.

సంపుటము - 27 :

సమాసములు :- అన్నమయ్య భాషలోని సమాస నిర్మాణాల గురించి చర్చ సాగింది. అనుబంధంలో సందిగ్ధ పద సమీక్ష చేశారు.

సంపుటము - 28 :

కృత్తద్ధితముల గురించి, నామధాతువుల గురించి చర్చించారు. అనుబంధంలో సందిగ్ధపద సమీక్ష చేశారు.

సంపుటము - 29 :

అన్నమయ్య గుణాలంకార సరణిని గురించి చర్చించారు. సందిగ్ధ పదాలను సమీక్షించి అనుబంధంలో ఇచ్చారు.

సంపుటము - 30 :

అన్నమాచార్య శృంగార భండారము - అన్నమయ్య మనస్తత్త్వము అను అంశము సూచించారు.

సంపుటము - 31 :

భావ గాంభీర్యములు గల సంకీర్తనలను సవిమర్శకంగా చర్చించారు.

సంపుటము - 32 :

శ్రీ వేంకటేశముద్రాంకితములైన సంకీర్తనములు తిరుపతి రాగిరేకులలో లేనివి పదింటిని పొందుపరచారు. తాళ్ళపాక కవుల ప్రయోగాలకు ప్రత్యేక నిఘంటువు యొక్క అవసరాన్ని పేర్కొన్నారు. ఇతర సమాచారాలతో 55 పేజీల పీఠిక ఇది.

సంపుటము - 1 (పునర్ముద్రణ) :

పరిష్కర్త బాధ్యత, పరిశ్రమ, రాగిరేకుల గడిబిడి, అన్నమయ్య వేదాంతం - అద్వైత వాసన, నవ నరసింహులు, దశావతారాలు, శబ్ద - అర్థ - వ్యాకరణ చర్చ - నరసింహకవి ? - మొదలైన అంశాలు చర్చించారు.

సంపుటము - 2 (పునర్ముద్రణ) :

శరణాగతి - ప్రపత్తి - పంచ సంస్కారములు మొదలైన వైష్ణవ భక్తి అంశాలు చర్చించారు.

అన్నమయ్యలోని వైష్ణవము గురించి వివరించారు. ఇవేకాక సంపుటాల పరిష్కరణల పద్ధతి కూడ ఇచ్చారు.

## 4. సంకీర్తనలు - స్వరకల్పన :

''సారస నేత్రునిపై సంకీర్తనములు

సరసమ్మున దాళ్ళ సమ్ముఖముల్ గాఁగ''[13].

అని అన్నమాచార్యుల జీవిత చరిత్రములో చిన్నన్న పేర్కొన్నారు. తాళ్ళపాక వారి రచనలను ప్రచారం చేయడానికి దేవస్థానం వారు పూనుకున్నారు. దానిలో భాగంగా రాగాల పేర్లు మాత్రము సూచించి వదలిన సంకీర్తనలకు స్వరకల్పన చేయించారు. పాటల స్వరముల లేఖన పద్ధతిని వివరిస్తూ, శ్రీ రాళ్ళపల్లి వారు ''స్వర సాహిత్య లేఖనమును గూర్చిన నాయభిప్రాయమును కొంత యిక్కడ వివరింపవలసియున్నాను. పాట స్వరములను సరిగమపదని అను సంజ్ఞలచే గుర్తుగా వ్రాసిపెట్టుకొనుట చాలా ప్రాచీన సంప్రదాయమే. మరియు సహజముగా అవశ్యకమైన పద్ధతియే. 13వ శతాబ్దికి నిశ్శంక శార్ఙ్గదేవుఁడే తన సంగీత రత్నాకరమున ప్రాచీనమైన పాటలు కొన్ని సస్వరముగా నిలుపవేసినాడు. అది నాకు పరిచిత చరమైన విషయమే. కాని ఆ పద్ధతి, వేద ఋక్కుల వలె ప్రత్యక్షరమునకును నియతమై వ్యాకరణ నిబద్ధమైన స్వర సంయోజనముగల్గి, మార్పులకే మాత్రమును అవకాశమియ్యరాదని నియమింపబడిన గీతముల విషయమున మాత్రమే కొంత కాలము వ్యాప్తిలో నుండినది.

---

13. పుట 45 : రామసుబ్బశర్మ, గౌరిపెద్ది 1978.

సంగీత రత్నాకరమున షి పాటలు బ్రహ్మ చేసిన శివస్తుతులని వానిని మార్చుట వేద స్వరములను మార్చినట్లే పాప హేతువు అగునని శాసింపబడినది. అది మార్గ సంగీత విధానము.... సాహిత్య ప్రధానమ్మై, అర్థ భావోద్రేకములకు తగినట్లు, స్వరములను లొంగ దీసి పాడవలసిన కీర్తనలు - పద వర్ణములు మొదలైనవి. వినువారి నాకర్షించుటకు వివిధ రక మార్గములు కల్పించి పాడ వలసినవి. నేటి పాతముగానే ఇంకను సాగవలసియున్నవి." [14]

సంగీత చరిత్రను గమనించినట్లయితే 'ప్రబంధము' అను పదం 7వ శతాబ్దిలోని మాతంగముని వ్రాసిన బృహద్దేశిలో కనిపిస్తుంది. 12వ శతాబ్దికి చెందిన శారంగదేవుని సంగీత రత్నాకరంలో మళ్ళీ మనకీ పదం కనిపిస్తుంది. 260 రకాల ప్రబంధాలను గురించి వాటి సూక్ష్మ భేదాలతో సహా వివరించబడింది. ఇక్కడ ప్రబంధం అంటే 'ప్రబంధ్యేతి ప్రబంధః'

అని నిర్వచించారు. అన్నమయ్య కాలానికి స్వరరచన ఉన్న కూడ తన ప్రచారానికి అనువు కోసం అతడు దాన్ని నిర్దేశించ లేదని ఊహించవచ్చు. సంగీత సాహిత్య నృత్య కళల ముప్పిరిని భక్తికి అనుశీలించిన అన్నమయ్య భక్తి ప్రచారం కోసం కష్టమైన శాస్త్రీయ సంగీతాన్ని ఉద్దేశ పూర్వకంగానే తీసుకోలేదని ఊహించవచ్చు. 'పాడుకోవడానికి' స్వాతంత్ర్యం కూడ ఇచ్చినట్లు మనం భావించవచ్చు. తరువాత కాలంలోనే ముఖ్యంగా త్యాగయ్య కాలం (17 వ శతాబ్దం నుండే ''సంగతులు'' వేయడం కూడ ప్రాముఖ్యాన్ని పొందింది.

---

14. పుట 8, అనంత కృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1965.

15. పుట 147. హరిహరన్, యమ్, 1988.

అయితే ఇప్పటి అవసరాలను, సందర్భాలను గమనించినట్లైతే స్వరకల్పన అనివార్యమైంది. ప్రస్తుతం వినిపిస్తున్న విధంగా చెప్పాలంటే , శాస్త్రీయం, పాక్షిక - శాస్త్రీయము అన్న రెండు విభాగాలలోనూ తాళ్ళపాక వారి సంకీర్తనలు మనకు వినిపిస్తున్నాయి. తాళ్ళపాక వారి రచనలకు స్వర కల్పన చేసిన వారిలో ప్రధానంగా శ్రీయుతులు రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, నేదునూరి కృష్ణమూర్తి, వేంకట నారాయణాచార్యులు, మంచాళ జగన్నాథరావుగార్లు. ముఖ్యులు.

| స్వరకల్పన కర్త | సంవత్సరము | సంకీర్తనల సంఖ్య | గ్రంథంపేరు |
|---|---|---|---|
| 1. రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ | 1952 | 54 | తాళ్ళపాక పాటలు (స్వరసహితము) |
| 2. తిరుమల నల్లాన్ చక్రవర్తి వేంకటనారాయణాచార్యులు | 1960 | 108 | అన్నమాచార్య సంకీర్తన స్వరకుసు - మాంజలి. |
| 3. రాళ్ళపల్లి మరియు నేదునూరి | 1976 | 30 | తాళ్ళపాక అన్నమయ్య పాటలు. |
| 4. మంచాళ జగన్నాథరావు | 1980 | 151 | అన్నమాచార్యుల |
| మంచాళ జగన్నాథరావు | 1980 | 160 | అధ్యాత్మ శృంగార |
| మంచాళ జగన్నాథరావు | 1980 | 167 | సంకీర్తనలు 1,2,3. |
| 5. నేదునూరి కృష్ణమూర్తి | 1994 | 30 | అన్నమయ్య పద సౌరభం. |

రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గారు :

పండిత పరిశోధక విమర్శకులేకాక సంగీతజ్ఞులు కూడ అయిన శ్రీ శర్మగారు రాగి రేకుల నుండి సంకీర్తనలను పరిష్కరించి ప్రకటించడమే కాక, స్వర కల్పన కూడ చేశారు. వీరు స్వర పరచి ప్రకటించిన ''తాళ్ళపాక పాటలు'' లోని వీరి ఉపోద్ఘాతం విలువైనది.

తాళ్ళపాక వారి రచనలలో రాగం పేరు మాత్రమే పేర్కొనబడింది. స్వరకల్పన లేదు. సాహిత్యమే శ్రుత పాఠంగా నేర్చుకొను ఆనాటి సంప్రదాయంలో గానకళను గురించి ప్రత్యేకించి చెప్పవలసింది లేదు. లేఖనమన్నది కేవలం చిహ్నంగా మాత్రమే ఉపయోగించుకున్నారు. శిష్యప్రశిష్యుల పరంపర ద్వారానే ఈ సంప్రదాయం నడుస్తున్నది. తాళ్ళపాక వారి పాటల స్వరాలను గురించి చెబుతూ శ్రీ రాళ్ళపల్లి వారు

> ''ఇక ఈ తాళ్ళపాక వారి పాటలు పాడు పరిపాటియే కారణముల చేతనైనానేమి, చాలా నాళ్ళ క్రిందనే క్షీణించినది. దక్షిణ దేశ మందలి నిత్యభజన క్రమములో సంప్రదాయముగా 'దేవేశగణారాధిత', 'నారాయణతే నమోనమో' అను నిట్టి తాళ్ళపాక వారి పాటలొకటి రెండు పాడు పద్ధతి నేటికిని కలదని విన్నానుగాని వేనెఱుగను. తాళ్ళపాక వంశీయులలో కూడ ఆ పాటల పద్ధతిని నిలుపుకొన్న వారు నాకు గానరాలేదు''. 16.

అని పంపరను గూర్చి స్పష్టీకరించారు. ఏ సంగీత గ్రంథంలోను తాళ్ళపాక వారి గురించి వ్రాయలేదు. శ్రీ సుబ్బరామ దీక్షితులు తన 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని' లో ఒకటి 'ప్రథమాభ్యాస పుస్తకము'లో, ఒక సంకీర్తనను పేర్కొన్నారని అవి రాగిరేకులో కానరాలేదని

'శేషగిరిపాద' అనుది మాత్ర వేం.శే. వ్రాత ప్రతిలో ఈషత్పాఠ భేదంతో ఉన్నదని ఆ పీఠికలోనే శ్రీ రాళ్ళపల్లి వారు తెలిపారు.

ఇంకా అనేక విశేషాలు గల ఈ పీఠికతో తాళ్ళపాక పాటలు (1952) తాళ్ళపాక అన్నమయ్య పాటలు (1976) అను రెండు స్వర కల్పిత సంకలనాలు రచించారు. రెండవ పుస్తకంలో వీరి 15 సంకీర్తనలతో పాటు శ్రీ నేదునూరి గారి 15 సంకీర్తనలు ఉన్నాయి.

సంకీర్తన పూర్తి పాఠం, లఘుటీక, తాత్పర్యము, స్వర కల్పన. ఈ విధంగా ప్రతి సంకీర్తనకు ఇచ్చారు. రాళ్ళపల్లి వారు రాగిరేకులలోని రాగాలనే వాడగా, నేదునూరి గారు కొన్నింటికి కొత్త రాగాలలో స్వరకల్పన చేశారు.

వేంకట నారాయణా చార్యులు :

1960 లో వీరు స్వరపరిచారు. ''ఇప్పటి కాలమును బట్టి నాద ప్రధానముగా స్వరపరిచిన గాని గానమున కమువుగా నుండవు.[17] అని నాద ప్రాధాన్యతనిచ్చి స్వరకల్పన చేశారు.

మంచాళ జగన్నాథ రావుగారు :

వీరి గ్రంథం పీఠికలో తాళ్ళపాక వారి చరిత్ర సంగీత ప్రశస్తి, వాగ్గేయకారులలో అన్నమయ్య స్థానం అను అంశాలు చోటు చేసుకున్నాయి.

---

17. పుట 2 వేంకట నారాయణాచార్యులు, నల్గొన్ 1960.

ప్రతి సంకీర్తనకు అవతారిక, పాఠం, స్వరకల్పనతో పూర్తి పాఠం అను మూడు భాగాలున్నాయి. అవతారికలో సంకీర్తన సందర్భాన్ని లేకపాటలోని అర్థాన్ని ఊహించి సూచించారు.

<u>నేదునూరి కృష్ణమూర్తి గారు</u> :

1976 లో రాళ్ళపల్లి వారితో కలిసి 'తాళ్ళపాక అన్నమయ్య పాటలు' అను సంకలనంలో 15 సంకీర్తనలకు తొలిగా స్వరకల్పన చేశారు. రాగిరేకులోని రాగాలను మార్చడానికి సాహసించానని చెబుతూ "ఈ పాటలలోని సాహిత్య భావాన్ని అనుభవించినప్పుడు స్ఫురించిన రాగాలలో వర్ణమెట్లను ఏర్పరచాను"[8] అని అన్నారు. వారి ధ్యేయం, అన్నమయ్య ధ్యేయం ఒక్కటే అని చెప్పవచ్చు. దీనిలో నేదునూరిగారు రేకులలో సూచించిన రాగాలలో స్వర పరచలేదు. (ఒక్క నాలుగైదు తప్ప) అయితే రాగిరేకులలో సూచించిన రాగం పేరు పేర్కొన్నారు. తాము స్వరపరిచినవి పూర్తి పాఠంలో ఇచ్చారు.

పాట మొదలు (సంపుటిలో సంకీర్తన సంఖ్య) తాళంపేరు, రేకులో రాగం పేరు, సంకీర్తన పూర్తి సారం. తరువాత స్వరకల్పనతో సంకీర్తన ఈ పద్ధతిలో అన్ని సంకీర్తనలను ఇచ్చారు.

అయితే రేకులలో సూచించిన కొన్ని రాగాలు ప్రస్తుతం వాడుకలో లేవు. అయితే అది రాగమా, లేక రాగం పేరు మార్పును పొందిందా అన్నది తెలుసు కోవడానికి సరైన ఆధారాలు కూడ లేవు.

---

8. పుట - 1 అనంత కృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1976.

రాళ్ళపల్లి వారే సంకీర్తనలలో సంగీత ప్రాధాన్యాన్ని వివరిస్తూ ''మొత్తము మీద తాళ్ళపాక వారి రచనలు అర్థభావ ప్రధానములైనవి. త్యాగరాజు దీక్షితాదుల వాని వలె నాద రచనా ప్రధానములు కావు కనుక గాయకులు ఆ దృష్టిలో సాధించి పాడిరేనా తప్పక సభ్యుల నాకర్షింప గలరని నా నమ్మిక'' 19. అన్నారు.

పుస్తక రూపంలో వెలువడిన పై స్వర కల్పన కర్తలేకాక క్యాసెట్ల రూపంలోను, యల్.పి. లుగాను కచేరీల లోనూ అనేక మంది సంగీతజ్ఞులు అనేక సంకీర్తనలకు స్వర కల్పన చేశారు. శ్రీ పినాక పాణిగారు, బాలకృష్ణ ప్రసాదు గారు మొదలైన వారున్నారు.

## 5. తాళ్ళపాక వారి రచనలపై జరిగిన పరిశోధన :

తాళ్ళపాక వారి రచనలు ఇంకా సంపూర్ణంగా రాగిరేకుల నుండి పుస్తక రూపంలోకి రాకమునుపే వారి సాహిత్యంపై అనేక కోణాలలో పరిశోధనలు జరిగాయి. పరిష్కరణలో భాగంపంచుకొని పరిశోధన చేసిన పరిష్కర్తలు వారి పీఠికల ద్వారా ముందు పుటలలో వివరించబడింది. వారుకాక, సాహిత్య చరిత్రకారులు, విశ్వ విద్యాలయాలలోని పరిశోధక విద్యార్థులు, అనేక మంది ప్రముఖ పండితులు అన్నమయ్య, తత్ వంశకర్తల రచనలపై వ్యాసాలను, పుస్తకాలను, సిద్ధాంతాలను వెలువరించారు.

---

19. పుట 18 అనంతకృష్ణ శర్మ, రాళ్ళపల్లి, 1976.

అన్నమయ్య వాఙ్మయ సూచికను తయారు చేస్తున్నట్టు డా॥సి. గోపిందరాజు గారు [20]. పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య సర్వోత్తమ రావు గారు డా॥ సి. గోపిందరాజుగారు కలిసి ఈ సూచికను తయారు చేస్తున్నారని ఇంకా పూర్తి కాలేదని తెలిసింది.

తెలుగు సా హిత్య చరిత్ర కారులలో అన్నమయ్యను గురించి వ్రాసిన వారు శ్రీయుతులు ఆరుద్ర గారు సమగ్రాంధ్ర సాహిత్యం ౬లో 14.... 169 పుటలలో వివరించారు.

నాగయ్యగారు తమ అధ్యయనంలో భాగంగా వీరి సాహిత్యాని సమీక్షించారు. ఇక ప్రత్యేకంగా అన్నమయ్యపై వెలువడిన గ్రంథాలు కొన్ని ఉన్నాయి. అవి,

<u>తాళ్ళపాక వారి పలుకుబళ్ళు :</u>

దీనిని సంకలనం చేసిన వారు శ్రీమతి రామలక్ష్మి ఆరుద్ర (1971) గారు. అప్పటి వరకు వచ్చిన 18 సంపుటాలలోని తాళ్ళపాక కవుల పలుకుబళ్ళు, పదప్రయోగాలు, సామెతలు, జాతీయాలకు సూచికలను అకారాది క్రమంలో సూచించారు. మొత్తం పదివేల పై చిలుకు ఆరోపాలున్నాయి. శ్రీ రాళ్ళపల్లి గారి 'ప్రస్తావన' తో రచయిత్రి 'మనవి మాటల' తో 1971లో ఆరుద్రగారి ప్రేరణతో వెలువడినది. అనుబంధంలో ఆర్చన, అస్త్రాలు, ఓడిన వారి విధులు ధనమానం - కొలమానం, వంటకాలు, వాద్యాలు,

---

20. పుట 8 తెలుగు విద్యార్థి, డా॥ గోపిందరాజు, సి, 1994.

స్త్రీ పర్యాయపదాలు మొదలైన మున్నూమూడు అంశాలుగా వర్గీకరించిన పదాలను పొందుపరచారు. తాళ్ళపాక వారి సాహిత్యాన్ని చదవాలను కునే వారికి అనేక రకాలుగా ఉపయోగపడే అవసరమైన పుస్తకం.

<u>తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు (1974) :</u>

శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు (1974) తిరుపతికి సంబంధించిన స్థల చరిత్ర, స్థల మాహాత్మ్య కావ్యాలు, తాళ్ళపాక వంశజులు - వారి సమకాలీన రాజుల చరిత్ర, తాళ్ళపాక కవులందరి రచనలు, తత్సన్నిహితుల కృతులు మొదలైన వాటిపై సమగ్రమైన పరిశోధనలో ఈ గ్రంథం వెలువరించారు. వీరిదే

<u>తాళ్ళపాక కవుల పదకవితలు - భాషా ప్రయోగ విశేషాలు (1976)</u>

సంకీర్తన వాఙ్మయము, అన్నమయ్య - భక్తి, ఆళ్వారులతో ఉన్న సంబంధము, తిరుపతి - పరిసర క్షేత్రాలు, ఆలయ మర్యాదలను గూర్చి పూర్తి వివరాలు ఇచ్చారు. తాళ్ళపాక వారు అర్పించిన అగ్రహారములు, సరిహద్దు శిలలు ఆధారంగా 35 ఊర్లను నేటి పేర్లతో నిరూపించారు. సందర్శించి కీర్తించిన వేలుపులు పేర్కొన్నారు.

ఆ కాలంలో జానపదంలో ఉన్న రకరకాలైన పాటలు - జాజరలు, ఏలలు, అల్లునేరళ్ళు, దంపుళ్ళు, లాలిపాటలు మొదలైన వాటి 'మాదిరి' లలో ఉన్న తాళ్ళపాక వారి పాటలను సోదాహరణగా చూపించారు. బాల వ్యాకరణానికి లొంగని వ్యాకరణాంశాలను గురించి చర్చించారు. నానుళ్ళు, పలుకుబళ్ళు, మూలరూపాలను, కొన్నింటికి

అర్థాలను అందించారు.    అన్యదేశ్య పదాలు, పద బంధాలు, జాతీయాలు, పద్యికలు, అపూర్వ పద ప్రయోగాలు (190) వీటికి అర్థాలు సూచించారు.

వీరి వాఙ్మయమున ప్రతిబింబించిన రాజకీయ మత సాంఘిక పరిస్థితులను సమన్వయించారు.

<u>తాళ్ళపాక కవుల సాహిత్య సేవ (1979) :</u>

- డా. ఏ విద్యావతి.

తాళ్ళపాక కవుల పరిచయం - కావ్యాల కర్తృత్వ నిర్ణయం వారి ప్రక్రియా వైవిధ్యం, తెలుగులో వెలువడిన పదకవిత్వము గురించి చర్చించారు.    పిదప తాళ్ళపాక వారి సంకీర్తనలలోని అనేక ముఖ్య అంశాలను, వస్తుతత్త్వము, అలంకారికత, రసపోషణ, వర్ణనకౌశలము, సామాజిక జీవిత చిత్రణము, మనస్తత్త్వ పరిశీలనము, లోకోక్తులు సామెతలు ఇతర కవులలో సాదృశ్యముల గురించి చర్చించారు.

ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయం, తెలుగుశాఖకు సమర్పించిన సిద్ధాంత వ్యాసం యొక్క ప్రచురణ రూపం.

<u>అన్నమయ్య : (1983)</u>

- డా।। ముట్నూరి సంగమేశం.

ముక్తకశైలిలో వ్రాయబడిన సంకీర్తనలకు ప్రసంగ సాపేక్షమ్మె ఉన్నాయను విషయాన్ని పరిశీలించి నారు.  ''పురాణ కథలు, అవతార లీలలు మున్నగు వాటికి ప్రసంగము

లూహించుట కొంత సుకరముగానే, శృంగార లీలా వర్ణనములో అది కూడ కొంత క్లిష్టముగానే కన్పించును'' అన్నారు. ఇక్కడ 'ప్రసంగము' అంటే బహుశ 'సందర్భము' కావచ్చు. కానీ వీరు ఒక్క సంకీర్తనకు కూడ సందర్భమును ఊహించి వ్రాయలేదు. పై సూచనను మాత్రము చేసి వదిలివేశారు. అన్నమయ్య బాలకృష్ణుని లీలా వర్ణనను వివరించారు. శృంగార వర్ణనంలో సంయోగ లీలా వర్ణనము, మాన వర్ణనము, వియోగ వర్ణనము గురించి సోదాహరణముగా వ్యాఖ్యానించారు. ఇది యువభారతి వారి ప్రచురణ.

<u>తాళ్ళపాక అన్నమాచార్యుల పదకవితల్లోని అలంకారాల పరిశీలన : (1983)</u>

- కేసర్ల వాణి.

'ఒకే భావాన్ని అధ్యాత్మ శృంగార తత్త్వంలో రచించిన కీర్తనలెన్నో ఉన్నాయి' అని పేర్కొంటూ ''ఉత్తమ కావ్యాల్లోని అర్థాలంకారాలకున్నంత విస్తృతి శబ్దాలంకారాలకుండదు. కాని పద కవితల్లో, శబ్దాలంకారాలకే ప్రాధాన్యం. పదాలు పామరజనానికి ఉద్దేశించబడినవి. పద కవితల్ని కూడ ఉత్తమ కావ్య లక్షణాన్వితంగా తీర్చిదిద్దిన అన్నమయ్య పండిత పామరుల్ని దృష్టిలో పెట్టుకొని పదాల్లో అర్థాలంకారాల్ని ఎంత విస్తృతంగా వాడాడో అదే విధంగా శబ్దాలంకారాల్ని వాడాడు. నాద ప్రధానమైన సంగీతాన్ని మేళవించి భక్త్యావేశాన్ని పెంపొందింప జేయడానికి భజన పద్ధతిలో అనేక వందల కీర్తనల్ని వ్రాసాడు''. అంటూ అలంకారాల స్వరూప స్వభావాలు - వాటి అనుశీలన - వస్తు పరిశీలన అన్న అంశాల గురించి చర్చించారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ తెలుగుశాఖకు సమర్పించిన సిద్ధాంత వ్యాసం.

అన్నమాచార్యుల సంకీర్తనలు - స్త్రీ సంబంధి పాటలు :

- ఎస్. సుగుణ (1986)

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో ఎం.ఫిల్. కొరకు రచించిన సిద్ధాంత వ్యాసము. ముద్రణను పొందినది. ప్రధానంగా ఐదు ప్రకరణాలను కలిగిన గ్రంథం. అన్నమాచార్యుల జీవితము - రచనలు, పదకవిత - అన్నమాచార్యుల స్థానము, స్త్రీ సంబంధ పాటలు వర్గీకరణము - పరిచయము, స్త్రీ సంబంధి పాటలు నిశిత పరిశీలన, - సంగీతము అను అంశాలు వివరించబడ్డాయి.

అన్నమాచార్య - ప్రముఖ వాగ్గేయ కారులు - తులనాత్మక పరిశీలన : (1992)

- ఆచార్య. ఎన్. గంగప్ప.

1983 - 85 సంవత్సరములలో కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ సీనియర్ ఫెలోషిప్‌ను ప్రధానం చేసిన సిద్ధాంత గ్రంథం.

తాళ్ళపాక అన్నమాచార్యులను ప్రధానంగా చేసుకొని తెలుగు, కన్నడ, మరాఠీ, బెంగాలీ, హిందీ, తమిళం, సంస్కృత భాషలలోని ఇతర వాగ్గేయకారులతో సలిపిన తులనాత్మక పరిశీలన. శృంగారం, భక్తి, మధురభక్తి, ఆధ్యాత్మికత, మొదలైన అంశాలపైన భావ సామ్యతపైన పరిశీలన జరిపారు.

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో అన్నమయ్యపైన అనేక సిద్ధాంత గ్రంథాలు వెలువడినాయి. వివిధ విశ్వవిద్యాలయాలలో నాకు దొరికినంత వరకు వాటి వివరాలను పొందుపరుస్తున్నాను.

| పరిశోధకులు | సంవత్సరము | పరిశోధనాంశం | విశ్వవిద్యాలయం. |
|---|---|---|---|
| కె. వాణి | 1982 | తాళ్ళపాక అన్నమాచార్యుల పద కవితల్లోని అలంకారాల పరిశీలన. | శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం |
| వై. సూర్యకాంతం | 1983 | తాళ్ళపాక పెదతిరుమలాచార్యుల కృతులు - ఒక పరిశీలన | ,, |
| సి. రమణయ్య | 1983 | తాళ్ళపాక చిన్నన్న కృతులు ఒక పరిశీలన | ,, |
| పి. లీలావతమ్మ | 1984 | అన్నమయ్య సంకీర్తనలలో జానపద గేయ ఫణితులు. | ,, |
| సి. గోవిందరాజు | 1985 | తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు - ఒక పరిశీలన | ,, |
| జె. మునిరత్నం | 1986 | అన్నమాచార్య - ఆళ్వారులు - తులనాత్మక పరిశీలన | ,, |
| డి. శివప్ప | 1988 | అన్నమాచార్య సంకీర్తనల్లో తెలుగు నాడు | ,, |

| పరిశోధకులు | సంవత్సరం | పరిశోధనాంశం | విశ్వవిద్యాలయం |
|---|---|---|---|
| జి. ఉమాదేవి | 1989 | తాళ్ళపాక సాహిత్యంలో కవి సమయాలు | శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం. |
| పి. పార్వతీదేవి | 1990 | అన్నమయ్య సంకీర్తనలు నాయికానాయకతత్త్వం | ,, |
| ఎ. ఇంద్రాణి | 1991 | తాళ్ళపాక అన్నమయ్య వైదుష్యం - ఒక పరిశీలన | ,, |
| టి. శ్రీరాములు | 1993 | తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలో గ్రామీణ జీవనం | ,, |
| యమ్. శ్రీహరి (యమ్. ఫిల్) | 1981 | అన్నమాచార్య బాలకృష్ణ సంకీర్తనలు - ఒక పరిశీలన | ,, |
| జి. ఉమాదేవి (యమ్. ఫిల్) | 1986 | తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో కవి సమయాలు - ఒక పరిశీలన | ,, |
| కె. రామాంజనేయులు (యం. ఫిల్) | 1991 | తాళ్ళపాక అన్నమయ్య చెళ్ళపిళ్ళ రాయ చరిత్ర - ఒక పరిశీలన. | ,, |

# ఉపయుక్తగ్రంథసూచి

## ఉపయుక్త గ్రంథసూచి

**(అ) ఆధారగ్రంథాలు:-**

తాళ్ళపాక అన్నమాచార్యుల ఆధ్యాత్మిక/శృంగార సంకీర్తనల సంపుటముల సూచి :

1. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, మరియు శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి, 1951, ఆధ్యాత్మికసంకీర్తనలు - సంపుటం VII, తి.తి.దే., తిరుపతి.

2. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1955, ఆధ్యాత్మిక సంకీర్తనలు - సంపుటం - 11, శ్రీ వేంకటేశ్వరా ఓరియంటల్ ఇన్స్టిట్యూట్, తిరుపతి.

3. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1956, శృంగార సంకీర్తనలు : సంపుటం - 12, శ్రీ వేంకటేశ్వరా ఓరియంటల్ ఇన్స్టిట్యూట్, తిరుపతి.

4. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1960, శృంగార సంకీర్తనలు : సంపుటం - 13, తి.తి.దే., తిరుపతి.

5. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1961, శృంగార సంకీర్తనలు - సంపుటం - 14, తి.తి.దే., తిరుపతి.

6. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1965, శృంగార సంకీర్తనలు : సంపుటం, 19, తి.తి.దే., తిరుపతి.

7. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1970, శృంగార సంకీర్తనలు : సంపుటం - 20, తి.తి.దే., తిరుపతి.

8. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి, 1975, శృంగార సంకీర్తనలు : సంపుటం - 22, తి.తి.దే., తిరుపతి.

9. జగన్నాథరావు, పి.టి., 1964, శృంగార సంకీర్తనలు : సంపుటం - 18, తి.తి.దే., తిరుపతి.

10. జగన్నాథరావు, పి.టి., 1975, శృంగార సంకీర్తనలు : సంపుటం - 21, మూలరచన : పెద తిరుమలాచార్యులు, తాళ్ళపాక, తి.తి.దే., తిరుపతి.

11. జగన్నాథరావు, పి.టి., 1976, శృంగార సంకీర్తనలు : సంపుటం - 23, మూలరచన : పెదతిరుమలాచార్యులు : తి.తి.దే., తిరుపతి.

12. ప్రభాకరశాస్త్రి, వేటూరి, 1947, శృంగార సంకీర్తనలు : సంపుటం - IV, శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్, తిరుపతి.

13. ప్రభాకరశాస్త్రి, వేటూరి, 1950, ఆధ్యాత్మిక సంకీర్తనలు : సంపుటం - V, శ్రీ వేంకటేశ్వరా ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్, తిరుపతి.

14. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977, శృంగార సంకీర్తనలు : సంపుటం - 24, తి.తి.దే., తిరుపతి.

15. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977, శృంగార సంకీర్తనలు : సంపుటం - 24, తి.తి.దే., తిరుపతి.

16. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1977, శృంగార సంకీర్తనలు : సంపుటం - 25, తి.తి.దే., తిరుపతి.

17. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1979, శృంగార సంకీర్తనలు : సంపుటం - 26, తి.తి.దే., తిరుపతి.

18. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1979, శృంగార సంకీర్తనలు : సంపుటం - 27, తి.తి.దే., తిరుపతి.

19. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980, శృంగార సంకీర్తనలు : సంపుటం - 28, తి.తి.దే., తిరుపతి.

20. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980, శృంగార సంకీర్తనలు : సంపుటం - 29, తి.తి.దే., తిరుపతి.

21. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1980, అధ్యాత్మిక సంకీర్తనలు : సంపుటం - 1, తి.తి.దే., తిరుపతి.

22. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1981, అధ్యాత్మిక సంకీర్తనలు : సంపుటం - 2, తి.తి.దే., తిరుపతి.

23. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది., 1983, శృంగార సంకీర్తనలు : సంపుటం - 30,
తి.తి.దే., తిరుపతి.

24. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది., 1984, శృంగార సంకీర్తనలు : సంపుటం - 31,
తి.తి.దే., తిరుపతి.

25. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది., 1986, ఆధ్యాత్మిక సంకీర్తనలు : సంపుటం, 3,
తి.తి.దే., తిరుపతి.

26. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది., 1992, శృంగార సంకీర్తనలు : సంపుటం - 32,
తి.తి.దే., తిరుపతి.

27. విజయరాఘవాచార్య, వి., 1935, తాళ్ళపాకవారి లఘుకృతులు,
సంపుటం - 1, తి.తి.దే., మద్రాసు.

28. విజయరాఘవాచార్య, వి., 1936, ఆధ్యాత్మిక సంకీర్తనలు : సంపుటం - 2,
తి.తి.దే., మద్రాసు.

29. విజయరాఘవాచార్య, వి., 1937, శృంగార సంకీర్తనలు : సంపుటం - 3,
తి.తి.దే., మద్రాసు.

30. శ్రీనివాసాచార్యులు, యు., 1951, ఆధ్యాత్మిక సంకీర్తనలు : సంపుటం - 4, శ్రీవేంకటేశ్వర ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్, తిరుపతి.

31. శ్రీనివాసాచార్యులు, ఎ.వి., 1952, శృంగార సంకీర్తనలు : సంపుటం - 8, తి.తి.దే., తిరుపతి.

32. శ్రీనివాసాచార్యులు, ఎ.వి., 1961, శృంగార సంకీర్తనలు : సంపుటం - 15, తి.తి.దే, తిరుపతి.

33. శ్రీనివాసాచార్యులు, ఎ.వి., 1962, ఆధ్యాత్మిక. శృంగార సంకీర్తనలు : సంపుటం - 16, మూలరచన : చినతిరుమలాచార్యులు, తాళ్ళపాక, తి.తి.దే., తిరుపతి.

34. శ్రీనివాసాచార్యులు, ఎ.వి., 1963, శృంగార సంకీర్తనలు : సంపుటం - 17, తి.తి.దే., తిరుపతి.

...

<u>(ఆ) అదనపు గ్రంథసూచి:-</u> <u>తెలుగు.</u>


1. ఆనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి మరియు కృష్ణమూర్తి, నేదునూరి, 1976, తాళ్ళపాక అన్నమయ్య పాటలు, తి.తి.దే., తిరుపతి.

2. ఆనందమూర్తి, వేటూరి, 1963, అలభ్యమగు అన్నమాచార్య రామాయణమ్, ఏప్రియల్, 1963, భారతి.

3. ఆనందమూర్తి, వేటూరి, 1974, తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు.

4. ఆనందమూర్తి, వేటూరి, 1976, తాళ్ళపాక కవుల పద కవితలు - భాషా ప్రయోగ విశేషాలు, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు.

5. ఆనందమూర్తి, వేటూరి, 1986, వైష్ణవాంధ్ర వాఙ్మయము, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు.

6. ఆనందమూర్తి, వేటూరి, 1991, క్షేత్రజ్ఞులు, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు.

7. ఆరుద్ర, 1989, దక్షిణవేదం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

8. అరుద్ర, 1965, ఉత్తర భారత సాహిత్యములు, ఆం.ప్ర.సాహిత్య అకాడమీ, హైదరాబాదు.

9. కరుణశ్రీ, 1984, శ్రీనివాసోదాహరణము, గోల్డెన్ బుక్స్ సెలబ్రేషన్స్, తి.తి.దే., తిరుపతి.

10. కళావతి, వి., 1988, తెలుగులో వైష్ణవ క్షేత్ర మహాత్మ్య కావ్యములు - అనుశీలనము, శ్యామలా పబ్లిషర్స్, తిరుపతి.

11. కులశేఖరరావు, ఎమ్., 1980, సింహగిరి వచనములు, మూలరచన: కృష్ణమాచార్యులు, ఆం.ప్ర., సాహిత్య అకాడమి, హైదరాబాదు.

12. కృష్ణమూర్తి, నేదునూరి, 1994, అన్నమయ్య పద సౌరభం, నాదసుధా తరంగిణి ప్రచురణ, విశాఖపట్టణం.

13. కోదండరామయ్య, తిమ్మావజ్ఝల, 1982, తమిళవాఙ్మయ చరిత్రము, మూలరచన: వరదరాజన్, సాహిత్య అకాడమి, న్యూఢిల్లీ.

14. కోదండరామిరెడ్డి, మరుపూరు, 1974, అస్సామీ సాహిత్య చరిత్ర, మూలరచన: బిరంచి కుమార్ బరువ, సాహిత్య అకాడమి, న్యూఢిల్లీ.

15. గంగప్ప, ఎస్., 1983, తెలుగులో పద కవిత, శశి ప్రచురణలు, గుంటూరు.

16. గంగప్ప, 1992, అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయకారులు తులనాత్మక అధ్యయనం, శశి ప్రచురణలు, గుంటూరు.

17. గోపాలరెడ్డి, బెజవాడ, 1970, క్షేత్రయ్య పద సాహిత్యము, ఆం.ప్ర. సాహిత్య అకాడమి, హైదరాబాదు.

18. గోపాలరెడ్డి, ముదిగంటి మరియు సుజాతారెడ్డి, ముదిగంటి, 1986, సంస్కృత సాహిత్య చరిత్ర, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

19. గోపీకృష్ణ, 1980, శ్రీనివాస మంగాపురం మరియు మన ఆలయముల చరిత్ర, తి.తి.దే., తిరుపతి.

20. గోవిందరాజు, చిట్టాజు, 1987, తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు, శ్రీనివాస ప్రచురణలు, రామసముద్రం.

20.A. [illegible], టి.వి. 1984 [illegible] హైదరాబాదు

21. తిరుమల నల్లాన్ చక్రవర్తి, వెంకట నారాయణాచార్యులు, 1960, అన్నమాచార్య సంకీర్తన సురకుసుమాంజలి, గుంటూరు.

22. —— 1962, దక్షిణ భారత సాహిత్యములు, ఆం.ప్ర. సాహిత్య అకాడమి.

23. నరసింహాచార్య, కిడాంబి, 1984, తిరునామములు - సమగ్ర పరిశీలన హైదరాబాదు.

24. నరసింహాచార్య, కిడాంబి, 1983, తిరునామములు, హైదరాబాదు.

25. నారాయణాచార్యులు, పుట్టపర్తి, 1975, వాగ్గేయకారులు - పదకృతి సాహిత్యం, ఆం.ప్ర. సంగీత నాటక అకాడమి, హైదరాబాదు.

26. పుష్పలత, సురవరం, 1993, మధురభక్తి - ముగ్ధభక్తి, ఆం.ప్ర. సారస్వత పరిషత్తు, హైదరాబాదు.

27. భాస్కరరావు, టి., 1982, సరస్వతీ కంఠాభరణము, మూలరచన: భోజదేవుడు, ఆం.ప్ర. సాహిత్య అకాడమి, హైదరాబాదు

28. భీమసేన్ 'నిర్మల్' 1985, రస సిద్ధాంతం, మూలరచన : ఆచార్య నాగేంద్ర, తెలుగు అకాడమి, హైదరాబాదు.

29. మాధవ్ గోపాల్ దేశ్‌ముఖ్, 1985, నామదేవుడు, సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ.

30. మాధవరామశర్మ, జమ్ములమడక, 1951, ధ్వనిసారః, సాహితీ సమితి, గుంటూరు.

31. మాధవరామశర్మ, జమ్ములమడక, 1973, భావప్రకాశనము, మూలరచన: శారదా తనయుడు, ఆం.ప్ర. సంగీత నాటక అకాడమి, హైదరాబాదు.

32. మోహన్, మేడసాని, అన్నమయ్య భావుకత, అన్నమాచార్య ప్రాజెక్టు, తి.తి.దే., తిరుపతి.

33. రజనీకాంతరావు, బాలాంత్రపు, 1975, ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 2.

34. రమణారావు, వె. వి., 1989, శ్రీకృష్ణచైతన్య, తి.తి.దే., తిరుపతి.

35. రాధాకృష్ణశర్మ, చల్లా, 1987, నమ్మాళ్వారు మూలరచన: శ్రీనివాస రాఘవన్, సాహిత్య అకాడమి, న్యూఢిల్లీ.

36. రామకృష్ణారావు, అడపా, 1991, అన్నమాచార్యులు, సాహిత్య అకాడమి, న్యూఢిల్లీ.

37. రామకోటిశాస్త్రి, కే.వి., 1987, పోతన్నగారి వైచిత్రి, గంగాధరా పబ్లికేషన్సు, విజయవాడ.

38. రామలక్ష్మి ఆరుద్ర, 1971, తాళ్ళపాకవారి పలుకుబళ్ళు, ఆం.ప్ర. సాహిత్య అకాడమి, హైదరాబాదు.

39. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, 1982, శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్రము, తి.తి.దే., తిరుపతి.

40. లక్ష్మికాన్తమ్మ, ఊటుకూరి, 1982, ఆంధ్రుల కీర్తన వాఙ్మయ కళాసేవ.

41. లీలావతమ్మ, పొన్న, 1971, అన్నమయ్య సంకీర్తనలో జానపద గేయ ఫణితులు.

42. వాణి, కేసర్ల, 1986, అన్నమయ్య అంతరంగంలో అలమేల్మంగ, తి.తి.దే., తిరుపతి.

43. వాసుదేవశాస్త్రి, జన్నాభట్ల, 1985, శ్రీ భక్తిరసామృత సింధువు : మూలరచన శ్రీ రూపగోస్వామి, శ్రీ గౌడీయ మఠము, గుంటూరు.

44. విజయరాఘవాచార్యులు, ఎన్., 1995, తిరుప్పావై, మూలరచన : ఆండాళ్, బాలసరస్వతీ బుక్‌డిపో, కర్నూలు.

45. విద్యావతి, ఏ., 1979, తాళ్ళపాక కవుల సాహిత్య సేవ, ఈడేపల్లి, మచిలీపట్నం.

46. వెంకట రామనరసింహం, కాకర్ల, 1985, సాహిత్య దర్శనము, గంగాధర పబ్లికేషన్స్, విజయవాడ - 2.

47. వెంకటావధాని, దివాకర్ల, 1978, మలయాళ వాఙ్మయ చరిత్రము, మూలరచన : పరమేశ్వరన్ నాయర్, సాహిత్య అకాడమి, న్యూఢిల్లీ.

48. వేంకటరావు, నిడదవోలు, 1968, ఉదాహరణ వాఙ్మయ చరిత్ర, విజయ భాస్కర పబ్లికేషన్స్, హైదరాబాదు.

49. వేంకటరంగరామానుజాచార్యులు, సముద్రాల, 1991, హరిభక్తి సుధోదయము, మూలం : నారదీయమహాపురాణం, శ్రీరామానంద గౌడీయ మఠము, కొవ్వూరు.

50. శర్వానందస్వామి, 1982 (టీకాకారులు), కేనోపనిషత్తు, శ్రీరామకృష్ణ మఠము, మద్రాసు.

51. శర్వానందస్వామి, 1983 (టీకాకారులు) కఠోపనిషత్తు, శ్రీరామకృష్ణమఠము, మద్రాసు.

52. శర్వానందస్వామి, 1985, (టీకాకారులు), ఈశావాస్యోపనిషత్తు, శ్రీరామకృష్ణ మఠము, మద్రాసు.

53. శర్వానందస్వామి, 1986, (టీకాకారులు) మాండూక్యోపనిషత్తు, శ్రీరామకృష్ణమఠము, మద్రాసు.

54. శర్వానందస్వామి, 1986, (టీకాకారులు), శ్రీరామకృష్ణమఠము, మద్రాసు.

55. శ్రీరామ అప్పారావు, పోణంగి, 1959, నాట్యశాస్త్రము, (గుప్తభావ ప్రకాశికా సహితము), నాట్యమాలా ప్రచురణము, హైదరాబాదు.

56. శ్రీరామ అప్పారావు, పోణంగి, 1987, అభినయదర్పణం, మూలరచన : నందికేశ్వరుడు, హైదరాబాదు.

57. శ్రీరామచంద్రః పుల్లెల, మే, 1979, కావ్యమీమాంసా, మూలరచన : రాజశేఖరః, హైదరాబాదు.

58. శ్రీరామచంద్రః, పుల్లెల, జూన్, 1979, కావ్యాలంకారః మూలరచన : భామహః : సురభారతి, హైదరాబాదు.

59. శ్రీరామచంద్రు : పుల్లెల, జనవరి, 1981, కావ్యాదర్శ : మూలరచన, దండి, ఆం.ప్ర. సాహిత్య అకాడమి, హైదరాబాదు.

60. శ్రీరామచంద్రు :, పుల్లెల, ఫిబ్రవరి, 1981, కావ్యాలంకార సూత్రాణి, మూల రచన : వామన : హైదరాబాదు.

61. శ్రీరామచంద్రు : పుల్లెల, జనవరి, 1983, ఔచిత్య విచార చర్చా, కవికణ్ఠాభరణమ్, సువృత్త తిలకించ మూలరచన : క్షేమేన్ద్ర సురభారతి, హైదరాబాదు.

61A. శ్రీరామమూర్తి, గంధం 1966 సంగీత రత్నాకరము మూలరచన శార్ఙ్గదేవుడు : ఆం.ప్ర. సంగీత నాటక అకాడమి, హైదరాబాదు.

62. సంగమేశం, ముట్నూరి, 1981, అన్నమాచార్య సాహితీ కౌముది, తి.తి.దే., తిరుపతి.

63. సంగమేశం, ముట్నూరి, 1983, అన్నమయ్య, యువభారతి, హైదరాబాదు.

64. సచ్చిదానందమూర్తి, కొత్త, 1992, దర్శనములు - మతములు (నాల్గవ సంపుటం) తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

65. సర్వోత్తమరావు, కె., 1993, వ్యాసకదంబం, పారిజాత ప్రచురణలు, తిరుపతి.

66. సుగుణ, ఎస్., 1986, అన్నమాచార్యుల సంకీర్తనలు - స్త్రీ సంబంధ పాటలు, హైదరాబాదు.

67. సుబ్రహ్మణ్యం, జి.వి., 1980, రసోల్లాసము, [యువభారతి] హైదరాబాదు.

68. సుబ్రహ్మణ్యం, జి.వి., 1983, అభినవలోచనం, యువభారతి, హైదరాబాదు.

69. సూర్యచంద్రరావు, పసల, 1966, నాట్యకళ, (మాసపత్రిక, ఏప్రియల్, 1966), సంగీతనాటక అకాడమీ, ఆం.ప్ర.

70. సూర్యనారాయణశాస్త్రి, సన్నిధానము, 1976, కావ్యాలంకార సంగ్రహము, మూలరచన : రామరాజభూషణుడు, యం.శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్నం.


...

## English Books


1. Anima Dutta - Assam Vaishnavism, 1989 -- Mittal Publications, New Delhi, 110 059.

2. V.N. Bhatkhande - A Comparative Study of Some of the Leading Music Systems of the 15th, 16th 17th & 18th Centuries, 1990 -- Low Price Publications, 425 Nimri, Ashok Vihar; Phase IV, Delhi 110 052.

3. Chhaggantal Lala - Philosophy of Bhakti, 1989 -- B.R. Publishing Corporation, Delhi, 110 007.

4. (Ed.) M. Hariharan and Gowri Kuppu Swamy - " Darus in Carnatic Music " An Anthology of India Music , 1988 -- Sandeep Prakashan, Delhi.

5. Laxmi G. Tiwari -- The Splendour of Worship, 1991 -- Manohar Publications, 2/6 Ansari Road, Dariyaganj, New Delhi, 110 002.

6. Nilakanta Sastri,R.A. -- Development of Religion in South India, 1992 -- Munshiram Monohar lal Publications, Pvt. Ltd.

7. Ravindra Kumar Siddhanta Shastree -- Vaishnavism through the Ages, 1985 -- Munshiram Monoha Publications Pvt. Ltd, Rani Jhansi Road, New Delhi, 110 055.

8. Samba Murthy, P. -- South Indian Music (Book V), 1990 -- The Indian Music Publishing House, Madras.

9. Shringy, R.K. -- 1991 -- Sangita Ratnakara of Sarangdeva, Vol - I -- Munshiram Manohar Lal Publishers Pvt. Ltd. New Delhi.


*****

## हिन्दी ग्रंथ


1. चन्द्रभान रावत - 1967 - सूर साहित्य नव मूल्यांकन -- जवाहर पुस्तकालय, मथुरा ।
2. धीरेन्द्र वर्मा - संवत 2015 - हिन्दी साहित्य कोश -- ज्ञानमण्डल लिमिटेड, बनारस ।
3. तरकनाथ बाली - 1988 - रस सिद्धान्त की दार्शनिक और नैतिक व्याख्या --- विनोद पुस्तक मन्दिर, आगरा ।
4. नागरत्नम्मा, एम॰ -- १९९० -- सूर और अन्नमाचार्य में प्रेम और माधुर्य तत्व -- एम॰ नागरत्नम्मा, 18-3-59 प्रशाँति नगर, तिरुपति ।
5. प्रेमशंकर - 1979 -- भक्ति चिंतन की भूमिका -- साहित्य भवन ( प्रा॰ ) लिमिटेड, इलाहाबाद ।
6. मोहनवल्लभ पन्त - संवत 2005 -- सूर-पंचरत्न --- रामनारायण लाल, इलाहाबाद ।
7. रामनाथन, के॰ -- 1968 -- हिन्दी और तेलुगु वैष्णव भक्ति साहित्य-- विनोद पुस्तक मन्दिर, आगरा ।
8. रामनाथन, के॰ -- 1990 -- मधुर भक्ति साहित्य का तुलनात्मक अध्ययन -- संजय बुक सेंटर, वारणासी ।
9. श्यामबाला गोयल -- 1976 -- भक्ति कालीन राम तथा कृष्ण-काव्य की नारी भावना -- विभू प्रकाशन, साहिबबाद ।
10. सत्येन्द्र -- 1956 -- सूर की झाँकी -- शिवलाल अग्रवाल एण्ड कम्पनी, आगरा ।
11. सुमनलता -- 1989 -- अष्टछाप तथा ताळ्ळपाक के कवियों का तुलनात्मक अध्ययन --दक्षिणांचलीय साहित्य समिति, हैदराबाद ।
12. सूरदास -- संवत 2016 -- सूर विनय-पत्रिका -- संपादक एवं टीकाकार सुदर्शन सिंह -- हनुमानप्रसाद पोद्दार, गीताप्रेस, गोरखपुर ।


++++++++++